సంపుటము–IV
సమావేశము–2 - 15వ శాసన సభ
నంబరు. 1

వెల : రూ.22–00
30 జూలై, 2019
మంగళవారం (పద్నాల్గవ రోజు)
(శక సంవత్సరము–1941
ఆషాడం – 29)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం.9.00 లకు)	....	01–01
2.	వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు	....	01–73
3.	సభ సమక్షంలో ఉంచబడిన పత్రములు	....	73–73
4.	ప్రభుత్వ బిల్లు ఉపసంహరణ (The Andhra Pradesh Investment Promotion and Monitoring Authority Bill, 2019)	....	73–74
5.	జీరో అవర్ (శూన్యగంట)	....	74–116
6.	గౌరవ సభాపతిచే ప్రకటనలు ఎ. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు, నక్షత్రపు గుర్తు లేని ప్రశ్నలు, స్వల్ప వ్యవధి ప్రశ్నలు, రూల్–74,344 నోటీసులను సంబంధిత మంత్రులు నేరుగా సభ్యులకు సమాధానాలు పంపాలని (అనుబంధం జత చేయడమైనది) బి. శాసనమండలిలో ద్రవ్య వినియోగ బిల్లు ఆమోదం గురించి సి. గణాంకాల వివరణ (STATISTICS)	....	116–117
7.	సభ నుద్దేశించి గౌరవ సభాపతి చేసిన ప్రసంగం	....	117–118
8.	సభ వాయిదా(మధ్యాహ్నం గం. 3.07 ని.లకు)	....	118–118
9.	**అనుబంధం** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు, నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు, స్వల్పవ్యవధి ప్రశ్నలు జత చేయడమైనది.	....	119–173

J.No. 347/19

ఆంధ్రప్రదేశ్ శాసన సభ
ప్రధాన అధికారులు

గౌరవ సభాపతి	:	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	:	శ్రీ కోన రఘుపతి
కార్యదర్శి(ఇన్‌చార్జ్)	:	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ కె. సత్యనారాయణ రావు శ్రీ ఎం. విజయరాజు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి శ్రీ కె.రాజకుమార్ శ్రీమతి ఆర్.వనితారాణి శ్రీమతి డా.వై.కామేశ్వరి శ్రీ కె.వెంకటేశ్వరరావు శ్రీ డి.జగన్‌మోహన్‌రావు శ్రీ బి.ప్రభాకర్‌రావు శ్రీమతి కె. భారతి శ్రీమతి డి. విజయకుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ శ్రీనివాస్ అల్లాడి

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

మంగళవారం, 30వ తేది జూలై 2019

2వ సమావేశం, 14వ రోజు

***

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR.SPEAKER: Now Question Hour, LAQ No.71

రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు

ప్రశ్న నెం. 71 (131)

సర్వశ్రీ రామకృష్ణబాబు వెలగపూడి, డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, శ్రీ అచ్చెన్నాయుడు కింజరాపు, ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని అన్న క్యాంటీన్‌లను ప్రభుత్వం నిలిపివేసిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

గౌరవనీయులైన పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ బొత్స సత్యనారాయణ) :

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు **(SRI VELAGAPUDI RAMAKRISHNA BABU)** (విశాఖపట్నం తూర్పు): ధన్యవాదాలు అధ్యక్షా, పేద మధ్యతరగతి ప్రజల కోసం, నిరుద్యోగ యువత కోసం, విద్యార్థుల కోసం, భవన కార్మికుల కోసం, ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల యొక్క బంధువుల కోసం రూ.5లకే చక్కటి అల్పాహారం, భోజనం అందించాలనే సదుద్దేశంతో మన అందరి ఆరాధ్య దైవం అన్న నందమూరి తారక రామారావు గారి పేరు మీద రాష్ట్రంలో జూలై 11, 2018న మా నాయకుడు నారా చంద్రబాబునాయుడుగారు సుమారుగా 2004 అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగింది. ముఖ్యంగా విశాఖలో 25, నర్సీపట్నంలో 1, ఎలమంచిలిలో 1 క్యాంటీన్లు

ప్రారంభించడం జరిగింది. అన్న క్యాంటీన్లు చక్కటి భోజనం అందించాలనే ఉద్దేశంతో సర్వ హంగులతో ఏర్పాటు చేసి అక్షయపాత్ర ఫౌండేషన్‌కి అప్పగించడం జరిగింది. మా విశాఖ నగరంలో ప్రతీ క్యాంటీన్లో రోజు సుమారు 1200 మందికి టిఫిన్లు, భోజనాలు పెట్టడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వారం రోజులకే అది 800 మందికి తగ్గించడం జరిగింది. అదే రకంగా ప్రస్తుతం 600 మందికి భోజనాలు పెట్టడం జరిగింది. రూ.15లు భోజనం చేసే వాళ్లు ఇస్తే, రూ.58లు ప్రభుత్వం భరించి రూ.73లతో చక్కటి భోజనం పెట్టడం జరిగింది. ఆగస్టు 1వ తారీఖు నుంచి అన్నక్యాంటీన్లు మూసి వెయ్యమని ఉత్తర్వులు ఇచ్చారని మాకు తెలిసింది. దయచేసి ఈ అన్న క్యాంటీన్లని యథాతథంగా నిర్వహించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిగారు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి (DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY)(కొండేపి): అధ్యక్షా, మినిష్టరుగారు ఇచ్చిన సమాచారంలో అన్న క్యాంటీన్లు మూసివెయ్యలేదని చెప్పడం జరిగింది. చాలా క్యాంటీన్లు మూతపడ్డాయి. కారణాలు ఏమైనప్పటికీ కూడా అతి తక్కువ క్యాంటీన్లే రన్ చేస్తున్నారు. కొన్నిచోట్ల క్యాంటీన్లు మూతవేసి వాటికి రంగులు మార్చడం కూడా జరుగుతోంది. ఇప్పుడు వెలగపూడి రామకృష్ణబాబు చెప్పినట్లుగా ఒకటవ తారీఖు నుంచి క్యాంటీన్లు పూర్తిగా మూసివేస్తారని ప్రచారంలో ఉంది. అన్న క్యాంటీన్లు మూతపడ్డాయి. కొద్దిరోజులుగా పెరుగు తగ్గించేశారని చెప్పి పత్రికలలో చాలా కథనాలు రావడం జరిగింది. గౌరవ మంత్రిగారికి నేను ఒకటే చెబుతున్నాను. మీరు రాజన్న క్యాంటీన్లు, జగనన్న క్యాంటీన్లు అని ఏ పేరు అయినా పెట్టండి, కానీ పేదల కడుపు మాత్రం కొట్టవద్దని చెప్పి గౌరవ మంత్రిగారికి మీ ద్వారా తెలియజేస్తున్నాను. ప్రభుత్వం వచ్చిన తరవాత ప్రతిరోజు 2,15,000మంది పేదలు ఇక్కడ అన్న క్యాంటీన్లనో భోజనం చేస్తున్నారు. అదేవిధంగా ఈ క్యాంటీన్లు ఏర్పాటు చేసిన దగ్గర నుంచి ఇప్పటివరకూ కూడా 11.07.2018 నుండి 30.06.2019 వరకు సుమారుగా 4,31,11,166 మంది ఈ క్యాంటీన్లలో భోజనాలు, టిఫిన్లు చెయ్యడం జరిగింది. ఈ క్యాంటీన్లో మనకు అవసరమైన విధంగా ఉదయం పూట 3 ఇడ్లీ లేదా పూరీ లేదా పొంగల్ రాత్రిపూట భోజనం, సాంబారు ఇచ్చే పరిస్థితి. చాలామంది పేదలు పనికి వచ్చే వాళ్లు, చాలామంది పెన్షనర్స్ అంటే ఒంటరివాళ్లు కావచ్చు భోజనాలు చేస్తున్నారు. నేను ప్రభుత్వాన్ని మీ ద్వారా ఈ క్యాంటీన్లు కొనసాగించాలని కోరుతున్నాను.

శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి(SRI BHUMANA KARUNAKAR REDDY)(తిరుపతి): అధ్యక్షా గౌరవసభ్యులు మాట్లాడుతూ అన్న క్యాంటీన్ల ద్వారా పేదల కడుపు కొట్టవద్దు అని చెబుతున్నారు. పేదల కడుపులు కొట్టడం వల్లనే తెలుగుదేశం పార్టీ ఈ దుస్థితికి వచ్చింది. ఇప్పుడున్న ప్రభుత్వం పేదలకు మంచి చెయ్యాలని, దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న ప్రతి ఒక్కరికి కూడా సుఖవంతమైన జీవితాన్ని అందించాలని కంకణం కట్టుకున్న ఈ ప్రభుత్వానికి ఏ ఒక్కరికి కూడా ఇబ్బంది కల్గించాలి అనే ఆలోచన

లేదని, అన్న క్యాంటీన్లను మూసివెయ్యలేదని గౌరవ మంత్రివర్యులు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. రంగు మార్చినంత మాత్రాన ప్రజలకు జరిగే మేలు తగ్గే పరిస్థితి ఏమీ లేదు. ఈ క్యాంటిన్ల ద్వారా అనేకమందికి మేలు జరుగుతున్నది కాబట్టి కచ్చితంగా కొనసాగిస్తే మంచిదని నా ఉద్దేశం.

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి (SRI CHINTHALA RAMACHANDRA REDDY)(పీలేరు): అధ్యక్షా, అన్న క్యాంటీన్లు కూడా పార్టీ ప్రచారానికి ఉపయోగించిన పరిస్థితి మేము చూశాం. దానికి ఎక్కడికి పోయినా కూడా పసుపు రంగు. నిజంగా పేదవానికి భోజనం పెట్టాలనే కాన్సెప్టా? పార్టీ ప్రచారం చేసుకునే కాన్సెప్టా? చిత్తశుద్ధి అయితే పేదవానికి అన్నం పెట్టాలని కాదు. అది కూడా తెలుగుదేశం పార్టీ ప్రచారానికి... మొత్తం భోజనం కొరత లేకుండా ఈ అన్న క్యాంటీన్ల ద్వారా రాష్ట్రంలో ప్రతీ పేదవానికి భోజనం పెడతామని పార్టీ ప్రచారం. వారసలు అన్న క్యాంటీన్లు ఎన్ని పెట్టారు? ఎంతమందికి మీరు ఈ రాష్ట్రంలో భోజనం సరఫరా చేశారు? ఎంతమంది పేదవాళ్లు భోజనం తిన్నారు అన్నది అది మాత్రం ఎవరూ చెప్పడం లేదు. ఈ అన్న క్యాంటీన్లన ప్రక్షాళన చేసి పేదవాళ్లకు చాలామందికి భోజనం సరఫరా చేస్తే, అందరికీ కూడా సంతోషం. దీంట్లో ఎవరికీ అభ్యంతరం లేదు. దీనిని స్ట్రీమ్‌లైన్ చెయ్యాలి. ప్రధానంగా మేము అభ్యంతరం తెలిపేదేమిటంటే పార్టీ ప్రచారానికి ఉపయోగపడింది. అన్న క్యాంటీన్లకు ఎంత పసుపురంగు పూసుకున్నా, అక్కడ చంద్రబాబునాయుడు గారి బొమ్మ వేసుకున్నా ఓట్లు మాత్రం పడలేదనే విషయాన్ని (బెల్) తెలుగుదేశంపార్టీ శాసన సభ్యులు గ్రహించాలి.

ఉ.9.10

శ్రీ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి(SRI RAMIREDDY PRATAP KUMAR REDDY)(కావలి): అధ్యక్షా, అన్న క్యాంటీన్ల నిర్మాణంలో చాలా అవకతవకలు జరిగాయి. కొన్ని ప్రాంతాలలో అన్న క్యాంటీన్లలో భోజనం కూడా పెడుతున్నారు. కానీ ఒక రకంగా చూస్తే ఎన్నికలు వచ్చే ముందు పెట్టడం ప్రారంభించారు. దానికి ముందు కూడా ఎన్టీఆర్ సుజల స్రవంతి పేరుతో నీరిస్తామని చెప్పినా దానిని కంటిన్యూ చేయకుండా మూసివేసిన సందర్భాలు మనం చూశాం. అంటే వాటిని ఎన్నికలు అయిపోయిన తరవాత వాటిని నిర్వహించకుండా ఆపివేయడం జరిగింది. కానీ అన్న క్యాంటీన్లు వారి పాలనాకాలం చివరలో పెట్టడంవలన మాత్రమే వాటిని కొనసాగించారు. అది మంచి పని కావడంతో వాటిని మనం తప్పకుండా కొనసాగిస్తే పేదవారికి, వర్కర్లకు చాలా సదుపాయంగా ఉంటుంది కాబట్టి వారికి టిఫిన్లు, భోజనాలు అందించే ఈ క్యాంటీన్లను వైఎస్సార్ క్యాంటీన్లుగా మారిస్తే బాగుంటుందని మా ఉద్దేశమని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి (ఆర్కే)(SRI ALLA RAMAKRISHNA REDDY)(RK)(మంగళగిరి):అధ్యక్షా, ఈరోజు గౌరవ మంత్రిగారు అన్న క్యాంటీన్లను తీసివేయడంలేదని ఈ సభలో చెప్పినందుకు చాలా సంతోషిస్తూ గౌరవ తెలుగుదేశం సభ్యులను ఒకటే నేను కోరుతున్నాను.

తెలుగుదేశం పార్టీ సభ్యులను అన్న క్యాంటీన్ల అంశంపై ఈ సభలో మాట్లాడే ముందు వారి ఎన్నికల మేనిఫెస్టోలోని 44వ పేజీని ఒకసారి చదువుకోమని కోరుతున్నాను. గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు తన ఎన్నికల ప్రణాళికలో అన్న క్యాంటీన్లను గ్రామగ్రామాన వాడవాడలా పెట్టి పేద ప్రజలకు అన్నం పెడతానని చెప్పి వాగ్దానం చేసినవారు ముఖ్యమంత్రిగా పీఠం ఎక్కిన తరవాత ఎన్ని సంవత్సరాల తరవాత అన్న క్యాంటీన్లను ప్రారంభించారో ఒకసారి గమనించమని కోరుతున్నాను. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు అన్నపూర్ణ పేరుతో క్యాంటీన్లు ప్రారంభించడాన్ని మనం ఒకసారి గుర్తుచేసుకోవాలి. అందుకోసం కేసీఆర్ మౌలికవసతుల కోసం కేవలం లక్షన్నర రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. కానీ చంద్రబాబు నాయుడుగారు ఒక్కో అన్న క్యాంటీన్‌కు రూ.40లక్షల నుంచి రూ.50లక్షలు ఖర్చు పెట్టడం వెనుక దోపిడీ జరిగింది కాబట్టి ఆ దోపిడీని బయటకు తీయవలసిందిగా మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ **(SRI BOTCHA SATYANARAYANA):** అధ్యక్షా, అన్న క్యాంటీన్ల అంశంపై అధికార, విపక్ష సభ్యులు వారి వారి అభిప్రాయాలు చెప్పారు. ముఖ్యంగా గౌరవ సభ్యులు చెబుతున్నట్లు మన రాష్ట్రంలో 220 అన్న క్యాంటీన్లు కాదు, కేవలం 183 మాత్రమే ఉన్నాయి. ఎన్నికల ముందు నిర్దిష్ట కార్యక్రమం లేకుండా, విధివిధానాలు రూపొందించకుండా హడావిడిగా, అబ్జెక్టివ్ లేకుండా పెట్టడం జరిగింది. ఏదైనా ఒక కార్యక్రమం ప్రారంభించాలనుకున్నప్పుడు అందుకు విధివిధానాలు ఏర్పరచుకొని పనులు ప్రారంభిస్తాం. ఈ అన్న క్యాంటీన్లు ఎలా ప్రారంభించారని తెలుసుకోవడం గురించి ఫైల్స్ అన్నీ చూశాను. పేదలకు భోజనం అందించడం కోసం పెట్టారా, హాస్పిటల్స్‌కు వచ్చే రోగుల కోసం పెడితే రోగులతోబాటు వారి బంధువులు వస్తారు, లేకపోతే బస్టాండ్‌లవద్ద పెడితే ఉపయోగం ఉంటుందా అని పరిశీలిస్తారు. అందుకోసం ప్రభుత్వంలో ఫైల్ రన్ అవుతుంది. కానీ అటువంటి ఫైల్ ఎక్కడా కనబడలేదు. రాష్ట్రంలో గత నెలరోజులుగా జరుగుతున్న కార్యక్రమాలను చూశాం. అన్న క్యాంటీన్లు ఎక్కడ స్థలం ఉంటే అక్కడ పెట్టారు. పేదవాడికి ఎక్కడ క్యాంటీన్ ప్రారంభిస్తే అందుబాటులో ఉంటుందో చూసుకోకుండా ఎక్కడ ప్రభుత్వ స్థలం ఉంటే అక్కడ పెట్టారు. అనకాపల్లిలో అన్న క్యాంటీన్ హాస్పిటల్ మార్చురీ రూం పక్కన కట్టారు. కానీ అక్కడ దుర్వాసన రావడంవలన దానిని ప్రారంభించలేదు, ప్రారంభించినా ఎవరూ వచ్చే పరిస్థితి కూడా లేదు. అలాగే నెల్లూరు జిల్లా ఆత్మకూరులో, ప్రకాశం జిల్లా చీరాలలో, తూర్పు గోదావరి జిల్లా ఏలేశ్వరంలో, కర్నూలు జిల్లా గూడూరులో, గౌరవసభ్యులు అడిగినట్లు విశాఖపట్నంలో నమ్మదొడ్డిలో జనసాంద్రత కూడా లేదు. ఖాళీ స్థలం దొరికింది కాబట్టి కాంట్రాక్టరుకు అప్పగించి నిర్మించారు. ఒక్కో క్యాంటీన్‌ను 1000చ.అ.లతో నిర్మించడంతో రూ.40లక్షల వరకు ఖర్చు అయినది. వీటిని ప్రజలకు ప్రయోజనకరంగా చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. అందుకోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అన్న క్యాంటీన్ల వలన కలిగే ప్రయోజనాలను గుర్తించి నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. పేదవాడి కడుపు కొట్టాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. అన్న క్యాంటీన్లను కొనసాగిస్తాం, మూసివేయడంలేదని చాలా స్పష్టంగా

సమాధానంలో చెప్పాను. అందులో సందేహం ఏమీ లేదు. జగన్మోహన్‌రెడ్డిగారు చాలా స్పష్టంగా చెప్పారు. జనసాంద్రత ఉన్న చోట ప్రజలకు ఉపయోగపడే విధంగా ముందుకెళ్తాం. ఈ ప్రభుత్వం కార్యాచరణ విధానంతో ముందుకు వెళ్తుంది. పేదవారి జీవన ప్రమాణాలు పెంచడానికి వారు ఎపుడూ ఇతరుల మీద ఆధారపడకుండా వారు వారి కాళ్లమీద నిలబడే విధంగా చేయడానికి ఎన్నో పథకాలు పెట్టాం. వీటిమీద సమగ్రంగా పరిశీలించి వాటివలన ఎక్కువ ప్రయోజనం కలిగే విధంగా ప్రభుత్వం ముందుకెళ్తుంది. అన్న క్యాంటీన్లు మూసివేస్తామనేది అవాస్తవం. ఈ ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వం, కార్యాచరణ ప్రణాళిక తయారుచేసి ముందుకెళ్తామని తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

MR.SPEAKER: With good intention, Government is coming forward to continue those things. దాని మీద తదుపరి చర్చ లేదు. Question No.185

L.A.Q.No.185(132) ANDHRA PRADESH FIBER GRID PROJECT

Sri Jogi Ramesh, MLA

WILL THE MINISTER FOR INDUSTRIES AND COMMERCE BE PLEASED TO STATE:

a. The quantum of funds allocated under Andhra Pradesh Fiber Grid Project;
b. The places at which the activities of the said Fiber Grid Project are being implemented; and
c. The number of persons benefiting under the said project?

HON'BLE MINISTER FOR INDUSTRIES, COMMERCE AND INFORMATION TECHNOLOGY (SRI MEKAPATI GOWTHAM REDDY):

a. The total project cost of this A.P. Fiber Grid is Rs.5,350 Crores. Out of Rs.5,350 Crores, the amount released to the APSFL is Rs.1,613 Crores. The amount spent is Rs.1,530 Crores. Still there is Rs.83 Crores available in that account. There is also contribution from the Central Government. Part of the Central Government which is broad based network limited, they had created this network. Nearly, Rs.154 Crores has been allocated for this total project.
   - An amount of Rs.839 Crores has been allocated to A.P. Fiber Grid from F.Y. 2015-16 to F.Y.2018-19.

b. AP State Fibernet Limited's services are being implemented in 658 out of 670 Mandals across the state. Details of the same are appended below:

District	Mandals Covered
Anantapur	57
Chittoor	66
East Godavari	59
Guntur	58
Kadapa	51

Krishna	50
Kurnool	53
Nellore	46
Prakasam	55
Srikakulam	38
Visakhapatnam	43
Vizianagaram	34
West Godavari	48
Total	**658**

c. The total connections in this project were about 1 crore connections. Out of one crore connections, we have created officially 8,44,000 connections. But I am to believe that unofficially we have done 8,75,000 connections.

శ్రీ జోగి రమేశ్(SRI JOGI RAMESH)(పెడన):అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ఫైబర్ గ్రిడ్ కార్పోరేషన్ ద్వారా రూ.149లకే టీవీ, ఇంటర్నెట్, టెలిఫోన్ కనెక్షన్లు ఇస్తామని పెద్దఎత్తున రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసి ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికీ కనెక్షన్ ఇవ్వాలనే ఆలోచనతో ఫైబర్ గ్రిడ్ కార్పోరేషన్ ఏర్పాటుచేయడం జరిగింది.

ఉ 9.20

అధ్యక్షా, ఫైబర్ గ్రిడ్ కార్పోరేషన్ ద్వారా కొన్ని లక్షల మంది కుటుంబాల నుంచి సెటప్ బాక్సు పేరుతో రూ.4000 నుంచి రూ.5000 వరకు వసూలు చేసిన పరిస్థితులున్నాయి. ఇవి ఒకవేళ కట్టకపోతే ఇన్‌స్టాల్‌మెంటుల వారీగా నాలుగు సంవత్సరాల పాటు కట్టాలని ప్రజల నెత్తిన భారం వేసిన పరిస్థితులున్నాయి. ఆ సెటప్ బాక్సులను మనం పరిశీలిస్తే నాసిరకం సెటప్ బాక్సులను చైనా నుంచి తీసుకుని వచ్చి అసెంబుల్ చేసి కనీసం రూ.1500/-లు కూడా ఖరీదు చేయలేనటు వంటి సెటప్ బాక్సులను ప్రజల నెత్తిన రూ.4000/-లుగా భారం మోపి ఇదంతా ప్రజల నుంచి వసూలు చేసే పన్నాగం జరిగింది.

అధ్యక్షా, ఒక మంచి ఆలోచనతో పెట్టారని ప్రజలందరూ భావిస్తే ఈ ఫైబర్‌గ్రిడ్ అనే దీని వెనుక ఉన్న అవినీతి చరిత్ర చూస్తే, కొన్ని వందల కోట్ల రూపాయల అవినీతి జరిగిందనేది వాస్తవం. అధ్యక్షా, దీనిని రాష్ట్ర ప్రభుత్వం నాలుగు కంపెనీలకు కేటాయించింది. అంటే వారి అస్మదీయులకు, వారి అనుయాయులకు కేటాయించారు. తేరాసాఫ్ట్, యేగా, కార్పస్, డాసన్ ఇటువంటి కంపెనీలు అంటే ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి అనుంగులు, వేమూరి రవికుమార్ అనే వ్యక్తి అమెరికా నుంచి ఇక్కడకు వచ్చి స్థిరపడి ఇక్కడ తెలుగుదేశం పార్టీలో ముఖ్య భూమిక పోషించిన ఈ రవి కుమార్ గారికి చెందిన కంపెనీలకు ధారాదత్తం చేసే విధంగా ఈ నెట్‌వర్క్ మొత్తం నడిపించిన పరిస్థితి. అధ్యక్షా, నేను మీద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. మన పక్క రాష్ట్రంలో వెయ్యి రూపాయలకే సెటప్ బాక్సును మహారాష్ట్రలో, ఇటుపక్కనున్న కర్ణాటకలో ఇచ్చిన పరిస్థితి. ఈరోజున

రూ.4200/-ప్రజల మీద భారం వేసిన ఈ పరిస్థితుల్లో దీనిమీద పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలి.. వందల కోట్ల రూపాయల అవినీతి దీని ద్వారా జరిగింది. ఇదంతా కూడా ప్రభుత్వ పెద్దలకు చేరిందని స్పష్టంగా తెలుస్తున్నది.

అధ్యక్షా, ఇదే కాదు. ప్రసార మాధ్యమాల్లో అంటే ఆరోజున అధికారంలో ఉన్న ఆ ప్రభుత్వం కొన్ని టీవీ ఛానల్స్ ద్వారా కూడా ప్రతిపక్షంలో ఆరోజు మేము ఏదైనా ప్రజల పక్షాన పోరాటం చేస్తే ఆ ఛానల్స్ని కట్ చేసే పరిస్థితి. ఇటువంటి వన్నీ ఒక దుర్బుద్ధితో ఈ ఫైబర్‌గ్రిడ్‌ని వారి సొంత ప్రయోజనాల కోసం వాడుకున్నారు. ఈరోజు నేను మీద్వారా మంత్రి గారికి చెబుతున్నాను. ఇది ఒక మంచి పథకం. దీనిని మీరు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి. దీనిలో ఉన్న అవినీతిని బయటకు తీసుకు రావాలి. అంతేకాదు, రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి గారు చేస్తున్న మంచి పథకాలు, ఈ పథకాలన్నీ ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరాలి. ఈరోజు చాలా కార్యక్రమాలు చేస్తున్నాం. చాలా బిల్లులు పాస్ చేశాం. ఈ బిల్లులన్నీ మనం అసెంబ్లీలో కూర్చుని కొన్ని ప్రసార సాధనాల ద్వారానో, పత్రికల ద్వారానో చేస్తే ప్రజలకు తెలియదు. ప్రసార మాధ్యమాల ద్వారా, నెట్‌వర్క్ ద్వారా ప్రతీ ఇంటికీ, ప్రతీ గడపకి, ప్రతీ ఇంట్లో ఉన్న ప్రతీ ఒక్కరికి చేరాలి. ఈ పథకాలన్నీ మంచి పథకాలు, ఇవి జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రతీ ఒక్క కుటుంబానికి దరిచేరే విధంగా రూపొందించారు. ఇవన్నీ ఈ ప్రసార మాధ్యమాల ద్వారా ఈ ఫైబర్ గ్రిడ్ నెట్‌వర్క్ ద్వారా ప్రతీ ఇంటికీ చేరవేసే విధంగా మంత్రి గారు సరియైన చర్యలు తీసుకోవాలని మీద్వారా తెలియచేస్తున్నాను. అధ్యక్షా, ఈ అవినీతి భాగోతం అంతా దయచేసి మంత్రి గారు చెప్పాలి. అసలు ఈ సెటప్ బాక్సుల్లో ఉన్న అవినీతి కథ అంతా... అధ్యక్షా, నిజం చెప్పాలంటే నారా చంద్రబాబు నాయుడు గారి అబ్బాయి లోకేశ్ ఈ ఫైబర్‌గ్రిడ్ నిధులను బ్లడ్‌లాగా పీల్చేశారు. ఈ డబ్బంతా మొత్తం తినేశారు. దీనిమీద పూర్తి స్థాయి విచారణ జరిపించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి (ఆర్కే)(**SRI ALLA RAMAKRISHNA REDDY)(RK)**: ధన్యవాదాలు అధ్యక్ష. ప్రభుత్వాలు వ్యాపారాలు చేయకూడదని చట్టంలో చాలా స్పష్టంగా చెప్పబడింది. అయినా కూడా గత ప్రభుత్వం ఆ చట్టాలను తుంగలో తొక్కి మరీ అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఈ ఫైబర్‌గ్రిడ్ అనే దానిని తీసుకు రావడం జరిగింది. సుప్రీం కోర్టు చాలా స్పష్టంగా తీర్పు ఇచ్చింది. ట్రాయ్ వర్సస్ చెన్నై ఒక కేసు నడచింది. దాని ప్రకారం ట్రాయ్ రూల్స్‌కు విరుద్ధంగా ఎవరూ కూడా ఇలాంటివి చేయకూడదని చాలా స్పష్టంగా తీర్పు ఇస్తే ఆ తీర్పును తీసుకుని వెళ్లి నేను గతంలోనే గౌరవ సుప్రీంకోర్టును ఆశ్రయించడం జరిగింది. అందరికీ తెలిసిందే. వ్యవస్థలను మ్యానేజ్ చేయడంలో దిట్ట అయినటు వంటి చంద్రబాబు నాయుడు గారు ఆరోజున ఆయన వ్యవస్థలను మేనేజ్ చేయబట్టి ఆ కేసు కొట్టివేయడం జరిగింది. అయితే గౌరవ సభ్యులు జోగి రమేష్ గారు చెప్పినట్లుగా....

("సార్, కోర్టుని అవమానిస్తున్నారు" అని టిడిపి సభ్యులు శ్రీ వి.జోగేశ్వరరావు అన్నారు)

--

అయ్యా మీరు తెలుసుకుంటే దాంట్లో చాలా ఉంది. సార్, నేను వ్యవస్థ అని అన్నాను. గౌరవ సభ్యులు జోగి రమేష్ గారు చెప్పినట్లుగా ఏవైతే ఫైబర్‌గ్రిడ్‌కు సంబంధించి సెటప్ బాక్సులు దిగుమతి చేసుకోబడినాయో చైనా నుంచి అవన్నీ కూడా చెన్నై పోర్టులో సెంట్రల్ కస్టమ్స్ వాళ్లు సీజ్ చేశారు. అంత స్పష్టంగా దీంట్లో దోపిడీ జరిగింది. కోట్లాది రూపాయల ప్రజా ధనం దుర్వినియోగం జరిగిందని చాలా స్పష్టంగా తెలుస్తున్నప్పటికీ కూడా చంద్రబాబు నాయుడు గారు దానిని పట్టించుకోలేదు. అంతేకాదు, ఎవరైతే ఒక కంపెనీకి ఇచ్చారని చెప్పారో వేమూరి రవి కుమార్ అనే ఆయన గతంలోనే ఈవిఎమ్‌లకు సంబంధించిన కేసుల్లో కూడా నిందితుడుగా ఉన్న వ్యక్తులకు కూడా ఆరోజున చంద్రబాబు నాయుడు గారు కాంట్రాక్టులు కట్టబెట్టారు. ఫైబర్‌గ్రిడ్ అనేది మాత్రం కచ్చితంగా వేలాది కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసి మరీ అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చేశారు కాబట్టి తమరిద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. దీంట్లో స్పష్టమైన దర్యాప్తు చేపట్టి దుర్వినియోగం కాబడిన ప్రజా ధనాన్ని తిరిగి తెప్పించవలసిందిగా అదే విధంగా తప్పులు చేసిన వాళ్లను శిక్షించే విధంగా ప్రయత్నం చేయమని నేను గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ మల్లాది విష్ణు (SRI MALLADI VISHNU)(విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, ఈరోజు ఫైబర్‌గ్రిడ్ మీద శాసనసభలో మనం చర్చిస్తున్నాం. ఈ ఫైబర్‌గ్రిడ్ అనే ముసుగు తీసుకుని వచ్చి గత ప్రభుత్వం ఈ రాష్ట్రంలో చట్టం చేయడము, అవినీతికి తెరలేపడము వారికి కావలసిన వారికి ధారాదత్తం చేయడమో, లేకపోతే సెటప్ బాక్సుల ద్వారా అవినీతి చేసే కార్యక్రమం చేయడంతో బాటు ఆరోజు రాష్ట్రంలోఉన్న ఎలక్ట్రానిక్ మీడియాను మొత్తం అంతా తన గుప్పిట్లోకి తీసుకుని రావడం కోసం ఈ చట్టాన్ని ఉపయోగించిందని ఈ సందర్భంగా మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాను.

అధ్యక్షా, కేబుల్ నెట్‌వర్క్ అంతా ఒక మాఫియాలాగా ఈ రాష్ట్రంలో తయారయ్యారని చెప్పాల్సిన అవసరముంది. ఎందుచేతనంటే టివి ఛానల్స్ అన్నీ ఆ కేబుళ్ల ద్వారా ఆయా నియోజక వర్గాల్లో, ఆయా పట్టణాల్లో ప్రసారం చేయడానికి వాళ్లు కేంద్ర బిందువులుగా మారి ప్రజల దగ్గరి నుంచి ప్రతీ ఒక్క కనెక్షన్‌కు రూ.200 నుంచి రూ.250 దౌర్జన్యంగా వసూలు చేస్తున్నారు. స్కూళ్ల మీద మనం ఏ విధమైన చట్టం తీసుకు వచ్చామో ఈ కేబుల్ నెట్‌వర్క్ మీద కూడా ప్రభుత్వ ఆజమాయిషీ ఉండే విధంగా ప్రభుత్వము ఒక చట్టాన్ని తీసుకు రావలసిన అవసరం కచ్చితంగా కనబడుతున్నది. ఎందుకంటే ఉదాహరణకు విజయవాడ నగరం లేదంటే రాష్ట్రంలో ప్రధాన నగరాలను ఒకళ్లిద్దరి చేతుల్లో పెట్టుకుని మొత్తం మీద వాళ్లకు కావలసిన విధంగా ఒక లక్ష కనెక్షన్లు ఉంటే రూ.250 చొప్పున లక్ష కనెక్షన్ల నుంచి వసూలు చేసే కార్యక్రమం చేస్తున్నారు. దీని మూలంగా పేద ప్రజలందరూ ఇబ్బంది పడుతున్నారు. గతంలో చేసిన ఈ చట్టం ప్రజలకు ఉపయోగపడకపోగా ఒక గుత్తాధిపత్యానికి తెరలేపి వాళ్లకు కావలసిన వాళ్లందరికీ ఇవ్వడం జరిగింది. దీనితోబాటు గత 5 సంవత్సరాల్లో కాపు ఉద్యమం జరుగుతున్న తరుణంలో ఆ ప్రాంతాల్లో ఉన్న కేబుల్ ప్రసారాలను కట్ చేయడం జరిగింది.

ఉ 9.30

అలానే, ఉదాహరణకు నంద్యాలకు సంబంధించినటువంటి ఉప ఎన్నిక జరుగుతుంటే, ఆ రోజు ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఆ ప్రాంతంలో అక్కడ కేబుల్ నెట్ వర్క్ కూడా పనిచేయకుండా మొత్తం కనెక్షన్స్ అంతా కట్ చేయడం జరిగింది. ఇదే కాకుండా పాదయాత్ర సందర్భంగా జగన్మోహన్ రెడ్డి గారు కొన్ని నియోజకవర్గాల్లో బహిరంగ సభలు పెట్టడానికి ముందు ఆ ప్రాంతంలో ఉన్నటువంటి కేబుల్ నెట్ వర్క్ అంతా influence చేసి, వాళ్లందరినీ కట్టడి చేసి మొత్తం అక్కడంతా బహిరంగ సభలు గానీ, పాదయాత్ర కార్యక్రమం గానీ ప్రజల్లోకి వెళ్లకుండా చేసేటటువంటి కుట్రకు కూడా గత ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో తెరలేపిందని చెప్పి చెప్పడంలో ఏ మాత్రం కూడా వెనుకంజ వేయడమనేది లేదు. దీని మీద ధరల నియంత్రణ విషయంలో ప్రభుత్వానికి హక్కు ఉండే విధంగా, జిల్లా కలెక్టర్లకు దాన్ని పర్యవేక్షించేటువంటి అధికారాన్ని ప్రభుత్వం అప్పజెప్పాలని నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. ఇది చాలా సీరియస్ ఇష్యూ. కేబుల్ నెట్ వర్క్ అంతా ఒక పెద్ద మాఫియా క్రింద తయారైపోయింది. నియోజకవర్గాల్లో కేంద్రీకృతమైపోయింది. లేకపోతే పట్టణాల్లో కేంద్రీకృతమైపోయి, ఒక్కొక్క డివిజన్‌కు ఇద్దరు, ముగ్గురు గుత్తాధిపత్యంగా తీసేసుకుని, వాళ్ల ఇష్టానుసారంగా ప్రవర్తించి పేద ప్రజల నుంచి రూ. 250/- లు, రూ. 300/- లు కూడా బలవంతంగా వసూలు చేస్తున్నారు కాబట్టి ఈ కేబుల్ వ్యవస్థ మీద ప్రభుత్వానికి అజమాయిషి ఉండాలి, అలాగే జిల్లా కలెక్టర్లకు కూడా ఆదేశాలిచ్చి దీని మీద సమీక్షించాల్సినటువంటి అవసరం ఉంది. ఎందుకంటే, ట్రాన్స్‌కో డిపార్ట్‌మెంట్‌కు సంబంధించినటువంటి కరెంటు స్థంభాలను ఉపయోగిస్తున్నారు. అదే విధంగా మునిసిపాలిటీకి సంబంధించినటువంటి ప్రాంతంలో నెట్ వర్క్ సెటప్ బాక్స్‌లను పెట్టి అందరికీ కనెక్షన్స్ ఇస్తున్నారు. కాబట్టి కచ్చితంగా ప్రభుత్వం యొక్క ఉదాసీనతను ఉపయోగించి, దానినొక వ్యాపారంలాగా చేస్తున్నారు కాబట్టి భవిష్యత్తులో ఇదొక మాఫియా క్రింద తయారుకాకుండా ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా రూ. 75/- లు, రూ. 50/- లు గా రేటును కూడా ప్రభుత్వమే నిర్ణయించి అందరికీ కనెక్షన్ ఇచ్చేట్టుగా చర్యలు చేపట్టాల్సినటువంటి అవసరం ఈ విషయంలో ఉంది కాబట్టి ఈ విషయంలో మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతూ దీని మీద ఒక స్పష్టమైనటువంటి ప్రకటన చేయాలని కోరుతున్నాను.

శ్రీ మేకపాటి గౌతం రెడ్డి(SRI MEKAPATI GOUTHAM REDDY): అధ్యక్షా, సభ్యులు రామకృష్ణా రెడ్డి గారు ఒక ప్రశ్న అడిగారు. He was asking about Supreme Court given orders stating that the Government should not get into cable net work అనేది. అది వాస్తవమే. గత Tamilnadu Government Cable Operation చేయాలనుకున్నప్పుడు, the Hon'ble Supreme Court had objected to this. But, ఇక్కడ ఒకటి చెప్పాల్సిందేమిటంటే, మీ ద్వారా the Government of Andhra Pradesh then applied for a Unified Licence Policy. In the Unified Licence Policy you get IPTV (Internet Protocol T.V.) అనేది వస్తుంది,

which is admissible as per TRAI norms. We got this licence. Unified Licence Policy ద్వారా మనకు, we could lay cables. They have said that there is certain amount of malafide intentions in this fibernet అనే అనుమానం వారు వ్యక్తం చేశారు. I would just like to briefly tell about what this ఫైబర్‌నెట్ వర్క్. ఫైబర్‌నెట్ అనేది, it is a Broad Band based Network Limited అని చెప్పి, Central Government had taken this initiative, that all the Mandals should be connected అని చెప్పి through Internet, and high band width అని. The Government of Andhra Pradesh joined this and they said that they increase the number of requisites specification from simple internet to two, three, triple play లాగా. అంటే, the way they are giving them Internet, Telephone and also Television. So, దాని ద్వారా, the Project got escalated. గతంలో మీరు చెప్పినట్టుగా దాదాపు రూ. 5,350.00 కోట్లు అని మీరు ఏదైతే అన్నారో కేవలం ఆ సి.పి.యు. బాక్సెస్ అంటే, this entire technology runs on GPON (Gigabit Passive Optical Network) అనే technology మీద నడుస్తుంది. Basically, it's called Passive Optical Network. ఈ network మీద so called C.P.U. మీరు ఏదైతే setup box అని అన్నారో, మీరు అనుమతిస్తే, I just want to show to Assembly what it is exactly, so that they can understand this. Actually, this is IPTV Box (ఆ సందర్భంలో గౌరవ మంత్రి గారు setup box తదితర పరికరాలను గౌరవ సభాస్థానం వైపు చూపించి మాట్లాడసాగారు) and this is a stand-alone to your internet and telephone. ఈ రెండు సపరేట్, సపరేట్‌గా మార్కెట్‌లో, this costs about Rs.1,800/- to Rs.2,000/-. ఇదొచ్చి Rs. 1,400/- to Rs.1,500/-. So, totally it will cost about Rs.1,450/- + this will cost about Rs 2,000/-. అంటే, this costs about Rs.3,450/-. మన స్పెసిఫికేషన్స్ ప్రకారం ఇవన్నీ కలిపి ఒకే బాక్స్‌లో with wifi తీసుకునివచ్చి ఇది రూ. 4,400/- లకు అమ్ముకుంటున్నాం. So, against Rs.4,400/- అంటే, I have just taken this as a stand-alone case. మీరెక్కడైనా వెబ్‌సైట్‌లోకి పోయి, ఇవి కనుక IPTV నాకు కావాలంటే, they are quoting this as Rs.2,000/-. The same box what you ask for Wi-Fi, Internet and other things when you ask for it, it is Rs.1,450/-. So, ఇవి రెండు లెక్కేస్తే, it is costing about Rs.3,400/- to Rs.3,500/- దాకా వస్తుంది. But, we have procured this box from dasan, where they have combined both these technologies together for Rs.4,400/-. అంటే, I am just saying what is....... సభకు తప్పనిసరిగా ఇలాంటి అవినీతి ఉందని చెప్పే, మా ముఖ్యమంత్రి గారు దాని నిమిత్తం ఒక సబ్ కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది. ఆ సబ్ కమిటీలో ఈ అంశాన్ని తీసుకొనిపోయి, ఎందుకు జరిగిందిది, అంటే ఉదాహరణకు ఈ వెయ్యి రూపాయలనే మనం పరిగణనలోకి తీసుకుంటే Rs.1,000.00 Crores savings we are going to make up. So, ఇక రాబోయే రూ. 90 లక్షల విలువైన CPU Procurements ఏవైతే ఉన్నాయో, అసలు stand-alone units కు పోయేదానికి, if you can negotiate, అంటే నేను ఊరికే simple mathematics తీసుకుంటే, దీంట్లో మనకు దాదాపుగా రూ.

వెయ్యి కోట్లు డైరెక్టుగా సేవింగ్స్ అనేది కనబడుతుంది. So, ముఖ్యమంత్రి గారు ఏమి కోరుకున్నారో, దానికన్నా ఇంకా ఎక్కువ మిగిల్చేట్టుగా ప్రయత్నం చేస్తాం. తప్పనిసరిగా గౌరవ సభ్యులందరూ ధైర్యంగా ఉండవచ్చు. ఇలాంటి అవినీతి ఏమైనా జరిగి ఉంటే మాత్రం తప్పనిసరిగా చర్యలు దాని మీద తీసుకుంటాం. థ్యాంక్యూ. (హర్షధ్వానాలు).

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ, మేం కొద్దిగా లెక్కల్లో poor. మీరు కొద్దిగా explain చేస్తే మాకందరికీ అర్థమౌతుంది.

శ్రీ మేకపాటి గౌతం రెడ్డి(SRI MEKAPATI GOUTHAM REDDY): చాలా టెక్నాలజీ దాదాపు whole Assembly Session తీసుకుంటుంది.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, ఇది ఎ.పి.స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్ అనే ఒక కంపెనీని గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం స్టార్ట్ చేయడం జరిగింది. వాళ్లు ఏమి చేసినారు, స్టార్ట్ చేసేది కాక వాళ్ల ఉద్దేశం దాంట్లో అంటే, ప్రతి ఒక్క ఇంట్లోకి కూడా ఏదైనా గానీ, టి.వి.గానీ, ఇంటర్నెట్ గానీ, ఇంకొకటి గానీ, కమ్యూనికేషన్స్ యాక్సెస్ అంతా కూడా వాళ్ల చేతుల్లోనే పెట్టుకోవాలనే ఐడియా. దాని వలన ఎవరైతే దేశంలో వివిధ రకాల వ్యక్తులుంటారో, వాళ్లందరిని కూడా కట్ చేసేయడం. కట్ చేసేది కూడా ఏ విధంగా అంటే, పొరపాటున అంటే, ఒక విధంగా బెదిరించే ధోరణికి పోవాలని చెప్పి, పొరపాటున కేబుల్ ఆపరేటర్స్ ఎవరైనా గానీ, ఎక్కడైనా గానీ even పొరపాటున ఎక్కడన్నా లారీ తగిలినా, ట్రాక్టర్ తగిలినా ఫైబర్‌నెట్ వర్క్ కేబుల్ వైరుకు ఇబ్బంది అవుతుంది. ఆ పరిస్థితుల్లో కూడా వీళ్ల మీద నాన్ బెయిలబుల్ కేసులు బుక్ చేయమని ఆదేశాలు. ఆ విధంగా ఆదేశాలు డైరెక్టుగా ఆనాటి ముఖ్యమంత్రి గారి దగ్గర్నుంచి వచ్చినాయి. ఈ రోజు సభకు తెలియజేస్తున్నాను. అంటే ఎవరూ ఉండకూడదు, కమ్యూనికేషన్ అనేది వాళ్ల చేతుల్లోకి వెళ్లిపోవాలి. ఎవరు, ఏ ఛానల్ చూడాలనేది ఇక్కడ నుంచి వీళ్లు డిక్టేట్ చేయాలి, ఎవరు ఏ నెట్ వాడాలనేది కూడా ఇక్కడ నుంచే డిక్టేట్ చేయాలి, ప్రతి ఒక్కటి కూడా అంటే almost ఒక నియంత పాలనకు తీసుకుపోయే పరిస్థితికి ప్రజాస్వామ్యంలో ఎవరికీ అవకాశం ఉండకూడదు, సామన్య మానవునికి reach కాకూడదనే ఉద్దేశంతో చేసినది. అంతటితో కూడా ఆగలేదు. ఎవరికి దీన్ని అప్పజెప్పినది. హరి వేమూరి గారు, రవి వేమూరి గారికి. ఇక వీళ్ల సబ్జెక్ట్ అందరికీ తెలిసిందే. ఎక్కడకు, ఈ సబ్జెక్ట్ చూసుకుంటూ పోతే, ఏది ఇ.వి.ఎమ్. మిషన్లు బాంబేలో తీసివేసిన దగ్గర్నుంచి స్టార్ట్ అవుతుంది. ఇది కాక ఈ మధ్యలోనే ఎన్నికల ముందర.........

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY): దొంగతనం చేసిన కేసు......

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (**SRI BUGGANA RAJENDRANATH**): ఇ.వి.ఎమ్.ను దొంగతనం చేసి, ఇవిగాక **already investigation** జరిగి చార్జ్‌షీట్ అయింటే, ఈ మధ్యలోనే ఎన్నికల ముందర మన గౌరవ ప్రతిపక్షనాయకులు గారు, అప్పటి ముఖ్యమంత్రి గారు **Central Election Commission** దగ్గరకు వీళ్లను తీసుకుని పోతారు. ఎందుకు తీసుకుపోతారంటే, ఇ.వి.ఎమ్.ను ఎట్లా ట్యాంపర్ చేయగలరో చూపిస్తారంట. ఎక్కడన్నా విన్నామా ఇది. అక్కడి కేంద్ర ప్రభుత్వం అధికారులు ఎందుకో అది చూడలేదు గానీ, ఒక వ్యక్తి వచ్చి నేను ఇ.వి.ఎమ్.ను ట్యాంపర్ చేయగలను అని అంటే, మొదట ఆయన మీద కేసు పెట్టి లోపల పెట్టాలి. నీకు ఇ.వి.ఎమ్.ను ట్యాంపర్ చేసేది ఎట్లా తెలుసు అని ప్రశ్నించాల్సి ఉంటుంది. మొన్న దిల్లీలో మళ్లీ ఇ.వి.ఎమ్.ను ట్యాంపర్ చేయగల్గిన వ్యక్తి ఈయన, ఈయన ట్యాంపర్ చేయగల్గుతాడని చెప్పి చూపించడానికి అంటే, ఇది ఎట్ల ఉందంటే, మనకు డెమో లాగా ఉంది. లేబరెటరీకి పోతే డెమాన్‌స్ట్రేటర్ ఉంటాడు కదా, అంటే ఇది ఎట్ల ఉందంటే, బ్యాంకును ఎట్లా దొంగతనం చేయగలరో ఇదిగో ఈ మనిషి చూపిస్తాడు, అన్నట్టుగా ఉంది. అసలు నిజంగా చెప్పాలంటే, పిలుచుకుపోయిన వాళ్లను, వారి వెంట పోయిన వాళ్లను అందరి మీద కేసులు ఫైల్ చేయాలి. ఒక ఇ.వి.ఎమ్.ను ట్యాంపర్ ఎలా చేయాలి అనేది వీళ్లు చేసినది. అంతటితో ఆగలేదు. ఇదే వ్యక్తులకు అంటే, ఏ వ్యక్తులకు ఎవరికి అప్పజెప్పుతున్నాం, ఈ యూనిట్‌ను, ఈ ఎ.పి.స్టేట్ సైబర్‌నెట్ అని ఆలోచించారు. అదికాక దాంతో మరల వదిలిపెడతారా? లేదు. గౌరవ మంత్రివర్యులు చెప్పినట్టుగా ఒక్కొక్క సెటప్ బాక్స్ మీద వేల రూపాయలు ఈ వేల రూపాయలు అన్ని X, వాళ్లు ఏది చేసిన దాని పైన **XXXX** పోతే వేల కోట్లకు తక్కువ ఏది ఉండదు. ఏ అవినీతి చూడండి, వేల కోట్లలోనే ఉంటుంది. అంటే, ఇక్కడ ఏమి ఉంది. వేల కోట్ల అవినీతి ఎట్లా సెటప్ బాక్స్‌లు మామూలుగా బయట బజార్లో దొరికే రేటు కంటే కూడా కొన్ని వేల రూపాయలు ఎక్కువ. అంటే అందాజుగా అది రూ. 2,000/- లకు వస్తుంది. ఆ విధంగా ఎక్కువగా వచ్చిన రూ. 2 వేలు X లక్షలాది మంది, కోట్లాది మంది **forcible** గా అంటే, నచ్చినా, నచ్చకున్నా మీరు తీసుకోవాల్సిందే, ఎందుకు తీసుకోవాలి అంటే, ప్రైవేట్ సిటీ కేబుల్‌ను కట్ చేసేస్తారు, కట్ చేసినప్పుడు ఏమౌతుందంటే **automatic** గా తీసుకోకతప్పదు. అంటే, వేలు, వేలు లెక్కవేసుకుంటూపోతే ఒక ప్రక్క వేల కోట్ల అవినీతి, ఇంకొక ప్రక్క వాళ్లకు నచ్చినది మాత్రమే ప్రజలు చూడాలని, వాళ్లకు నచ్చిన ఛానలే చూడాలి, వాళ్లకు నచ్చిన ఇంటర్నెట్‌దే ఇవ్వాలి.

ఉ 9.40

ఈ విధంగా ఒక నియంత + అవినీతి రెండు క్లబ్బైనది ఏపీ ఫైబర్ నెట్. దీని మీద విచారణ జరుగుతుంది విచారిస్తాము, ఎవరెవరైతే దీంట్లో అవినీతికి పాల్పడ్డారో, మాలఫైడ్ ఇంటెన్షన్‌కి పాల్పడిన వారిని ప్రతి ఒక్కర్ని విచారించిన తర్వాత మొత్తం పబ్లిక్ డొమెయిన్‌లోకి తీసుకొచ్చి, చట్టం తన పని తాను చేసేటట్లు ఏర్పాట్లు చేసే దానికి అన్ని రకాల ఏర్పాట్లు జరిగాయి.

శ్రీ జోగి రమేశ్ (SRI JOGI RAMESH):అధ్యక్షా ఏదో వంద కోట్లో రెండొందల కోట్లో అవినీతి జరిగింది అనుకుంటే వెయ్యి కోట్ల పైన అవినీతి జరిగిందని మంత్రిగారు చెబుతున్నారు. నేను తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని, గౌరవ ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. మీరు ఏ విధంగానైతే చట్టం చేశారో, ఇందులో జరిగిన అవినీతిని బయట పెడుతూనే మరలా ఈ వ్యవస్థ మీద రివర్స్ టెండరింగ్ విధానంలో మీరు ముందుకెళ్లాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని, ముఖ్యమంత్రి గారిని నేను కోరుతున్నాను. గౌరవ మంత్రిగారికి ఇందాక చెప్పాను మరలా చెబుతున్నాను. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయాలు ప్రజల వద్దకు చేరాలి. ఈ ప్రసార మధ్యమాల ద్వారా ప్రతి గడపకి చేరాలి. ప్రతి అక్కకి, ప్రతి చెల్లికి జగన్‌మోహన్‌రెడ్డిగారు ఏమి చేస్తున్నారు, రేపు రాబోయే రోజుల్లో ఏ విధంగా మనకు ఫలాలు అందబోతున్నాయనేది ఈ ఫైబర్‌గ్రిడ్ ప్రాజెక్ట్ ద్వారా ఫైబర్‌నెట్ ద్వారా ప్రతి గడపకు చేరే విధంగా మంత్రిగారు చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మేకపాటి గౌతం రెడ్డి(SRI MEKAPATI GOUTHAM REDDY): అధ్యక్షా క్లారిఫికేషన్ ఏమంటే అవినీతి జరిగింది. If you look అటువంటి ఆర్డర్స్ మొత్తం we have gone through, ప్రస్తుతానికి ప్రొక్యూర్‌మెంట్ చేసింది రూ.8,44,000 మాత్రమే. కానీ గతంలో జరిగిన ఈ ప్రొక్యూర్‌మెంట్ ప్రాసెస్‌ని నేను చూశాను. గతంలో ఏవైతే నెగోషియేషన్స్ చేశారో వాటి గురించి ఈ టెక్నాలజీ గురించి వివరంగా మాట్లాడాలంటే we can take one separate day and I can explain to the Assembly, how these technologies have been selected? పర్టికులర్ టెక్నాలజీని ఎందుకు ఎంపిక చేశారు? And how were the vendors selected? Why particularly a Portugal company had to be placed? Why suddenly the Dasan Company has been given the opportunity? దీని పైన వివరంగా చెప్పాలంటే సగం రోజు పడుతుంది. మీరు అనుమతిస్తే నేను చెబుతాను. We don't have time కాబట్టి, రెండోది దీనికంటే ముందు, సభలో ఉన్న గౌరవ సభ్యులందరికీ ఈ టెక్నాలజీకి సంబంధించిన సినానిమ్స్ ఏమేమి ఉన్నాయనేది తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. For Example, technologies like PON technology. But categorically what we are saying? ముఖ్యమంత్రిగారు అవినీతి జరిగిందని ఆయన ఏది అనుమానిస్తున్నారో అది ఈరోజు నిజంగానే బయట పడింది. దీంట్లో అర్థం కానిది ఏమీ లేదు. ఇదేమి రాకెట్ సైన్స్ కాదు. సింపుల్‌గా అర్థం చేసుకోవచ్చు. ఇదే ఎక్విప్‌మెంట్‌ను మనం ఓపెన్ మార్కెట్లో కొంటే, అది కూడా ఇంటర్నెట్లో కొంటే సింగిల్ పీస్ we are getting at Rs.3500. అదే one crore CPUలను ప్రొక్యూర్ చేసినప్పుడు సగానికి సగం రేటు తగ్గిపోతుంది. రాబోయే రోజుల్లో తప్పనిసరిగా సేవింగ్స్ వస్తాయి. This is a very good system. This broad band system is a very informative system. It is very good for the purpose of Governance. It is good for the purpose of the people also. But at what cost? మళ్లీ నేను చెప్పేది అదే. తప్పనిసరిగా ఇక్కడ జరిగిన అవినీతి పైన క్యాబినెట్ సబ్ కమిటీలో we will establish before it and then the report will be taken up to the higher officers.

శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి (ఆర్కే)(SRI ALLA RAMAKRISHNA REDDY)(RK):అధ్యక్షా సెట్‌టాప్ బాక్సులే కాదు అసలు ఈ సిస్టం మొత్తం మీద కేబుల్ లేయింగ్ దగ్గర నుంచి, చిన్నచిన్న కేబుల్ నెట్‌వర్క్ చేసుకునే వ్యాపారస్తులను ఏ విధంగా భయపెట్టి బెదిరించి వాళ్ల దగ్గర నుంచి లాక్కున్నారు? అదే విధంగా ఈ కేబుల్ లేయింగ్ వీటన్నింటి మీద నాకున్న సమాచారం ప్రకారం సుమారు వెయ్యి కోట్లు అక్కడే అవినీతి జరిగి ఉంటుంది. కూలంకషంగా మొత్తంగా దీనిని బయటకు తీయాలని కోరుకుంటున్నాను. అలాగే గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంటు ప్రొసీజర్స్ కొన్ని చెప్పారు. అవన్నీ వాస్తవం కాకపోతే అక్కడ మరొక చిన్న పాయింట్ మర్చిపోయారని నాకు అనిపిస్తుంది. అదేమంటే వైఫై అదే విధంగా ఇంటర్నెట్ వాటిని పెట్టుకోవచ్చు. కానీ కేబుల్స్‌ని రన్ చేస్తూ ఛానెల్స్‌ని రన్ చేయడం మాత్రం ట్రాయ్ రూల్స్‌కి విరుద్ధం. ప్రభుత్వం అనేది వ్యాపారం చేయకూడదని చాలా స్పష్టంగా ఉంది. అసలు ఈ ఫైబర్‌గ్రిడ్ అనే దానిని ఎవరు ఇన్‌కార్పొరేట్ చేశారు? ఏ ఐఏఎస్ ఆఫీసర్ల మీద ఒత్తిడి తీసుకొచ్చి మరీ గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ పని చేయించాడు? షేర్ హోల్డర్స్ ఎవరున్నారు? అవన్నీ ఒక్కసారి చూస్తే చాలా దారుణంగా ఐఏఎస్ ఆఫీసర్ల మీద ఒత్తిడి తీసుకొచ్చి మరీ చేయించిన అక్రమాలన్నింటినీ బయటకు తీసుకురావాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అంటే సిస్టంని కొలాప్స్ చేశారు, ప్రజాధనం వేల కోట్లను దోపిడీ చేశారు కాబట్టి గౌరవ మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను. సమగ్రమైన దర్యాప్తు చేయించి ప్రజాధనాన్ని కాజేసిన వాళ్లకు ఖచ్చితంగా శిక్షపడే విధంగా మరియు ఆ ధనాన్ని రికవర్ చేసే విధంగా చూడాలి. రాబోయే రోజుల్లో గౌరవ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిగారు తీసుకున్న చర్యల ద్వారా మనం ప్రజా సేవకులం, ప్రజా ధనానికి కాపలాదారులం మాత్రమే అనే పద్ధతిని ప్రజల ముందుకు తీసుకు వెళ్లాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి(DR. GOPIREDDY SRINIVASA REDDY)(నరసరావుపేట): అధ్యక్షా తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేసేదేమంటే నర్సరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో కె-ఛానెల్ అని, కె-ఛానెల్ అంటే కె-ట్యాక్స్‌కి సంబంధించిన వాళ్లకు, కె అంటే కోడెల, కోడెల శివరామకృష్ణ, కోడెల శివప్రసాదరావుగారి కుమారుడు, ఆధ్వర్యంలో ఈ రెండు పట్టణాల్లో అన్ని ఛానెల్స్‌ని పైరసీ చేసి, దాదాపు ఈ దేశంలోనే 70 కోట్ల పైరసీ కేసు సుప్రీంకోర్టులో నడుస్తోంది. పైరసీ చేసి రూ.70 కోట్లు కట్టాలి. అంటే స్టార్ ఛానెల్స్ జీ-ఛానెల్స్ మొత్తం పైరసీ ద్వారా వాళ్లకు సింగిల్ రూపాయి కట్టకుండా, దాదాపు అయిదు సంవత్సరాలపాటు ట్రాన్స్‌మిట్ చేయడం జరిగింది. దీని మీద ఆల్‌రెడీ సుప్రీంకోర్టు డైరెక్షన్ కూడా ఇచ్చింది. ఇప్పుడు వీళ్లందరు పరారీలో ఉన్నారు. తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేసేదేమంటే ఈ కేసును దర్యాప్తు చేసి ఖచ్చితంగా వీళ్లను అరెస్ట్ చేసి దీనికి పూర్తి పరిష్కారమార్గాన్ని కనుగొనాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI MEKAPATI GOUTHAM REDDY: We will take all the complaints into consideration and necessary action will be initiated.

ప్రశ్న నెం.338 (133) **రాష్ట్రంలో భూముల పునః సర్వే**

సర్వశ్రీ కరణం బలరామ కృష్ణమూర్తి, వాసుపల్లి గణేష్ కుమార్, వేగుళ్ల జోగేశ్వరరావు, డా.నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన ఉప–ముఖ్యమంత్రి (రెవెన్యూ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని భూములను పునః సర్వే చేయాలన్న ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

ఇ) రాష్ట్రంలో పునః సర్వే ఎప్పటిలోగా పూర్తవుతుంది?

గౌరవనీయులైన ఉప–ముఖ్యమంత్రి (రెవెన్యూ) (శ్రీ పిల్ల సుభాష్ చంద్రబోస్):

అ) అవునండీ.

ఆ) రాష్ట్రంలోని భూముల రీ–సర్వేను త్వరలో ప్రారంభించడమవుతుంది. రాష్ట్రంలో 236 లక్షల ల్యాండ్ పార్సిల్స్ ఉన్నాయి. కంటిన్యూవస్‌గా ఆపరేటింగ్ రిఫరెన్స్ స్టేషన్ నెట్‌వర్క్ (సిఓఆర్ఎస్) అనే స్టేట్–ఆఫ్–ఆర్ట్–టెక్నాలజీని ఉపయోగించుకుంటూ రీ– సర్వే చేయడమవుతుంది.

ఇ) 2023 నాటికి రీ–సర్వే పూర్తవుతుందని ఒక అంచెన వేయడం జరిగింది.

శ్రీ కరణం బలరామ కృష్ణమూర్తి(SRI KARANAM BALARAMA KRISHNA MURTHY)(చీరాల): అధ్యక్షా సర్వేల విషయానికొచ్చేటప్పటికి మొత్తం రాష్ట్రమంతా ఇదొక పెద్ద సమస్యగా మారింది. గతంలో ఎప్పుడో బ్రిటీష్ వాళ్ల టైమ్‌లో 1900 సంవత్సరం నుంచి 1908 వరకు అప్పుడు సర్వే చేయడం జరిగింది. ఆ తర్వాత మళ్లా ప్రతి ఇరవై ఇరవై అయిదు సంవత్సరాలకు ఒకసారి మనం సర్వే చేయాల్సింది మధ్యలో ఏ ప్రభుత్వం అధికారులో ఉన్నా దానిని పెద్దగా ఎవరూ పట్టించుకోలేదు. దానివల్ల ల్యాండ్ లిటిగేషన్స్ ఎక్కువైపోతున్నాయి. సర్వే కోసం ఆఫీసుల చుట్టు తిరిగి తిరిగి వెక్స్ అయిపోయి, ఈ మధ్యనే 15 రోజుల క్రితం, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా వినోదిరాయునిపాలెమనే గ్రామంలో నడిపినేని రత్తయ్య అనే రైతు ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. అది కూడా ఎక్కడంటే ఎమ్మార్వో ఆఫీసుకు దగ్గర్లో ఉన్న కాంప్లెక్స్‌లో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.

ఉ 9.50

నడిపినేనిరత్తయ్య అనే రైతు తహసీల్దారు కార్యాలయ ప్రాంగణంలో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. కానీ దానిపై ఇప్పటి వరకు అధికారుల స్పందన లేదు. ఆ రైతు కుటుంబానికి నష్టపరిహారం ఇచ్చే విషయంపై గౌరవ మంత్రిగారు చొరవ తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. మాగాణి భూమి 05 ఎకరాల వరకు ఒక బిట్‌గా పెట్టుకుని దానికి ఒక సర్వేనంబరు ఇస్తే బాగుంటుంది. అలాగే మెట్ట భూమి అయితే

10 ఎకరాలు ఒక బిట్‌గా పెట్టుకుని ఒక సర్వే నంబరు ఇస్తే బాగుంటుంది. సర్వే చేసేందుకు అధికారులకు కూడా సులువుగా ఉంటుంది. ఆ విధంగా సర్వే నంబరు సపరేట్ చేసినందువలన లిటిగేషన్స్ తగ్గిపోతాయి. ప్రస్తుతం భూమిపై హక్కు దారులు ఎక్కువగా ఉన్నారు. ఎప్పుడో తాతల కాలం నాటి నుండి ఉండే ప్రాపర్టీకి సంబంధించి వారి పిల్లలకు, వారి నుండి తిరిగి వారి పిల్లలకు మధ్యలో ఇతరులకు అమ్మకాలు జరిపినప్పుడు వచ్చే వారు. ఈ విధంగా హక్కు దారుల సంఖ్య పెరుగుతూ ఉంటుంది. లిటిగేషన్స్ ఎక్కువ అయిపోతున్న కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా క్షేత్ర స్థాయిలో పరిశీలించినట్లైతే ఇటీవల కాలంలో పోస్ట్ల భర్తీ నోటిఫికేషన్ వచ్చింది. మా జిల్లాకు దాదాపు 11వేల పైన పోస్టులు ఉన్నాయి. అందులో చైన్ మెన్ పోస్ట్ అనేది చాలా చిన్నది. ఆ చైన్ లాగుకుంటూ పోవడం అందరకు సాధ్యం అయ్యే పని కాదు. కనీసం మండలానికి ఇద్దరు ఉంటే తప్ప వీలు పడదు ఎక్సర్సైజ్ చేయాలి. బాక్స్ తీసుకు వెళ్లాల్సి ఉంటుంది, చైన్ తీసుకువెళ్లాల్సి ఉంటుది. ఎందుకంటే తీసుకుపోయేందుకు మనుష్యులు లేరు అన్న కారణంగా పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి కనీసం మండలానికి ఇద్దరు అయినా కావాల్సి వస్తుంది. సర్వేల పేరుతో భూ రికార్డులు కూడా మాయం అయిపోతున్నాయి. ఇటీవల కాలంలో ప్రకాశం జిల్లా నా నియోజకవర్గం వేటపాలెం, చినగంజాం మండలాల్లో వెరిఫికేషన్ చేయిస్తే రికార్డులకు రికార్డులే మాయం అయిపోయాయి. కొన్ని సర్వే నంబర్లు అయితే రాజకీయ నాయకుల ప్రమేయంతో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ ప్రకారం ఒకరు భూమి మరొకరి స్వాధీనంలో ఉంటుంది. ఇటువంటి గందరగోళ పరిస్థితులు ఉన్నాయి. లిటిగేషన్స్ ఎక్కువ అయిపోతున్నాయి. భూ యజమానులైన పేద రైతులు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై ప్రత్యేకమైన చొరవ తీసుకోవాల్సిందిగా మనవి చేస్తున్నాను. దీనితోపాటు రెవెన్యూ డివిజన్స్‌లో ఆర్‌ఎస్‌ఆర్ కాని ఎఫ్‌ఎంబీలు కాని చినిగిపోయే దశలో ఉన్నాయి కొన్ని చోట్ల చెదలు పట్టి నంబర్లు సరిగా కనిపించడంలేదు. ఆ రికార్డులను సరిచేసేందుకు మంత్రి గారు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుకుంటున్నాను. కొన్ని చోట్ల బదిలీపై వెళుతున్న లేదా కొత్తగా విధుల్లో చేరుతున్న ఉద్యోగులకు బాధ్యతలు స్వీకరించే సమయంలో సరిగా అప్పగించని కారణంగా రికార్డులు మిస్‌ప్లేస్ అయ్యి ఇబ్బందులు జరుగుతున్నాయి. వీటిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు **(SRI SAMBANGI VENKATA CHINA APPALANAIDU)**(బొబ్బిలి): భూ సర్వే గురించి రైతులు అందరు చాలా దగా పడుతున్నారు. సత్వరమే భూ సర్వే చేయాలి. గత ఐదు, పది సంవత్సరాలుగా చాలా అక్రమాలు జరిగాయి. సర్వే పూర్తి చేసినట్లైతే అక్రమాలకు ఫుల్ స్టాప్ పెట్టినట్లౌతుంది. భూ సర్వే పనులకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి రైతుల భూములపై సర్వే పూర్తి చేసి నిజమైన రైతు పేరుతో రికార్డు దాఖలు పరచే విధంగా చేయాలన్న పరిస్థితి ఉంది. ఈ పనులను సత్వరమే చేపట్టాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కరణం ధర్మశ్రీ**(SRI KARANAM DHARMASRI)**(చోడవరం): అధ్యక్షా, భూ సర్వేకు సంబంధించి నిజంగా మన రాజధాని భూ సర్వే విషయంలో 26 గ్రామాలు సర్వే చేయడానికి..

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ కంక్లూజన్‌కు మీరు వెళ్లాలి..

శ్రీ కరణం ధర్మశ్రీ(SRI KARANAM DHARMASRI): అలాగే అధ్యక్షా, చిన్న మాట.. 26 గ్రామాలు సర్వే చేయడానికి 26మంది సబ్ కలెక్టర్లు, 66మంది సర్వేయర్లును నియమించితే మూడు సంవత్సరాలు పట్టింది. 2015లో ప్రారంభం అయ్యి 2018 డిసెంబర్‌తో ముగిసింది. కాబట్టి ఈ సర్వే పనులను నిబద్ధతతో, నిజాయితీగా చేయాలి. త్వరితగతిన చేసి ఇవ్వాల్సిందిగా ఒత్తిడి చేయకుండా పారదర్శకతతో కూడిన సర్వే చేయాల్సిన నేపథ్యంలో ఉంటే బాగుంటుంది అన్నది నా సూచన. 1.26లక్షల చ.కి.మీ.ల భూమి సర్వే చేయాలి అనుకుంటే కనీసం 10సంవత్సరాలు పడుతుంది. ప్రస్తుతం కంప్యూటర్ , ఆన్‌లైన్ విధానం కూడా అందుబాటులోకి వచ్చినప్పటికీ కొంత సమయం తీసుకుని లోప భూయిష్టం లేకుండా చేసినట్లైతే బాగుంటుందనేది నాఅభిప్రాయం. ఈ విషయం తమద్వారా మంత్రి గారికి తెలియజేసుకుంటున్నాను.

శ్రీ మంతెన రామరాజు (కలవపూడి రాంబాబు) (MANTENA RAMARAJU) (KALAVAPUDI RAMBABU) (ఉండి): అధ్యక్షా, సభకు నమస్కారం. మొట్టమొదటి సారిగా మాట్లాడేందుకు అవకాశం ఇచ్చిన సభాధ్యక్షుల వారికి, మా నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మొదటి సారిగా నన్ను శాసనసభకు ఎంపిక చేసిన నా నియోజకవర్గ ప్రజలకు నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను. రెవెన్యూ బిల్లుపై మాట్లాడేందుకు అవకాశం కోరాను నిన్న సమయం లేనప్పటికీ ప్రస్తుతం నాకు మాట్లాడేందుకు అవకాశం కల్పించారు. అందుకు తమరకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. 1916 నుండి 1926 వరకు అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం సర్వే చేయడం జరిగింది. అప్పటి నుండి రీ సర్వే జరగలేదు. 1916 నుండి 1926 వరకు చేసిన రిజిస్టరునే రెవెన్యూ డిపార్టుమెంట్ గ్రంథంగా భావించి ఆ గ్రంథంపైనే ఆధారపడటం జరుగుతుంది. రీ సర్వే రిజిస్టర్ ప్రకారం అప్పటి భూమిపై హక్కులు కలిగి ఉన్న వారికే పట్టా హక్కుదారులుగా గుర్తించడం జరిగింది. కొన్ని భూములను డాటెడ్ ల్యాండ్స్‌గా గుర్తించి డాట్స్ ఉంచడం జరిగింది. డాటెడ్ అంటే ఏమిటో తెలియని పరిస్థితి ఇప్పటి కొంత మంది అధికారులకు ఉంది. భూమిపై యాజమాన్యపు హక్కులు కలిగిన వ్యక్తులను గుర్తించలేని పరిస్థితుల్లో వెలుగులోకి వచ్చిన భూములు గుర్తించ బడ్డాయి. AWD (Assessed Waste Dry) ల్యాండ్‌గా కొంత డాటెడ్ చేసి కొంత గుర్తించడం జరిగింది. అసలు అది డాటెడ్ ల్యాండా కాదా అన్నది గుర్తించే విధంగా రెవెన్యూ మంత్రి గారు చర్యలు తీసుకోవాలి. అప్పటి నుండి ల్యాండ్ స్వరూపం కూడా నాలుగు ఐదు రకాలుగా మారడం జరిగింది. భూమి లేని వారికి 2.5ఎకరాలు భూమి ఇవ్వడం జరిగింది. అది కూడా రెండు మూడు రకాలుగా ఇవ్వడం జరిగింది. అందులో ఒకటి ఎక్స్ సర్వీసుమెన్‌కు ఇవ్వడం జరిగింది. అలాగే పొలిటికల్ సఫరర్స్ కానీ, ఫ్రీడమ్ ఫైటర్స్‌కు కాని దఫదఫాలుగా భూ పంపిణీ జరిగింది. సరైన క్వాలిటీ పేపర్ కలిగిన డాక్యుమెంట్స్ అప్పటి ప్రభుత్వాలు ఇవ్వలేదు. ఆ పత్రాలు తాకట్టు పెట్టి సహకార సంస్థలలో రుణం పొందడం కూడా జరిగింది. అవి చూస్తే పేపరు క్వాలిటీ సరిగా లేక చిన్నచిన్న ముక్కలుగా పొట్లిపోయి కనిపిస్తున్నాయి. డీ ఫామ్

పట్టాలు కూడా ఫ్రీడమ్ ఫైటర్, పొలిటికల్ సఫరర్, ఎక్స్ సర్వీసుమెన్‌తో పాటు వాల్యూయేషన్ డీ ఫామ్ తోనూ భూ పంపిణీ జరిగింది. నేడున్న ప్రభుత్వాలు చూస్తే ఒక ప్రభుత్వాన్ని మరొక ప్రభుత్వం విమర్శించుకుంటుంది. అలా కాకుండా ఏ ప్రభుత్వం అన్నది కాకుండా రైతులకు మేలు చేసే విధంగా ఉండాలి. 2007లో చేసిన 22-ఎ కానీ, తరువాత కంప్యూటరైజ్ చేసిన సందర్భములో కానీ ఎక్స్‌సర్వీస్‌మెన్ రైతులు మా ఉండి నియోజకవర్గంతోపాటు చాలా చోట్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఇబ్బందులకు గురౌతున్నారు. 2007కు ముందు నుండి కానీ తరువాత కానీ ఏ ప్రభుత్వంలో అయినా రెవెన్యూ కార్యాలయాలకు వెళ్లి రికార్డులు కావాలన్నప్పుడు రకరకాల కారణాలతో లేవు అంటున్నారు. ఏదైతే బెనిఫిట్ ఆఫ్ డౌట్ ఉందో అది రైతుకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలి. గతంలో ఇచ్చిన పట్టాదారు పాసు పుస్తకం పొందినప్పటికీ, టైటిల్ డీడ్ పొందినప్పటికీ, గడచిన 30-40 సంవత్సరాలుగా రిజిస్ట్రేషన్లు కావడం జరిగినప్పటికీ... నిన్న మంత్రి గారు ప్రవేశ పట్టిన బిల్లులో టైటిల్ ఇన్‌ష్యూరెన్స్ పెడుతామన్నారు చాలా సంతోషం. మనం సభలో అనుకుంటున్న విధంగా దిగువ స్థాయి వరకు అమలు జరగటం లేదు. ఏ ప్రభుత్వంలో అయినా రైతుకు ఇబ్బంది జరుగుతున్న మాట వాస్తవమే అని గుర్తించాల్సిందిగా కోరుతున్నాను. 22-ఎ రిజిస్టర్స్ అనేవి ఎక్స్‌సర్వీసుమెన్ సర్టిఫికేట్ అనేది అప్పుడెప్పుడో వచ్చింది సర్టిఫికేట్స్ ఇవ్వమని మా నియోజకవర్గంలో అడుగుతున్నారు. పొలిటికల్ సఫరర్స్ ల్యాండ్స్ కూడా గత 40 సంవత్సరాల ఎక్స్‌సర్వీసుమెన్‌కు సంబంధించి 10 సంవత్సరాల వరకు ప్రభుత్వానికి అథారిటీ ఉంటుంది. తరువాత రైతుకే అధికారం ఉంటుంది. వీటన్నింటినీ 22-ఎ రిజిస్టర్ నుండి తొలగించి బ్యాంకు రుణాలు వచ్చే విధంగానూ మార్ట్‌గేజ్ జరిగే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా లేదా మా ఉండి నియోజకవర్గంలో కాని చెయ్యాలని గౌరవ మంత్రి గారిని మీ ద్వారా కోరుకుంటున్నాను.

ఉ 10.00

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్**(SRI PILLI SUBHASH CHANDRA BOSE):** అధ్యక్షా, ఈ ల్యాండ్ రీ సర్వే ప్రాజెక్టు is a pet project of our Hon'ble Chief Minister. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ఈ ప్రోగ్రామ్‌ని తీసుకుని ఎట్టి పరిస్థితిలో అయినా సరే ల్యాండ్ రీసర్వేను అమలుజరపాలనే పట్టుదలతో, కృతనిశ్చయంతో ఉన్నారు. గౌరవ సభాపతిగారు అనుమతిస్తే రీ సర్వే విషయంలో మరికొన్ని వివరాలను సభకు చెబుతాను. With the permission of the Chair, I will give some more details రీ సర్వే విషయంలో. నిన్ననే చెప్పాను. Total geographical area of our State is about 1.60 lakhs square kilometres including forest area 36,808 square kilometres covering 17,460 Revenue Villages. Out of which area survey of 1.22 lakhs square kilometres is done. అంతేగాకుండా, 49 లక్షల Field Measurement Book (FMB) లు ఉన్నాయి, consisting of 159 lakh sub divisions prepared during the survey conducted from the year 1850 to 1920. మళ్లీ 1960 నుంచి 1980వరకూ చేసిన సర్వే రికార్డ్స్, ఇవన్నీ కూడా. గౌరవ సభ్యులు చెప్పినట్టు 1,42,000 FMB లు చినిగిపోయాయి, క్షీణించిపోయాయి,

మిస్ అయిపోయినవి కూడా ఉన్నాయి. వీటిని పునర్మించాల్సిన అవసరం ఉంది. మొత్తం 17,460లో 1262 గ్రామాల మాప్స్ లేవు. ఇవన్నీ కూడా మిస్ అయిపోయాయి. మొత్తం 1621 రీసెటిల్‌మెంట్ రిజిస్టర్లు, అట్లాగే SFCs కూడా లేవు. ఇవన్నీ కూడా మనం పునర్నిర్మాణం చేసుకోవలసిన అవసరం ఉంది. మనకున్న స్టాఫ్‌ను కూడా చూసుకున్నట్లయితే there are - 945 Surveyors, Deputy Insepctors-20, Assistant Directors & Deputy Directors-154, Computer Draughtsmen, Survey & Land Records Department. There is a proposal for reorganize the Survey and Land Records Department. దాదాపు 11,158 గ్రామాలకు గ్రామ సర్వేయర్లను నియమించాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు. అప్పుడే నోటిఫికేషన్ కూడా ఇవ్వడం జరిగింది. ఇది చిన్న విషయం కాదు. 11,158మంది సర్వేయర్లను గ్రామాల్లో రీసర్వే ప్రోగ్రామ్‌ను కండక్ట్ చేయడానికి నియామకాలు జరగబోతున్నాయి. దానికి నోటిఫికేషన్ కూడా ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, అంతేగాకుండా, పైలట్ స్కీమ్ కింద గుంటూరు జిల్లాలో ప్రయోగాత్మకంగా గతంలో కొన్ని సర్వేలు కూడా చేశారు. 1993లోనే ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఖమ్మం జిల్లాలో ఏడులపురం గ్రామంలో ఒక సర్వేను కండక్ట్ చేశారు. అలాగే 2000లో గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం, చిత్తూరు జిల్లా వెంకటగిరికోట మండలం, కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలంలో కూడా రీసర్వేకు శాంపిల్ సర్వేలు పైలట్ ప్రాజెక్టు కింద చేశారు.

అలాగే భూభారతి ప్రాజెక్టు పేరిట ఒక ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటుచేసి 2005 నుంచి 2009 వరకు మొత్తం నిజామాబాద్ జిల్లాలో వారు కూడా ప్రాజెక్టు సర్వే చేశారు. కొత్త టెక్నాలజీని ఉపయోగించి తెలంగాణ రాష్ట్రంలో కూడా సర్వే చేశారు. అలాగే 2007లో కృష్ణా జిల్లా జగ్గయ్యపేట మండలంలో High Resolution Satellite Image ను ఉపయోగించి మైక్రో పైలట్ సప్లిమెంటరీ సర్వే కూడా చేశారు.

2016లో అనంతపురం, కర్నూలు, విశాఖపట్నం జిల్లాల్లో కూడా మూడు గ్రామాల్లో Electronic Total Station ఉపయోగించి మైక్రో పైలెట్ సప్లిమెంటరీ సర్వే కూడా చేశారు. అంటే ఈ ప్రాజెక్టును మనం ప్రారంభించే ముందు ఇవన్నీ కూడా మానిటర్ చేస్తున్నాం, అబ్జర్వ్ చేస్తున్నాం. పైలెట్ స్కీమ్స్ కూడా వేయడం జరిగింది. అంటే, ఒక పకడ్బందీగా, అనుకున్న కాలంలోనే ఈ సర్వే పూర్తిచేయాలనే ఒక ప్రయత్నం. అదేవిధంగా జగ్గయ్యపేట మండలంలో Continuous Operating Stations (COS) అనే ఒక కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్కడ పైలెట్ ప్రాజెక్టును చేపట్టడానికి టెండర్లు కూడా పిలిచారు. ఇంకా ఆర్థిక శాఖ క్లియర్ చేయాల్సి ఉంది. మొన్ననే ఆర్థికశాఖాధికారులతోను, గౌరవ మంత్రిగారితో కూడా మాట్లాడాం. రెండు మూడు రోజుల్లోనే దానికి క్లియరెన్స్ కూడా రాబోతుంది. క్లియరెన్స్ రాగానే టెండర్లు కూడా తెరిచి వాటి పనులను కూడా పూర్తిచేస్తామని ఈ సందర్భంగా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. నిన్న ఇక్కడ ఆమోదించిన ఈ "ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను" అమలుచేసేటప్పుడు ఇది చాలా అవసరం. అందుచేత గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా పట్టుదలతో ఈ రీసర్వే చేయాలని, దీనికి ఎంత ఖర్చు అయినా కూడా ప్రభుత్వం భరిస్తుంది. మీరు ముందుకు వెళ్లండి

అని మా అందరికీ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. తప్పకుండా చాలా తొందర్లోనే, ఒక అంచనా వేస్తున్నాము. ఇది నేను పక్కా అని చెప్పలేను గానీ, 2023వ సంవత్సరానికల్లా పూర్తి చేయాలనే ఒక తపనతో మేము పట్టుదలతో పనిచేస్తూ ఉన్నాం. బహుశా పూర్తి అవుతుందని ఆశిస్తూ ఉన్నా దయచేసి సభ్యులెవరూ కూడా ఆవేదన చెందొద్దు. కచ్చితంగా పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను.

అలాగే రైతు ఆత్మహత్య గురించి గౌరవ సభ్యులు శ్రీ కరణం బలరామకృష్ణమూర్తిగారు అడిగారు. రైతు ఆత్మహత్యకు సంబంధించి విచారణ చేయవలసిందిగా జిల్లా కలెక్టరుగారిని ఆదేశించడమైనది. అది రాగానే పరిశీలించి వారికి కూడా పరిహారం ఇవ్వడం జరుగుతుంది.

అధ్యక్షా, మా ప్రభుత్వం గ్రామ సచివాలయాల్లో గ్రామ సర్వేయర్లను నియమించడానికి గల కారణాలు కూడా ఇప్పుడే చెప్పాను. సర్వేయర్లకంటే చైన్‌మెన్లను తీసుకుంటే ఎక్కువ ఉపయోగకరంగా ఉంటుందని సభ్యులు చెప్పారు. ఇప్పుడు మనం ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నాము. చైన్‌మెన్లు ఇప్పుడు పెద్దగా అవసరం ఉండదు. సర్వేయర్లే మనకు ఎక్కువ అవసరం. అవసరానికి మించి సర్వేయర్లందరిన్నీ మనం నియమిస్తున్నాము కాబట్టి చైన్‌మెన్లు అవసరం ఉండదు. మనం కొత్త టెక్నాలజీని ఉపయోగిస్తున్నాము, పాత పద్ధతి కాదు. ఈ కొత్త టెక్నాలజీని ఉపయోగించేటప్పుడు ఇంకా అవసరమైతే అధికారులను... మన దేశంలో ఈ "COS" Technology అనేది ఇంకా ఎక్కడా మొదలుపెట్టలేదు. మొట్టమొదటిగా మనమే ప్రవేశపెట్టబోతున్నాం. మలేసియా, సింగపూర్ లాంటి దేశాల్లో అమలు జరిగింది అని తెలిసింది. మరి ఇంత పెద్దయెత్తున మనం ప్రవేశపెడుతున్నప్పుడు అది ఏవిధంగా పనిచేస్తుంది ఒకసారి స్టడీ చేయడానికి అధికారులను మలేసియా, సింగపూర్ దేశాలకు కూడా పంపించి ఒకసారి వారు కూడా ట్రైనింగ్ అయి వచ్చిన తర్వాత చక్కగా దీనిని అమలుచేస్తాం. ఇది గౌరవ ముఖ్యమంత్రిగారి యొక్క pet programme. తప్పకుండా దీనిని త్వరలో పూర్తి చేస్తాం.

MR SPEAKER: LAQ No.1-C

ప్రశ్న నెం. 1–సి (134) **తోటల పెంపకాన్ని ప్రోత్సహించుటకై ప్రణాళిక**

శ్రీమతి జొన్నలగడ్డ పద్మావతి –ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) సింగనమల నియోజకవర్గంలో తక్కువ వర్షపాతం మరియు కరువు పరిస్థితుల కారణంగా రైతులు సాంప్రదాయ వ్యవసాయం మరియు పంటల కంటే ఉద్యానవన పంటలపై ఆసక్తిని మరియు ఉత్సాహాన్ని కలిగి ఉన్న విషయం వాస్తవమేనా;

ఆ) ఉద్యానవన పంటలను ప్రోత్సహించడానికి మరియు సబ్సిడీలు ఇవ్వడానికి పథకాలను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం యోచించిందా?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ కురసాల కన్నబాబు) :

అ) అవునండీ.

ఆ) అవునండీ, వివరాలు క్రింద ఇవ్వడమైంది.

2019-20 కాలానికి, ఉద్యానవన పంటల ఉత్పత్తి & ఉత్పాదకత నాణ్యతను, పెంచడం ద్వారా ఉద్యానవన పంటలను ప్రోత్సహించడానికి సింగనమల నియోజకవర్గంలో దిగువ కార్యక్రమాలను ఉద్యానవన శాఖ క్రింది విధంగా అమలు చేస్తున్నాం. దానికి సంబంధించిన వివరాలు కూడా సభలో సభ్యులందరికీ అందించడం జరిగింది. సాగు విస్తీర్ణాన్ని పెంచడం, ఈ ఒక్క నియోజకవర్గంలోనే 500 హెక్టార్లను తీసుకుంటున్నాం.

వరుస సంఖ్య	అంశం పేరు	యూనిట్	భౌతిక లక్ష్యం
1	విస్తరణ ప్రాంతం	హెక్టారు	500
2	సంరక్షణ సాగు	చదరపు మీటర్లు	8000
3	పోస్టుహార్వెస్ట్ నిర్వహణ	సంఖ్య	2840
4	రైతులకు శిక్షణ	సంఖ్య	100
5	జడ్ఇబిఎ	హెక్టారు	180
6	మైక్రో నీటిపారుదల	హెక్టారు	5680

సదరు పథకాలను అమలు పరచడానికి ప్రభుత్వం రూ. 4366.78 లక్షల బడ్జెట్ కేటాయించింది.

శ్రీమతి జొన్నలగడ్డ పద్మావతి (SMT. JONNALAGADDA PADMAVATHY)(సింగనమల): ధన్యవాదాలు అధ్యక్షా. గత 5 సంవత్సరాల కాలంలో మాకు వర్షపాతం సంతృప్తికరంగా లేకపోవడం, అలాగే మాకు MPR South Canal ద్వారా కేటాయింపులు ఉన్నా గానీ, నీరు అందకపోవడం వల్ల రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. గత ప్రభుత్వంలో మా రైతులకు ఉద్యానవన పంటల సాగు దిశగా ప్రోత్సాహం లభించలేదు. అదే దివంగత నేత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి హయాంలో 2004-2009వరకు శింగనమల నియోజకవర్గంలో ఉద్యానవన పంటలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి MIDH State Plan మరియు RKVY Plans కింద 7,325 మంది రైతులను లబ్ధిదారులుగా చేరుస్తూ రూ.16.68కోట్లు ఆర్థిక సహాయం అందించారు.

ఉ 10.10

అప్పట్లో Fruit Bowl of Andhra Pradesh గా అనంతపూర్‌కు పేరొచ్చింది. రాజశేఖర్ రెడ్డి గారు మరణించిన తరువాత 2009–14 కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇవే పథకాలు వాడుకుంటూ 3,366 మంది రైతులకు మాత్రమే లబ్ధి కలిగేలాగా రూ.3.8 కోట్లు మాత్రమే కేటాయించారు. 2014–19 తెలుగుదేశం ప్రభుత్వంలో ఇవే ప్లాన్స్‌తో 6,288 మంది రైతులను మాత్రమే లబ్ధిదారులుగా చేరుస్తూ రూ.7.52 కోట్లు మాత్రమే కేటాయించారు.

ఉద్యానవన రైతులకు ఎలాంటి నీటి సౌకర్యం లేకుండా కేవలం కొద్ది మేర నీటి వాడకంతో చిరు ధాన్యాలు పండించవచ్చునని అవగాహన కల్పించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. చివరికి no fruit, no bowl లాగా చేశారు.

మన ప్రభుత్వంలో మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్స్ పెట్టాలని కోరుతున్నాను. చిరుధాన్యాలు పండించినపుడు ట్రాన్స్‌పోర్టేషన్‌కు చాలా దూరం తీసుకుపోవడం వల్ల రైతులపై అధిక భారం పడుతుంది.

అదేవిధంగా బత్తాయి, జామకాయ మొక్కలు మా ఏరియాలో ఒకప్పుడు బాగా పండేవి. వాటికి నీరు అందకపోవడం వల్ల ఎంతోమంది రైతులు వలసలు వెళ్లిపోవడం గానీ, ఆత్మహత్యలు చేసుకోవడం గానీ చేశారు.

వేసిన పంటపై రైతులకు ప్రేమ ఉంటుంది. చాలామంది రైతులు వాటర్ ట్యాంకులతో పంటలు పండించడానికి అప్పులు చేసి, ఆ పంటను బ్రతికించుకోడానికి చేసిన ప్రయత్నంలో విఫలం అయ్యే పరిస్థితులు వస్తాయి. ఇటీవల ముకుందాపురంలో కురువ సుబ్బయ్య అనే రైతు చీని పంట సాగు కోసం బోర్లు వేసి...వేసి.. చివరకు అప్పులు చేసి ట్యాంకర్లతో పంట పండించి, చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నాడు. మన గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ గారు ఆ రైతు కుటుంబాన్ని పరామర్శించి 'రాజన్న రైతు బీమా' అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉద్యానవన పంటలకు మళ్లీ రాజన్న వైభవాన్ని తీసుకురావాలని ముఖ్యమంత్రి గారిని, వ్యవసాయ శాఖామంత్రి గారిని కోరుతున్నాను. ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ కురసాల కన్నబాబు **(SRI KURASALA KANNABABU)**: అధ్యక్షా, రాష్ట్రంలో వ్యవసాయ పంటలతోపాటు ఉద్యానవన పంటలను కూడా ప్రోత్సహించాలని గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. ఈరోజు వ్యవసాయం పూర్తిగా నీటి ఆధారంగా ఉండడం, ప్రత్యేకించి కొన్ని జిల్లాల్లో సాగుకు ఇబ్బందులు ఉండడంతో అత్యధికంగా ఆదాయాన్ని ఇచ్చే ఈ పంటలను ప్రోత్సహించాలని గౌరవ ముఖ్యమంత్రి ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు.

గౌరవ శాసనసభ్యురాలు చెప్పినట్లుగా శింగనమల నియోజకవర్గంలో అత్యధికంగా ఉద్యానవన పంటల్ని ప్రత్యేకించి తోటలను సాగుచేస్తున్నారు. 38,573 హెక్టార్లు మేజర్ క్రాప్స్ బనానా, స్వీట్

ఆరెంజ్, దానిమ్మ తోటల్ని సాగుచేస్తున్నారు. గత నలభై సంవత్సరాల్లో అనంతపూర్ జిల్లా ఎప్పుడూ ఎదుర్కోని కరవును ఎదుర్కొంది. దానికి సంబంధించి కేంద్ర బృందం వచ్చి విజిట్ చేసి తక్షణమే సహాయం అందించాలనే ఉద్దేశంతో దాదాపు రూ.900 కోట్ల పైచిలుకు కరవు నిధుల్ని సహకారం అందిస్తే, ఆ మొత్తం నిధుల్ని గత ప్రభుత్వం డైవర్ట్ చేసింది. చివరకు కరవుకు వచ్చిన నిధుల్ని ఖర్చుపెట్టకుండా, తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల ముందు ఏవైతే పథకాలు అనుకున్నారో వాటికి ఈ నిధుల్ని డైవర్ట్ చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితులో ఇబ్బందులు ఏర్పడిన సందర్భాలు చూశాం.

ఈ సంవత్సరంలో గత కొద్ది రోజుల నుంచి కరవు అనేది కొంత తీవ్రంగా కనిపిస్తోంది. ఎక్కడైనాసరే తోటలు ఎండిపోయినా, ఎక్కడైనా తీవ్రమైన నీటి ఎద్దడి వచ్చినా వాటిని కాపాడడానికి వెంటనే చర్యలు తీసుకోమని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. దానిప్రకారం క్రిటికల్ ఇరిగేషన్ కింద ట్యాంకర్ల ద్వారా మామిడి, బత్తాయి తోటలకు నీటిని సరఫరా చేసుకోడానికి రైతాంగానికి ప్రభుత్వం కూడా సపోర్ట్ చేస్తున్నది. గతంలో ఒక ట్యాంకుకు రూ.500 ఇచ్చేవారు, ఈ విషయం మొన్ననే ముఖ్యమంత్రి గారి దృష్టికి వచ్చినపుడు రూ.600 దాకా చేశారు. ఒక రైతుకు ఎకరానికి ఎనిమిది నుంచి పది ట్యాంకుల వరకు ట్యాంకుల ద్వారా నీటిని తీసుకువెళ్లి ఆ చెట్లను కాపాడుకోడానికి క్రిటికల్ ఇరిగేషన్ కింద నిధులు ఇస్తున్నాం. వర్షాలు వచ్చి తోటలను కాపాడగలుగుతామనే వరకు క్రిటికల్ ఇరిగేషన్ కింద ఇస్తున్నాం. ప్రస్తుతం కడప, అనంతపురం జిల్లాల్లో ఈ పరిస్థితులు నెలకొనివున్నాయి. ఈమధ్యనే ప్రకాశం జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో బత్తాయి తోటలు ఎండిపోతున్నాయంటే దానికి కూడా సహాయం చేస్తామని ప్రభుత్వం తరఫున మాటిచ్చాం.

ఇవే కాకుండా ఎక్కడైన తీవ్రమైన కరవు పరిస్థితులు ఉండి, తోటలు మొత్తం ఎండిపోయిన పరిస్థితులు ఉంటే తిరిగి వాటిని కొత్తగా వేసుకోవడం కోసం ప్రభుత్వం పూర్తిగా ఉద్యానవన శాఖ ద్వారా సపోర్ట్ చేస్తుంది. మళ్లీ కొత్తగా మొక్కలు వేసుకొని, కొత్తగా తోటను పెంచుకోవడం కోసం హెక్టార్‌కు రూ.20,000 ప్రభుత్వ సపోర్ట్ చేస్తున్నాం.

ఒకసారి తోట ఎండిపోతే మళ్లీ పెంచి, ఆదాయం వచ్చేటప్పటికి కమర్షియల్‌గా అది సస్టేన్ అయ్యేటప్పటికి ఎంతలేదన్నా ఐదు సంవత్సరాలు పడుతుంది. అందుకే ప్రభుత్వం కూడా సహకారం అందించాలని నిర్ణయం తీసుకుంది.

ఇవేకాకుండా చెట్టు మొదట్లో జివ్వ అనే Starch based granules వేసినట్లైతే వచ్చిన తేమ గానీ, మనం వేసిన నీళ్లు గానీ క్రమంగా ఆ చెట్టు పీల్చుకొనే అవకాశం ఉంటుంది. వీటిని కూడా సబ్సిడీ కింద ఇవ్వడం కోసం నిర్ణయించాం. దాదాపు ఎకరానికి పట్టే ఐదు కేజీలకు యాభై శాతం సబ్సిడీ ఇస్తూ ఉద్యానవన శాఖ నుంచి కూడా ఒక ప్రతిపాదన చేశాం.

చిరు ధాన్యాలను (మిల్లెట్స్) ప్రోత్సహించాలని ఇప్పుడే గౌరవ శాసనసభ్యురాలు చెప్పారు. మొన్ననే వ్యవసాయ మిషన్ మీటింగ్‌లో గౌరవ ముఖ్యమంత్రి గారు అధ్యక్షత వహించి ఆరోజు చాలా స్పష్టంగా చెప్పారు. రాయలసీమలో ఇవాళ ఉన్న పరిస్థితులు, వేరుశనగ రైతులు ఎదుర్కొంటున్న ఒత్తిడులను ఎదుర్కోవాలంటే వారి దృష్టిని చిరుధాన్యాల పంటల వైపు మళ్లించాలి, మిల్లెట్స్‌ను ప్రోత్సహిద్దామని ఒక ప్రణాళికను సిద్ధం చేయమని చెప్పారు, ఆ ప్రకారంగా మేము ముందుకు వెళుతున్నాం. కొన్ని కార్పొరేట్ సంస్థలతో, కొన్ని స్వచ్ఛంద సంస్థలతో చర్చలు జరుపుతున్నాం. పంట వేసిన దగ్గరి నుంచి పంట కొనేవరకు ఒక టైఅప్ చేసి ఆ ప్రాసెసింగ్‌తోసహా అన్నీ చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇచ్చారు. దాని ప్రకారం వర్క్అవుట్ చేస్తున్నాం.

ప్రత్యేకించి మిల్లెట్ బోర్డును కూడా ఈ రాష్ట్రంలో ఏర్పాటుచేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. దాని ప్రకారం వర్క్అవుట్ చేస్తున్నాం. ఎందుకంటే కొంత డైవర్సిఫికేషన్ కావాలి, దానితోపాటు మార్కెటింగ్ సపోర్ట్ కూడా కావాలి. వీటన్నింటినీ సమగ్రంగా తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాం. శింగనమలలో ఏదైతే గౌరవ సభ్యురాలు చెప్పారో కొంతవరకు వాస్తవం. గతంలోనున్న టార్గెట్స్ కన్నా ఇప్పుడు తగ్గాయి. గత ఐదేళ్లలో పెద్దగా అక్కడ తీసుకోలేదు. అయితే అనంతపురం జిల్లాలో రెయిన్‌గన్స్ కోసం రూ.110 కోట్లు, రూ.111 కోట్లు ఖర్చుపెట్టారు. రెయిన్ లేదూ, గన్ లేదూ అన్నట్లుగా చేశారు. నిజానికి రైతుకు క్రిటికల్‌గా అందించాల్సిన నీరు ట్యాంకర్ల ద్వారా ఇస్తున్నాం. తోటలు ఎండిపోతే మరలా తిరిగి వాటిని వేసుకోడానికి డబ్బులు ఇస్తున్నాం. క్రిటికల్ గ్యాప్‌ను, క్రిటికల్ ఇరిగేషన్‌ను సపోర్ట్ చేసే విధానంలో ప్రభుత్వం వెళుతోంది. ఎక్కడైతే ఉద్యానవన పంటల్ని ప్రోత్సహించాల్సిన అవకాశం ఉంటుందో అక్కడ తప్పకుండా చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఉ 10.20

MR SPEAKER: LAQ No.238

ప్రశ్న నెం.238 (135) ఏపి టిడ్కోచే గృహాల నిర్మాణం

సర్వశ్రీ

వేగుళ్ల జోగేశ్వర రావు, ఏలూరి సాంబశివరావు, అచ్చెన్నాయుడు కింజరాపు, ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన పురపాలక పరిపాలన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. రాష్ట్రంలో ఏపి టిడ్కోలో గృహ నిర్మాణానికి సంబంధించిన ధరలు చాలా అధికంగా ఉన్న విషయం వాస్తవమేనా;

ఆ. అయితే, అందుకు గల కారణాలేమిటి;

ఇ. రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో టిడ్కో నిర్మించిన గృహాల వివరాలేమిటి?

గౌరవనీయులైన పురపాలక పరిపాలన శాఖ మంత్రి (శ్రీ బొత్స సత్యనారాయణ) :

అ. అవునండీ.

ఆ. ప్రామాణిక నిబంధన ప్రకారం అవసరం లేని అంశాలను చేర్చడం వల్ల

ఇ. నిర్మించిన గృహాల వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

శాసనసభ ప్రశ్న నెం.238 లోని 'సి' ఖండానికి సమాధానం.

రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో ఏపి టిడ్కో నిర్మించి, పూర్తి చేసిన గృహాల వివరాలను చూపే వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

వరుస సంఖ్య	జిల్లా పేరు	యు.ఎల్.బి పేరు	ప్రదేశం పేరు	పూర్తి చేసిన గృహాల సంఖ్య
1	శ్రీకాకుళం	శ్రీకాకుళం	పాత్రునివలస-I	1280
	మొత్తం			1280
2	విజయనగరం	విజయనగరం	సరియపల్లి	1184
	మొత్తం			1184
3	విశాఖపట్టణం	జివిఎంసి	రాతిచెరువు	224
4	విశాఖపట్టణం	జివిఎంసి	ఆగనంపూడి	288
5	విశాఖపట్టణం	జివిఎంసి	సత్యనారాయణపురం & చిన్నముసిదివాడ	2240
6	విశాఖపట్టణం	జివిఎంసి	సుద్దగెడ్డ	24
7	విశాఖపట్టణం	జివిఎంసి	దువ్వాడ	336
8	విశాఖపట్టణం	జివిఎంసి	భనోజీ తోట	128
9	విశాఖపట్టణం	జివిఎంసి	పైడిమాంబ కాలనీ	48
	మొత్తం			3288
10	తూర్పు గోదావరి	రాజమహేంద్రవరం	బొమ్మూరు	2528
11	తూర్పు గోదావరి	రాజమహేంద్రవరం	తొర్రేడు	896
12	తూర్పు గోదావరి	రాజమహేంద్రవరం	ధవళేశ్వరం	256

13	తూర్పు గోదావరి	రాజమహేంద్రవరం	మోరంపూడి డి బ్లాక్ ప్రక్కన	224
14	తూర్పు గోదావరి	రాజమహేంద్రవరం	నామవరం	672
15	తూర్పు గోదావరి	రాజమహేంద్రవరం	సింహాచలనగర్	48
16	తూర్పు గోదావరి	కాకినాడ	పారలోవ పేట	378
17	తూర్పు గోదావరి	మండపేట	గొల్లపుంత	4064
18	తూర్పు గోదావరి	పెద్దాపురం	వాలు తిమ్మాపురం	1728
19	తూర్పు గోదావరి	పెద్దాపురం	వాలు తిమ్మాపురం	528
20	తూర్పు గోదావరి	అమలాపురం	బొడసకూరు	1632
21	తూర్పు గోదావరి	పిఠాపురం	గొరసా	864
22	తూర్పు గోదావరి	సామర్లకోట	జగ్గమ్మవారి పేట	416
23	తూర్పు గోదావరి	సామర్లకోట	ఉప్పువారి సత్రం	640
24	తూర్పు గోదావరి	రామచంద్రాపురం	కొత్తూరు	1088
25	తూర్పు గోదావరి	మండపేట	గొల్లపుంత	576
	మొత్తం			16538
26	పశ్చిమ గోదావరి	భీమవరం	గునుపూడి-I&II మంటేవారి తోట	4200
27	పశ్చిమ గోదావరి	తాడేపల్లిగూడెం	కొండ్రుపోలు (1, 2 & 3)	3851
28	పశ్చిమ గోదావరి	పాలకొల్లు	పెనుకులపాడు పెదగరువు	3720
29	పశ్చిమ గోదావరి	తణుకు	బాల బాలజీ & ఇందిరమ్మ కాలనీ	420
30	పశ్చిమ గోదావరి	జంగారెడ్డి గూడెం	మార్కండేయపురం	324
31	పశ్చిమ గోదావరి	నిడదవోలు	తిరుగూడెం	580

32	పశ్చిమ గోదావరి	కొవ్వూరు	పెడతల్లపుంట	354
33	పశ్చిమ గోదావరి	ఏలూరు	మాదేపల్లి, పోనంగి రోడ్ & కొత్తూరు రోడ్	228
	మొత్తం			13677
34	కృష్ణా	గుడివాడ	మల్లయ్యపాలెం-II	1120
35	కృష్ణా	మచిలీపట్నం	గొసంగం	48
36	కృష్ణా	విజయవాడ	జక్కంపూడి	1056
37	కృష్ణా	నూజివీడు	ఎం.ఆర్. అప్పారావు కాలనీ	410
38	కృష్ణా	తిరువూరు	పిటి కొత్తూరు	120
39	కృష్ణా	జగ్గయ్యపేట	గురుకుల పాఠశాల	444
40	కృష్ణా	ఉయ్యూరు	జెమిని స్కూల్	240
	మొత్తం			3438
41	గుంటూరు	గుంటూరు	అడవితక్కెలపాడు	3904
42	గుంటూరు	చిలకలూరిపేట	పురుషోత్తపట్నం-I	4410
43	గుంటూరు	పొన్నూరు	నిడబ్రోలు	1726
44	గుంటూరు	తెనాలి	చినరావూరు	848
45	గుంటూరు	సిఆర్‌డిఏ	అనంతవరం	416
46	గుంటూరు	సిఆర్‌డిఏ	నవులూరు	672
47	గుంటూరు	సిఆర్‌డిఏ	పెనుమాక	608
48	గుంటూరు	సిఆర్‌డిఏ	మందడం	448
49	గుంటూరు	సిఆర్‌డిఏ	తుళ్ళూరు	448

50	గుంటూరు	మంగళగిరి	ఆర్.జి.కె కాలనీ	320
51	గుంటూరు	నరసరావుపేట	మునిసిపల్ ల్యాండ్	480
	మొత్తం			14280
52	ప్రకాశం	కందుకూరు	ఉప్పుచెరువు-I	480
	మొత్తం			480
53	నెల్లూరు	నెల్లూరు	వెంకటేశ్వరపురం	4800
54	నెల్లూరు	నెల్లూరు	అల్లిపురం	3168
55	నెల్లూరు	నెల్లూరు	అక్కచెరువుపాడు	576
56	నెల్లూరు	గూడూరు	గాంధీనగర్	5120
57	నెల్లూరు	ఆత్మకూరు	నెల్లూరు పాలెం	1056
58	నెల్లూరు	కావలి	ముద్దూరుపాడు	2112
59	నెల్లూరు	నాయుడుపేట	బైరదవాడ	432
60	నెల్లూరు	సూళ్ళూరుపేట	మన్నపోలురు	192
61	నెల్లూరు	వెంకటగిరి	చెవిరెడ్డి పల్లి	7
	మొత్తం			17463
62	చిత్తూరు	శ్రీకాళహస్తి	సోషల్ వెల్ఫేర్ హాస్టల్ దగ్గర	144
63	చిత్తూరు	శ్రీకాళహస్తి	రాజీవ్ నగర్	416
64	చిత్తూరు	చిత్తూరు	మురుకుంబట్టు	240
65	చిత్తూరు	పుత్తూరు	నందిమంగళం	48
66	చిత్తూరు	పుంగనూరు	ఇత్తూరు	24
67	చిత్తూరు	మదనపల్లి	వెంకప్పకోట	48

	మొత్తం			920
68	కర్నూలు	కర్నూలు	జగన్నాథగట్టు	6080
69	కర్నూలు	అదోని	సిరిగుప్ప రోడ్	3808
70	కర్నూలు	ఎమ్మిగనూరు	మైనారిటీ కాలనీ & శివన్న నగర్	3264
71	కర్నూలు	నంద్యాల	ఎన్ఎం-నగర్	2320
72	కర్నూలు	నంద్యాల	ఎస్ఆర్‌బిసి	2762
	మొత్తం			18234
73	అనంతపురం	తాడిపత్రి	గన్నివారిపల్లి	256
74	అనంతపురం	తాడిపత్రి	గన్నివారిపల్లి	60
75	అనంతపురం	కదిరి	హిందూపూర్ రోడ్	48
76	అనంతపురం	పమ్మిడి	వి.కె. ఆదినారాయణ రెడ్డి కాలనీ దగ్గర	48
77	అనంతపురం	పుట్టపర్తి	కర్నాటక నాగిరిపల్లి	48
78	అనంతపురం	హిందూపూర్	కొటిపి	240
	మొత్తం			700
	వెరశి మొత్తం			91482

గమనిక : గృహాల పూర్తి అయినప్పటికీ, నీటి సరఫరా, అంతర్గత రోడ్లు, విద్యుదీకరణ, మురుగు కాలువలు మొదలైనటువంటి మౌలిక సదుపాయాలు ఇప్పటి వరకు పూర్తి కాలేదు. అందువల్ల గృహాలను ఇప్పటి వరకు అప్పగించడం గానీ మరియు స్వాధీనం చేసుకోవడం గానీ జరగలేదు.

శ్రీ వేగుళ్ల జోగేశ్వర రావు(SRI VEGULLA JOGESWARA RAO)(మండపేట): అధ్యక్షా, పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలనే ఉద్దేశంతో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఐదు లక్షల ఇళ్లను జి+3 మోడల్‌తో షేర్ వాల్ టెక్నాలజితో నిర్మించాలని 300,365,430 చదరపు అడుగులుగా కట్టాలని ఒక నిర్ణయం తీసుకున్నారు. 2008 సంవత్సరంలో మామూలు మోడల్‌తో కట్టాల్సిన ఇళ్లు ఈరోజుకి పూర్తి అవడంతో షేర్‌వాల్ టెక్నాలజీని సెలెక్టు చేసుకున్నారు. నిర్మాణం స్పీడుగా అవడమేగాకుండా, నాణ్యత, మన్నిక బాగుండి స్థలంలో కూడా ఇతర టెక్నాలజీతో కన్నా కార్పెట్ ఏరియా ఎక్కువగా వస్తుంది. Columns, beams ఉండవు కాబట్టి గది వైశాల్యంగా ఉండి గోడలకు మేకు కొట్టడానికి అవకాశం లేకుండా మంచి నాణ్యతతో ఉంటాయి. మంత్రిగారి సమాధానంలో ప్రామాణిక నిబంధనల ప్రకారం అవసరం లేని అంశాలను చేర్చడం వలన ధరలు అధికంగా

ఉన్నాయని చెప్పారు. కానీ సదరు ప్లాట్స్‌లో ధరలు అధికంగా ఏమాత్రం లేవు. సదరు వర్కులన్నీ భారత దేశంలోనే ప్రఖ్యాత సంస్థలైనటువంటి Shapoorji Pallonji, L&T, NCC వంటి సంస్థలు టెండర్ ద్వారా చేపట్టడం జరిగింది. తెలంగాణా ప్రభుత్వం మొదలు పెట్టిన 560చ.అడుగులకు 1033రూపాయలు అంచనా విలువ అయితే అంచనాలో లేని దానికి తెలంగాణా ప్రభుత్వం కొన్ని పనులకు అదనంగా ఇచ్చింది. స్టీలుకు రూ.36, లేబర్ సెస్‌కు రూ.10, డిజైన్ ఫీజు రూ.5లు, సిమెంట్‌లో తేడా రూ.4లు, చెదల మందు రూ.7లు, అదనపు ఎలక్ట్రికల్ పాయింట్స్ కింద మనకు అదనంగా రూ.7లు ఇచ్చు కున్నాం. తెలంగాణా ప్రభుత్వం 560 చదరపు అడుగులు కన్నా మనవి తక్కువ 300 నుంచి 430కట్టడం వల్ల వచ్చినటువంటి తేడా అంటే బాత్‌రూంలు గానీ మిగిలినవి అన్నీ కూడా కిటికీలు, గుమ్మాలు అన్నీ కూడా ఒకేరకంగా ఉంటాయి కాబట్టి ఆ తేడా రూ.112లు ఈ షేర్‌వాల్ టెక్నాలజీతో కట్టిన ఇళ్లలో ఫ్లాట్ల లోపల కారిడార్‌తో సహా vitrified tiles, బాత్‌రూంలో ceramic tiles కిచెన్‌లో గ్రానైట్ ఫ్లాట్ ఫారం, stainless steel sinks, taps, cup boards, atakalu, modular boards, switches, sol wood door frames , Crca doors , ఫ్లాట్ల యొక్క లోపల, వెలుపల గోడలకు రెండు సార్లు పుట్టి పెట్టి మూడు కోటింగ్‌లు ఇవన్నీ కలిపి నాలుగు స్లాబ్‌లు వేయాలంటే గ్రౌండ్ ఫ్లోర్‌కి కూడా ఒక స్లాబ్ వేసినందువల్ల తగిన అదనపు ఖర్చు 268రూపాయలు. ఇవన్నీ చూసుకుంటే, తెలంగాణా ప్రభుత్వ అంచనా విలువ 1596రూపాయలు అవుతుంది. కానీ, మన అంచనా రూ.1585లు మాత్రమే. దీనికి టెండర్ ప్రీమియం, ఎస్కలేషన్ చార్జీలు, సీనరేజ్ చార్జీలు క్వాలిటీ చార్జీలు ట్యాక్సులు కలిపితే రూ.1835 అయింది. గోడ మీద చేయి వేస్తే అత్యంత ధనవంతులు ఉండే ఇంటి గోడకు ఏవిధంగా ఫినిషింగ్ ఉంటుందో ఈ ఫినిషింగ్ కూడా అదే విధంగా ఉండటం నేను కూడా స్వయంగా గమనించాను. టెండర్ పిలిచిన ఫ్లాట్లు 4,62,665. మంత్రిగారి సమాధానం ప్రకారంగా పూర్తి అయిన ఇళ్లు 91,482, శ్లాబులు పూర్తి అయ్యి ఫినిషింగ్ అవుతున్న ఇళ్లు 27వేలు, ఇంకా వివిధ దశల్లో ఉన్నవి లక్షా తొంభైవేలు. ఇందులో మా మండపేట పట్టణంలో 4,064 ప్లాట్లను మేము ఫస్ట్ ఫేజ్‌లో పూర్తి చేసుకోవడం జరిగింది. ఇవన్నీ కూడా transparency గా కులానికి, మతానికి, పార్టీకి సంబంధం లేకుండా ఎవరైతే అర్హులు ఉన్నారో వారందరినీ సెలెక్టు చేసి, వాళ్ల చేతే, లాటరీలు తీయించి లాటరీలో ఏ ఫ్లాటు వస్తే ఆ ఫ్లాటుని అలాట్ చేయడం జరిగింది. ఆనాటి ఆర్థిక శాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గారి చేతుల మీదగా ఫిబ్రవరి 9వ తేదీన వీటిని ఓపెన్ చేయించి, లబ్ధిదారులకు పట్టాలు కూడా ఇవ్వడం జరిగింది. కానీ టిడ్కో అధికారులు 300చదరపు అడుగులకు రూ.2,65,000లు, 430చదరపు అడుగులకు రూ.3,65,000 బ్యాంకు లింకేజి డాక్యుమెంట్ చేసేవరకు ఆ ఫ్లాటులు వారికి హ్యాండోవర్ చేయరు అని చెప్పడం జరిగింది. కానీ ఈలోపల ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిగారు కూడా ఈ ఫ్లాట్స్‌ని ఉచితంగా ఇస్తామని చెప్పినందు వల్ల లబ్ధిదారులు ఎవరూ కూడా బ్యాంకుకి వెళ్లలేదు. నేను మీకు ఈ సందర్భంగా తెలియజేసే విషయం ఏమంటే తెలుగుదేశం ప్రభుత్వం కట్టిన ఇళ్లులను ఈ పేదవారికి అత్యంత సౌకర్యాలతో నిర్మిస్తే ఈ ఫ్లాట్లను ఎక్కువ రేటు అని చెప్పి తప్పుడు ప్రచారం చేయడం. ఇందులో ఏదో తేడా జరిగిందని చెప్పి అపోహ సృ

ష్టించడం సమంజసం కాదు. గౌ. శాసనసభ్యులందర్నీ కూడా ఏవైతే 90వేల ఇళ్లులు పూర్తి అయినవి ఉన్నాయో ఒకసారి స్వయంగా చూసి నిర్ణయాలు కూడా చెబితే బాగుంటుందని చెప్పి నా సూచన.

ఈ సందర్భంగా మంత్రిగారిని మీ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి అయిన ఫ్లాట్లు అన్నీ ఎప్పటి లోగా లబ్ధిదారులకు అప్పగిస్తారు? అంటే ఇక్కడ మంత్రిగారి సమాధానంలో గృహాలు పూర్తి అయినప్పటికి నీటి సరఫరా, అంతర్గత రోడ్లు, విద్యుదీకరణ, మురుగు కాలువలు పూర్తి అవలేదని చెప్పారు. అది వాస్తవ విరుద్ధం. మా మండపేట పట్టణంలోనే 4064 ఫ్లాట్లకు ఈ సదుపాయాలన్నీ పూర్తి అయిపోయాయి. ఇలా రాష్ట్రంలో ఎన్ని ఉన్నాయో నాకు తెలియదు. అందుచేత ఈ రకంగా పూర్తి అయి నవన్నీ కూడా వెంటనే హ్యాండోవర్ చేయడం ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? అని అడుగుతున్నాను. కొన్ని ఫ్లాట్లను వాళ్లు సగంలోనే ఆపేశారు. అవన్నీ కూడా ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?మొదలు పెట్టినవన్నీ ఎప్ప టిలోగా పూర్తి చేస్తారు? మూడవ ప్రశ్న గౌ.ముఖ్యమంత్రిగారు ఉచితంగా ఫ్లాట్లను ఇస్తామని చెప్పి అన్నారో అది 300చదరపు అడుగులు అని చెప్పి నేను బడ్జెట్ ప్రసంగం చదివినప్పుడు నేను విన్నాను సర్. 300చదరపు అడుగులకు ఫ్రీ గా ఇస్తారా? 365,430చదరపు అడుగులు అవి కూడా ఇస్తారా ? లేదా 430నుంచి 300 చదరపు అడుగులు తీసివేసి మిగిలిన 130చదరపు అడుగులు ఇస్తారా అని చెప్పి అదొక ప్రశ్న. నాల్గవది మన గౌ.ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్‌గారు పాదయాత్రలో చెప్పిన ట్లుగా రూ.2300 లబ్ధిదారుడు కడుతున్నారని చెప్పి ఏదైతే అన్నారో అది వాస్తవమా కాదా అని మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ బొత్స సత్యనారాయణ (**SRI BOTCHA SATYANARAYANA**): అధ్యక్షా, గౌరవ సభ్యులు వేసిన ప్రశ్న ధరలు ఎక్కువగా ఉన్నాయని? అవునండి అని నేను చెప్పాను. ఎందుకు అని అడిగితే ప్రామాణిక నిబంధనల ప్రకారం అవసరం లేని అంశాలను చేర్చడం వల్ల అని చెప్పాను. మళ్లీ ఆయన అడిగిన ప్రశ్న ధరలు ఎక్కువగా లేవు దానికి కారణాలు ఏమిటి అని చెప్పి ఆయన sustain చేసి చెబుతు న్నారు. ఆ కాంట్రాక్టర్‌ని పిలిచి మనం explanation అడుగుతాం కదా ఎందుకు ధర పెంచావు, ఎందుకు అయ్యింది, ఎందుకు ప్రామాణికాలు లేవు అని? ఆ కాంట్రాక్టర్ మనకు ఏవిధంగా sustain చేసి సంజాయిషీ చెప్పాలి.. గౌరవ సభ్యులను మీ ద్వారా ఆలోచన చేయమని కోరుతున్నాను. ఇది సభా సంప్రదాయం కాదు. మనం అడిగిన ప్రశ్నకు అది అవునా కాదా అని అనుకున్నప్పుడు ఎందుకు అయింది, ఏమైందని ప్రభుత్వం దగ్గర వివరణ తీసుకోవాలి. నేను చెప్పిన తరువాత చెప్పినా బాగుండేది. అది కూడా కాకుండా ఈ వాల్ మందం ఎంత ఉంది? ఇంత పుట్టి ఏవిధంగా పెట్టారు?

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ వేగుళ్ల జోగేశ్వర రావు మాకు మరలా మాట్లాడటానికి అవకాశం ఇస్తారో లేదో తెలియదు అందుకే నేను ఒకేసారి చెప్పాను అని అన్నారు)

అందుకే ఎక్కువ అయింది. ఆయన ఎందుకు సంజాయిషీ చెప్తున్నారో? ఎందుకు కాంట్రాక్టర్‌కి మద్దతిస్తూ మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడం లేదు.

ఉ 10.30

అధ్యక్షా, పట్టణ ప్రాంతాలలో పేదలకు ఇళ్లు నిర్మించడానికి, కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాసయోజన పథకం క్రింద ఇంటికి రూ.1,50,000చొప్పున మంజూరు చేసింది. దానితోపాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.1,50,000 ఇస్తూ, మౌలికసదుపాయాల కల్పన కూడా ప్రభుత్వమే కేటాయించాలన్నది ఈ పథకం ముఖ్య ఉద్దేశం. దీనికి సంబంధించి 2015-16లో 1,25,000ఇళ్లు, 2017-18లో 3,60,000 ఇళ్లు, 2018-19లో 2,19,718 ఇళ్లు కేంద్రప్రభుత్వం నుండి మంజూరు అయ్యాయి.

అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు 5లక్షల ఇళ్లు కాదు సుమారు 7లక్షల ఇళ్లు మంజూరైనాయి. మంజూరు తీసుకుని 5లక్షల ఇళ్లకు మాత్రమే వారు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చారు. మంజూరు ఇచ్చి కూడా 3,18,000 ఇళ్లు మాత్రమే ప్రారంభించడానికి ఏజెన్సీలకు టెండర్లు ఇచ్చారు. వివిధ దశలలో పనులు జరుగుతున్నాయి. 3,18,000 ఇళ్లు దీనిలో ఉన్నాయి. కానీ 2015లో ఇచ్చినది ఈరోజు వరకూ ఒక్క ఇల్లు కూడా లబ్ధిదారునికి అందలేదు.

అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన దానిలో త్వరితగతిన ఇళ్లు కట్టడానికి షీర్‌వాల్ టెక్నాలజీను ఉపయోగించారన్నారు. ప్రభుత్వం 18 నెలల కాలపరిమితిని నిర్ణయించినప్పుడు మూడు సంవత్సరాల కాలం పట్టింది. టిడ్కో, ప్రధానమంత్రి ఆవాసయోజన పథకం ద్వారా ఈ రోజు వరకూ ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదనేది వాస్తవం. గౌరవసభ్యులు వారి ప్రాంతానికి సంబంధించి ఎవరికీ ఇవ్వలేదని చెప్పారు. ఇదే విధంగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో కూడా ఇవ్వలేదు. దీనికి సంబంధించి వారు ధర కూడా నిర్ణయించారు. చ.అకు రూ.1,500 నుండి రూ.1,600 వరకూ, అంతా కలిపి రూ.1,800 వరకూ అయ్యిందని చెప్పారు. వాస్తవం చూసుకుంటే దీనిలో మూడు కొలమానాలు ఉన్నాయి. 300 చ.అ, 365చ.అ, 430చ.అ, ఆరోజు 300చ.అ.లకు రూ.1,615 నుండి రూ.1,851వరకూ టెండర్లు ద్వారా ఇచ్చారు. దీనిలో ట్యాక్స్‌లు గానీ, మౌలికసదుపాయాలు గానీ ఏమీ లేవు. అవన్నీ కలుపుకుంటే చ.అకు రూ.2,311వరకూ అయ్యింది.

అధ్యక్షా, జగన్మోహన్‌రెడ్డిగారు పాదయాత్రలో చ.అ.కు రూ.2,000 అయ్యిందని చెప్పారన్నారు. ఇదంతా వాస్తవమా అని అడిగారు? అవును ఇది వాస్తవమే. 300 చ.అ తీసుకుంటే, చ.అకు రూ.2,311 లబ్ధిదారుడు కట్టవలసిన అవసరం ఏర్పడింది. అదే 365 చ.అ. తీసుకుంటే రూ.2,224 కట్టాలి. దీనికి సంబంధించి 300చ.అ.లు ఉన్న ఇంటికి మొత్తం రూ.6,55,000, 365 చ.అ.ల ఇంటికి రూ.7,55,000 అదే 430 చ.అ.ల ఇంటికి రూ.8,55,000 ఖర్చవుతుంది. 300 చ.అ ఇంటికి కేంద్ర ప్రభుత్వ వాటాగా రూ.1,50,000, రాష్ట్ర ప్రభుత్వం మౌలికసదుపాయాలను కలుపుకుని రూ.2,40,000 వాటాగా సమకూరుస్తుంది. మిగిలిన రూ.2,65,000ను లబ్ధిదారుడు సొంతంగా గానీ,

లేదా బ్యాంకు రుణం పొందిగానీ వాటాగా పెట్టుకోవాలి. మొత్తం రూ.6,55,000ఖర్చవుతుంది. ఇది వాస్తవం.

శ్రీ వేగుళ్ల జోగేశ్వర రావు(SRI VEGULLA JOGESWARA RAO): (మైకు లేకుండా) ఒకసారి పొరపాటు పడ్డారేమో చూడండి.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, మేమేమీ పొరపాటు పడలేదు. ఆయన ఏమైనా పొరపాటు పడ్డారేమో! వారికి రాసి ఇచ్చారు. రాసి ఇచ్చింది వారు కాంట్రాక్టర్ దగ్గర నుండి తెచ్చుకున్నారో, లేక వారి నాయకుడు చంద్రబాబునాయుడుగారి దగ్గర నుండి తెచ్చుకున్నారో లేక పార్టీ ఆఫీసు నుండి ఇచ్చారో.. గౌరవ సభ్యులు ఇక్కడ సత్యదూరమైన విషయాలు చెప్పి వారి ప్రభుత్వాన్ని కాపాడే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది వాస్తవానికి విరుద్ధం.

అధ్యక్షా, అదేవిధంగా365 చ.అల ఇంటికి కేంద్ర ప్రభుత్వ వాటాగా రూ.1,50,000, రాష్ట్ర ప్రభుత్వం మౌలికసదుపాయాలను కలుపుకుని రూ.2,40,000 వాటాగా సమకూరుస్తుంది. మిగిలిన రూ.3,65,000ను లబ్ధిదారుడు వాటాగా పెట్టుకోవాలి. 430 చ.అ ఇంటికి కేంద్ర ప్రభుత్వ వాటాగా రూ.1,50,000, రాష్ట్ర ప్రభుత్వం మౌలికసదుపాయాలను కలుపుకుని రూ.2,40,000 వాటాగా సమకూరుస్తుంది. మిగిలిన రూ.4,65,000ను లబ్ధిదారుడు వాటాగా పెట్టుకోవాలి. దీని ప్రకారం చూసుకుంటే ఇంతకుముందు చెప్పినట్లుగా ఒక చ.అ.కు హైయ్యస్ట్ రూ.2,311లబ్ధిదారుడు చెల్లించవలసి ఉంటుంది. ఈరకంగా చూసుకుంటే రూ.2311 పడుతుందా లేదా అనేది తెలుస్తుంది. ఇంకా వివరాలన్నీ కావాలంటే తమరి ద్వారా గౌరవ సభ్యులకు పంపిస్తాను. శాసనసభ్యులకు గానీ, ఎవరికైనా కావాలంటే ఫైల్స్ కూడా చూపెడతాము. వాటిలో అబద్ధాలు ఏమీ లేవు. ఇవన్నీ వాస్తవాలని రాష్ట్ర ప్రజానీకానికి తమరి ద్వారా తెలియజేస్తున్నాము. లబ్ధిదారుడు 2,65,000 బ్యాంకులో తీసుకుంటే 20 సంవత్సరాలు నెలకు రూ.3000 కట్టాలి. అంటే ఇది కూడా ఇంటి అద్దె తీసుకున్నట్లే. ప్రతి నెలా కట్టుకునే పరిస్థితి ఏర్పడింది. గత ప్రభుత్వంలో ఈ విధంగా జరిగింది.

అధ్యక్షా, తెలంగాణతో కంపేర్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా ఉంది, తెలంగాణలో తక్కువగా ఉంది ఇది అన్యాయమని అడగవలసినది పోయి తెలంగాణలో 2016-17, 2017-18లో రూ.1209, 2018-19లో రూ.1366 ట్యాక్స్‌లు లేకుండా ఇదే షీర్‌వాల్ టెక్నాలజీ తో వారు కడుతున్నారు. మన ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వంలో చేసిన నిర్వాకం ఏమిటంటే .. 2016-17లో రూ.1905, 2018-19లో రూ.1946 ట్యాక్స్‌లు కాకుండా కడుతున్నారు. ఇంతకు ముందు చెప్పినట్లు రూ.2,311ట్యాక్స్‌లతో కలుపుకుని ఇది వాస్తవం. ఇది నేను ఫ్యాబ్రికేట్ చేసి చెబుతున్నది కాదు. ఎల్ అండ్ టి, షాపూర్జీ పల్లోన్‌జీ వంటి పెద్ద పెద్ద సంస్థల గురించి చెప్పారు. మొత్తం వీటన్నింటికి కలిపి రూ.26,275కోట్లతో టెండర్లు పిలిచారు. 34ప్యాకేజీలు చేశారు. ఈ 34 ప్యాకేజీలలో మొత్తం 9మంది కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. అందులో 23ప్యాకేజీలు వారు చెప్పిన ఎన్.సి.సి.లిమిటెడ్, ఎల్అండ్ టి,

షాపూర్జీ పలోన్‌జీ వాళ్ల ముగ్గురివే ఉన్నాయి. మిగతా వారంతా ఒకటి, రెండు చొప్పున ఉన్నారు. ఇది చాలక టెండర్లలో హైయ్యస్టు ఎంతవేసారంటే 4.43శాతం సగటున చూసుకుంటే సుమారు 4.5 నుండి 5శాతం వరకూ ఎక్సెస్ రేట్లతో ఇచ్చారు. దీనికి ఇచ్చే రూ.23,000కోట్లు ఈ మూడు సంస్థలకు అప్పగించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత మార్పులు వచ్చాయి. టెండర్లలో అవకతవకలు జరిగాయి. ఎస్టిమేట్స్ విపరీతంగా పెంచారు. సామాన్యులు ఇబ్బంది పడే పరిస్థితి తీసుకువచ్చారు. ఇది ఒక రకంగా దోపిడి. బందిపోటుదొంగలు దారి దోపిడి చేస్తారు గానీ, ఇది మొత్తం దోచెయ్యడానికి, దోపిడి చేయడానికి చేసిన కార్యక్రమం. కాబట్టి వారు ఎన్నికల ప్రచారంలో చెప్పిన విధంగా వచ్చిన ఆరోపణలు అన్నింటి పైన దర్యాప్తు చేయడానికి ఒక నిపుణుల కమిటీ ఏర్పాటుచేసింది. కమిటీ రిపోర్టు కూడా వచ్చింది అది కూడా స్టడీ చేస్తున్నాము.

ఉ 10.40

త్వరలోనే ఆ కమిటీ రిపోర్టు ఇచ్చిన ఆధారాలతో అవన్నీ కూడా రద్దు చేస్తూ, రివర్స్ టెండరింగ్‌కి వెళ్తూ, ఆ ఏజెన్సీ వాళ్లు ఎవరైతే ఉన్నారో వారి నుంచి అది రికవరీ చెయ్యడమా, ఏం చెయ్యాలనేది నిపుణులు ఇచ్చిన ఆధారాలతో చేస్తూ, వారిమీద తగిన చర్యలు తీసుకుంటాం. అంతేకాకుండా మండపేట గురించి కూడా చెప్పారు. మండపేటలో 6272 ఇళ్లకు ఫౌండేషన్ వెయ్యడం జరిగింది. అందులో ఇప్పటికే దగ్గరదగ్గరగా 90శాతం పూర్తయినవి 4440 ఇళ్లు. లబ్ధిదారుల గురించి చాలా ఆరోపణలు వచ్చాయి. లబ్ధిదారులు ఇనిషియల్‌గా రూ.500 డిపాజిట్ చెయ్యాలి. లబ్ధిదారుడు డిపాజిట్ చెయ్యలేదు. ఓటరు లిస్ట్ చూసుకుని పేరు రాసేసి ఈ కాంట్రాక్టర్లు, లేకపోతే ఆరోజు పార్టీలో ఉన్న నాయకులు వీళ్లే కట్టేశారు. వీటిమీద చాలా ఆరోపణలు వచ్చాయి. అందుకని సమగ్రంగా ఒక దర్యాప్తు చేస్తూ, ఆగస్టు 15వ తేదీ నుంచి వార్డ్ వాలంటీర్లు వస్తున్నారు. వాళ్లు వచ్చిన తరువాత మళ్లీ ఒకసారి దర్యాప్తు చేయించి అవన్నీ పరిశీలన చేసి ఎవరైతే నిజమైన లబ్ధిదారులు ఉన్నారో అది వాళ్ల పార్టీ వాళ్లు అయినా, లేదు అర్హులైన వారు ఎవరు ఉన్నా వారికి ఇవ్వాలనేది గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం. ఆ ప్రకారం చెయ్యడానికి నిర్ణయించాం. సభ్యులు 300 చ.అ లతో కడుతున్న వాళ్లకి ఉచితంగా కరెంటు ఇస్తామన్నారు అని ఇంకొక విషయం అడిగారు. అవును ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రిగారు కూడా క్యాబినెట్ మీటింగులో నిర్ణయం తీసుకున్నారు. 300 చ.అలతో లబ్ధిదారులు ఎవరైతే ఉన్నారో వాళ్లందరికీ కూడా ఇది అయిన తరువాత ఎంతైతే యూనిట్ కాస్ట్ వస్తుందో, యూనిట్ కాస్ట్ పూర్తిగా ఉచితంగా ఇవ్వాలి. వాళ్లకి మాత్రం ఏవిధంగా భారం అవ్వకూడదు అనే ఉద్దేశంతో నిర్ణయం తీసుకున్నాం. ఆ ప్రకారం 300 చ.అ లతో ఉన్న అన్ని ఇళ్లకి కూడా అర్హులైన లబ్ధిదారులందరికీ కూడా ఉచితంగా ఇవ్వడానికి నిర్ణయించడమైనది. 300 చ.అ ఇళ్లు చిన్నది అవుతుందని ఇక రాబోయే కాలంలో కట్టే కొత్త ఇళ్లులన్నీ కూడా 330 చ.అలతో ఇళ్లు కట్టాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. ఆ విషయాన్ని గత మూడు రోజుల క్రిందట ప్రశ్నకు సమాధానం కూడా చెప్పాము. మీ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి, సభ ద్వారా అందరికీ తెలియజేస్తున్నాం. రాబోయే కాలంలో 330 చ.అలతో కట్టే ప్రతీ

ఇంటిని ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు ఏదైతే 300 చ.అలతో కడుతున్న ఇళ్లు ఉన్నాయో వాటికి మొత్తం ఆర్థిక సహాయంతో ఉచితంగా ఇళ్లు ఇవ్వాలనేది ప్రభుత్వ నిర్ణయంగా తమద్వారా తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

MR.DEPUTY SPEAKER: LAQ No.291

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

Please sit down.

ప్రశ్న నెం. 291(136) రెవెన్యూ అధికారులచే నకిలీ పట్టాల జారీ

శ్రీ జి. వెంకట సుబ్బయ్య, ఎం.ఎల్.ఏ.,
గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని అసైన్డ్ భూములు/ప్రభుత్వ డి.కె.టి పట్టాభూములను రెవెన్యూ అధికారులు నకిలీ పట్టాలను సృష్టించడం ద్వారా అనేక మంది ప్రజలకు మరలా కేటాయిస్తున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా;
ఆ) అయితే, అందుకు సంబంధించి ప్రభుత్వం చేపట్టిన చర్య ఏమిటి?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ)(శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్)

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

MR.DEPUTY SPEAKER: Please sit down. జి.వెంకట సుబ్బయ్యగారు.

(సభ్యులు శ్రీ వెంకట సుబ్బయ్య సభలో అందుబాటులో లేరు)

శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి (SRI KATASANI RAMBHUPAL REDDY)(పాణ్యం): అధ్యక్షా, మీ ద్వారా రెవిన్యూ మంత్రిగారిని కోరేది ఒకటే. కర్నూలు జిల్లా ఓరకల్లు మండలం పూడ్చెల్ల గ్రామంలో విమానాశ్రయానికి ప్రభుత్వ భూములు, దానితోపాటు ప్రైవేటు భూములు తీసుకోవడం జరిగింది. నేను 2009 నుంచి 2014 వరకు అక్కడ శాసనసభ్యునిగా ఉన్నాను. అసైన్‌మెంట్ కమిటీ ఛైర్మన్‌గా నేను ఇచ్చిన భూములు కాకుండా తెలుగుదేశం నాయకులు ఎవరైతే ఉన్నారో వాళ్లు విమానాశ్రయానికి మాత్రం నకిలీ పట్టాలు తీసుకుని మొత్తం ఎయిర్‌పోర్ట్‌లో డబ్బులు కూడా

తీసుకోవడం జరిగింది. ఆల్‌రెడీ మంత్రిగారికి దానిమీద యాక్షన్ తీసుకోమని చెప్పి ఒక రిప్రజంటేషన్ ఇవ్వడం జరిగింది. దానితోపాటు ఇంకొక విషయం కూడా మంత్రిగారిని కోరుతున్నాను . కర్నూలు జిల్లా ఓరకల్లు మండలానికి సంబంధించి రెవిన్యూ మొత్తం ఎక్కడెక్కడైతే మన డిఆర్‌డిఓ కానీ, ఇండస్ట్రియల్ ఏరియా తీసుకుంటే అన్ని భూముల మీద కచ్చితంగా సమగ్రమైన దర్యాప్తు జరిపించవలసిన అవసరం ఉంది. అసైన్‌మెంట్ కమిటీలో ఇప్పుడు ఈ మధ్యనే రెండు సంవత్సరాల క్రిందట ఎక్కడో ఉన్న వాళ్ల తల్లిదండ్రుల పేర్లు, లేకుంటే కర్నూలు టౌన్‌లో అక్కడ ఉండే వాళ్ల పేరిట పట్టాలు ఇవ్వడం జరిగింది. అవన్నీ కూడా సమగ్రంగా విచారించి ఎవరైతే నిజమైన పట్టాదార్లు ఉన్నారో, ఎవరైతే ఆ భూమిలో సాగులో ఉన్నారో వాళ్లకి న్యాయం చెయ్యడం, ఎవరైతే డూప్లికేట్ పట్టాలు తీసుకున్నారో వాళ్లకి డబ్బులు రాకుండా వాళ్లమీద యాక్షన్ తీసుకోవాలని కోరుకుంటూ అదేవిధంగా కర్నూలు టౌన్ గురించి కూడా ఒకసారి రెవిన్యూ మినిష్టర్‌గారి దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. కర్నూలులో 30 సంవత్సరాల క్రింద ప్లాట్లు వేసి చాలామంది చిన్న ఉద్యోగస్తులు కూడబెట్టుకున్న డబ్బుతో పట్టాలు తీసుకోవడం జరిగింది. ఈమధ్యన వాళ్లందరు వచ్చి ఈ పట్టాలు మావి అని వాళ్లందరినీ బెదిరించి ఆ పట్టాలను కాల్చేవిధంగా దానికి రెవిన్యూ అధికారులు కూడా సహకరించిన పరిస్థితి ఉంది. ఎవరైతే 30 సంవత్సరాల క్రిందట ఇళ్ల స్థలాలు కొన్నారో వాళ్లందరికీ న్యాయం చెయ్యాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుకుంటున్నాను.

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి(**SRI CHINTHALA RAMACHANDRA REDDY**): అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో పీలేరు నియోజకవర్గం హెడ్‌క్వార్టర్. గతంలో ముఖ్యమంత్రిగారు కూడా మా పీలేరుకి ప్రాతినిధ్యం వహించారు. పీలేరు పట్టణంలో 60,000 జనాభా ఉన్నారు. ఇక్కడ భూముల విలువ విపరీతంగా ఉన్నాయి. ఒక ఎకరా విలువ రూ.2 కోట్ల నుంచి రూ.4కోట్లు కూడా ఉంది. ఈ పీలేరు పట్టణంలో కొన్ని వందల ప్రభుత్వ డీకెటి భూములు. వంకలు, వాగులు, ఏరు అన్ని పూర్తిగా కబ్జాదారులు స్వాధీనం చేసుకున్నారు. దీనిమీద పుంకాలు, పుంకాలుగా తిరుపతి దగ్గర్లో వార్తలు వచ్చాయి. ఇంతకుముందు ఎవరైతే తహశిల్దారుగా పనిచేశారో, రెవిన్యూ సిబ్బందిగా పనిచేశారో వారు రికార్డులు అన్నీ ట్యాంపరింగ్ చేసి, **seals** తయారు చేశారు. మొత్తం రికార్డులు అన్నీ మార్చేశారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో, తహశిల్దారు కార్యాలయంలో మొత్తం పట్టాలు చేసి కోట్ల రూపాయలకు భూములను అమ్మేసారు. దీనిలో పూర్తిగా రెవిన్యూ సిబ్బంది ప్రమేయం ఉంది. దీనిమీద పలుమార్లు ప్రజలు జిల్లా కలెక్టరు గారికి, ప్రభుత్వానికి కూడా ఈ విధంగా భూములన్నీ అన్యాక్రాంతం చేశారని అర్జీలు పెట్టారు. జగనన్న ఉగాది రోజున పట్టాలు కూడా ఇవ్వాలనుకుంటున్నారు. మొత్తం భూములన్నీ కూడా 10 కి.మీల పరిధిలో కొన్ని వందల ఎకరాలు సుమారుగా రూ.3000కోట్ల నుంచి రూ.5000కోట్ల విలువైన ప్రభుత్వ భూములను ఈరోజు పీలేరు పట్టణంలో ఆక్రమించారు. ముఖ్యంగా ఆ రోజు ఎవరైతే ముఖ్యమంత్రిగా ఉన్న ఆయన ప్రాతినిధ్యం వహించారో ఆయన టైం నుంచి విలువైన భూములన్నీ కూడా ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ నాయకులు గత ఐదు సంవత్సరాలు చూస్తే, చాలా భూములన్నీ

కూడా తెలుగుదేశం ప్రభుత్వంలో ఆక్రమణకు గురయ్యాయి. నేను తమ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేసేది ఏమిటంటే ఉగాది రోజున గౌరవ ముఖ్యమంత్రిగారు 25 లక్షల మంది పేదలకు పట్టాలు ఇవ్వాలని సంకల్పించారు. కాబట్టి ఈ రాష్ట్రంలో అందరికీ కూడా ఇళ్లు ఇవ్వాలని వారు సత్‌సంకల్పంతో ఉన్నారు కనుక మంత్రిగారు దీనిమీద సభాసంఘం వేసి, కచ్చితంగా ఏదైతే డీకేటి భూములు ఆక్రమించుకున్నారో, అన్యాక్రాంతమయ్యాయో అవన్నీ తిరిగి స్వాధీనం చేసుకుంటే కొన్ని వేల మందికి పీలేరు పట్టణంలో పట్టాలు ఇవ్వవచ్చు. ఇళ్లు కట్టించవచ్చు. ఉగాదినాటికైనా మంత్రిగారు స్పష్టమైన హామీ ఇచ్చి ఆ భూములను తిరిగి స్వాధీనం చేసుకుని పేదవారికి ఇంటిపట్టాలు పంచే విధంగా చెయ్యాలి. ఎందుకంటే మీకు మనవి చేసుకుంటున్నాను. ఖాదర్ అనే ఒక తహశీల్దారు ఉన్నాడు. ఆయన రిటైర్ కూడా అయిపోయాడు. పెన్షన్ రాలేదు. అప్పుడు కిరణ్‌కుమార్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి ఆయన పీలేరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. మొత్తం ట్యాంపరింగ్. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో, తహశీల్దారు కార్యాలయంలో ట్యాంపరింగ్. మొత్తం రికార్డులు మార్చేశారు. ఎవరి సర్వే నెంబర్లు ఉన్నాయో, ఎవరి పట్టాలు ఉన్నాయో, ఎవరి పేరు రికార్డులో ఉందో అంతా కూడా అగమ్యగోచరం. ఆ విధంగా పీలేరు తహశీల్దారు కార్యాలయం పూర్తిగా అవినీతిమయం, అక్రమాలమయం అయిపోయింది. కాబట్టి సమగ్ర దర్యాప్తు చేసి, విచారణ చేసి దీనిమీద సభాసంఘం వేస్తే కొన్ని వేలకోట్ల రూపాయల విలువైన భూములంతా కూడా తిరిగి ప్రభుత్వ స్వాధీనం అవుతాయి. మనం పట్టాలు ఇవ్వవచ్చు. ప్రభుత్వ కార్యాలయాలు కట్టవచ్చు. ఇంకా ఇతర ప్రజా అవసరాలకు ఆ భూమిని ఉపయోగించుకునే విధంగా మనం చేసుకోవచ్చు

ఉ.10.50

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్**(SRI PILLI SUBHASH CHANDRA BOSE):** అధ్యక్షా, పేదలకు భూములు ఇచ్చిన విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంది. ఆ భూములను అన్యాక్రాంతం చేసినా, కబ్జా చేసినా బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టమని జిల్లా కలెక్టర్లందరికీ ఆదేశాలు జారీచేయడం జరిగింది. సభ్యులు వేసిన ప్రశ్నలో పర్టిక్యులర్ కేసు వివరాలు లేవు గానీ ప్రభుత్వం దృష్టికి వచ్చిన కొన్ని కేసుల వివరాలను సభ దృష్టికి తీసుకొస్తున్నాను. గౌరవసభ్యులు కాటసాని రాంభూపాల్‌రెడ్డిగారు ఇచ్చిన ఫిర్యాదును జిల్లా కలెక్టరుకు పంపించాం. బాధ్యులపై కేసులు పెట్టడానికి కూడా వెనుకాడే ప్రశ్నే లేదు. పేదవారి భూములు అన్యాక్రాంతమైనా, అధికారులెవరైనా అసైన్డ్ భూములను తిరిగి ఎవరికైనా అసైన్ చేసినా వారిని క్షమించే ప్రశ్నే లేదు. రాంభూపాల్‌రెడ్డిగారి ఫిర్యాదుపైన రిపోర్టు రాగానే బాధ్యులైనవారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం. రామచంద్రారెడ్డిగారు పీలేరు నియోజకవర్గంలో అసైన్డ్ భూములను కబ్జా చేశారని చెబుతున్నారు, ఆ విషయంలో మావద్ద సమాచారం ఏమీ లేదు. ఆ విషయంలో కూడా అదే విధమైన చర్యలు తీసుకుంటాం. పశ్చిమగోదావరి జిల్లా కొయ్యలగూడెంలో క్రిమినల్ కేసు కూడా ఫైల్ చేయడం జరిగింది. Crime No.12/2019 under Section 447, 468, 471 IPC against Kakaraparti Lakshmikantham with regard to Ac.2 covered by RS No. 276-1 of

Parimpudi Village, Koyyalagudem Mandal. ఇటువంటివి జరిగితే కొయ్యలగూడెం మండలంలో క్రిమినల్ కేసు కూడా పెట్టడం జరిగింది. Another case in Koyyalagudem Mandal, Crime No.211/2017 against Mamillapalli Surya Chintamani with regard to 95 cents covered by RS.No.68-5 in Chopparamannagudem Village, Koyyalagudem Mandal. పశ్చిమ గోదావరి జిల్లాలో రెండు క్రిమినల్ కేసులు పెట్టడం జరిగింది. బాధ్యులైన ఏ ఒక్కరినీ కూడా క్షమించే ప్రశ్నే లేదు. ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం పట్టాలిచ్చిన భూమిని ఎవరైనా ఆక్రమించుకున్నా, అధికారులు తప్పు చేసినా, తప్పుడు పట్టాలు జారీచేసినా ఎవరినీ కూడా క్షమించకుండా వెంటనే క్రిమినల్ కేసులు నమోదయచేయమని, చట్టపరమైన చర్యలు తీసుకోమని గౌరవ ముఖ్యమంత్రిగారు ఇటీవల కేబినెట్ సమావేశంలో కూడా స్పష్టంగా చెప్పారు. ఎవరి భూమి అన్యాక్రాంతమైనదో ఆ భూమిని తిరిగి వారికి అప్పగించవలసిందిగా ఆదేశించారు. వారి ఆదేశాలను తప్పకుండా అమలుచేస్తాం. అలాంటి సమస్యలేమైనా ఉంటే మా దృష్టికి తీసుకొస్తే వాటిపై వెంటనే తగు చర్యలు తీసుకుంటాం.

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి(SRI CHINTHALA RAMACHANDRA REDDY): అధ్యక్షా, సభాసంఘం వేయమనండి.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్(SRI PILLI SUBHASH CHANDRA BOSE): అధ్యక్షా, మేం తప్పకుండా చర్యలు తీసుకుంటాం, చర్యలు తీసుకోకపోతే సభాసంఘం వేయమని సభ్యులు కోరవచ్చు. ఇండివిడ్యువల్‌గా అలాంటి కేసులుంటే ప్రభుత్వానికి తెలియజేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

శ్రీ మల్లాది విష్ణు (SRI MALLADI VISHNU): అధ్యక్షా, విజయవాడలో ప్రభుత్వం అసైన్ చేసిన భూమి పట్టాలు పొందిన స్థలాలను వారు తమ కూతుళ్లకు, కొడుకులకు ఇచ్చుకున్నారు. తర్వాత చాలా చేతులు మారాయి. దానిని ఎలా రెగ్యులరైజ్ చేయాలో కేబినెట్‌లో నిర్ణయం తీసుకునే ముందు మంత్రిగారు శాసనసభ్యులతో ఒక సమావేశం నిర్వహిస్తే మా అభిప్రాయం కూడా చెబుతాం. వారు బ్యాంకులకు వెళితే రుణం ఇవ్వడంలేదు. పది సంవత్సరాల తర్వాత జిల్లా కలెక్టర్‌నుంచి అనుమతి తీసుకొని అమ్ముకోవచ్చునని పట్టా వెనుక పేజీలో నిబంధన కూడా ఉంది. మంత్రిగారు మాకు సమయం ఇస్తే అలాంటి విషయాలన్నీ వారి దృష్టికి తీసుకెళ్తామని మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్(SRI PILLI SUBHASH CHANDRA BOSE): అధ్యక్షా, రైతు భరోసా పథకం కూడా అసైన్డ్ ల్యాండ్స్‌కు వర్తింపజేయాలని నిర్ణయం తీసుకున్నాం. వారికి కూడా రైతులతో సమానంగా వచ్చే ప్రయోజనాలన్నీ అందిస్తాం. ఎస్సీ, ఎస్టీల విషయంలో ప్రభుత్వం చాలా కమిట్‌మెంట్‌తో ఉంది. వారికి ఏవిధమైన అన్యాయం జరగకుండా తప్పకుండా ప్రయత్నం చేస్తాం.

శ్రీ సామినేని ఉదయభాను (SRI SAMINENI UDAYA BHANU): అధ్యక్షా, రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో జగ్గయ్యపేట నియోజకవర్గంలో 12మంది ఎస్సీలు,

బీసీలకు ఒక్కొక్కరికి రెండున్నర ఎకరాలు వ్యవసాయ భూమి ఇవ్వగా వారు అందులో గత తొమ్మిది సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటున్నారు. వారికి ఎలాంటి నష్టపరిహారం అందించకుండా, ప్రత్యామ్నాయంగా భూమి కేటాయించకుండా గత ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గృహాల నిర్మాణం కోసం ఆ భూమిని ప్రభుత్వం తీసుకుంది. బాధితులు కోర్టుకు వెళ్లగా సంవత్సరంపాటు స్టే కొనసాగినా, చివరకు ప్రభుత్వం ఆ స్టేను తొలగింపజేసుకున్నది. ఆ కుటుంబాలకు రాజశేఖరరెడ్డిగారి హయాంలో పట్టాలు ఇవ్వడంతో వారు వ్యవసాయం చేసుకుంటూ ఆ కుటుంబాలు వాటిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. జగన్మోహన్‌రెడ్డిగారి ఈ ప్రభుత్వంలో ఎస్సీ, బీసీలకు అన్యాయం జరగకుండా చూడాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మల్లాది విష్ణు (SRI MALLADI VISHNU): అధ్యక్షా, విజయవాడ నగరంలో గతంలో జారీచేసిన పట్టాలమీద ఒక విధానపరమైన ఆలోచన చేయాల్సిన అవసరముంది. కాబట్టి మంత్రిగారు ప్రజల రెస్క్యూకు వచ్చి పరిష్కరిస్తే బాగుంటుందని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్(SRI PILLI SUBHASH CHANDRA BOSE): అధ్యక్షా, ఒకసారి పేదలకు భూమిని అసైన్ చేసినా, ఇళ్ల పట్టాలు జారీచేసినా వారు అమ్ముకోవడం తప్పించి వాటిపై సర్వహక్కులు వారికి ఉంటాయి. గత తెలుగుదేశం ప్రభుత్వం కూడా చాలా మంచి చట్టం చేసింది. దానిని మేం కూడా అప్రిషియేట్ చేస్తున్నాం. ఒకసారి ఇంటి పట్టా ఎవరికైనా ఇస్తే 25 సంవత్సరాలవరకు అమ్ముకోవడానికి వారికి కూడా హక్కు లేదు. వారు, వారి పిల్లలు అనుభవించవచ్చు, దానిలో ఏమీ అడ్డు లేదు. వ్యవసాయ భూమి అయితే రైతు భరోసాతోబాటు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు కూడా వారికి అందుతాయి. వారి విషయంలో ఎపుడూ వెనుకాడే ప్రశ్నే లేదు. వారికి అన్ని హక్కులుంటాయి, వారికి అనుగుణంగా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. If there is any individual case, you please bring to my notice, I will take necessary action. జిల్లా కలెక్టర్లు అందరికీ అసైన్డ్ భూముల విషయంలో చర్యలు తీసుకోమని ఇప్పటికే ఆదేశాలు జారీచేయడం జరిగింది. సభ్యులు ఉదయభానుగారు చెప్పినట్లుగా అసైన్డ్ భూములను ప్రభుత్వం ఏదైనా ప్రజాప్రయోజనార్థం తీసుకుంటే వారికి జీవో ఎంఎస్ నం.259 ప్రకారం కొత్త భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వబడుతుంది.

MR.SPEAKER: Question No.326

ASSISTANCE TO THE UNEMPLOYED YOUTH IN THE STATE

L.A.Q.No.326(137)

Notice given by

Smt Adireddy Bhavani M.L.A.,Sri Mantena Ramaraju M.L.A.,Sri Atchannaidu Kinjarapu M.L.A.,

Will the Minister for Tourism be pleased to state:

a. Whether there is any proposal with the Government to provide assistance to unemployed youth in the State;

b. If so, the District wise details of unemployed youth in the State; and

c. the action taken by the Government in this regard?

YOUTH ADVANCEMENT, TOURISM & CULTURE (Sps. &YS) DEPARTMENT (SRI MUTTAMSETTI SRINIVASA RAO (AVANTHI SRINIVAS) :

a. No, Sir

b. Does not arise.

c. Does not arise.

శ్రీమతి ఆదిరెడ్డి భవాని (SMT. ADIREDDY BHAVANI) (రాజమండ్రి నగరం) : అధ్యక్షా, ధన్యవాదాలు. ఏ రాష్ట్రమైనా ప్రగతిపథంలో ముందుకు వెళ్లాలంటే ఉపాధికల్పన చాలా అవసరం. గత అయిదేళ్లలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే ఎక్కడా కల్పించనటువంటి ఉపాధి అవకాశాలు గత ప్రభుత్వంలో పబ్లిక్ సెక్టార్‌లో, ప్రైవేట్ సెక్టార్‌లో కల్పించడం జరిగింది. అంతకు ముందు 2004లో తీసుకుంటే రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చాలా పరిశ్రమలు మూతపడ్డాయి. ఎంతో మంది ఉద్యోగాలు కోల్పోవడం జరిగింది. అవినీతి కారణంగా ఎన్నో కంపెనీలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లడం చూశాం. ఎంతో మంది పారిశ్రామికవేత్తలు కూడా జైలుపాలయ్యారు. 2004 ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి సంవత్సరం డీఎస్సీలు నిర్వహిస్తామని చెప్పినా కూడా కేవలం ఒకసారే డీఎస్సీ నిర్వహించారు. కానీ తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడుగారి హయాంలో రెండుసార్లు డీఎస్సీ నిర్వహించడం జరిగింది. తద్వారా చాలామందికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగింది. ఏపీపీఎస్సీద్వారా కూడా 20వేల ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగింది. మన రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా కూడా నలభై వేల పరిశ్రమలు తీసుకొచ్చి నాలుగేళ్లలో 5,13,000 మందికి ఉపాధి కల్పించడం జరిగింది.

ఉ 11.00

అధ్యక్షా, బలమైన ఆర్థిక వ్యవస్థ ఉన్న రాష్ట్రాలు కూడా ఇవ్వని విధంగా మనం స్వర్ణాంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగ భృతి ఇవ్వడం జరిగింది. మన పొరుగు రాష్ట్రాలతో పోల్చి చూస్తే, కేరళలో రూ.120/- ఇవ్వడం జరిగింది. అదే విధంగా తమిళనాడులో రూ.300/- ఇవ్వడం జరిగింది. స్వర్ణాంధ్రప్రదేశ్‌లో రూ.1000/- నిరుద్యోగ భృతి ఇవ్వడం జరిగింది. ఏదైతే ప్రభుత్వం 4 లక్షల ఉద్యోగాలిస్తామని చెబుతున్నారో దానిని స్వాగతిస్తున్నాము. 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చినా కూడా మీరు ప్రతీ గ్రామంలో

తీసుకుంటే అందరికీ ఎలకేట్ చేయడం జరగదు. కొంతమందినే అందులో వాలంటీర్స్‌గా తీసుకోవడం జరుగుతుంది. ఇంకా కొంత మంది మిగిలిపోతారు. ఇంకా కొంత మంది నిరుద్యోగులైతో ఉంటారు కాబట్టి వాళ్లందరికీ ఎంతో కొంత నిరుద్యోగ భృతి కల్పించాలని కోరుతున్నాను. ఎందుకంటే వాళ్లకు ఉద్యోగం వచ్చే వరకు ఎంతో కొంత ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందితే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జోగి రమేశ్(SRI JOGI RAMESH): అధ్యక్షా, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు నిజమే. గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు గారు చాలా బాగా ఒకే ఒక్క ఉద్యోగం ఇచ్చారు. వాళ్ల అబ్బాయికి మాత్రం ఒక ఉద్యోగమిచ్చారు. నిజంగా చంద్రబాబు నాయుడుగారిని మీద్వారా ఆయన ఇక్కడ లేరనుకుంటాను, విదేశాల్లో ఉన్నారు. ఒక్క ఉద్యోగం ఇచ్చిన చంద్రబాబు నాయుడు గారికి మీద్వారా సభ ద్వారా అభినందనలు మాత్రం తెలియచేయాలి. అధ్యక్షా, ఇంటికొక ఉద్యోగం ఇస్తాను, నిరుద్యోగ యువకుల్లారా, నాకు ఓటేయండి, మా తెలుగుదేశం పార్టీకి ఓటేయండి, మా సైకిల్ గుర్తుకు ఓటేయండి అని చెబితే నిరుద్యోగ యువకులందరూ నిజమేనని నమ్మి చంద్రబాబు నాయుడు గారికి ఓటు వేస్తే ఒకవేళ ఉద్యోగం ఇవ్వలేకపోతే నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. అధ్యక్షా, నేను అడుగుతున్నాను. పాపం, కొత్తగా ఎంఎల్‌ఏగా వచ్చారు. తెలియక ఏదో రాసిస్తే మాట్లాడవచ్చు గానీ దయచేసి తల్లీ చంద్రబాబు నాయుడు గారు చేసిన మోసాలు, కుట్రలు, దగా నిరుద్యోగులకు చేసిన ఫలితంగా చదువుకున్న పిల్లలకు చేసిన ఆ పాపమే ఈరోజు చంద్రబాబు నాయుడు గారికి 23 సీట్లు రావడానికి కారణం.

అధ్యక్షా, నేను ఒకటే అడుగుతున్నాను. ఇంటికొక ఉద్యోగం ఇస్తామని చెప్పారు. ఉద్యోగం ఇవ్వలేకపోతే నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. దయచేసి మీద్వారా అడుగుతున్నాను. ఎంత మందికి మీరు ఉద్యోగాలు కల్పించారు? ఉద్యోగాలు కల్పిస్తే ఈరోజు నిరుద్యోగులందరూ అలో లక్ష్మణా అని జగనన్న రావాలి. జగన్మోహన్ రెడ్డి కావాలి, ప్రత్యేక హోదా సాధించాలి, ప్రత్యేక హోదాతోనే ఉద్యోగాల కల్పన, జగన్మోహన్ రెడ్డి గారితోనే సాధ్యమని ప్రజలందరూ ఎందుకు భావించారు? ఈరోజున నేను గర్వంగా చెబుతున్నాను. ఈ ప్రభుత్వం, అంటే ఈ ప్రభుత్వంలో మేము కూడా ఎంఎల్‌ఏలము మేము కూడా చెబుతున్నాము. ఈరోజున యాభైరోజుల్లో 4 లక్షల ఉద్యోగాలు ఇప్పించిన ఘనత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి దక్కుతుందని మీద్వారా తెలియచేస్తున్నాను. అధ్యక్షా, ఎన్నో లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పరిశ్రమలు తీసుకుని వస్తాం, పరిశ్రమల్లో ఉదోగాల కల్పనే ధ్యేయంగా జగన్మోహన్ రెడ్డిగారు పని చేస్తున్నారనే దానికి నిదర్శనంగా ఈరోజున తప్పుడు మాటలు, సత్యదూరమైన మాటలు ఈ అసెంబ్లీలో మీద్వారా ప్రజలకు చేరవేయాలని చూస్తే దానిని ఎవరూ కూడా సమర్థించే పరిస్థితుల్లో లేరని మీద్వారా తెలియచేస్తున్నాను. మరొకసారి ఒకే ఒక్క ఉద్యోగం ఇచ్చిన నారా

చంద్రబాబు నాయుడు గారికి వాళ్ల అబ్బాయికి సభ ద్వారా కృతజ్ఞతలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాస రావు (అవంతి శ్రీనివాస్) **(SRI MUTTAMSETTI SRINIVASA RAO (AVANTHI SRINIVAS)** : అధ్యక్షా, ఈ తెలుగుదేశం పార్టీ వాళ్లకి సెల్ఫ్‌గోల్స్ వేసుకోవడం బాగా అలవాటైంది.

("మొన్నటిదాకా మీరు ఎక్కడున్నారు" అని టిడిపి సభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు అన్నారు)

ఆ విధంగా అంటే చంద్రబాబు నాయుడు గారు కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చారు. మా బలరామకృష్ణమూర్తి గారు కూడా కాంగ్రెస్ నుంచి వచ్చారు.

అధ్యక్షా, ఎర్రన్నాయుడు గారు నాకు మంచి మిత్రుడు. ఆయన కూతురంటే నాకు కూతురు లాంటిది. భవాని గారు ఈ అసెంబ్లీలో మొదటిసారి ఎన్నికయ్యారు. ఆవిడకి ఏదో రాసిచ్చారు. అడిగారు. సంతోషం.

శ్రీమతి ఆదిరెడ్డి భవాని **(SMT. ADIREDDY BHAVANI)** : (మైకు లేకుండా): మీకు కూడా రాసిచ్చారు కదా?

శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాస రావు (అవంతి శ్రీనివాస్) **(SRI MUTTAMSETTI SRINIVASA RAO (AVANTHI SRINIVAS)**: నేను ఏమీ రాసుకోలేదు. నేను 40 సంవత్సరాల నుంచి రాజకీయాల్లో ఉన్నాను తల్లీ. తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టో ప్రకారం 2014–15లో నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. నాలుగు సంవత్సరాలు గుర్తుకు రాలేదు. ముఖ్యమంత్రి యువనేస్తం కింద 2018–19 సంవత్సరం అక్టోబర్ నుండి కేవలం ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి నిరుద్యోగ భృతిని ఇవ్వడం మొదలు పెట్టారు. ఈ రాష్ట్రంలో మొత్తం నిరుద్యోగ యువత 10 లక్షల మంది ఉన్నారు. పది లక్షల మంది ఉంటే వారిలో 4.20 లక్షల మందికి మాత్రమే నిరుద్యోగ భృతి అందించారు. 2018–19 సంవత్సరంలో బడ్జెట్‌లో రూ.1000 కోట్లు పెట్టారు. వాస్తవానికి ఇచ్చింది మాత్రం రూ.220 కోట్లు. సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు కూడా ఈ విషయం తెలుసుకోవాలి. 2019–20 సంవత్సరంలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో నాలుగు నెలలకు గాను రూ.399 కోట్లు ప్రతిపాదించారు. దానిలో రూ.128 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. అంటే ఇప్పటి వరకు రూ.353 కోట్లు ఖర్చు పెట్టారు. 5 సంవత్సరాల్లో రూ.5000 కోట్లు ఇస్తామని చెప్పి రూ.350 కోట్లు ఇచ్చి మేము నిరుద్యోగ భృతి ఇచ్చేశాము ఓ.... అని శ్రీకాకుళం దాకా వాళ్లు సాగదీస్తున్నారు. ఇప్పుడే గౌరవ సభ్యులు చెప్పారు. మా ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత కేవలం ఈ 50 రోజుల్లో 4 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడానికి వారికి జీతభత్యాల నిమిత్తం రూ.1200 కోట్ల నిధులు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. వారిలో 1,33,000 మంది

నిరుద్యోగ యువతకు గ్రామవార్డు కార్యదర్శులుగా ఉద్యోగాలు కల్పిస్తూ వారికి నెలకు రూ.15,000 చొప్పున వేతనం చెల్లించడం జరుగుతుంది. అలాగే 2 లక్షల 47 వేల మందికి గ్రామ వాలంటీర్లుగా ఉద్యోగాలు కల్పిస్తూ వారికి నెలకు రూ.5000 చొప్పున వేతనం చెల్లించడం జరుగుతుంది. ఇప్పటికే ఇంటర్వ్యూలు జరుగుతున్నాయి. వచ్చే నెలలో మొదలవుతుంది. అలాగే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా ప్రతీ పార్లమెంటు నియోజక వర్గంలో ఒక స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్ ఏర్పాటు చేసి వీళ్లందరికీ స్కిల్ డెవలప్‌మెంటులో ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుంది. ఎందుకంటే ప్రభుత్వం కొత్తగా ఒక పాలసీని పట్టుకొచ్చింది. 75 శాతం ఉద్యోగాలన్నీ లోకల్ పీపుల్‌కి పరిశ్రమల్లో ఉద్యోగాలివ్వాలని దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ పాలసీని తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని యువత తరఫున ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను. ప్రతీ జిల్లాలో ఒక యూత్ ఐకాన్‌ను పెట్టి వారి ద్వారా యూత్‌కి మంచి కార్యక్రమాలు చేయాలని ఎప్పటికప్పుడు అనుకుంటున్నాము. అలాగే స్పోర్ట్స్, టూరిజమ్‌కి ఒక అంబాసిడర్‌ను పెట్టి వారి ద్వారా మంచి కార్యక్రమాలను చేయాలని దానికి ఒక యూత్ కేలండర్‌ని కూడా ఇవ్వడం జరుగుతుంది.

అధ్యక్షా, గౌరవ సభ్యులు సత్యదూరమైన విషయాలు మాట్లాడారు. రాజశేఖర్ రెడ్డి గారు ఉన్నప్పుడు చాలా పరిశ్రమలు మూతపడ్డాయి అన్నారు. అప్పుడు భవానీ గారి వయస్సు ఎంతుంటుందో నాకు తెలియదు. అమ్మా, మనం రాజకీయ పార్టీల్లో ఎక్కడున్నప్పటికీ కొంత మంది నాయకులు ఉంటారు. ఎన్‌టి రామారావు గారు ఒక సోషల్ రిఫార్మర్. దానిని కాంగ్రెస్ వాళ్లు కూడా ఎవరూ కాదనలేరు. అలాగే రాజీవ్ గాంధీ గారు ఈ దేశానికి ఎలక్ట్రానిక్స్‌లో విప్లవం తీసుకుని వచ్చిన వ్యక్తి పేద ప్రజల సంక్షేమం కోసం భారతదేశంలోనే ఏ నాయకుడు చేయని విధంగా తప్పనిసరిగా ప్రతీ పేదవాడు బాగుండాలని కోరుకుని అత్యధిక పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు. ఎక్కువ మందికి ఉద్యోగాలు కల్పించింది రాజశేఖర్ రెడ్డి గారు. ఎక్కువ మందికి ఆరోగ్య ప్రదాత, చాలామంది సామాన్య పిల్లలు ఈరోజున డాక్టర్లు, ఇంజనీరింగ్ చదువుకుంటున్నారంటే ఆ ఫీజు రీయింబర్స్‌మెంటు పెట్టడం వలన. ఈ విధంగా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పెట్టిన అటువంటి మహానేత కాబట్టి ఒక నాయకుడి పేరు మీద ప్రాంతీయ పార్టీ పెట్టడం, పది సంవత్సరాల్లో వారి అబ్బాయి ముఖ్యమంత్రి కావడమనేది దేశ చరిత్రలో ఎక్కడా జరగలేదు. కాబట్టి ఎంఎల్ఏలు....

(టిడిపి సభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు చే అంతరాయం)

ఒక్క నిమిషం. ఎంఎల్ఏ గారూ మీ చరిత్ర కూడా నాకు తెలుసు. చెబితే బాగోదు. గౌరవ సభాపతి గారూ నేను చెప్పేది ఏమిటంటే స్వామి వివేకానంద ఒక మాట చెప్పారు. Youth is the hope of the Nation. You can do anything and everything. Nothing is impossible, arise and awaken

yourself అని చెప్పారు. గౌరవ శాసనసభ్యులకు నేను చెప్పేది ఏమిటంటే యువతను మంచి మార్గంలో పెట్టాలని మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక మంచి నిర్ణయం తీసుకున్నారు. మద్యపానానికి దూరంగా ఉంచాలని, బెల్టుషాపులను రద్దు చేయాలని, వాటితోబాటు యూత్ కార్యక్రమాలు చేయాలని గౌరవ శాసనసభ్యులు వారి వారి నియోజక వర్గాల్లో పాల్గొని యువతను మంచి మార్గంలో నడిపించడానికి కృషి చేయాలని వాటిల్లో 21 క్యాలండర్స్ ఇచ్చాము. World Health Day, World Commonwealth Day, Anti-terrorism Day, World no-tobacco Day, World Blood Donor Day, International Day of Yoga, International Day Against Drug Abuse And Illicit Trafficking, World Population Day, World Natural Conservation Day, Organ Donation Day, World Heart Day, Gandhi Jayanti, National Integration Day, National Constitution Day, World AIDS Day, Human Rights Day, National Youth Day, Indian Republic Day, National Science Day, International Women's Day, World Consumer Rights Day. ఈ విధంగా తప్పనిసరిగా మంచి పాలసీతో ఈ ప్రభుత్వం వస్తున్నది.

ఉ 11.10

ఇలాంటి మంచి పాలసీలతో ఈరోజున ప్రభుత్వం ముందుకొస్తోంది. ఎందుకంటే మన రాష్ట్రానికి యువకుడు, ఉత్సాహవంతుడు, డైనమిక్ లీడర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. పేద ప్రజలకు మేలు చేయాలని ఆలోచించే ప్రభుత్వం ఇది. అంతేగానీ గత ప్రభుత్వం మాదిరిగా సూటుబూటు వేసుకుని వచ్చి, డబ్బులున్న వాళ్లను ఇంకా డబ్బున్న వాళ్లుగా చేయడం, పేదవాళ్లను ఇంకా పేదవాళ్లుగా చేసే ప్రభుత్వం ఈ ప్రభుత్వం కాదు. తప్పనిసరిగా రాబోయే రోజుల్లో ఈ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువత మొత్తం కూడా ఒక సినిమాలో చెప్పినట్లు కాలర్ ఎగరేసుకుని గర్వంగా తిరిగే విధంగా మా జగన్‌మోహన్‌రెడ్డి గారి పరిపాలన ఉంటుందని తెలియజేసుకుంటూ, వాళ్ల గురించి ఏమి బాధపడవద్దని, ఎందుకంటే వాళ్లకు(టిడిపి పార్టీ సభ్యులను ఉద్దేశించి) తెలుసు విశాఖపట్నంలో ఉద్యోగాలను అడిగితే చంద్రబాబు నాయుడుగారు ఎమ్మెల్యేలను తిట్టడం, మినిష్టర్లను తిట్టడం, ఎంపీలను తిట్టడం, ఇవన్నీ కూడా ప్రజలకు తెలుసు. కాబట్టే మిమ్మల్ని అక్కడ ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు. ఇప్పటికైనా మీరు ఆత్మ పరిశీలన చేసుకుని ఈ సెల్ఫ్‌గోల్ వేసుకునే కార్యక్రమం తగ్గించుకోవాలి. ఎందుకంటే ఈ ప్రభుత్వం ఏర్పడి 45 రోజులయింది, ఎందుకు అంత తొందర? తప్పనిసరిగా ఈ ప్రభుత్వం యువత ఉపాధికి చిత్తశుద్ధితో కట్టుబడి ఉందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ మంతెన రామరాజు (కలవపూడి రాంబాబు) **(MANTENA RAMARAJU) (KALAVAPUDI RAMBABU):** అధ్యక్షా ధన్యవాదాలు. గత ప్రభుత్వం అంతకు ముందు ప్రభుత్వం, తీసుకున్న నిర్ణయాల మేరకు అప్పటి ప్రభుత్వాలు ఇంజనీరింగ్ కళాశాలలకు, పాలిటెక్నిక్ కళాశాలలకు అనుమతినివ్వడంతో, అలాగే ఫీజు రియంబర్స్‌మెంటును అమలు చేయడంతో ఎక్కువ మంది యువత ఎడ్యుకేషన్ పరంగా చదువుకుని, అందరు కూడా ఉపాధి లేకుండా, ఏదైతే చదువుకోవడానికి అవకాశం ఉండటం, ఫీజు రియంబర్స్‌మెంటుగానీ, అప్పట్లో ఇంజనీరింగ్ కళాశాలలకు పర్మిషన్స్ రావడంతో ఎక్కువ మంది ఉపాధి లేని విద్యార్థులు చాలా మంది ఉన్నారు. చదువు పూర్తయ్యి ఇంజనీరింగ్ విద్యను పూర్తి

చేసిన వాళ్లు కూడా ఈరోజు రూ.10 వేల జీతం రాని పరిస్థితుల్లో ప్రస్తుతం మన రాష్ట్రం ఉంది. అయినప్పటికీ గత ప్రభుత్వంలో ఎవరైతే నిరుద్యోగులు ఉన్నారో వారికి ఉపాధి అందేవరకు నిరుద్యోగ భృతి క్రింద మొదట వెయ్యి రూపాయలుగా ప్రారంభించి, రూ.2 వేలను అందించడం జరిగింది. గత ఎన్నికల్లో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి ఇంకా ఎక్కువగా వస్తుందని ప్రజలందరూ భావించారు. గత ప్రభుత్వంలో సుమారు ఆరు లక్షల మందిని నిరుద్యోగులుగా గుర్తించి నిరుద్యోగభృతిని ఇవ్వడం జరిగింది. తమరి ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, గత ప్రభుత్వం ఏదైతే మంజూరు చేసిందో దానిని ఇప్పటి ప్రభుత్వం కొనసాగించాలని కోరడం జరుగుతుంది. ప్రతి గ్రామంలో కూడా గ్రామ వాలెంటీర్ల వ్యవస్థను ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. గత ప్రభుత్వం గుర్తించిన నిరుద్యోగులను గ్రామ వాలెంటీర్లుగా తీసుకోవాల్సిందిగా గౌరవ మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను. 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డిగారు ప్రారంభించిన ఆరోగ్యశ్రీ గానీ, ఫీజు రియంబర్స్‌మెంటు పథకం గానీ, 2009లో ఉన్న ప్రభుత్వం గానీ, 2014లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం గానీ ఆయా స్కీములను కొనసాగించడం జరిగింది. అదే విధంగా గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కూడా ప్రస్తుతం ప్రభుత్వం కొనసాగిస్తుందని ఆశిస్తూ కొనసాగించాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి ఆదిరెడ్డి భవాని **(SMT. ADIREDDY BHAVANI)**: ధన్యవాదాలు అధ్యక్షా ముందుగా మంత్రిగారు మాట్లాడుతూ, నాన్నగారు మంచి మిత్రులు అంటూనే నేను రాసుకొచ్చానని అంటున్నారు. మంత్రిగారు కూడా రాసుకుని వచ్చే సభలో చదువుతున్నారు. న్యూ కమ్మర్స్‌ని ఎంకరేజ్ చేయాల్సిందిగా సభను కోరుతున్నాను. అదేవిధంగా మంత్రిగారు 10 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు, వారిలో 4 లక్షల మందికి ఉద్యోగావకాశాలను కల్పిస్తామంటున్నారు. మేమైతే ప్రభుత్వం ముగింపులో రూ.2 వేలు నిరుద్యోగభృతిని ఇవ్వడం జరిగింది. చిత్తశుద్ధి ఉంటే ఆ రెండు వేలు కాస్త పెంచమని కోరుతున్నాము. మిగిలిన వాళ్లకు కూడా నిరుద్యోగ భృతిని మంజూరు చేస్తే వాళ్లు కూడా చాలా సంతోషిస్తారు.

శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాస రావు (అవంతి శ్రీనివాస్) **(SRI MUTTAMSETTI SRINIVASA RAO (AVANTHI SRINIVAS)**: అధ్యక్షా ఇప్పుడే చెప్పాను వెయ్యి కోట్లు ఇస్తామని వాగ్ధానం చేసి కేవలం రూ.200 కోట్లు మాత్రమే మంజూరు చేశారని, అంటే సంవత్సరానికి రూ.1000 కోట్లు చొప్పున అయిదు సంవత్సరాలకు రూ.5 వేల కోట్లను ఇవ్వాలి. దానికి బదులు వాళ్లు ఇచ్చింది కేవలం రూ.225 కోట్లు మాత్రమే సరే నేను విమర్శించడం లేదు. ఇప్పుడు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వాళ్లను విమర్శించడం మా పని కాదు. ఆల్‌రెడీ ప్రజలు వాళ్లకు ఆ స్థానాన్ని ఇచ్చారు. ప్రజలు వాళ్లను మర్చిపోయారు నేను వాళ్లను గుర్తు చేయదల్చుకోలేదు. అలాగే గౌరవ సభ్యులు రాజుగారు ఒక సలహా చెప్పారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని కంటిన్యూ చేశామని, గత అయిదు సంవత్సరాలు నేను కూడా పార్లమెంటు సభ్యుడిగా ఉన్నాను. ఆ పథకాన్ని ఎక్కడా కంటిన్యూ చేయలేదు. ప్రపంచంలోనే ఆరోగ్య శ్రీ అనేది ఒక మంచి కాన్సెప్ట్, ఈరోజుకి రాజశేఖరరెడ్డిగారు పేద ప్రజల గుండెల్లో ఉన్నారంటే కొన్ని లక్షల

మందికి ఆరోగ్యశ్రీ ద్వారా ప్రాణదానం చేసిన మహానుభావుడు ఆయన. ఈ ఐడియా ఎవరికీ రాలేదు. స్వతహాగా ఆయన డాక్టర్ కాబట్టి ప్రాక్టీస్ చేశారు కాబట్టి, ఆయనకు ఆ ఐడియా వచ్చింది. ఆయనకు ఎక్కడ మంచి పేరు వస్తుందోనని ఆ పథకాన్ని తీసేసి వాళ్లు వేరే పథకాన్ని ప్రవేశపెట్టారు. అది వేరే విషయం. వాళ్లు చేశారని మేము ఆ విధానాన్ని రిపీట్ చేయము. నిరుద్యోగభృతి మీద, యువత మీద వాళ్లకు ఎంత కమిట్‌మెంట్ ఉందో గత ప్రభుత్వంలో చూశాము. ఇందాక గౌరవ సభ్యులు జోగి రమేష్ గారు మాట్లాడుతూ బాబొస్తే జాబొస్తుందని చెప్పారు. నేను వ్యక్తిగత విమర్శలకు పోనుగాని, నేను చెప్పేది ఒక్కటే. తప్పనిసరిగా కొత్త సభ్యులను మీరు ఎంకరేజ్ చేయాలి మేము కూడా ఎంకరేజ్ చేస్తాము. కానీ సమాచారం తీసుకుని ప్రశ్నలు అడిగితే బాగుంటుందనేది నా సలహా. తప్పనిసరిగా తమరి ద్వారా నేను చెప్పేదేమంటే, మొన్న సిఎంగారిని నేను ఒక్కటే అడిగాను, సార్ ఒక్కసారే 75 శాతం స్థానిక రిజర్వేషన్లను ప్రవేశపెడుతున్నారు ఒక వేళ దొరక్కపోతే ఏమిటి పరిస్థితి అని అడిగితే వారు అన్నారు – వాళ్ల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ని ఏర్పాటు చేసి వాళ్లకు శిక్షణనిద్దామని చెప్పారు. ఇదే కాకుండా మా ప్రభుత్వం ఇంకా కొన్ని చెప్పలేదు. ల్యాండ్ సర్వే ద్వారా 11 వేల మందికి ఉద్యోగాలను ఇవ్వడం, ప్రతి నియోజకవర్గంలో బోర్‌వెల్స్ నిమిత్తం వాహనాన్ని పెట్టడం, దాని ద్వారా కూడా ఇన్‌డైరెక్ట్‌గా ఎంప్లాయిమెంటు వస్తుంది. అదేకాకుండా 108 వాహనాల నిమిత్తం 432 మందికి, 104 వాహనాల నిమిత్తం 676 మందికి ఎంప్లాయిమెంటు వస్తుంది. కొత్తగా అంబులెన్స్‌లను తీసుకురావడం ద్వారా కూడా ఎంప్లాయిమెంటు వస్తుంది. అలాగే వైఎస్ఆర్ చేయుత పథకం ద్వారా సెల్ఫ్ ఎంప్లాయిమెంటు వచ్చే విధంగా చూస్తున్నాము. అలాగే 50 పర్సెంట్ రిజర్వేషన్ అనేది దేశ చరిత్రలో ఎప్పుడు జరగలేదు. 50 పర్సెంట్ రిజర్వేషన్ అనేది, అది కూడా మహిళలకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళలకు నామినేషన్ వర్కుల్లో గానీ నామినేటెడ్ పదవుల్లోగానీ అన్నింటిలో కూడా 50 శాతం రిజర్వేషన్లను కల్పించిన ఏకైక ప్రభుత్వం దేశంలో ఇదొక్కటే. కాబట్టి ముఖ్యంగా యువత, మహిళలు, ఎవరైతే ఉన్నారో, గతంలో మాదిరిగా ఒక వర్గానికి మేలు చేసే విధంగా కాకుండా, అన్ని వర్గాల ప్రజలకు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు, మహిళలు, యువత అందరికీ న్యాయం చేసే విధంగా అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని ఆలోచించే ప్రభుత్వం ఈ ప్రభుత్వం. అంగన్‌వాడీలకు రూ.1000 జీతం పెంచారు. ఆశా వర్కర్లకు రూ.3000 ఉండే దానిని రూ.10 వేలకు పెంచారు. పోలీసు వాళ్లను చూడండి – సిఎం గారిది ఎంత మంచి హృదయమంటే, పోలీసులు కూడా మనషులే వాళ్లు డే అండ్ నైట్ పని చేస్తారు. వాళ్లకు కూడా వీక్లీ ఆఫ్‌లు ప్రకటించిన ముఖ్యమంత్రి దేశంలో ఎవరన్నా ఉన్నారంటే అది వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిగారు. అంటే నేను ఒక్కణ్ణే సంతోషంగా ఉండటం కాదు రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మాకందరికి చెప్పారు. రేపు నియమించబోతున్న గ్రామ వాలెంటీర్ల గురించి సలహా చెప్పారు.

(అంతరాయం)

మంచినీటి సమస్య గురించి గతంలో శాసనసభ్యులకు ఎవరికీ కూడా, అది కూడా అపోజిషన్ పార్టీకి చెందిన శాసనసభ్యులకు డబ్బులు ఇచ్చేవాళ్లు కాదు. అప్పుడు మా వాళ్లు ఎవరు అడిగినా మంజూరు చేయలేదు. అలాంటిది గౌరవ ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారు? మంచినీటి కొరకు రూ.175 కోట్లు ఇస్తానని చెప్పారు. తర్వాత గ్రామ వాలెంటీర్స్ ఉన్నారు కదా! ప్రభుత్వానికి సంబంధించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఏవి అమలు చేసినా – మీరు పార్టీలను చూడద్దు. అర్హత ఉన్న ప్రతి పేదవాడికి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అందజేయాలి. అవినీతి రహితమైన పరిపాలనను అందజేయాలని సాక్షాత్తు ముఖ్యమంత్రిగారు మంత్రులందరికీ చేప్పారు. అలాంటి ముఖ్యమంత్రి, అందరికీ న్యాయం చేసే ముఖ్యమంత్రి, అందరికీ న్యాయం చేసే ప్రభుత్వం ఈనాడు అధికారంలో ఉంది. ముఖ్యంగా యువతకు తప్పనిసరిగా న్యాయం చేస్తారు. నిరుద్యోగభృతి అని వాళ్లు అబద్ధాలు చెప్పి చేయలేదు. కానీ నిరుద్యోగ యువతకు ఉద్యోగాలను కల్పించి స్థానిక పరిశ్రమలలో 75 శాతం అవకాశం కల్పించి వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడే విధంగా చేసే ప్రభుత్వమని తెలియజేసుకుంటూ తమరి ద్వారా సెలవు తీసుకుంటున్నాను.

ఉ 11.20

MR.SPEAKER: Question No. 217

రాష్ట్రంలో అమృత్ పథకం

Question No. 217 (138)

సర్వశ్రీ శ్రీ టి.జె.ఆర్ సుధాకర్ బాబు, ఎమ్మెల్యే.

గౌరవనీయులైన పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం క్రింద రాష్ట్రానికి విడుదల చేసిన నిధుల మొత్తం ఎంత;

ఆ వివరాలేమిటి ;

ఆ.అమృత్ పథకానికి సంబంధించిన పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి మరియు ఆ పనుల విలువ మొత్తం ఎంత?

గౌరవనీయులైన పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ బొత్స సత్యనారాయణ):

అ. రూ.619.69కోట్లు

సంవత్సరం వారీగా వివరాలు

2015-16: 165.96 కోట్లు

2016-17: 210.97 కోట్లు

2017-20 : 242.76కోట్లు

ఆ. వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది. ఆ పనుల విలువ మొత్తం రూ.3762.91 కోట్లు.

శాసనసభ ప్రశ్న నెం. 217 లోని (బి) ఖండానికి సమాధానం

అమృత్ 1వ దశ నీటి సరఫరా ప్రాజెక్టులు

వరుస సంఖ్య	యుఎల్‌బి పేరు	ప్రాజెక్టు వ్యయం (రూ.కోట్లలో)	పూర్తయిన పని శాతం
1	2	3	4
1	శ్రీకాకుళం	10.73	94%
2	విజయనగరం	5.85	97%
3	జివిఎంసి	153.18	50%
4	రాజమహేంద్రవరం	2.83	67%
5	కాకినాడ	41.44	95%
6	ఏలూరు	2.96	52%
7	భీమవరం	47.29	80%
8	తాడేపల్లిగూడెం	15.40	70%
9	మచిలీపట్నం	36.75	60%
10	గుడివాడ	32.47	60%
11	విజయవాడ	87.43	0%
12	గుంటూరు	22.02	21%
13	తెనాలి	8.59	44%
14	నరసారావుపేట	13.03	85%
15	చిలకలూరిపేట	8.82	98%
16	ఒంగోలు	2.88	70%
17	మదనపల్లి	19.00	80%
18	తిరుపతి	93.71	70%
19	ధర్మవరం	17.57	85%
20	గుంతకల్	16.45	62%
21	ఆదోని	12.54	70%
22	కర్నూలు	68.25	90%
23	నంద్యాల	22.54	85%
24	కడప	43.32	52%
	మొత్తం (రూ.కోట్లలో)	785.05	

అమృత్ 2వ దశ నీటి సరఫరా ప్రాజెక్టులు

వరుస సంఖ్య	యుఎల్‌బి పేరు	ప్రాజెక్టు వ్యయం (రూ.కోట్లలో)	పూర్తయిన పని శాతం
1	2	3	4
1	శ్రీకాకుళం	5.57	21%
2	విజయనగరం	25.63	86%
3	జివిఎంసి	75.16	60%
4	ఏలూరు	5.23	65%
5	భీమవరం	36.54	30%
6	తాడేపల్లిగూడెం	31.64	0%
7	మచిలీపట్నం	22.70	87%
8	గుడివాడ	20.35	25%
9	గుంటూరు	33.53	35%
10	నరసరావుపేట	5.08	96%
11	చిలకలూరిపేట	139.80	57%
12	కావలి	59.30	70%
13	నెల్లూరు	30.00	34%
14	ఒంగోలు	123.00	62%
15	మదనపల్లి	10.24	80%
16	చిత్తూరు	250.00	46%
17	శ్రీకాళహస్తి	5.24	47%
18	తిరుపతి	55.17	70%
19	ధర్మవరం	11.18	0%
20	గుంతకల్	10.98	59%
21	హిందూపూర్	194.00	96%
22	తాడిపత్రి	145.14	54%
23	అనంతపురము	15.35	65%
24	ఆదోని	23.58	62%
25	కర్నూలు	50.43	0%
26	నంద్యాల	137.34	80%
27	కడప	67.73	16%
28	ప్రొద్దుటూరు	151.38	20%
	మొత్తం (రూ.కోట్లలో)	1741.28	

అమృత్ 2వ దశ మురుగునీటి పారుదల మరియు సెప్టేజీ నిర్వహణ ప్రాజెక్టులు

వరుస సంఖ్య	యుఎల్‌బి పేరు	ప్రాజెక్టు వ్యయం (రూ.కోట్లలో)	పూర్తయిన పని శాతం
1	2	3	4
1	శ్రీకాకుళం	29.83	15%
2	విజయనగరం	19.92	50%
3	జివిఎంసి	33.31	27%
4	రాజమహేంద్రవరం	17.98	0%
5	కాకినాడ	29.17	10%
6	ఏలూరు	37.48	25%
7	భీమవరం	15.70	22%
8	తాడేపల్లిగూడెం	32.14	0%
9	మచిలీపట్నం	16.76	50%
10	గుడివాడ	16.76	20%
11	విజయవాడ	39.88	41%
12	తెనాలి	30.06	27%
13	చిలకలూరిపేట	16.76	5%
14	కావలి	29.11	70%
15	ఒంగోలు	30.79	25%
16	మదనపల్లి	15.95	12%
17	శ్రీకాళహస్తి	26.85	10%
18	తిరుపతి	59.05	35%
19	ధర్మవరం	48.17	0%
20	గుంతకల్	26.71	0%
21	అనంతపురము	29.76	0%
22	ఆదోని	15.84	10%
23	కర్నూలు	47.93	10%
24	నంద్యాల	33.47	5%
25	కడప	94.35	2%
	మొత్తం (రూ.కోట్లలో)	793.73	

అమృత్ 2వ దశ వరద నీటి ప్రాజెక్టులు

వరుస సంఖ్య	యుఎల్‌బి పేరు	ప్రాజెక్టు వ్యయం (రూ.కోట్లలో)	పూర్తయిన పని శాతం
1	2	3	4
1	శ్రీకాకుళం	40.02	5%
2	రాజమహేంద్రవరం	82.16	13%
3	కాకినాడ	91.48	49%
4	మచిలీపట్నం	21.51	37%
5	నెల్లూరు	82.02	17%
6	తిరుపతి	12.19	35%
7	అనంతపురము	21.37	8%
	మొత్తం (రూ.కోట్లలో)	350.75	

అమృత్ 1వ దశ పార్కుల ప్రాజెక్టులు

వరుస సంఖ్య	యుఎల్‌బి పేరు	ప్రాజెక్టు వ్యయం (రూ.కోట్లలో)	భౌతిక పురోగతి (శాతం)
1	2	3	4
1	విజయనగరం	0.50	100%
2	జివిఎంసి	1.07	70%
3	రాజమండ్రి	0.50	100%
4	కాకినాడ	0.75	50%
5	తాడేపల్లిగూడెం	0.50	100%
6	భీమవరం	0.50	100%
7	ఏలూరు	0.50	100%
8	విజయవాడ	1.00	100%
9	మచిలీపట్నం	0.50	100%
10	గుడివాడ	0.50	100%
11	తెనాలి	0.50	100%
12	గుంటూరు	0.50	100%
13	నరసరావుపేట	0.50	100%
14	చిలకలూరిపేట	0.50	100%
15	ఒంగోలు	0.50	100%
16	నెల్లూరు	0.50	100%
17	తిరుపతి	0.75	100%
18	చిత్తూరు	0.50	100%
19	మదనపల్లి	0.50	80%
20	కడప	0.50	100%
21	ప్రొద్దుటూరు	0.50	32%
22	హిందూపూర్	0.50	100%
23	ధర్మవరం	0.50	100%
24	అనంతపురము	0.50	100%
25	గుంతకల్	0.50	50%
26	నంద్యాల	0.50	100%
27	ఆదోని	0.50	100%
28	కర్నూలు	0.50	100%
		15.57	

అమృత్ 2వ దశ పార్కుల ప్రాజెక్టులు

వరుస సంఖ్య	యుఎల్‌బి పేరు	ప్రాజెక్టు వ్యయం (రూ.కోట్లలో)	భౌతిక పురోగతి (శాతం)
1	2	3	4
1	శ్రీకాకుళం	3.45	100%
2	విజయనగరం	1.44	100%
3	విజయనగరం	1.10	0%
4	జివిఎంసి	2.24	100%
5	జివిఎంసి	2.63	0%
6	రాజమండ్రి	1.92	100%
7	రాజమండ్రి	1.10	62%
8	కాకినాడ	1.05	100%
9	కాకినాడ	1.65	25%
10	తాడేపల్లిగూడెం	1.02	100%
11	తాడేపల్లిగూడెం	1.10	5%
12	భీమవరం	0.89	63%
13	భీమవరం	1.10	0%
14	ఏలూరు	1.19	100%
15	ఏలూరు	1.10	15%
16	విజయవాడ	1.75	100%
17	విజయవాడ	2.66	20%
18	మచిలీపట్నం	1.00	62%
19	మచిలీపట్నం	1.10	8%
20	గుడివాడ	0.82	100%
21	గుడివాడ	1.10	0%
22	తెనాలి	0.83	45%
23	తెనాలి	1.10	5%
24	గుంటూరు	1.26	50%
25	గుంటూరు	1.66	40%
26	నరసరావుపేట	0.74	100%
27	నరసరావుపేట	1.10	100%
28	చిలకలూరిపేట	1.07	100%
29	చిలకలూరిపేట	1.10	0%

30	ఒంగోలు	0.67	100%
31	ఒంగోలు	1.10	90%
32	కావలి	1.21	100%
33	కావలి	1.10	0%
34	నెల్లూరు	1.11	100%
35	నెల్లూరు	1.39	58%
36	శ్రీకాళహస్తి	1.07	100%
37	శ్రీకాళహస్తి	1.10	100%
38	తిరుపతి	0.97	100%
39	తిరుపతి	1.39	85%
40	చిత్తూరు	1.29	95%
41	చిత్తూరు	1.10	18%
42	మదనపల్లి	0.74	95%
43	మదనపల్లి	1.10	42%
44	కడప	1.23	22%
45	కడప	1.10	10%
46	ప్రొద్దూటూరు	0.91	85%
47	ప్రొద్దుటూరు	1.10	0%
48	హిందూపూర్	0.61	60%
49	హిందూపూర్	1.10	40%
50	ధర్మవరం	1.10	40%
51	ధర్మవరం	1.10	0%
52	అనంతపురము	0.77	100%
53	అనంతపురము	1.26	10%
54	తాడిపత్రి	2.36	30%
55	గుంతకల్	0.66	38%
56	గుంతకల్	1.10	40%
57	నంద్యాల	0.95	98%
58	నంద్యాల	1.10	10%
59	ఆదోని	0.90	40%
60	ఆదోని	1.10	28%
61	కర్నూలు	1.08	100%
62	కర్నూలు	1.39	40%
	మొత్తం	76.53	

శ్రీ టి.జె.ఆర్. సుధాకర్ బాబు(SRI T.J.R. SUDHAKAR BABU) (సంతనూతలపాడు): ధన్యవాదాలు అధ్యక్షా, ఈ ప్రశ్నకు మూలం ఏమిటంటే, ఈ మధ్యనే గౌరవ ముఖ్యమంత్రి గారు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు మంచినీటి సమస్యకు పరిష్కార మార్గాలను వెతకమని ఎమ్మెల్యేలందరికీ ఇచ్చిన కోటి రూపాయల నిధుల విషయంలో ఇంకా త్రాగునీటి సమస్య ఈ రాష్ట్రంలో ఉందని, దాన్ని గత ప్రభుత్వం పట్టించుకోలేదని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిధులే కాదు, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను కూడా దుర్వినియోగం చేయబడినవని, ఆ నిధులను దారిమళ్లించడం జరిగిందని ఈ యొక్క ప్రశ్న ద్వారా ఈ రాష్ట్ర ప్రజానీకానికి, ఈ సభకు వెల్లడి చేయడమే ప్రధానమైన ఉద్దేశం. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ అమృత్ అనే ప్రాజెక్టులో పట్టణాలలో త్రాగునీటి సరఫరా చేయాలనేదే ప్రధానమైన ఉద్దేశం. దానితోపాటు త్రాగునీరు, డ్రైనేజి, పారిశుద్ధ్యం, పట్టణ రవాణా, పార్కుల సుందరీకరణ తదితర అంశాల కోసం కేంద్ర ప్రభుత్వం 2015-16 సంవత్సర కాలంలో ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. కేంద్ర ప్రభుత్వ వాటా క్రింద 50 శాతం, రాష్ట్ర ప్రభుత్వం వాటా క్రింద 20 శాతం, స్థానిక సంస్థల వాటా 30 శాతంగా ఉంటుంది. అందరూ కలిసి ఆయా ప్రాంతాల్లో ఉన్న త్రాగునీటి సమస్యను పరిష్కరించమని, పారిశుద్యాన్ని అభివృద్ధి చేయమని, అలాగానే పట్టణ రవాణాను మెరుగుపర్చమనే ఉద్దేశంతో తీసుకురాబడినటువంటి ఈ పథకం యొక్క నిధులు గత ప్రభుత్వంలో మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రిగా పనిచేసిన శ్రీ పి.నారాయణ గారి ద్వారా పూర్తిగా చేతులు మారినవని, పర్సెంటేజిలకు కక్కుర్తిపడి, ఏ ఒక్క పనిని కూడా వంద శాతం సక్రమంగా నిర్వర్తించలేకపోయారనేది తేటతెల్లమైపోయిందని ఈరోజున మంత్రి గారి యొక్క సమాధానంలో తెలిసింది. మంత్రి గారు చెప్పిన సమాధానంలో రూ. 3,762.91 కోట్ల నిధులు సుమారుగా మన రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో కవర్ అవుతున్నట్టుగానే, ప్రతి మునిసిపాలిటీకి డబ్బులిచ్చినట్టు, అక్కడ పారిశుద్ధ్యం, త్రాగునీటి సమస్యలను, డ్రైనేజి సిస్టమ్‌ని పరిష్కరించినట్టుగా లెక్కలు చెబుతున్నాయి. అందాక ఎందుకు, రాష్ట్రం అంతా నేను మాట్లాడాను. మా నియోజకవర్గంలో చీమకుర్తి నగర పంచాయతీ ఉంటే, మా చీమకుర్తి నగర పంచాయతీ పరిధిలోనే గ్రానైట్ ఇండస్ట్రీ ఉంటే, ఆ గ్రానైట్ ఇండస్ట్రీ నుంచి పెద్ద యెత్తున నిధులు మా మునిసిపాలిటీకి రావల్సి ఉంటే, గత ప్రభుత్వం ఆ గ్రానైట్ ఇండస్ట్రీ పే చేయాల్సిన రాయల్టీ నిధులన్నీ దారి మళ్లించి కలెక్టర్ దగ్గర ఉండాల్సిన ఆ నిధులను వివిధ సమస్యల, అంశాల పరిష్కారం కోసం దారుణంగా దారి మళ్లించారు.

అధ్యక్షా, ఈ చిట్టాను మీరు గమనిస్తే, మంత్రి గారు ఇచ్చినటువంటి వివరాల్లో గత ప్రభుత్వానికి వెనుకబడిన ప్రాంతాలన్నా, వెనుకబడినటువంటి జిల్లాలన్నా ఏ మాత్రం శ్రద్ధలేదనే విషయం తేటతెల్లమైపోయింది. మంత్రి గారిచ్చినటువంటి అంశాలలో నీటి సరఫరా ప్రాజెక్టుల కోసం 24 అంశాల కోసం వాళ్లు దృష్టి పెడితే, మా ప్రకాశం జిల్లాలో ఒక్క ఒంగోలు పట్టణమే గత ప్రభుత్వానికి కనిపించింది. అలాగే గత ప్రభుత్వ హయాంలో వాళ్లు ఖర్చు పెట్టినటువంటి అంశాలను మనం గమనిస్తే, నీటి సరఫరా కోసం వాళ్లు వినియోగించిన నిధులు 28 మునిసిపాలిటీల్లో ఖర్చు పెడితే, ఒక్క ఒంగోలు పట్టణమే మళ్లీ

ఉంది. అలాగే, మురుగునీటి పారుదల కోసం వినియోగించిన నిధులలో 25 చోట్ల ఖర్చు పెట్టామని చూపిస్తే, మళ్లీ ఇక్కడ ఒంగోలు పట్టణమే ఉంది. పార్కుల అభివృద్ధి కోసం ఖర్చు పెట్టామని చూపించిన నిధులలో 28 పార్కులుంటే, మళ్లీ ఇక్కడ ఒంగోలు పట్టణమే ఉంది. ఇది గత ప్రభుత్వం యొక్క విధానాలకు, అప్పుడు పనిచేసిన మంత్రుల యొక్క లోతైనటువంటి ఆర్థికపరంగా చేసుకున్న ఒప్పందాలకు ఇది పరాకాష్టగా అంటే, ఈ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలైనా, త్రాగునీటి కోసం, సాగునీటి కోసం అల్లాడిపోతున్న రైతాంగమైనా, ఏ ఒక్క చోట గత ప్రభుత్వానికి శ్రద్ధలేదని, ప్రజల పట్ల మంచి భావన లేదని, ఉద్దేశం లేదనేది ఈ అంకెలు చెప్పి, ఈ సభలో తేటతెల్లంచేయాలనేదే నా ప్రశ్న యొక్క ముఖ్యోద్దేశం. ఎందుకు చెబుతున్నానంటే, మా ప్రాంతంలో ఉన్న గ్రానైట్ నిధులను అప్పనంగా త్రవ్వుకుపోతూ, గత ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసిన వాళ్లు, మా ప్రాంతంలోనే చీమకుర్తి గ్రానైట్ పరిశ్రమకు సంబంధించిన ఒక పెద్ద మనిషి, మొన్నటి వరకు మంత్రిగా ఉంటే, (వార్తా పత్రికల్లో ప్రచురితమైన కథనాలను గౌరవ సభాపతి స్థానం వైపు చూపిస్తూ) ప్రసంగాన్ని కొనసాగించసాగారు. అధ్యక్షా, ఇదిగో వాళ్లకు సంబంధించిన ఒక దినపత్రికలో "హద్దు, పద్దులేదని" ఆ ఇండస్ట్రీ ఎంత అడ్డగోలుగా తయారైందో ఎన్ని క్యూబిక్ మీటర్లకు పర్మీషన్లు తీసుకుంటున్నారో, ఎన్ని క్యూబిక్ మీటర్ల లోతుకు త్రవ్వుతున్నారో తద్వారా ఆ ప్రాంతంలో గ్రౌండ్ వాటర్ లేకుండా పోవడం జరుగుతోంది. ఒకపక్కనేమో, గ్రౌండ్ వాటర్‌ను నీళ్ల ఈ విధంగా తగ్గిస్తున్నారు తద్వారా పర్యావరణం దెబ్బతినే పరిస్థితి, వాతావరణం అనుకూలంగా లేకపోవడం వంటి సమస్యలు అక్కడ దాపరించాయి. అలాగే, ఆ ప్రాంతంలో వర్షాభావం ఉంది. వీటన్నింటినీ వాళ్లు పట్టించుకోకుండా, వాళ్ల పత్రికలోనే మళ్లీ "గుండెల్లో రాళ్లనే" ఒక కథనం వ్రాశారు. ఇవన్నీ కూడా కొట్టేస్తే కొట్టివేయబడే అంశాలు కావు. ఎందుకు చెబుతున్నామని అంటే, ఈ సమాజం పట్ల శాసనసభ్యులుగా గెలిచిన తర్వాత ప్రజల చేత ఓట్లు వేయించుకుని చట్ట సభల్లోకి వచ్చిన తర్వాత ఈ సభలో మాట్లాడాల్సిన అంశాలపై మాట్లాడకుండా మౌనంగా ఊరుకుంటే, ఓట్లు వేసిన ప్రజానీకం యొక్క మనోభావాలను, వాళ్ల యొక్క అవసరాలను ప్రస్ఫుటించలేకపోతే దెబ్బతింటుంది. కాబట్టి, గౌరవ మంత్రివర్యుల వారిని తమ ద్వారా విన్నవిస్తున్నాను. ఇకనైనా సరే, ఆ వెనుకబడిన ప్రాంతాల విషయంలోనైనా, అటు రాయలసీమ ప్రాంతంలోని జిల్లాల్లోనైనా, మరి ముఖ్యంగా ఇటు మా ప్రకాశం జిల్లాలోనైనా త్రాగునీటి అవసరాల కోసం ఇబ్బందులు పడుతోన్న ప్రజానీకం గురించి, మా మునిసిపాలిటీ గురించి పట్టించుకోమని, త్రాగునీటి సరఫరా విషయంలో, అలాగే పారిశుద్ధ్యం విషయంలో ప్రత్యేక దృష్టి సారించి ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదం చేయాలని కోరుతున్నాను. చాలా ముఖ్యమైన విషయం. పారిశుద్ధ్యం విషయంలో చాలా దారుణాతి దారుణంగా మా చీమకుర్తి మునిసిపాలిటీ ఉంది. ఎక్కడంటే, అక్కడ వ్యర్థాలు పడేసి ఉన్నాయి కాబట్టి గౌరవ మంత్రి గారి ద్వారా తగువిధమైన ఆదేశాలు సంబంధిత అధికారులకు ఇవ్వవల్సిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ **(SRI BOTCHA SATYANARAYANA):** అధ్యక్షా, ఈ అమృత్ పథకం కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం రెండింటి నిధులతో అమలు అవుతుంది. లక్ష నుంచి పది లక్షల లోపు ఉన్న జనాభాకైతే **50** శాతం నిధులను భారత ప్రభుత్వం సమకూరుస్తే, రాష్ట్ర ప్రభుత్వం వాటా క్రింద **20** శాతం, **ULBs (Urban Local Bodies) 30%** నిధులను సమకూర్చాల్సి ఉంటుంది. అలాగే పట్టణ జనాభా**13** లక్షలు దాటితే మాత్రం **33** శాతం నిధులను భారత ప్రభుత్వం సమకూర్చితే, రాష్ట్ర ప్రభుత్వం వాటా క్రింద **20** శాతం నిధులను సమకూర్చాల్సి ఉంటుంది. ఆ సంబంధిత మునిసిపాలిటీ గానీ, కార్పొరేషన్ గానీ మిగతా **47%** వాటా మొత్తాన్ని అమృత్ పథకం క్రింద సమకూర్చాల్సి ఉంటుంది. ఆ విధంగా జనాభా ప్రాతిపదికన చూసుకుంటే, గౌరవ సభ్యులు చెబుతున్నట్టుగా ఏదైతే ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణానికి సంబంధించి మాట్లాడుతున్నారో, దానికి సంబంధించి లక్ష జనాభా ఉన్న పట్టణాలు వచ్చి రాష్ట్రంలో **32** పట్టణాలు వచ్చాయి. ఆ **32** పట్టణాలనే ప్రశ్నలో సమాధానం క్రింద నేను చెప్పాను. మిగతా ఉన్న మునిసిపాలిటీలన్నీ కూడా ప్రకాశం జిల్లాలో ఉన్న మునిసిపాలిటీలన్నీ కూడా లక్ష లోపు జనాభా ఉన్నవి కాబట్టి ఈ అమృత్ పథకానికి **applicable** కావు. అంటే, అమృత్ పథకం అమలుకు అర్హత సాధించలేదు. దానికి సంబంధించి గౌరవ సభ్యులు కూడా వారి ప్రాంతంలో ఉన్న సమస్యలను ప్రస్తావిస్తూ, వాటి పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. ఆయా సమస్యల పరిష్కారం విషయంలో సుమారు రూ. **3,762.91** కోట్లు అమృత్ పథకం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా ఖర్చు చేసినట్టుగా తమ ద్వారా ప్రశ్నకు సమాధానం క్రింద గౌరవ సభ్యులకు తెలియజేశాను. కానీ, **actual** గా **Government of India** మరియు రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో సమకూర్చిన నిధులతో పోల్చి చూసుకుంటే, ఫేజ్-1 క్రింద **24** పట్టణాలకొచ్చి రూ. **785.93** కోట్లు, అలాగే ఫేజ్-**II** క్రింద **28** పట్టణాలకు గానూ రూ. **1,741.28** కోట్లు కలిపితే మొత్తం రూ. **2,526.30** కోట్లు మాత్రమే అమృత్ పథకం క్రింద ఖర్చు చేయడం జరిగింది. అయితే, రూ. **3,762.91** కోట్లు ఎక్కడ నుంచి వచ్చిందనేది ఒక ప్రశ్న కూడా వచ్చింది.

ఉ 11.30

ఈ నేపథ్యంలో త్రాగునీటికి సంబంధించి ఏపనులైతే పనులు ఉన్నాయో వాటిని పొడిగించడం కాని కొత్త పనులు చేపట్టడం ద్వారా మిగిలిన రూ.౮౦౦కోట్లు కలిశాయి. అవన్ని సంబంధిత మున్సిపాలిటీలే భరిస్తాయని తెలపడం జరిగింది. చీమకుర్తి మున్సిపాలిటీలో పారిశుధ్యం బాగులేదని చెబుతున్నారు. ఆ విషయంపై అధికారులకు ఆదేశాలు జారీ చేసి ప్రజలకు ఏవిధమైన అసౌకర్యం కలుగ కుండా చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

MR.SPEAKER: Question No.342

OPERATION OF FLIGHTS IN THE STATE

LAQ No: 342 (139)

Sri P.G.V.R. Naidu,
Sri Vasupalli Ganesh Kumar,
Dr. Vallabhaneni Vamsi Mohan,
Smt. Adireddy Bhavani, MLAs

Will the Minister for Industries & Commerce be pleased to state:

a. Whether it is a fact that the International and some Domestic Flights Operations are discontinued from Vijayawada Airport;
b. If so, the details thereof and the reasons therefor; and
c. The steps taken by the Government to restore and increase the operations from Vijayawada, Vizag and Tirupathi Airports?

HON'BLE MINISTER FOR INDUSTRIES AND COMMERCE (SRI MEKAPATI GOUTHAM REDDY):

a. Yes Sir.
b. International flight operations between Singapore and Vijayawada were discontinued with effect from 30th June, 2019 to ensure competitive realization of rates amongst airlines.
   Alliance Air has curtailed flight operations between Vijayawada-Vizag and Tirupathi quoting losses on the routes.
c. Airlines are being coordinated to enhance connectivity and an Airlines Meet is being proposed by the Government.

SRI MEKAPATI GOUTHAM REDDY: We have taken under the purview of Civil Aviation Ministry and we have also asked them to hold a meeting of the Airlines Industries with all the players and we would like to hold that meeting in Vijayawada soon.

శ్రీ పి.జి.వి.ఆర్.నాయుడు(గణబాబు)(SRI P.G.V.R.NAIDU)(GANA BABU)(విశాఖపట్నం పశ్చిమం): అధ్యక్షా, ప్రతిపక్షాలు చేసే విమర్శలు.. ఒక పక్క అధికారపక్షం సమర్ధించడం వంటివి చూస్తున్నాం. ఏదైనా ఒక అనుభవంతో ఇటు ప్రతిపక్ష సభ్యుల నుండి ఏవైనా సలహాలు ఇస్తే అవి సూచనలుగా తీసుకుని విమర్శలుగా భావించకుండా అన్నీ రంగాల్లో మనం అభివృద్ధి చెందాలి, మనది కొత్త రాష్ట్రం. ఈ ప్రశ్న విమానాశ్రయంకు సంబంధించిన ప్రశ్న. పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి గారు ఈ రోజు సమాధానం చెప్పారంటే ఏదైతే పేద వానికి ఉపాధి కావాలంటే పెట్టుబడి దారులు రావాలి. ఆ పెట్టుబడి దారులు రావాలంటే ఎయిర్ కనెక్టివిటీ ఉండాలి. అందులో విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి ఒక రాజధానిగా అనేక విమానాలను గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఈ రాష్ట్రానికి రప్పించ గలిగాము. ముఖ్యంగా ఉడాన్

స్కీమ్‌లో కూడా రూరల్ ఏరియాకు సంబంధించిన కనెక్టివిటీస్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రమోట్ చేసిన దానిలో కూడా కొన్ని కొత్త ఎయిర్ పోర్ట్స్ కూడా మనం ఆపరేషన్‌లోకి తీసుకు రావడానికి ప్రయత్నం చేశాం. ఆ సమయంలో ఇటు చూస్తే విశాఖలో విమాన సర్వీసులు ఒక్కొక్కటిగా రద్దు. ప్రయాణికులు ఉన్నా పట్టించుకోని సంస్థలు, నేతలకు పట్టని సమస్య అని అనేక ఆర్టికల్స్ కూడా వస్తున్నాయి. విశాఖపట్నం నుండి విజయవాడ, హైదరాబాద్, ముంబయి, కోల్‌కతా, రాయపూర్, ఢిల్లీ, బెంగళూరు, చెన్నైలకు కనెక్టివిటీ ఉంది. ఎందుకు ప్రస్తావిస్తున్నాను అంటే జిడిపి ప్రకారం విశాఖపట్నం తొమ్మిదవ ధనిక సిటీ. ఆరు మెట్రోపాలిటన్ సిటీస్ తరువాత అహ్మదాబాద్, పూనె సిటీలు ఉన్నాయి. మనం సూరత్‌తో ఎప్పుడూ పోటీ పడుతుంటాము. అటువంటి సందర్భములో విశాఖపట్నం డొమెస్టిక్ ఫ్లైట్స్ దేశం అంతటికీ కనెక్టివిటీ కావడమే కాకుండా అంతర్జాతీయ విమానాలు కూడా సింగపూర్, మలేషియా, Bangkok, Dubai లకు ఉన్నాయి. అంటే ప్రపంచం అంతటా కనెక్ట్ అవుతుంది. గతంలో తీసుకున్న చర్యల మూలంగా 2017-18లో 24.81లక్షల మంది ప్రయాణిస్తే 2018-19 నాటికి 28.53 లక్షల మందికి పెరిగింది. 2017-18లో 20,021 విమాన సర్వీసులు తిరుగగా 2018-19లో ఆ సంఖ్య 24,233కు చేరింది. ఒకప్పుడు విశాఖపట్నంలోనే 60 విమానాలు తిరిగేవి. ఒక్క బెంగళూరుకే ఐదు విమానాలు తిరిగేవి. ఇప్పుడు అవి మూడుకు పడిపోయాయి. ఆరోజు ముఖ్యమంత్రి గారు కొంత వరకు వయబులిటీ గ్యాప్ ఫండ్ ఇస్తామని కొన్నింటికి చెప్పినప్పటికీ ఎయిర్ ఇండియా సిస్టర్ కన్సరన్ అయిన అలయన్స్ ఎయిర్ ఏదైతే ఉందో ఆ ఫ్లైట్ ద్వారా విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ, బెంగళూరుకు కనెక్టివిటీ ఇవ్వడం జరిగింది. ఈ మధ్య కాలంలో ఆపివేసినట్లు మంత్రి గారి సమాధానంలో చెబుతున్నారు. ఒక ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రెండ్లీ స్టేట్‌గా ఈ రాష్ట్రాన్ని తీర్చి దిద్దాలి. ఎందుకంటే ఈ మధ్య తీసుకున్నటువంటి చర్యల వలన ప్రజల్లో ఆందోళన ఉంది. ఈ రాష్ట్రంలో స్నేహ పూర్వక వాతావరణం ఏర్పడాలి. పెట్టుబడిదారులను ఆకర్షించే విధంగా ప్రభుత్వ చర్యలు ఉండాలి. ఒక ప్రో యాక్టివ్‌గా ఉండాలి. ప్రత్యేకించి విమాన సర్వీసులకు సంబంధించి ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తో కానీ ఎయిర్ ట్రావెల్స్ అసోసియేషన్స్‌తో కాని ముఖ్యంగా టూర్స్ అండ్ ట్రావెల్స్ ఈ ముగ్గురు చాలా ఎక్కువ ప్రభావం చూపుతారు. ఈ విమానాలు విశాఖపట్నంలో ఎక్కువగా నడుస్తున్నాయంటే వాళ్లను మనం పరిగణన లోనికి తీసుకోవాలి. ఎందుకంటే నేను పెందుర్తి శాసనసభ్యునిగా పనిచేసే సమయంలోనూ 2014లో శాసనసభ్యునిగా పనిచేసిన కాలంలో కూడా ఈ ఎయిర్‌పోర్టు పరిధి మా నియోజకవర్గంలో ఉంది. ఈ ఎయిర్‌పోర్ట్ అడ్వయిజరీ కమిటీలో ఎంపీ అధ్యక్షతన జరిగే ప్రతి సమావేశంలోను ఎయిర్ ట్రావెల్స్ అసోసియేషన్ యాక్టివ్ రోల్ తీసుకునేది. విశాఖపట్నంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ నుండి వచ్చేవారు. ప్రతి ఎయిర్ లైన్స్ లో కూడా వారికి ఉండేటువంటి ఇబ్బందులు వెంటనే ప్రభుత్వం దృష్టికి, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తే వాటిని షార్టౌట్ చేసి వెంటనే పరిష్కరించి ఆ ఫ్లైట్ రీస్టోర్ చేసే విధంగా చేసుకున్నాం. వారు నాతో కలిసి శ్రీలంక ఎయిర్ లైన్స్‌తో మాట్లాడి కొలంబో ఫ్లైట్‌ను కూడా వేయడం జరిగింది. దానిని కూడా వారు.. వారికి ఉన్న టెర్రరిస్ట్ ఇష్యూస్ కారణంగా వారు వెనుకకు తీసుకోవడం జరిగింది. ఇవన్నీ మనం ఆలోచన చేసి తిరిగి ఈ ఫ్లైట్స్‌ను ఆపరేషన్ లోకి తీసుకువస్తేనే పెట్టుబడులు

వస్తాయి. ముఖ్యంగా హోటల్ ఆక్యుపెన్సీ పడిపోయింది, విశాఖపట్నం తీసుకోండి, విజయవాడ తీసుకోండి ఆక్యుపెన్సీస్ పడిపోయాయి. ఈ రోజు మనం చర్చించుకునేది ఎకనమిక్ యాక్టివిటీని. విమానాలు అంటే ధనికులు తిరిగే సదుపాయం అని మనం భావించనక్కర లేదు. వారందరూ మన దగ్గరకు రావడం వలన రెవెన్యూ ఉత్పత్తి అవుతుంది. మనం సంక్షేమ కార్యక్రమాలు మెరుగ్గా చేపట్టాలంటే విమాన రాకపోకల్ని ఇంకా పెంచాల్సి ఉంది. ఈ రోజు భోగాపురం ఎయిర్ పోర్టును ల్యాండ్ పూలింగ్‌లో చేపట్టారు. ఆ ఎయిర్ పోర్టును భవిష్యత్తులో ఏ విధంగా అభివృద్ధి చేయనున్నారో చెప్పాల్సిన అవసరం కూడా ఉంది. ప్రత్యేకించి విశాఖపట్నం ఎయిర్ పోర్టు నేవీకి చెందినది. డిఫెన్స్ డిపార్టుమెంట్ పర్యవేక్షణలో ఉంటుంది. వాళ్ల ఆంక్షలు ఉన్నాయి. గతంలో డిఫెన్స్ ఫ్లైట్స్‌ను ఆపరేషన్ చేసుకొనుటకు గాను మూడు నెలలు కాలం పాటు పీక్ అవర్స్‌లో వారి నుండి ఆంక్షలు ఉండేవి. ఆ ఆంక్షలపై అప్పటి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తే ఒక రోజు గంట పాటు ఎయిర్‌పోర్టులో కూర్చొని నేవీ అధికారులను పిలిపించి వారితో సంప్రదించినప్పుడు వారు ఆంక్షలు తొలగించి ఫ్లైట్స్‌ను ఆపరేట్ చేసే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది. వీటన్నింటినీ కొనసాగించే ప్రయత్నం చెయ్యాలి. ఫ్లైట్స్ అన్నింటిని కూడా ఈ రోజు ఏదైతే ఆందోళన ఉందో అది పోయే విధంగా పెట్టుబడి దారులను ఆకర్షించే విధంగా ఉండాలి. రాజధాని నిర్మాణం ఆగిపోతుంది, పరిశ్రమలు రావు అనే విధంగా రాష్ట్ర ప్రజలకు ఒక రకమైన అనుమానాలు ఉన్నాయి. దానికి తోడు ఈ రోజు ఫ్లైట్స్ క్యాన్సిల్ అవుతున్నాయి. అది ఎవరి చర్య, ప్రభుత్వ చర్య అని నేను అనడం లేదు కాని నిలుపుదల చేయబడిన విమానాలను తిరిగి పునరుద్ధరించాలి. ఈ రోజున విశాఖపట్నం నుండి విజయవాడకు శాసనసభ్యులం కానీ, మంత్రి గారు కానీ నేరుగా విమానంలో వచ్చే వాళ్లం. ఐతే మా మంత్రి గారు మాత్రం విశాఖపట్నం నుండి హైదరాబాద్ వెళ్లి హైదరాబాద్ నుండి మళ్లా విజయవాడకు వస్తున్నారు. కానీ మేము అందరం ట్రైన్‌లో వెళ్లే వాళ్లము కనుక ప్రాబ్లమ్ లేదు కాని మనందరం ఒక్క సారి ఆలోచన చేయాలి. ఉన్న విమానాలను రద్దు చేయడమే కాకుండా ఆ సర్వీసులను పునరుద్ధరిస్తూ కొత్తగా విమాన సర్వీసులు తీసుకురండి.

ఉ 11.40

ఈ రాష్ట్రంలో కొత్తగా ఎయిర్‌పోర్టు నిర్మాణాలు చేయండి. ఎక్కువ విమానాలు ఆపరేట్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా మరలా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

(బెల్స్)

రెగ్యులర్‌గా ఏదైతే Air Transport Association గాని, Chamber of Commerce గాని, Tours & Travels వాళ్లతో మీరు ఎలాగూ ఎయిర్‌లైన్స్ వారందరితో మాట్లాడతామని చెప్పారు. వారితోపాటు వీరి సలహాలను కూడా తీసుకుంటే గతంలో ఆ రకమైన అనుభవం ఉంది. దానివల్ల ....

(మైకు కట్ చేయబడింది)

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణబాబుగారు, తన సహచర సభ్యులు అయిన శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడుగారికి వెనుక నుంచి మాట సహాయం అందించసాగారు)

మిస్టర్ స్పీకర్: గణబాబు గారూ దయచేసి కూర్చోండి.. రామకృష్ణబాబూ మీరు ఎందుకు రికమెండ్ చేస్తున్నారు. **I know, he is very good...** వారు మాట్లాడేందుకు కావలసినంత సమయం ఇచ్చాను. ఎయిర్‌స్టేషన్స్ ఉన్న మిగిలిన సభ్యులకు కూడా మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి కదా! దయచేసి కంక్లూడ్ చేయండి.

శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడు(గణబాబు) **(SRI P.G.V.R.NAIDU)(GANA BABU):** తిరుపతి విషయం కూడా మాట్లాడొచ్చు, టూర్స్ అండ్ ట్రావెల్స్ వాళ్లతో గాని, వాళ్లందరితో కంబైండ్ మీటింగ్ పెట్టుకుంటే మీకు ఎక్కడ ఎంతమంది ప్రయాణీకులు ఉంటున్నారు, ఏరకమైన అవసరాలు ఉంటాయనేది మీరు గుర్తిస్తారు.

(బెల్స్)

వారి సలహాలు, సూచనలు కూడా తీసుకుంటే రెగ్యులర్‌గా, ఫ్రీక్వెంట్‌గా ఫ్లైట్స్ ఆపరేట్ చేయడానికి ఉంటుంది. భవిష్యత్తులో ఏ ఫ్లైట్ కూడా రద్దు కాకుండా, ఇంకా కొత్తవి ఏమి అవసరమౌతాయో కూడా తెలుస్తుంది కాబట్టి దానిని కూడా మీరు దృష్టిలో పెట్టుకోవలసిందిగా కోరుతున్నాను.

డా. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి **(DR.CHEVIREDDY BHASKAR REDDY):**అధ్యక్షా, వారు ఇచ్చిన సూచనలు కావచ్చు, సలహాలు కావచ్చు. విమానాలన్నీ రెస్టోర్ చేయాలనేదానిని మేము కూడా స్వాగతిస్తున్నాము. కానీ తిరుపతి–విజయవాడకు మొన్నటివరకూ రెండు విమానాలు ఉండేవి. అవి కాస్త ఒకటికి వచ్చింది, గత ప్రభుత్వం వెళ్లిపోయేటప్పటికి ఆ ఒకటి కూడా వెళ్లిపోయింది. ఈరోజు తిరుపతి–విజయవాడకు విమానం లేకుండా పోయింది. తిరుపతి–విజయవాడ–విశాఖపట్నంకు ఉన్న విమానం కూడా పూర్తిగా లేకుండా పోయింది. ఒక ప్రణాళికాబద్ధంగా గత ప్రభుత్వం ఆలోచన చేయకపోవడం వల్ల ఈ సమస్య వచ్చిందన్న విషయం మర్చిపోకూడదు. ఇప్పుడు మంత్రిగారు, గౌరవ ముఖ్యమంత్రిగారు దీనిపైన మీటింగ్ ఏర్పాటుచేస్తున్నారు, కేంద్రంతో మాట్లాడుతున్నారు. విమానాలను పునరుద్ధరించే ప్రయత్నం కచ్చితంగా జరుగుతుంది. సాక్షాత్తు ఈ భారతదేశానికే సివిల్ ఏవియేషన్ మినిస్టర్‌గా తెలుగుదేశం పార్టీకి చెందిన అశోక్‌గజపతిరాజుగారు ఉన్న విషయం మర్చిపోకూడదు. తాను దేశానికే సివిల్ ఏవియేషన్ మినిస్టర్‌గా ఉండి ఇక్కడ కనీసం మినిమం ఫ్లైట్స్ వేయాల్సిన పరిస్థితికి కూడా సరిగా ప్లాన్ చేయకపోవడం వల్ల ఈ సమస్య వచ్చిందన్న విషయాన్ని కూడా మనం గుర్తుంచుకోవాలి.

ఇప్పుడు విమర్శించడంవలన ప్రయోజనం కూడా లేదు. కానీ ఒక వాస్తవం చెబుతున్నాను. ఈరోజు ట్రైన్‌లో ఫస్ట్ ఏసి, సెకెండ్ ఏసికి సమానంగా విమాన చార్జీలు అయిపోయినందున, ఈ పరిస్థితిలో ఎక్కువ మంది సమయం ఆదా కూడా అవుతుందనే ఆలోచనతో విమానాలను ప్రిఫర్ చేసే

పరిస్థితిల్లో గౌరవ మంత్రిగారిని మీద్వారా రెక్వెస్ట్ చేస్తున్నాను, కచ్చితంగా తిరుపతి-విజయవాడ, తిరుపతి-విజయవాడ-విశాఖపట్నం ఏవైతే విమాన సర్వీసులు ఉండేవో ఆ విమానాలు ఉదయం ఒకటి, సాయంత్రం ఒకటి గాని మీరు వేయగలిగితే, రెండు రకాల ప్రయోజనాలు. అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, వ్యాపారస్తులకు, అన్నింటికన్నా ముఖ్యంగా ప్రజలకు, పిలిగ్రిమ్స్‌కు, అందరికీ అవకాశం ఉంటుంది కాబట్టి దానిమీద దృష్టి పెట్టవలసిందిగా మంత్రిగారిని కోరుకుంటున్నాను.

గతంలో ఇంకొక చిన్న మిస్టేక్ చేశారు. తిరుపతి విమానాశ్రయం కేంద్రప్రభుత్వం కంట్రోల్‌లో ఉంటుంది. అయితే చంద్రబాబునాయుడుగారు తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ నుంచి రూ.11కోట్లు అక్కడ గ్రీన్ ల్యాండ్‌స్కేప్ డెవలప్‌మెంట్‌కు అప్పుగా ఇమ్మని చెప్పారు. అది సెల్ఫ్ డెవలప్‌మెంట్ సంస్థ. తనకు తాను డెవలప్ చేసుకుని, శాలరీస్ కూడా, (తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్) తుడా అన్నది తనకు తాను డెవలప్ చేసుకుని శాలరీస్ కూడా తానే ఇచ్చుకోవాలి తప్ప ప్రభుత్వం నుంచి ఏమీ రావు. అటువంటి తుడాలో ఉన్న నిధులన్నీ తీసుకొచ్చి అప్పుగా ఇమ్మని చెప్పి అధికారుల మీద ప్రెజర్ తెచ్చి గ్రీన్ ల్యాండ్‌స్కేప్ డెవలప్‌మెంట్‌కు రూ.11కోట్లు పెట్టారు. ఆ అప్పు 5 సంవత్సరాలు అయినా తీర్చలేదు. కాబట్టి గౌరవ మంత్రిగారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. ఆరోజు ఏదైతే తుడా నుంచి తీసుకున్న నిధుల్ని వెనక్కి ఇప్పించాల్సిందిగా మంత్రిగారిని కోరుకుంటూ, తిరుపతి-విజయవాడకు ఫ్రీక్వెంట్‌గా ఫ్లైట్స్‌ని, ఎందుకంటే తిరుపతి-హైదరాబాదుకు ప్రతీ రోజూ 10 విమానాలు ఉన్నాయి. మన రాజధానికి రోజుకు కనీసం 2, 3 విమానాలైనా ఏర్పాటుచేసేందుకు మంత్రిగారు చొరవ తీసుకోవల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కరణం ధర్మశ్రీ(**SRI KARANAM DHARMASRI**): అధ్యక్షా, ధన్యవాదాలు. ఇప్పుడు యాక్చ్యువల్‌గా విశాఖపట్నం అన్నది శరవేగంతో అభివృద్ధి చెందుతోన్న నగరం అని ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రతిఒక్కరికీ తెలుసు. కానీ ఎంత శరవేగంతో అభివృద్ధి చెందుతున్నదో, అక్కడ మౌలికసదుపాయాలను కల్పించడంలో గాని, ప్రధానంగా ఎయిర్‌పోర్ట్ అథారిటీ వాళ్లు అక్కడ విమాన సర్వీసులు రోజు రోజుకీ పెంచే పరిస్థితులు. 2018-2019 మధ్య అయితే సుమారు 30లక్షల మంది వరకూ ప్రయాణం చేసిన దాఖలాలు రికార్డులు చూపిస్తున్నాయి. అది నిజం కూడా. ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న నగరాల్లో ప్రధానమైన నగరం ఒకటి విశాఖపట్నం, రెండు విజయవాడ, మూడు తిరుపతి. అయితే దీనికి కనెక్టివిటీ లేని పరిస్థితులు నిజంగా దురదృష్టకరం. గౌరవ సభ్యులు గణబాబుగారు చెప్పిన మాట కూడా వాస్తవం. విశాఖపట్టణానికి ప్రతిరోజు ఎంతోమంది పారిశ్రామికవేత్తలు వస్తున్నారు. అలాగే వందలాది మంది శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుపతికి వెళ్తున్నారు. అలాగే విజయవాడ రాజధాని అయిన తర్వాత ఎక్కుమంది ఫ్రీక్వెంట్‌గా విజయవాడకు ప్రయాణం చేస్తున్నారు. సమయం కూడా చాలా ముఖ్యం. టైం ఎంత ముఖ్యమైందో ఈరోజు నేను చెబుతున్న క్లెయిమ్ కూడా అంతే ముఖ్యం. మరి ఈ విషయంలో స్పష్టంగా మంత్రిగారు చొరవ తీసుకోవలసిన అవసరం ఉంది. ఇది గత ప్రభుత్వం తాలూక అలక్ష్యమా, అలసత్వమా, లేదా ఈ ప్రభుత్వం తాలూక ఉద్దేశమా అని కాదు, దీనికి ఒక స్పష్టమైన

విధానం గతంలో రూపొందించకపోవడం వల్ల మా ప్రాంతానికి చెందిన విమానాయాన శాఖా మంత్రి శ్రీ అశోక్‌గజపతిరాజు గారు ఉన్నప్పుడు కూడా, మాకు వచ్చిన సమాచారం ఏమంటే, "గత ప్రభుత్వంలో ఉన్నవాళ్లు మీరు పెట్టేయండి, మీకేమైనా నష్టం వస్తే మేము కోట్ల రూపాయలు ఇచ్చే బాధ్యత మాది" అని ఆరోజు మాటలు చెప్పారు. అక్కడున్న విమాన సర్వీసులన్నీ కూడా ఎయిర్‌పోర్ట్ అథార్టీ వారు కొన్నింటిని పూర్తిగా రద్దు చేశారు. వాళ్లకు ప్రభుత్వం ద్వారా మేము నిధులిస్తాం, మీకేం ఫర్వాలేదు అని చెప్పి ఒక సంవత్సరం పాటు ఆ బాకీలన్నీ ఉండిపోవడం వల్ల ఈరోజు అవి తగ్గించారని తెలిసింది. మరి అలాంటి పరిస్థితి కాకుండా తక్షణమే, ఎందుకంటే విశాఖపట్నం చాలా చాలా ముఖ్యమైనది. తెలంగాణ ప్రాంతానికి హైదరాబాదు ఎంత ముఖ్యమో ఈరోజు ఆంధ్రప్రదేశ్‌కు అంత ముఖ్యమైన విశాఖ మహా నగరానికి, రాజధానికి వచ్చే విమానాలు రద్దుచేయడం, అలాగే వెంకటేశ్వరస్వామి వారి దర్శనానికి తిరుపతికి వెళ్లే విమానాలు రద్దు చేయడం అనేది చాలా విచారించదగ్గ విషయం. కాబట్టి తక్షణమే ఈ విషయంలో మంత్రిగారు స్పందించి ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించి రేపటి నుంచే ఆ సర్వీసులను పునరుద్ధరిస్తే ప్రతి ఒక్కరినీ కూడా ఎంతో ప్రోత్సహించినట్లు అవుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి **(SRI GADIKOTA SRIKANTH REDDY)**: సర్, సభ్యులు గణబాబుగారు మాట్లాడుతూ ఈ విమానాలు అన్నీ కూడా రద్దు కావడానికి ప్రభుత్వం సరిగా స్పందించలేదు అన్నట్టుగా అతను మాట్లాడటం జరిగింది. ఇక్కడ ఒక అంశం మనం గుర్తు పెట్టుకోవాలి. పారిశ్రామికవేత్తలను ఏదో రాకుండా చేస్తున్నారనే పద్ధతిలో ఆయన మాట్లాడటం వలన నేను వివరణ ఇవ్వాల్సి వస్తోంది. దాదాపుగా ఒక సంవత్సరం నుంచి మనం చూస్తున్నాము. చాలా ఎయిర్‌లైన్స్, జెట్ ఎయిర్‌వేస్ గాని, స్పైస్ జెట్ ఎయిర్‌లైన్స్ ఇటువంటివన్నీ కూడా నష్టాల్లో కూరుకుపోవడం వల్ల ఆ ప్రైవేటు ఎయిర్‌లైన్స్ అన్నీ కూడా చాలా మటుకు సర్వీసులన్నీ తగ్గించుకోవడం జరిగింది. దీనితోపాటు కేంద్రప్రభుత్వం వాళ్లు "ఉడాన్" అనే స్కీమ్ పెట్టడం వలన ఎక్కడైతే స్మాల్ టౌన్స్ ఉన్నాయో ఆ వయబిలిటీ గ్యాప్ అనేది కేంద్రప్రభుత్వం ఇస్తుంది కాబట్టి ఈ ప్రైవేటు ఎయిర్‌లైన్స్ అన్నీ కూడా అటువైపు పోతున్నాయి. ఇండియన్ ఎయిర్‌లైన్స్ కూడా గత సంవత్సరం నుంచి పూర్తిగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటం వలన చాలా సర్వీసులు దేశ వ్యాప్తంగా కూడా రద్దు చేసుకోవడం జరిగింది. మేము కూడా కచ్చితంగా దీనిమీద దృష్టి పెడతాం. ఇక్కడ ఒకటి గుర్తు పెట్టుకోవాలి. కచ్చితంగా విమానాలన్నీ కూడా, ఏయే ప్లేసెస్‌కు ప్రయాణీకులు ఉన్నారో వారందరికీ ఇవ్వడమన్నది మినిమమ్ థింగ్స్. అది ప్రభుత్వం ఫాలోఅప్ చేస్తుంది. కానీ అత్యుత్సాహానికి పోయి సింగపూర్ నుంచి విజయవాడకు విమానం ఉండాలని చెప్పి వారానికి రూ.3.50కోట్లు వయబిలిటీ గ్యాప్ మేము కడతాం అని చెప్పి. ముందే రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్న పరిస్థితి. ఇటువంటప్పుడు దాదాపుగా ప్రయాణీకులు ఎవరూ లేకపోయినా కూడా డబ్బులంతా మేమే ఇస్తాము అని చెప్పే పరిస్థితి మనకు వద్దు. నిజంగా ప్రయాణీకులకు అవసరం ఉండి, ఎయిర్‌లైన్స్ వాళ్లకు నష్టం జరగకుండా మనకు వస్తుందంటే ఏ ఎయిర్‌లైన్స్‌ను అయినా స్వాగతిద్దాం. ఎక్కడికైనా ఎయిర్‌లైన్స్ పెట్టడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

దాని తరఫున మంత్రిగారు కూడా వర్కౌట్ చేస్తున్నారు. అలా కాకుండా ఇండిగో ఫ్లైట్ క్యాన్సిల్ అయిందంటే, వారానికి రూ.3.50కోట్లు అంటే దాదాపుగా రూ.15కోట్లు రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి, ఏదో ఆర్భాటం కోసం పెట్టుకున్నట్టు ఉండకూడదు. విశాఖపట్నం గాని, ఇంకొక చోట గాని, ఎక్కడైతే ఎయిర్‌లైన్స్ అవసరం ఉందో, ప్రైవేటు ఎయిర్‌లైన్స్‌తో సంప్రదించి వాళ్లకు బిజినెస్ వచ్చే విధంగా చేసి కచ్చితంగా ఎయిర్‌లైన్స్ అన్నీ కూడా తిరిగి తెప్పించే విధంగా మేము ప్రయత్నం చేస్తాము.

అదేరకంగా విశాఖపట్నం ఎయిర్‌పోర్టు గురించి సభ్యులు గణబాబుగారు ఏదేదో చెబుతున్నారు. వీళ్లంతా కూడా ఆ ఎయిర్‌పోర్టును కాంట్రాక్ట్‌కు తీసుకోవాలనే ఉద్దేశంతోనే గతంలో తక్కువగా కోట్ చేసిన Airport Authority of India కు ఇవ్వకుండా ప్రైవేటు వాళ్లకు ఇవ్వడం కోసం కేంద్రప్రభుత్వంతో కూడా ఘర్షణ కొనసాగించి రెండు సంవత్సరాలకు పైగా సమయం వృథా చేసిన ప్రభుత్వం వాళ్లది. మేము అలా కాకుండా విశాఖపట్నంలో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఎంతో ప్రాధాన్యత గల అంశం కాబట్టి దానిపైన కూడా, ఇట్లా కమిషన్ల కోసం కక్కుర్తి పడకుండా ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం కచ్చితంగా ఆ ఎయిర్‌పోర్టును త్వరితగతిన పూర్తిచేయడానికి ప్రయత్నం చేస్తాం. ఎయిర్‌లైన్స్ ఎక్కడెక్కడ అవసరం ఉందో ప్రైవేటు ఎయిర్‌లైన్స్ ద్వారా స్పందించి, ఎందుకంటే ఇప్పుడు చూడండి, వాళ్లు ఇండిగో ఫ్లైట్‌కు వారానికి రూ.3.50కోట్లు ఇచ్చారు. అదే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద ప్రజలు ప్రయాణించే ఆర్‌టిసి బస్సుకు ఒక్క రూపాయి అయినా ఇచ్చారా వాళ్లు? ఇటువంటివన్నీ వాళ్లు (ప్రతిపక్షం) ప్రశ్నించుకోవాలి. మా ప్రయార్టీ పేదలు. దానితోపాటు ఎయిర్‌లైన్స్ ప్రాముఖ్యతను కూడా, కచ్చితంగా సమీక్షిస్తామని చెప్పి మీద్వారా తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

ఉ.11.50

శ్రీ మేకపాటి గౌతం రెడ్డి(**SRI MEKAPATI GOUTHAM REDDY**): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు we will take it in a very positive manner. వారు చెప్పిన సలహాలు we will take it into consideration. I will just come back with few questions. గతంలో ఏమి జరిగిందంటే, అప్పుడుండే ప్రభుత్వం, they wanted to get new flights through open auction called VGF(Viability Gap Funding)... Airlines లో మనం గుర్తించాల్సింది ఏమంటే గతంలో Nationalised Airlines ఉండేవి, ఇప్పుడు ఉండేది ఎక్కువ శాతం Private sector Airlines. They all depend on supply and demand. ఈ సప్లై, డిమాండ్ ఉన్నప్పుడు.. డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పుడు Airlines కూడా they will increase the supply of the Air Corridors. గత ప్రభుత్వం ఏమిచేసిందంటే తప్పనిసరిగా మాకు ఎయిర్‌క్రాఫ్ట్ కావాలి, ఎయిర్‌లైన్స్ ఇది కావాలని, ఎయిర్‌రూట్స్, కనెక్టివిటి కావాలని చెప్పినపుడు they went through an open auction route called Viability Gap Funding(VGF). చాలామంది ఎయిర్‌లైన్స్ ఏమిచెప్పారంటే ఈ Load Factor మాకు

సరిపోవడం లేదు, we are facing losses in these routes కాబట్టి తప్పనిసరిగా మాకు 'Viability Gap Funding' కావాలంటే they agreed to 65% అంటే 35% of the total flight operations ఆ వారానికి మేము భరిస్తామని చెప్పారు. దాదాపు Rs.6.5crores was the estimated amount. But subsequent గా వాళ్లకు మనం పూర్తిగా అమౌంట్‌ను పే చేయలేకపోయాం కాబట్టి that Airlines withdrew the air route. In Airlines industry, there has been a turmoil. For the last one year, there has been a crisis. Jet Airways has been withdrawn and they have become bankrupt. దానితోపాటు ఏమైందంటే ఈ Indigo Airlines has added new aircrafts called Airbus new, Boeing 737 max. Because of the engine faults or because of the design faults in Boeing 737 max, ఈ కొత్త ఏయిర్‌క్రాఫ్ట్ వచ్చిన తరువాత Ethiopian Airlines లో కూడా రెండుసార్లు air crash అయ్యాయి, Indonesia లో జరిగింది. అలాగే Indigo Airlines కొత్తగా తీసుకొచ్చిన Airbus కు ఇంజన్ సమస్యలు ఉన్నాయి. Rolls-Royce engine set కాలేదు కాబట్టి they had an engine problem and also problems in their services. For high viability routes like Delhi-Mumbai, Mumbai-Kolkata, Kolkata-Chennai ను వాళ్లు కాపాడుకుంటూ ఈ low viability ఉండే రూట్స్‌ను sacrifice చేసుకుంటూ వచ్చారు. Aircrafts ను వారు అనుకున్నట్లుగా expansion plans లో తీసుకురాలేకపోయారు.

గౌరవ సభ్యులు ఇంకో మాట కూడా అన్నారు. This Government and the Hon'ble Chief Minister is very clear that connectivity అన్ని దగ్గరగా ఉండాలని. Very soon, we are going to connect Kurnool and Puttaparthi through the UDAN Scheme అని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

ఈ కనెక్టివిటి అనేది దాదాపు we are going to concentrate about another four more airports and develop them under UDAN Scheme. అలాగే గతంలో ఏదైతే Alliance Air ఆపేశారో Tirupati-Vijayawada-Vizag Corridor గురించి సీఎండీతో మాట్లాడిన తరువాత తొందరలోనే ఆగస్టు చివర్లో గానీ లేదా సెప్టెంబర్ మొదటి వారంలో we will re-start this airlines అని చెప్పారు. Even though there is 75% load factor, as they were facing over all operation losses, they have to take away this air path. But now they said that they are going to re-connect this path.

Last important point which I would like to make to this Assembly is, ప్రతిపక్ష సభ్యులు ఏదో చెప్పారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత there has been discontent, we are creating fear psychosis అని చెప్పారు. అలాంటిది ఏమీ లేదు. ఇంతకుముందు కూడా చూపించాను. మనం చేసిన పని ఏదైనా సరే పద్ధతిగా చేసినపుడు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. ఈరోజు భయపడేది ఎవరంటే అవినీతి చేసేవారు, అవకాశవాదులు ఎవరైతే ఉన్నారో వాళ్లు

భయపడుతున్నారు. Genuine, stable businessmen ఈరోజుకీ మన ఆంధ్రప్రదేశ్‌ను గమ్యంగా తీసుకుంటున్నారని మీద్వారా ఈ సభకు తెలుపుతున్నాను. థాంక్యూ అధ్యక్ష.

MR.SPEAKER: L.A.Q. No.246

ప్రశ్న నెం. 246(140) ఖరీఫ్ సీజనులో రైతులకు విత్తనాల సరఫరా

సర్వశ్రీ కాకాని గోవర్ధన రెడ్డి,చిర్లా జగ్గిరెడ్డి,డా. మొపురుగుండు తిప్పేస్వామి,టి.జె.ఆర్.సుధాకర్ బాబు, జ్యోతుల చంటిబాబు, గార్లె కిరణ్ కుమార్ - ఎమ్మెల్యేలు

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని, ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సరిపడిన పరిమాణంలో విత్తనాలను ప్రభుత్వం సరఫరా చేసిన విషయం వాస్తవమేనా;

ఆ) లేనట్లయితే, అందుకు గల కారణాలు ఏమిటి;

ఇ) ఆంధ్రప్రదేశ్ విత్తన కార్పోరేషన్‌కు ప్రభుత్వం బకాయిలను చెల్లించాల్సి ఉన్న విషయం వాస్తవమేనా. అయితే అందుకు గల కారణాలు ఏమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ కురసాల కన్నబాబు) :

అ) అవునండీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "సబ్సిడీపై రైతులకు విత్తనాల సరఫరా" పథకం క్రింద విత్తనాలను సరఫరా చేస్తున్నది. 2019, ఖరీఫ్‌లో ఇప్పటివరకు 7.51 లక్షల క్వింటాల విత్తనాల ఇండెంట్‌కు గాను 5.57 లక్షల క్వింటాళ్లను 7.81 లక్షల రైతులకు సరఫరా చేయడమయింది.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) అవునండీ, సరిపడిన బడ్జెట్ కేటాయింపులు విడుదల కాకపోవడం వల్ల ఆధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (ఎపిఎస్ఎస్‌డిసిఎల్) కు బకాయిలు మొత్తం చెల్లించవలసి ఉంది.

విత్తనాల గురించి కొన్ని రోజుల క్రితం ఇదే సభలో చర్చ కూడా జరిగింది. గత ప్రభుత్వం ఏమి చేసినా, ఎలాంటి నిర్లక్ష్యం వహించినా కూడా, ఇప్పుడు విత్తన సరఫరాను పూర్తి స్థాయిలో ఒక క్రమ పద్ధతిలో తీసుకొచ్చామని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి(SRI KAKANI GOVARDHAN REDDY)(సర్వేపల్లి):అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో 7.51 లక్షల క్వింటాళ్ల ఇండెంట్‌కు గానూ 5.57 లక్షల క్వింటాళ్ళ విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. దానితోపాటు విత్తన కార్పోరేషన్‌కు సంబంధించి బకాయిలు ఉన్నాయి. వాటి వివరాలు మంత్రి గారు ఇవ్వలేదు. బకాయిలు ఎంతమేర ఉన్నాయో తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను అధ్యక్ష.

బకాయిల కారణంగా విత్తన పంపిణీ సరఫరాలో జాప్యం జరిగిందా? ఇదే సెషన్‌లో ప్రతిపక్షాలు అనేక సందర్భాలలో విత్తనాల కోసం రైతులు రోడ్డెక్కారు అని అనేక రకాలైన విమర్శలు చేయడం జరిగింది. అయితే నాకు తెలిసినంతవరకు గత ముఖ్యమంత్రి గారు జూన్ 8, 2019 దాకా నేనే ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కొనసాగుతానని చెప్పారు. అటువంటి వ్యక్తి వ్యవసాయ ప్రణాళికపై దృష్టి పెట్టలేదా, లేకపోతే విత్తనాల సరఫరాకు సంబంధించి యాక్షన్ ప్లాన్‌ను పూర్తిచేయడంలో ఎటువంటి చర్యలు తీసుకున్నారు? కాంట్రాక్టర్లకు చెల్లింపుల విషయమై సమీక్షలు పెట్టాలని ఎన్నికల కమీషన్‌తో గొడవలు పడ్డారు తప్ప రైతులను పట్టించుకోలేని పరిస్థితి. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంపై బురద చల్లే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

విత్తన సంస్థలకు సంబంధించిన బకాయిలకు సంబంధించి ప్రభుత్వ అధికారులు ఆనాడున్న ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారా లేదా? తీసుకువెళితే ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంది. అప్పుడున్న ప్రభుత్వం ఎంతసేపటికీ విత్తనాల బకాయిలు ఇవ్వకుండా పప్పు బెల్లాల్లాగా, 'పసుపు–కుంకుమ' పథకం పెట్టి ఓట్లు ఎలా దండుకోవాలో అని ఆలోచన చేశారు తప్ప మరొక ఆలోచన చేసిన పరిస్థితి లేదు.

జూన్ 8, 2019 దాకా కొనసాగుతానని చెప్పిన ముఖ్యమంత్రి ఫిబ్రవరి, మార్చి నెలల్లో యాక్షన్ ప్లాన్‌ను పూర్తి చేయాల్సివుంటుంది. అటువంటిది ఫిబ్రవరి, మార్చి నెలల్లో యాక్షన్ ప్లాన్‌ను ఎందుకు పూర్తి చేయలేకపోయాడు? విత్తనాల సంస్థల బకాయిల వల్లనే విత్తనాలకు సంబంధించి సరఫరా జరగలేదా? ఎందుకంటే గత ఖరీఫ్‌లో వచ్చిన పంట నుంచి ఖరీఫ్‌లో విత్తనాలు తీసుకోవాల్సిన పరిస్థితి ఉంది. గత ఖరీఫ్‌లో ముఖ్యమంత్రిగా ఎవరున్నారు? ఆయన ఎటువంటి చర్యలు తీసుకున్నారు? ఆనాటి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమి? విత్తనాల సరఫరాలో కూడా మిగతావాటిల్లో మాదిరిగా బేరసారాలు కుదరక ఆగిపోయిందా అని ఓటమిపాలైన బాధతో ఈ ప్రభుత్వంపై కొంతమంది అనేక రకాలైన వ్యాఖ్యలు చేశారు. 65 శాతం రైతులకు వ్యవసాయం ప్రధానంగా ఉండే విషయంలో, ఆ ప్రయోజనాలు విస్మరించి, ఉదాసీనంగా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదు.

రైతులు సాగుచేసే సమయానికి విత్తనం అందించకపోవడం అన్నది నేరం కింద పరిగణించాల్సిన అవసరం ఉంది. ఆ నేరానికి కారణమైన వ్యక్తుల్ని గుర్తించి ఏమైనా చర్యలు తీసుకున్నారా? ఇప్పుడు తీసుకుంటారా తెలియజేయాలని కోరుతున్నాను.

అదేవిధంగా విత్తనాలు సబ్సిడీలో అందజేస్తున్నందువల్ల అవకతవకలు జరగకుండా ప్రధానంగా వేరుశనగకు సంబంధించి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటున్నది? దానితోపాటు ప్రస్తుత ప్రభుత్వం గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లను సరిదిద్ది విత్తన సరఫరా సాఫీగా జరిగేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

అదేవిధంగా ఖరీఫ్‌లో ఇప్పటివరకు 7.51 లక్షల క్వింటాళ్ల విత్తనాల ఇండెంట్‌కు సంబంధించిన 5.57 లక్షల క్వింటాళ్లను సరఫరా చేస్తే, మిగిలిన వాటిని సరఫరా చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకున్నారు? మిగతా విత్తనాలు కూడా పంపిణీకి సిద్ధం చేస్తున్నారా అని మీద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

మ 12.00

శ్రీ చిర్ల జగ్గిరెడ్డి(SRI CHIRLA JAGGIREDDY)(కొత్తపేట): అధ్యక్షా, ధన్యవాదాలు. వాస్తవంగా ఈరాష్ట్రంలో కానీ, దేశంలో కానీ ఎవరు మాట్లాడినా ముందుగా రైతే వెన్నెముక అని చెబుతుంటారు. ఒక సారి ఆలోచన చేస్తే ప్రభుత్వాలు చేసే పనులు ఏ రకంగా ఉన్నాయి? ఎవరు రైతు పట్ల ఉదారంగా వ్యవహరిస్తున్నారనే విషయం మొన్న ఖరీఫ్‌లో తెలిసింది. ముఖ్యంగా వాస్తవంగా ఖరీఫ్‌కి విత్తనాలు సేక రించే తరుణంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఆ ప్రభుత్వం నవంబర్, డిసెంబర్ మాసంలోనే ఈ కార్యక్రమాలు మొదలు పెట్టవలసి ఉంది. కానీ గతంలో ఉన్న చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం ఆ కార్యక్రమానికి ఆ రకంగా ప్రణాళిక సిద్ధం చేయలేదు సరికదా వారు చేసిన పనులు ఏమిటంటే, అక్క డున్న ప్రిన్సిపల్ సెక్రటరి గారు ఆయనే స్వయంగా వెళ్లి ఫిబ్రవరి 18న ఒక రిక్వెస్ట్ లెటర్ ఇచ్చినా సుమారు 50లేఖలు వారికి అందించినా ముఖ్యమంత్రిగారు స్పందించలేదు. మరి తెల్లవారి లేస్తే అన్నీ చేస్తామని చెబుతున్న హైటెక్ ముఖ్యమంత్రిగారు ఆరోజు 384కోట్ల రూపాయలు ఏపి సీడ్స్‌కి ఇవ్వాల్సిన బకాయిలు ఎందుకు పెండింగ్ పెట్టారో వారు చెప్పలేదు. కనుక ప్రస్తుతం ఉన్న మంత్రిగారు దానికి కార ణాలు చెబితే విందామనే ఆలోచనలో ఉన్నాం. అదేవిధంగా ఏదైతే గత ప్రభుత్వంలో వారు చేసిన కార్యక్ర మాలు చూసినట్లయితే చాలా మంది ట్వీట్‌లు చేశారు. ముఖ్యంగా లోకేష్ గారు "పప్పు చేయలేని పని నిప్పు చేస్తున్నాడు" అని సంతోషించడం పోయి వారు చేసిన పని ఏమిటంటే, గతంలో వారు చేసిన తప్పి దానికి ఈ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వాన్ని నిందించాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం విత్తనాలు ఇవ్వ డంలో ఫెయిల్ అయింది అనే తప్పుడు ఆలోచనలు ప్రజల్లోకి తీసుకువెళ్లే ప్రయత్నం చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్మోహన్‌రెడ్డిగారు ఇమ్మీడియట్‌గా దానికి డబ్బులు రిలీజు చేసే కార్యక్రమం చేసి, ఇక్కడున్న అధికారుల బృందాన్ని కేరళలో వేరుశనగ పంట ఎక్కువ వేస్తారు కనుక ముఖ్యంగా ఆ పంటకు సంబంధించి విత్తనాలు కొనుగోలు కోసం గుజరాత్ అదేవిధంగా ఇతర ప్రాంతాలకు కూడా జగన్మోహన్‌రెడ్డిగారు బృందాలను పంపించి రైతులకు విత్తనాల కొరతను తీర్చారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదేవిధంగా గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబునాయుడు గారు ఫిబ్రవరి 2017వ సంవత్సరంలో మనకున్న వ్యవసాయ అధికారులందరితో కలిసి ఒక చట్టాన్ని తీసుకు రావడానికి ఫిబ్రవరిలో 2017లో క్యాబినెట్‌లో పెట్టే ప్రయత్నం చేశారు. ఆరోజు చంద్రబాబునాయుడు గారు చెప్పిన మాట ఏమిటంటే, మనం క్యాబినెట్‌లో ఈ విధంగా నిర్ణయం తీసుకోవాలంటే మనం చాలా బహుళ జాతి

సంస్థలతో మాట్లాడాలని చెప్పి ఆరోజు ఆ యాక్టు రాకుండా ఆయన ఆపిన దాఖలాలు కూడా ఉన్నాయి. అందులో ఉన్న లొసుగులు ఏంటో కూడా ఈరోజు మంత్రిగారు చెప్పాలని ఈ సందర్భంగా మనవి చేస్తు న్నాను. చివరగా తూర్పు గోదావరి జిల్లాలో ఎక్కువగా లంక పంటల మీద ఆధారపడి ఉన్న రైతాంగం...... (బెల్). అధ్యక్షా, మొక్క జొన్న విత్తనాలు ఇచ్చేవారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో నాణ్యమైన విత్తనాలు ఇవ్వడంలో ఆ ప్రభుత్వం విఫలమైంది. నూతన ప్రభుత్వం లంక ప్రాంతాల మీద ఆధారపడుతున్న రైతాంగానికి మొక్క జొన్న విత్తనాలు ఇచ్చే కార్యక్రమం చేయాలని చెప్పి అలాగే.. చివరగా ఒక విషయం చెబుతాను. నా నియోజకవర్గంలో ఆలమూరు, మడకురు, చొప్పెల, గోపాలపురం లాంటి గ్రామాల్లో కూరగాయలను ఎక్కువగా పండిస్తున్నారు. కానీ వాటికి వైరస్ వచ్చే కార్యక్రమం జరుగుతుంటే ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అక్కడ నుంచి రైతులు విత్తన ప్రాంతాలకు వలసలు వెళ్లిపోయే పరిస్థితి ఉంది కనుక దాని మీద వ్యవసాయ శాఖామాత్యులు దృష్టి పెట్టాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ గొర్లె కిరణ్ కుమార్ **(SRI GORLE KIRAN KUMAR)**(ఎచ్చెర్ల): ధన్యవాదాలు అధ్యక్షా, మొన్న ఖరీఫ్‌లో రైతులందరికి విత్తనాలు అందించే ఏర్పాటులో గత ప్రభుత్వం ఫిబ్రవరి, మార్చి వరకు కూడా ఆ ప్రాసెస్ తీసుకోకపోవడం వల్ల మా జిల్లాలో 60వేల క్వింటాళ్ల విత్తనాలు అందించే పరిస్థితి ఉంటే దానికి 50శాతం వరకే అందచేయడం జరిగింది. కాబట్టి దానిని కూడా సరిదిద్దాలి. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో 1125,1056 రకాలు సరఫరా చేయడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈరోజు రైతులు శ్రీకాకుళం జిల్లాలో 1076 సోనామసూరి విత్తనాలపై ఆధారపడి అవే కావాలని కోరికతో ఉన్నా కిందటి ప్రభుత్వం దానిని సరిగ్గా పట్టించుకోలేదు. చాలా మంది రైతులకు ఈ 1125విత్తనాలు సరఫరా చేయడం వల్ల చాలా ఇబ్బందులు పడ్డారు. కిందటి సారి మేము అధికారులను ప్రశ్నిస్తే దాని మీద అధికారులందరూ విత్తనాల విషయంలో డీలర్స్‌కు ఎక్కువ అధికారాలు, హక్కులు ఇవ్వడం వల్ల విత్త నాలు సరఫరా చేయడంలో చాలా ఇబ్బందికర పరిస్థితులు వచ్చాయని తెలిపారు. కాబట్టి మంత్రివర్యులు ఈ సీడ్ ప్రాసెస్ యూనిట్లు జిల్లాల్లో ఉన్న దానిని కూడా ఉపయోగించుకోకుండా చేయడం వల్ల ఇబ్బందులు పడే పరిస్థితులు వస్తున్నాయి. అలాగే జిల్లాలో ఉన్న ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాల ద్వారా ఎక్కువగా ఈ ప్రాసెస్ చేస్తే దాని ద్వారా విత్తనాలు మంచిగా ఉంటాయి. దాని ద్వారా పంట దిగుబడి పెరుగుతుందనే ఆలోచనతో రైతులు ఉన్నారు. కాబట్టి దాన్ని కూడా మంత్రివర్యులు దృష్టిలో పెట్టుకోవా లని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : జ్యోతుల చంటిబాబు ..

(గౌరవ సభ్యులు శ్రీ జ్యోతుల చంటిబాబు సభలో అందుబాటులో లేరు)

డా.మోపురుగుండు తిప్పేస్వామి **(DR.MOPURUGUNDUTHIPPESWAMY)** (మడకశిర): ధన్యవాదాలు అధ్యక్షా, ఈ సీజన్‌లో విత్తనాల గురించి చెప్పాలంటే, గత సంవత్సర ంకంటే ఈ సంవ

త్వరం విత్తనాలను సరైన టైంలో రైతులకు ఇచ్చింది. మా ప్రాంతానికి వస్తే మడకశిర నియోజకవర్గమే అత్యధికంగా రాయలసీమ జిల్లాలో వేరుశనగ పంట వేసే ప్రాంతం. మా ప్రాంతానికి నాణ్యమైన విత్తనాలు దగ్గర దగ్గర 19832 క్వింటాళ్ల విత్తనాలు సరఫరా అయ్యాయి. ప్రభుత్వం ఆయిల్ సీడ్ కార్పొరేషన్, ఆయిల్ ఫెడ్ ద్వారా మంచి విత్తనాలు సరఫరా చేస్తున్నాయి. ఆయిల్ ఫెడ్ ద్వారా వచ్చే విత్తనాలు సరిగ్గా లేవని తెలిసింది. ఆ తరువాత నాలుగు మండలాల్లో విత్తనాలు వచ్చాయి. ఒక్క అమలాపురం మండలంకి మాత్రం విత్తనాలు రాలేదు. విత్తనాల ప్రాబ్లం ఏమంటే రేపొద్దున వేరు శనగ వేసే సమయం అయిపో తుంది. దగ్గర దగ్గర ఇన్ని వేల క్వింటాళ్ల విత్తనాలు ఇచ్చినా కూడా కేవలం 20శాతం మాత్రమే వేయడం జరిగింది. సకాలంలో వర్షాలు రానందువల్ల పూర్తిగా పంటలు వేయలేకపోతున్నాం. కాకపోతే పక్కన కర్ణా టక రాష్ట్రం ఉన్నందువల్ల దళారులు ఎంటర్ అయిపోయి ఎక్కువ భాగం విత్తనాలను బలవంతంగా సేక రించి కర్ణాటక రాష్ట్రానికి అమ్ముతున్నారు. వాళ్లు ఆ విధంగా అమ్మడమే గాకుండా మాకు విత్తనాలు తక్కువ వచ్చాయి. మాకు ఇంకా విత్తనాలు కావాలని చెప్పి ధర్నాలు చేయడం జరిగింది. మేము కలెక్టర్ గారికి చెప్పి, ఎస్పీ గారికి చెప్పించి ఎంక్వైరీ చేస్తే ఏమి జరిగిందయ్యా అని అడిగితే తెలుగుదేశం పార్టీకి సంబంధించి దళారులు ఎంటర్ అయ్యి, వాళ్లే ధర్నాలు చేయించి, వాళ్లే గొడవ చేశారు. చివరికి ఎస్పీ గారు కేస్ బుక్ చేస్తే చివరికి 8,9ముఠాలుగా ఏర్పడిన తెలుగుదేశం పార్టీ వాళ్లు అరెస్టు అయ్యారు. మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే పూర్తిగా 20శాతం వేరుశనగ పంట వేయలేదు. పూర్తిగా కరవు వచ్చింది. ఈ మడకశిర ప్రాంతంలోని రైతులను సబ్సిడీ రూపంలో ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): అధ్యక్షా, గత ప్రభుత్వం ఒక వేలు ఈ ప్రభుత్వం వైపు చూపించాలని ప్రయత్నం చేస్తే, నాలుగు వేళ్లు వారి వైపే చూపిస్తున్నాయని తెలి యజేస్తున్నాను. దాదాపు 40రోజుల ముందు విత్తన కొరత ఏర్పడిందని, ఈ ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందని పెద్ద ఎత్తున ఆందోళన చేసి రాజకీయం చేయాలని ప్రయత్నం చేశారు. కానీ విత్తనాల గురించి మాట్లాడవలసి వస్తే ఎక్కడైనా ప్రారంభంలో కొంత కొరత ఏర్పడినా, కొన్ని ఇబ్బందులు వచ్చినా, దానికి పూర్తి బాధ్యత గత ప్రభుత్వానిది శ్రీ నారా చంద్రబాబు నాయుడు సర్కార్‌దని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ గోవర్థన్‌రెడ్డిగారు విత్తనాలకు సంబంధించి ఎంత బకాయి ఉంది అని అడిగారు. రూ.372.35కోట్ల బకాయిలు పెట్టారు. వాళ్లకు తెలియదా విత్తనం ఎంత ముఖ్యమో? విత్తనం తోనే వ్యవసాయం ప్రారంభం అవుతుందని తెలిసినా వాళ్లందరు చాలా విజ్ఞులు. విత్తన సేకరణకు ఇవ్వాల్సిన డబ్బులను కూడా డైవర్ట్ చేసి పసుపు–కుంకుమకో, మరొక అవసరానికో వాడేశారు. దాంతో విత్తనాల వైపు కన్నెత్తి చూసే ధైర్యం వాళ్లు చేయలేకపోయారు. ఎందుకంటే ఆనాడు ఏపి సీడ్స్ గానీ ఆయిల్ ఫెడ్ గానీ రాష్ట్ర వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వానికి 50ఉత్తరాలు రాసింది. అయ్యా మీరు మాకు రూ.380కోట్లు పైగా బకాయి పడ్డారు.

మ 12.10

ఇవి ఇస్తే గానీ, కొత్తగా విత్తనాలు సరఫరా చేయడానికి ఎవరూ ముందుకు రావడంలేదు, దయచేసి డబ్బులు చెల్లించమని 50 ఉత్తరాలు అధికారికంగా రాసారు. కానీ వాటికి సమాధానం లేదు. ఆ సందర్భంలో ఆనాటి వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి రెండు సార్లు చాలా స్పష్టంగా నోట్ పంపించారు. ఇదే పరిస్థితులలో డబ్బులు ఇవ్వకపోతే 2019 ఖరీఫ్‌కు రాష్ట్రంలో విత్తనాలు సరఫరా చేయడం కష్టమవుతుందని, మార్కెట్‌లో దొరికే విత్తనాలను కొని సరఫరా చేయవలసిన దుస్థితి ఏర్పడుతుందని రెండు సార్లు నోట్ రాశారు. ఆ రెండు సార్లు పంపించిన నోట్లకు ఏమీ స్పందించలేదు. ఆ తరవాత మరలా వ్రాస్తే ఆర్థికశాఖకు పంపించారు. ఆర్థిక శాఖ మా దగ్గర డబ్బులు ఉన్నప్పుడు ఇస్తామని చెప్పింది. ఆ తరవాత చంద్రబాబునాయుడుగారు ఎన్నికల కమీషన్‌ను డిమాండ్ చేసి కమీషన్‌కు ఎజెండా పంపించి మరీ కేబినెట్ మీటింగ్ ఏర్పాటుచేశారు. ఆ మీటింగ్‌లో కూడా విత్తనాలకు సంబంధించి గానీ, దాని సరఫరాకు సంబంధించి గానీ, నిధుల కేటాయింపులకు సంబంధించి గానీ, చర్చించలేదు.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో రాయలసీమ మొత్తం వర్షాధార ప్రాంతం. ఎప్పుడు వర్షం వస్తే అప్పుడు విత్తనాలు వేసుకోవడానికి సిద్ధంగా ఉండాలి. మొత్తం 4,42,000క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు కావాలని అంచనా ఉంటే జగన్మోహన్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసే నాటికి కేవలం 50,000క్వింటాళ్ల లోపు మాత్రమే ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. 8వ తారీకున కేబినెట్ ప్రమాణస్వీకారం చేసిన తరవాత ముఖ్యమంత్రిగారూ, నేను రెవ్యూ చేశాం. నా రెవ్యూలో విత్తన కొరత ఏర్పడే అవకాశం ఉందేమోననిపిస్తుందని మొట్టమొదటిగా చెప్పారు. తక్షణమే దానిపై దృష్టి పెట్టాలని ఆరోజు నాకు, అధికారులకు చెప్పారు. చెప్పినప్పుడు ఎంత ధర అయినా ఫర్వాలేదు. ఎక్కడినుండి అయినా సరే నాణ్యమైన విత్తనాలను సేకరించి రైతులకు ఇవ్వాలని నిర్ణయం తీసుకుని ఆ ప్రకారం వేరుశనగ విత్తనం తెలంగాణ మొదలుకుని ఇంతకుముందు జగ్గిరెడ్డిగారు చెప్పినట్లు గుజరాత్ వరకూ ఎక్కడ దొరికితే అక్కడ అధిక ధర ఇచ్చి కొని తీసుకువచ్చి ఇక్కడ పంపిణీకి సిద్ధం చేశాం. జిల్లాలవారీగా కావాలంటే కూడా నేను వివరాలు చెబుతాను. ఎక్కడెక్కడ ఎంత విత్తనాలు సిద్ధం చేశాం, ఏమిటనేది చెబుతాను.

అధ్యక్షా, ప్రధానంగా రాజకీయ దురుద్దేశంతో ఈ ప్రభుత్వం ఫెయిల్ అయిపోయింది, ఈ నెల రోజులలోనే ఫెయిల్ అయ్యిందని చెప్పాలని ఒక ప్రయత్నం చేశారు. నిజంగా చిత్తశుద్ధి లేకుండా విమర్శలు చేశారు. విత్తనం అనేది ఎప్పుడు ప్రొక్యూర్ చేయాలి? నవంబరులో ప్రారంభించి మార్చి నెల నాటికి సిద్ధం చేసుకుని మే నెలలో పంపిణీ చేస్తే జూన్ నెలలో వర్షం వచ్చే నాటికి రైతుకు అందుబాటులో ఉంచాలి. అలా కాకుండా ఏదో జరిగిపోయినట్లుగా క్రియేట్ చేద్దామని ప్రయత్నం చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన మొదటిరోజే ముఖ్యమంత్రిగారు మాది రైతు పక్షపాత ప్రభుత్వం, ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం, రైతుకు సంబంధించి ఎలాంటి సహాయం చేయడానికైనా సిద్ధంగా ఉన్నామని

చెప్పారు. ప్రభుత్వం విత్తన సేకరణకు గానీ, విత్తన పంపిణీకి గానీ ఎందుకు అలక్ష్యం చేస్తుందని ఒక ప్రశ్న వారు వేసుకుంటే వారికే సమాధానం దొరికేది. కేవలం రాజకీయం చేయడం కోసమే ప్రయత్నం చేశారు.

అధ్యక్షా, ఇదే కాకుండా మొన్న వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ పరిస్థితులలో మనం ఒకవేళ వర్షం రాకపోతే సకాలంలో ఏమి చేయాలనేదాని మీద ఆకస్మిక ప్రణాళికను వేసి ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలను కూడా సిద్ధం చేసి జూలై 15వరకూ వర్షం రాకపోతే ఎంత విత్తనం కావాలి, 31 జూలై వరకూ ఆశించిన వర్షాలు పడకపోతే ఎంత విత్తనాలు కావాలి ఆగస్టు 15వరకూ వర్షాలు లేకపోతే ఎంత కావాలనేది ఒక అంచనా వేసుకుని ఇప్పటికే టెండర్లు కూడా పిలవడం జరిగింది. ఎక్కడా అలక్ష్యం చేయడం గానీ, ఏదో జరుగుతుందిలే అని ఉపేక్షించడం గానీ రైతుల విషయంలో ఈ ప్రభుత్వం చేయదు. ఇప్పటికే అన్ని చోట్లా కంటిన్‌జెన్సీ క్రింద విత్తనాలు సిద్ధం చేసి పెట్టాం. అనంతపురం జిల్లాలోనే 2,74,079 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశాం. కడప జిల్లాలో 30,867 క్వింటాళ్లు, కర్నూలు జిల్లాలో 29,021 క్వింటాళ్లు, చిత్తూరు జిల్లాలో 63,312క్వింటాళ్ల విత్తనాలను దాదాపుగా 3,97,279క్వింటాళ్ల విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. అంతేకాకుండా జిల్లాల్లో రైతులు కోరితే వేరుశనగ విత్తనాలు వెంటనే ఇవ్వడానికి స్టాక్ సిద్ధంగా ఉంచాము. ఈ కంటిన్‌జెన్సీ ప్లాన్ క్రింద అవసరమైన అన్ని చోట్లా విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దీనికోసం మొన్ననే ముఖ్యమంత్రిగారు కంటిన్‌జెన్సీ ప్లాన్ కింద ఇచ్చే విత్తనాలకు 100శాతం సబ్సిడీ ఇవ్వడానికి కూడా అంగీకరించి ఆదేశాలు ఇచ్చారు. దాని ప్రకారం ఇప్పటికే నిర్ణయం తీసుకున్నాము. రైతు ఏదశలోనూ ఇబ్బంది పడకూడదు. రెతుకు సంబంధించి ఎక్కడా ఉపేక్షించకూడదని నడుస్తున్న ప్రభుత్వం ఇది. అలాంటప్పుడు మేమెందుకు అలక్ష్యం చేస్తాం?

అధ్యక్షా, బిల్లు 2018లో కేబినెట్ వరకూ వచ్చి ఎందుకు అమలుకాలేదని ఇప్పుడే గౌరవ సభ్యులు అడిగారు. ఇది క్రెడిబిలిటీకి సంబంధించిన అంశం. ఈ సమావేశంలో ఎంత క్రిటికల్ బిల్లులు, ఎంత సున్నితమైన అంశాల గురించి నిర్ణయాలు తీసుకున్నారో చూడండి. బిల్లులుగా తీసుకొచ్చి చట్టాలు చేశారో మనం చూశాం. గతంలోకి వెళ్లి పునఃపరిశీలన చేస్తే క్రిటికల్‌గా రైతుల కోసం కావాల్సిన అంశాలను చట్టాలు చేయడంలో చాలా ఉదారంగా ఉండవలసిన పెద్దలు చాలా ఉదాసీనంగా ఉండడం మనకు కనిపిస్తుంది. ఈ ప్రభుత్వం రైతులకు ప్రతి దశలో నాణ్యమైన ఇన్‌పుట్స్ అందించడంకోసం ప్రణాళికను సిద్ధం చేస్తుందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతి నియోజకవర్గంలో రైతుల కొరకు ఒక ల్యాబ్ పెట్టాలని నిర్ణయించి ఇప్పటికే ప్రకటించారు. ఆర్థికశాఖ నిధులను కూడా కేటాయించింది. ప్రతి నియోజకవర్గంలోనూ ఒక ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌ను ఏర్పాటుచేయబోతున్నాం. రైతుకు అందించే ప్రతి ఇన్‌పుట్‌ను విత్తనం, పురుగుమందులు, ఎరువులు అదేవిధంగా మట్టి నమూనాలను అక్కడ కచ్చితంగా పరీక్ష చేసిన తరవాతనే రైతుకు ఇన్‌పుట్స్ అందాలి. ఎందుకంటే నాణ్యత లేనివన్నీ అందడం వలన రైతు

నష్టపోతున్నాడని నిర్ణయం తీసుకున్నాము. ల్యాబ్‌లను ఈ సంవత్సరమే ఏర్పాటు చేయడానికి సన్నద్ధంగా ఉన్నాం. దీనితోపాటు సంప్రదాయంగా ప్రత్యామ్నాయ పంటలు కొన్ని సంవత్సరాల నుంచి మన రైతులకు అలవాటైపోయాయి. వాటి నుండి మళ్లించాలని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. మార్కెట్‌ను అధ్యయనం చేసి మిల్లెట్స్ వంటివి ఎక్కడెక్కడ వేయగలుగుతాం, అత్యధిక ఆదాయం వచ్చే పంటలు ఎక్కడెక్కడ వేయగలుగుతామనేది కూడా మేము ప్లాన్ చేస్తున్నాము.

అధ్యక్షా, విత్తన కొరతను మేము అధిగమించామని ఈ సమావేశంలో స్పష్టంగా చెప్పదలచుకున్నాను. ఆ కొరత ఏర్పడడానికి గత ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఎంత దారుణంగా నిర్లక్ష్యం చేసినా కూడా చాలా కష్టపడి ఈ ప్రభుత్వం విత్తన కొరతను అధిగమించి రైతులకు విత్తనాలు ఏ ఇబ్బంది లేకుండా చూడగలిగామని చెప్పి తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Papers included in the agenda are deemed to have been laid on the Table of House.

PAPERS LAID ON THE TABLE

1. "A copy in each of the Reports of the Comptroller and Auditor General of India on Finance Accounts (Volume – I & II) and Appropriation Accounts of Government of Andhra Pradesh, for the Year 2017-2018, as required under Article 151(2) of the Constitution of India."

2. "A copy of the Statement of Fiscal Policy, as required under Section 5 of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005."

Now, let us take up Bills.

GOVERNMENT BILL

THE ANDHRA PRADESH INVESTMENT PROMOTION AND MONITORING AUTHORITY BILL, 2019

MR.SPEAKER: I shall now request the Minister for Industries, Commerce and Information Technology to move the motion on behalf of the Chief Minister for leave to withdraw “The Andhra Pradesh Investment Promotion and Monitoring Authority Bill, 2019”.

SRI MEKAPATI GOUTHAM REDDY Minister for (MINISTER FOR INDUSTRIES, COMMERCE, INFORMATION TECHNOLOGY (On behalf of the Chief Minister): Sir, I beg to move:

"That leave be granted to withdraw the Andhra Pradesh Investment Promotion and Monitoring Authority Bill, 2019".

MR.SPEAKER: Motion moved.

Now, the Question is:

"That leave be granted to withdraw the Andhra Pradesh Investment Promotion and Monitoring Authority Bill, 2019".

(PAUSE)

The motion was adopted and the Bill was withdrawn.

మిస్టర్ స్పీకర్ : ఇప్పటికే 12.20నిమిషాలు కావస్తోంది. మనకు ఈ సభలో, ఈ సమావేశంలో మొత్తం 70మంది కొత్త సభ్యులు ఉన్నారు. సుమారు 22 మంది సభ్యులకు మాట్లాడే అవకాశం రాలేదు. కాబట్టి వారికి ప్రత్యేకించి ఇప్పుడు శూన్య గంట తరవాత కొత్త సభ్యులు ఎవరైతే ఉన్నారో వారు ఈ అవకాశం ఉపయోగించుకోవలసిన అవసరం ఉంది. సీనియర్స్ ఎవరైతే ఉన్నారో వారు .. పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్స్ ఇప్పుడు వేసేవి ఉన్నాయి. అవన్నీ కూడా deemed to be answered. తేనీటి విరామానంతరం మనం శూన్యగంటను ప్రారంభించుకుంటున్నాం. Now, the House is adjourned for Tea-Break.

(House then adjourned for at 12.20 pm)

12.40 PM

(తేనీటి విరామం తరువాత సభ మధ్యాహ్నం గం.12.48 ని.లకు ప్రారంభమైనది)

(గౌరవసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ZERO HOUR

MR.SPEAKER: Now Zero Hour.

శ్రీ కడుబండి శ్రీనివాస రావు(SRI KADUBANDI SRINIVASA RAO) (శృంగవరపుకోట):అధ్యక్షా, I thank you for giving me this opportunity to speak in the Assembly today. మీ ద్వారా I would particularly like to thank our Honourable Chief Minister and inspiring Leader Sri Y.S.Jaganmohan Reddy garu, and also I would like to thank my Srungavarapukota voters for giving me an opportunity to become an MLA and walk into the Assembly today. Obviously for the first time I am talking in the Assembly.

నేను సుమారుగా ఒక 30 సంవత్సరాల క్రితం అమెరికా వెళ్లాను. I came back and now I became an MLA. Sir, when I wanted to join in politics, I have a lot of doubts in my mind. Because we have seen the system for a long time instead getting better it's only going backwards. But during the last two months, under the extraordinary leadership of our Honourable Chief Minister garu, remarkable bills were brought in and passed, such as 50% reservation for BC, SC, ST and Minorities.

మ.12.50

మన రాష్ట్రంలోని పరిశ్రమలలో 75శాతం ఉద్యోగాలు స్థానికులకు కేటాయించడం లాంటి చాలా బిల్లులు పాసైనాయి. నా దృష్టిలో చాలా ముఖ్యమైన, ప్రాముఖ్యమైన బిల్లులంటే Our Chief Minister has introduced bills, put a stop to daylight robbery in Public Education and Health care sectors. However, Public Education for the last two decades is going downwards ప్రైవేట్ విద్యారంగంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు తీసుకుంటున్నారు కానీ ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలలో సరైన విద్యాప్రమాణాలు లేకుండా పోయాయి. The bottom line is irrespective of how many bills and good bills we put in place, they lose their meaning and impact if there is no enforcement. అందుకు ఉదాహరణగా ముఖ్యమంత్రిగారు మొదటి సమావేశంలోనే చెప్పారు. He talked about anti-defection Bill. గతంలో 23మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపీలు పార్టీ మారినా కూడా చట్టసభల్లో చట్టాన్ని ఉల్లంఘిస్తున్నా కూడా ఈ శాసనసభలో ఏమీ జరగలేదని చెప్పారు. అది కేవలం మన రాష్ట్రంలోనే కాదు, ఇతర రాష్ట్రాలలోనూ, పార్లమెంట్‌లోనూ జరిగింది. మనల్ని 130కోట్ల మంది జనాభా గమనిస్తున్నారు. చట్టసభల్లోనే చట్టాల్ని నేలమట్టం చేస్తూ తిరిగి చట్టాలు చేస్తూ పార్లమెంట్‌లోనూ, శాసనసభల్లోనూ చట్టాలను గౌరవించకపోతే జుడీషియరీ కూడా ఏమీ చేయలేదు. 130కోట్ల మంది ప్రజలు మనం ఎన్నుకున్న శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు పార్టీలు మారుతున్నా జుడీషియరీ కూడా ఏమీ చేయడంలేదని అనుకుంటున్నారు. Individuals are more powerful than the system itself. In the first Legislature Party meeting, he made some remarkable statements. వచ్చే అయిదు సంవత్సరాలలో ప్రక్షాళన చేస్తాను, తప్పు చేస్తే మన శాసనసభ్యులనైనా, ఎంపీలనైనా క్షమించనని గొప్ప మాట చెప్పారు. This is the only way to brought about the change. Mainly, if we don't condone bad behaviour of our family and our friends change will never come. మీద్వారా ముఖ్యమంత్రిగారిని నేనొకటే కోరుతున్నాను. Education and Health are the primary responsibility of the Government. గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంతో పట్టుదలతో, చిత్తశుద్ధితో పాలన చేద్దామని అనుకుంటున్నారు. ఇవన్నీ జరగాలంటే ఎన్ని చట్టాలు చేసినా ఎన్‌ఫోర్స్‌మెంట్ లేకపోతే చట్టాలకు అర్థమే ఉండదు. Sir, I request through you, the Education Minister and Health Minister to really concentrate on enforcement of the Law. I once again thank you for giving me this opportunity. Thank you Sir.

(గౌరవ సభ్యులు శ్రీ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మరియు కొండేటి చిట్టిబాబుగారి పేర్లు గౌరవ సభాపతి పిలవగా వారిరువురూ సభలో అందుబాటులో లేరు)

శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA) (తాడేపల్లిగూడెం):అధ్యక్షా, నమస్కారం. తాడేపల్లిగూడెంలో స్వాతంత్ర్యానికి పూర్వం 1944లో రెండో ప్రపంచ యుద్ధం సమయంలో 650 ఎకరాలు ఎయిర్‌స్ట్రిప్‌కోసం సేకరించడం జరిగింది. ఆ తరవాత దానిని రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించడం జరిగింది. డా.రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో నేను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు అందులో 89ఎకరాలను బలహీనవర్గాల గృహనిర్మాణంకోసం కేటాయింపజేసి రాజీవ్ గృహకల్ప పేరుతో లక్ష రూపాయలతో 280చ.అ. ఇళ్లను అర్బన్ హౌసింగ్‌లో నిర్మాణం చేశాం. వారు చనిపోయిన

తరవాత ఆ పని పెండింగ్‌లో పడింది. గత ప్రభుత్వం టిడ్కోద్వారా 300 చ.అ. ఇంటిని ఆరు లక్షల రూపాయలుగా నిర్ణయించి ప్రజలను మోసం చేయడం జరిగింది. ఎయిర్‌స్ట్రిప్‌లో 650 ఎకరాలలోని ఎ.88.39సెంట్లలో గత 40సంవత్సరాలుగా ఇళ్ళు నిర్మించుకొని సుమారు మూడు వేల మంది నివసిస్తున్నారు. చాలా కాలం నుంచి ఎన్నికల సమయంలో అన్ని రాజకీయ పార్టీలు వారి వద్దకు వెళ్లి వారికి ఇంటిపట్టాలు జారీ చేయిస్తామని మోసంచేసి వారి ఓట్లు వేయించుకోవడం జరుగుతున్నది. 2014 ఎన్నికలలో, మునిసిపల్ ఎన్నికలలో కూడా తెలుగుదేశం పార్టీ వారిని మోసం చేయడం జరిగింది. ఆ స్థలం పొందినవారు తమ అవసరాలకు బ్యాంకుకు వెళ్లి తనఖా పెట్టుకొని రుణం తెచ్చుకుందామన్నా, పిల్లల పెళ్లికోసం రుణం పొందాలన్నా వారికి ఎలాంటి పట్టాలు లేకపోవడంతో సాధ్యం కావడంలేదు. వారు చాలాకాలం నుంచి పట్టాలు జారీచేయమని డిమాండ్ చేస్తున్నా వారికి న్యాయం జరగలేదు. గత ఎన్నికల ముందు జగన్మోహన్‌రెడ్డిగారు పాదయాత్రలో భాగంగా తాడేపల్లిగూడెం వచ్చినపుడు కూడా ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వచ్చే ఉగాది నాటికి 25లక్షల మందికి ఇళ్లపట్టాలు సోదరీమణుల పేరుమీద జారీచేస్తామని ముఖ్యమంత్రిగారు వారికి హామీ ఇచ్చి భరోసా కల్పిస్తామని ప్రకటించారు కాబట్టి తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఎయిర్‌స్ట్రిప్ దగ్గర సుమారు మూడు వేల మంది వంద నుంచి రెండు మూడు వందల గజాలలో నివసిస్తున్నారు కాబట్టి వంద గజాలలోపు ఉన్నవారికి ఉచితంగా పట్టాలు జారీచేసేలా, రెండు వందల నుంచి మూడు వందల గజాలలో నివసిస్తున్నవారికి నిర్ణీత రుసుం వసూలు చేసి వారికి పట్టాలు జారీచేసినచో వారి చిరకాల వాంఛ నెరవేరే అవకాశం ఉంది. మీద్వారా ముఖ్యమంత్రిగారిని, మునిసిపల్ శాఖ మంత్రిగారిని, రెవిన్యూ మంత్రిగారిని తాడేపల్లిగూడెంలో వివాదాస్పద భూములలో గత 40 సంవత్సరాలుగా నివాసముంటున్న వారికి పట్టాలు జారీచేయాలని కోరుతున్నాను. అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు.

శ్రీ కంబాల జోగులు **(SRI KAMBALA JOGULU)**(రాజాం): అధ్యక్షా, ఈ సెషన్‌లో మొట్టమొదటిసారిగా మాట్లాడే అవకాశం కల్పించిన మీకు, గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికి, రాజాం నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన గౌరవ ముఖ్యమంత్రిగారు సాహసం చేశారు. గౌరవ ముఖ్యమంత్రిగారు మంత్రివర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అయిదు ఉపముఖ్యమంత్రి పదవులు ఇవ్వడమే గాకుండా బడ్జెట్‌లో కూడా ఈ వర్గాలకు భారీ కేటాయింపులు చేశారు. ఈ సెషన్‌లో నేను చాలా ప్రయత్నించాను కానీ నాకు మాట్లాడే అవకాశం రాలేదు. జీరో అవర్‌లో అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మా నియోజకవర్గంలో బలసలరేవు బ్రిడ్జిను 1999లో మీరు మంజూరు చేశారు. దానికి సమీపంలోని సుమారు 50గ్రామాల ప్రజలు బ్రిడ్జి లేక ఇబ్బంది పడుతున్నారు. నాగావళి నదికి, అటు వాల్టేరుకు మధ్య ఉంది. నాగావళి దాటితే మీ నియోజకవర్గం వస్తుంది. బ్రిడ్జి కావాలని అక్కడ ప్రజలు నిరాహార దీక్ష చేస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు గతంలో పాదయాత్రలో వారిని ప్రజలు

అడిగినపుడు కూడా వివరించడం జరిగింది. కాబట్టి ఆ బ్రిడ్జిను వెంటనే కట్టాలని కోరుతున్నాను. ఆ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

మా నియోజకవర్గంలోని ఏరియా ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేశారు కానీ దానిలో ఎటువంటి మౌలికసదుపాయాలు లేక చాలా ఇబ్బందిగా ఉంది. ప్రతి రోజూ సుమారు నాలుగు వందల మంది బయటి రోగులు వస్తున్నారు.

మ 1.00

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఆసుపత్రుల విషయంలో శ్రద్ధ తీసుకుని ప్రభుత్వ ఆసుపత్రులు బాగా అభివృద్ధి చేస్తామని చెప్పడం జరిగింది. ఆ విధంగా ఈ ఆసుపత్రికి 13 మండలాల నుంచి ప్రజలు వస్తున్నారు కాబట్టి ఈ ఆసుపత్రిని బాగు చేయాలని నేను కోరుతున్నాను. ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్: మెడికల్ అండ్ హెల్తు మినిస్టర్ గారూ, ఆయన మీ సబ్జెక్టుని ప్రస్తావన చేశారు.

శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని)(SRI ALLA KALI KRISHNA SRINIVAS)(ALLA NANI): అధ్యక్షా, సభ్యులు చెప్పిన అంశాన్ని పూర్తిగా పరిశీలించి తప్పకుండా దానికి తగు సమాధానాన్ని మరలా గౌరవ సభ్యులకు పంపించడం జరుగుతుంది.

శ్రీ తిప్పల నాగిరెడ్డి (SRI TIPPALA NAGIREDDY)(గాజువాక): నమస్కారం అధ్యక్ష. 75 శాతం భూములు, ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగాలిస్తామని మా గౌరవ ముఖ్యమంత్రి గారు జీ.ఓ. పాస్ చేశారు. స్టీల్‌ప్లాంటు నిమిత్తం 26,000 ఎకరాల భూమిని ఎక్వైర్ చేసి 60 గ్రామాలను ఆయా పునరావాస కాలనీలకు తరలించారు. 16,500 మందికి 'R-cards' ఇచ్చి నాలుగు దశాబ్దాలు కావస్తున్నది. 7500మందికి ఉద్యోగాలిచ్చారు. ఇంకా 9000 మందికి జీవనోపాధి లేక ఇబ్బందిపడుతూ అధికారుల ఇళ్లల్లో పాచీపని చేసుకుని బ్రతుకుతున్నారు. ఈ జీ.ఓ.వలన అక్కడ ప్లాంట్ వలన భూములు, ఇళ్లు కోల్పోయిన వాళ్లకు 75 శాతం జగన్ అన్న జీ.ఓపాస్ చేశారు గనుక మాకందరికీ ఉద్యోగాలొస్తాయని చాలా మంది సంబరాలు చేసుకుని రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూజలు కూడా చేయడం జరిగింది. రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూజలు చేయడానికి ప్రధాన కారణం గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 5000 మందికి ఉద్యోగాలిచ్చి అక్కడితో అయిపోయిందని ఆర్ నెంబర్లన్నీ క్యాన్సిల్ చేశామని ఆనాడు చంద్రబాబు నాయుడు గారు నిర్ణయం తీసుకున్నారు. దరిమిలా 10 సంవత్సరాల తరువాత కీర్తిశేషులు రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత నిర్వాసితులందరూ వెళ్లి ఇంకా 9000 మంది మావాళ్లు ఉండిపోయారు, దీనికి జీ.ఓ.ఇవ్వమని అడిగితే మాకు 50 శాతం పర్మినెంట్ ఉద్యోగాలు, 50 శాతం కాంట్రాక్టు ఉద్యోగాలకు జీ.ఓ. ఇవ్వడం జరిగింది. దరిమిలా 2500 మందికి ఉద్యోగాలు వచ్చాయి. ఇంకా 9000 మంది ఉన్నారు గనుక వీళ్లందరికీ

ఉద్యోగాలు కల్పించాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారు మా నేత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారిని కోరుతున్నాను. వాళ్ల జీవనానికి కూడా ఇబ్బందిపడే పరిస్థితి.

అధ్యక్షా, గంగవరం పోర్టు వలన కూడా భూములు, ఇళ్లు కోల్పోయిన వాళ్లకు జెట్టీ కట్టిస్తామన్నారు. ఇంత వరకూ జెట్టీ కట్టించి ఇవ్వలేదు. వాళ్లు తరతరాలుగా మత్స్యకార కుటుంబానికి చెందిన వారు. జెట్టీ కట్టలేదు. వారికి ఉపాధి కూడా దొరకలేదు. గాజువాక ఏరియా మొత్తం ఇండస్ట్రియల్ ఏరియా. పొల్యూషన్ వారికి, ఉద్యోగాలైతే పై వాళ్లకు వస్తున్నాయి. వారికి కూడా ఆయా ఇండస్ట్రీల్లో ఉద్యోగాలిచ్చి వాళ్ల లైవ్‌లీహుడ్‌కి ఇబ్బంది లేకుండా చేయవలసిన అవసరముంది. అలాగే ఫార్మాసిటీలో, వివిధ ఇండస్ట్రీలలో, APIIC ఇండస్ట్రీలలో కూడా భూములు, ఇళ్లు కూడా తీసుకున్నారు. అయినప్పటికీ వారికి ఘోరమైన రేటు అంటే ఎకరాకు రూ.1270/- ఇచ్చారు. ఈరోజున అది కోట్లాది రూపాయల రేటు పలుకుతోంది. కానీ ఇళ్లు భూములు పోయి నామినల్ నష్ట పరిహారం తీసుకుని ఉపాధి లేక పాచిపనులు చేసుకునే పరిస్థితి నుంచి వాళ్లందర్నీ కాపాడవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద ఆధారపడి ఉందని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియచేస్తున్నాను.

శ్రీ ఎల్లారెడ్డిగారి బాలనాగి రెడ్డి(**SRI YELLAREDDIGARI BALA NAGIREDDY**) (**మంత్రాలయం**): అధ్యక్షా, మూడవసారి ఎంఎల్ఏగా నా నియోజక వర్గ ప్రజలు నన్ను ఎన్నుకోవడం జరిగింది. వాళ్లకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. అలాగే జగన్మోహన్ రెడ్డి గారికి, అధ్యక్షులుగా మీకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. అధ్యక్షా, నా నియోజక వర్గంలో తాగునీటి ఎద్దడి చాలా ఎక్కువగా ఉన్నది. గత ప్రభుత్వంలో గ్రిడ్ శాంక్షన్‌కు పెట్టాము. సర్వే కూడా పూర్తి చేయించాము. ప్రతీ గ్రామానికి నీరు ఇచ్చే అవకాశముంటుంది కాబట్టి తప్పకుండా ఆ గ్రిడ్‌ను శాంక్షన్ చేయవలసిందిగా మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. అలాగే తుంగభద్ర నది పక్కనే పారుతున్నా కూడా మా నియోజక వర్గంలో తాగడానికి నీరు లేక ఎంతో ఇబ్బందిగా ఉంది. దయచేసి మీదృష్టికి తీసుకు వస్తున్నాను. కాబట్టి తప్పకుండా నా నియోజక వర్గానికి తాగునీటి సమస్య లేకుండా చూడాలని కోరుతున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (**SRI AMZATH BASHA SHAIK BEPARI**):అధ్యక్షా, నోట్ చేసుకున్నాను.

శ్రీ కొక్కిలిగడ్డ రక్షణ నిధి(**SRI KOKKILIGADDA RAKSHANA NIDHI**)(తిరువూరు): అధ్యక్షా, ఈ రాష్ట్రంలో యువ ముఖ్యమంత్రి గారు పరిపాలన అంటే ఏమిటో రెండు మాసాల్లోనే ప్రజలందరికీ అర్థమయ్యేలా చేసి చూపించారు. అదే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీలు అందరికీ న్యాయం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి గారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, మాది తిరువూరు నియోజక వర్గం. అది అంతా తెలంగాణ సరిహద్దులో ఉంది. అక్కడ దళితులు, ఎస్టీలు ఎక్కువగా ఉన్నారు. మా నియోజక వర్గంలో ఎక్కువగా తాగునీటి సమస్య ఉంది. అక్కడ

డయాలసిస్ పేషెంట్లు ఎక్కువగా ఉన్నారు. గౌరవ మంత్రి గారిని తిరువూరు నియోజక వర్గంలోని హెడ్ క్వార్టర్స్‌లో డయాలసిస్ సెంటర్‌ని ఏర్పాటు చేయాలని ముఖ్యంగా కోరుతున్నాను. మా నియోజక వర్గంలోని ఎ.కొండూరు మండలంలో తండాలు ఎక్కువగా ఉన్నాయి. అక్కడ మినరల్ వాటర్ ప్లాంట్లు ఎక్కువగా ఏర్పాటు చేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని)**(SRI ALLA KALI KRISHNA SRINIVAS)(ALLA NANI)**: సభ్యులు చెప్పిన అంశాలను పరిశీలించి తప్పకుండా తగు చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్: శ్రీ కైలే అనిల్ కుమార్... (గౌరవ సభ్యులు సభలో లేరు) రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గారూ....

శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి**(SRI RAMIREDDY PRATAP KUMAR REDDY)**(కావలి): అధ్యక్షా, మా కావలి నియోజక వర్గంలో పెద్ద పవని రోడ్డు ఉంది. అక్కడ హైవే క్రాసింగ్ ఉంది. దానికి సంబంధించిన వంతెనను ఆరోజు తెలుగుదేశం నాయకులు ఎన్నికలకు రెండు నెలల ముందు ప్రారంభించడం జరిగింది. ఆరోడ్డుని క్లోజ్ చేయడం జరిగింది. దానివలన రాకపోకలకు చాలామందికి ఇబ్బందిగా తయారైంది. రైల్వేకి సంబంధించిన బ్రిడ్జి పూర్తైంది గానీ ఆర్ అండ్ బీకి సంబంధించిన రోడ్డు పూర్తి చేయకుండా మధ్యలో ఆపేశారు. దానిని వెంటనే మొదలు పెట్టి పూర్తి చేయవలసిందిగా అక్కడ ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి **(SRI AMZATH BASHA SHAIK BEPARI)**: అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: మేడా మల్లిఖార్జున రెడ్డి గారూ... రాచమల్లు శివప్రసాద రెడ్డి గారూ.... నవాజ్ బాషా గారూ...

(గౌరవ సభ్యులు సభలోఅందుబాటులో లేరు)

శ్రీ కోనేటి ఆదిమూలం **(SRI KONETI ADIMULAM)**(సత్యవేడు): అధ్యక్షా, ధన్యవాదాలు. రావాలి జగన్, కావాలి జగన్ నినాదంతో ప్రతీ పల్లెకు పోయాము. మా నియోజక వర్గంలో నరసింహనాయుడు అనే రైతు ఆత్మహత్య చేసుకుంటే చెక్ ఇవ్వడానికి వెళ్లాము. మా నియోజక వర్గానికి వెళ్లేటప్పుడు తమిళనాడు మీదుగా వెళ్లాలి. ఆ ప్రాంతం మీదుగా ఎప్పుడూ వెళుతున్నా ఆ ప్రాంతం వాళ్లు కావాలి జగన్, రావాలి జగన్ అని ఎందుకు అంటున్నారు అని ప్రశ్నిస్తే, ఈరోజు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెట్టిన పథకాలు చూడండి. నవరత్నాలు చూడండి. మా మ్యానిఫెస్టో చూడండి. మా బడ్జెట్ చూడండి అని చెప్పినప్పుడు తమిళనాడులో మా మిత్రుడు ఎంఎల్ఏ ఆంధ్ర ముఖ్యమంత్రి మాదిరిగా

మాకు కూడా ఉంటే బాగుంటుంది అని తమిళంలో అన్నారు. అక్కడున్న తమిళులందరూ కూడా ఈ నవరత్నాలు గురించి చెప్పినప్పుడు ఆశ్చర్యపోయారు. మన ముఖ్యమంత్రి గారిని పక్క రాష్ట్రమైన తమిళనాడులో ఆరోజు పొగిడిన విషయం అక్కడి పాపులర్ టీవీలో వచ్చింది. తమిళ్‌కచ్చి పత్రికలో వచ్చింది.

మ 1.10

అందుకని ఈనాడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల దగ్గరకు, గడపగడపకు వైఎస్ఆర్ కార్యక్రమం సందర్భంగా వెళ్లినప్పుడు, ఏవైతే కోరుకున్నారో అవన్నీ కూడా స్పష్టంగా ఇవాళ మీ ద్వారా మనవి చేస్తున్నాను. ప్రతి గ్రామంలో స్మశానం లేదు, ఒకవేళ స్మశానం ఉంటే, రోడ్లు లేవు. మీరు వీటి మీద ప్రత్యేక దృష్టి పెట్టి, గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా సభలో ఉన్నారు కాబట్టి, మేము ఏ గ్రామానికి వెళ్లినా అన్నా స్మశానం లేదు అంటున్నారు. నిన్ననే ఒక చావుకు వెళ్లాను, పోతూపోతూనే పీనుగను చెరువు తోటలోకి తీసుకుపోతున్నారు. అలాంటి సందర్భంలో తప్పనిసరిగా ల్యాండ్ ఎక్విజిషన్ చేసైనా స్మశానానికి ల్యాండ్ ఇవ్వాలని తమరి ద్వారా గౌరవ రెవెన్యూ మంత్రిగారికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఏ విధంగానైతే హౌసింగ్‌కు ల్యాండ్ ఎక్విజిషన్ చేస్తున్నామో అదే విధంగా చేయాలి. ఒక వేళ పోరంబోకు భూమి ఉన్నా పర్వాలేదు కానీ స్మశానానికి రోడ్‌ను ఏర్పాటు చేయాలి. ఎందుకంటే మనం రకరకాలుగా అన్ని అనుభవించి చనిపోయిన తర్వాత మనకు స్మశానం లేకపోతే ముళ్లపొదల్లో తీసుకెళ్లి పడేస్తున్నారు. అందుకనీ మీ అందరికీ మనవి చేస్తున్నాను తప్పకుండా స్మశానాన్ని ఏర్పాటు చేయండి, ఆ స్మశానానికి రోడ్లను కూడా ఏర్పాటు చేయాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI): అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది, సంబంధిత శాఖమంత్రి గారికి తెలియజేస్తాను.

శ్రీ ఎల్లారెడ్డిగారి సాయిప్రసాద్ రెడ్డి(SRI YELLAREDDIGARI SAI PRASAD REDDY)(ఆదోని): అధ్యక్షా నా మున్సిపాలిటీ 154 ఏళ్ల చరిత్ర కలిగిన మున్సిపాలిటీ. భీమునిపట్నం తర్వాత మాది రెండవ మున్సిపాలిటి. ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదు. రోడ్ల వెడల్పు కార్యక్రమాలు చేసే ఉన్నాయి. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బైపాస్ రోడ్డు గుత్తగా ఇచ్చిపోయారు. మూడు రోడ్లను పూర్తి చేశారు, మరొక రోడ్డును కంప్లీట్ చేయలేదు. ట్రాఫిక్ పరంగా చాలా ఇబ్బంది పడుతున్నాము. అదేకాకుండా మా నియోజకవర్గంలో గవర్నమెంటు డిగ్రీ కళాశాల లేదు. దానిని కూడా అడుగుతున్నాము. చంద్రబాబు నాయుడుగారు పోతూపోతూ డిగ్రీ కళాశాల జీఓను జారీ చేసి వెళ్లిపోయారు. ఎందుకంటే మళ్లా జగనన్న మీద బరువు పెట్టే పరిస్థితిని తెచ్చారు. అందుకే వీటన్నింటి మీద చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. ఆ బైపాస్ రోడ్డును కూడా త్వరితగతిన పూర్తి చేస్తే మాకు ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది. ముఖ్యంగా మున్సిపాలిటీలో రోడ్ల వైడెనింగ్ చేసి ప్రజల

ఇబ్బందులను తీర్చాలని కోరుతున్నాము. మరొకటి ఏమంటే 2011లో గణపతి నిమజ్జనం రోజు హిందూ–ముస్లిం అల్లరి జరిగిన పరిస్థితి ఉంది. ఆ విషయాన్ని కూడా నిన్న జగన్మోహన్‌రెడ్డిగారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఎందుకంటే దాదాపు ఎనిమిదేళ్లు పూర్తయిపోయింది ఎటువంటి అల్లర్లు లేవు. హిందూ–ముస్లింలు మొత్తం సోదర భావంతో మెలుగుతున్నారు. ఆ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లాను. ఆ కేసును త్వరితగతిన ఎత్తేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా వారిని కోరడం జరిగింది. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య చాలా ఎక్కువగా ఉంది. మీరు (గౌరవ సభాపతిని ఉద్దేశించి) కూడా చాలా గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఉంది, దానిని తీర్చాల్సిన బాధ్యత మన మీద ఉందని చెప్పారు. ఆ గ్రిడ్‌కి సంబంధించి ఆల్‌రెడీ టెండర్ అయిపోయింది. దీని గురించి గౌరవ ముఖ్యమంత్రిగారితో మాట్లాడినప్పుడు దానిని టెండర్లు పిలిచి పూర్తి చేస్తామని చెప్పారు. త్వరితగతిన పూర్తి చేసే విధంగా చూడాలి. వచ్చే ఎలక్షన్ల లోపల పూర్తి చేయగలిగితే మన ప్రభుత్వం మంచి పని చేసిందని మళ్లీ మమ్మల్ని ఎన్నుకునే పరిస్థితి ఉంటుంది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని మాకు సహకరించాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి **(SRI AMZATH BASHA SHAIK BEPARI)**: అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది, సంబంధిత శాఖామంత్రి గారికి తెలియజేస్తాం.

శ్రీ కాసు మహేశ్‌రెడ్డి**(SRI KASU MAHESH REDDY)**(గురజాల): అధ్యక్షా వెనుకబడిన పిడుగురాళ్ల దాచేపల్లి పల్నాడు ప్రాంతాలను అభివృద్ధి చేయాలని రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 212 కిలో మీటర్ల అద్దంకి – నార్కెట్‌పల్లి హైవేని నిర్మించడానికి సంకల్పించారు. దాదాపు 2010 నుంచి 2014 వరకు 202 కిలో మీటర్లు పూర్తయింది. కానీ గడచిన అయిదు సంవత్సరాల కాలంలో మిగిలిన 10 కిలో మీటర్ల రోడ్డు పనులను పూర్తి చేయకుండా పెండింగ్ పెట్టారు. మరీ ముఖ్యంగా పిడుగురాళ్ల బైపాస్ రోడ్డును గత ప్రభుత్వం అశ్రద్ధ చేయడంతో, ఈరోజు చెన్నై నుంచి హైదరాబాద్‌కు వెళ్లాల్సిన కొన్ని వేల వెహికల్స్, అసలు పిడుగురాళ్లకు సంబంధంలేని వెహికల్స్ అన్నీ పోతున్నాయి. తద్వారా కాలుష్యం, దుమ్ము లేదా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. అందుకే ఆర్ అండ్ బి మంత్రిగారిని తమరి ద్వారా అభ్యర్థిస్తున్నాను. ఒక్క ఏడెనిమిది కోట్లు గనుక ఖర్చు పెట్టగలిగితే బైపాస్ రోడ్డు పూర్తవుతుంది. శాశ్వతంగా పిడుగురాళ్ల పట్టణానికే కాదు హైవేకి కూడా వెసులుబాటు వస్తుంది. మరొక చిన్న రిక్వెస్టు ఏమంటే మీరు సభాపతిగా ఉన్నారు ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిగారు ఉన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఈరోజున మీరు చూస్తే సర్పంచ్‌కి, మండల ప్రెసిడెంటుకు, జిల్లా పరిషత్ ఛైర్మన్లకు, మున్సిపల్ ఛైర్మన్లకు అందరికీ ఆఫీసులున్నాయి. ఎమ్మెల్యేలకు కూడా ఒక ఆఫీసును ఏర్పాటు చేయగలిగితే ఇంకా మెరుగైన సేవలను అందించడానికి ఆస్కారం ఉంటుంది. ధన్యవాదాలు.

శ్రీ ధర్మాన కృష్ణదాస్ **(SRI DHARMANA KRISHNADAS):** అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది, దాని పైన చర్యలు తీసుకుంటాము.

శ్రీ పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి**(SRI PINNELLI RAMAKRISHNA REDDY)**(మాచర్ల): అధ్యక్షా నా మాచర్ల నియోజకవర్గంలో పల్నాడు ప్రాంతంలో జిల్లాకు చివరగా మేము ఉండటం వలన విద్య పరంగా పూర్తిగా నిర్లక్ష్యానికి గురికాబడిన పరిస్థితి ఉంది. గత ప్రభుత్వంలో చాలాసార్లు అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారి దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది. కానీ గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసి, మా ప్రాంతంలో 202 స్కూల్స్ ఉంటే అవి ప్రాథమికంగానీ, హైస్కూల్స్‌గానీ, ఎలిమెంటరీ స్కూల్స్‌గానీ, మొత్తం 202 స్కూల్స్ ఉంటే 24 వేల మంది విద్యార్థులు ఈరోజు చదువుకుంటున్నారు. కానీ మా నియోజకవర్గంలో కనీసం 200 మంది టీచర్లు తక్కువగా ఉన్నారు. అక్కడ ఉన్న చాలా మంది రెగ్యులర్ టీచర్లు కూడా డెప్యుటేషన్ మీద వేరే ప్రాంతాలకు రెకమండేషన్ మీద వెళ్లిపోతున్నారు. ముఖ్యంగా మా నియోజకవర్గంలో 60 స్కూల్స్‌లో సింగిల్ టీచర్‌తో స్కూల్స్ నడుస్తున్నాయి. ఎందుకంటే ఇప్పుడు మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గారు ఈరోజు విద్య పరంగా చాలా పట్టుదలతో అమ్మఒడి కార్యక్రమాన్ని తీసుకొచ్చి పేద విద్యార్థులు చదువుకునే విధంగా అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తున్నారు. ఇవన్నీ సఫలీకృతం కావాలంటే ముఖ్యంగా మాచెర్ల నియోజకవర్గంలో అమ్మఒడి కార్యక్రమం ఎఫెక్ట్ అయ్యే 20 వేల మంది విద్యార్థులను ప్రాథమికంగా గుర్తించడం జరిగింది. ఎందుకంటే జగన్మోహన్‌రెడ్డి గారు మంచి మనస్సుతో పల్నాడు ప్రాంతంలో ఇప్పటికే అమ్మఒడి కార్యక్రమం క్రింద మా నియోజకవర్గానికి రూ.30 కోట్లు ప్రతి సంవత్సరం వచ్చే పరిస్థితి ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో విద్యార్థులు పూర్తిగా చదువుకోవాలనే ఆలోచన ఉంది. తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దయచేసి ఆ 200 మంది టీచర్లను ఏదోవిధంగా భర్తీ చేయాలని కోరుతున్నాను లేకపోతే విద్యా వాలెంటీర్లకైనా వెసులుబాటునిచ్చి పూర్తిగా ఆ ఖాళీలను భర్తీ చేసి మా ప్రాంతంలో ఉన్న విద్యార్థుల చదువులకు అన్ని విధాలుగా ఆదుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి **(SRI AMZATH BASHA SHAIK BEPARI):** అధ్యక్షా నోట్ చేసుకోవడం జరిగింది సంబంధిత శాఖామంత్రి గారికి తెలియజేస్తాం.

శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి**(SRI BIYYAPU MADHUSUDHAN REDDY)**(శ్రీకాళహస్తి): అధ్యక్షా రాజన్న గొంతుతో ప్రమాణ స్వీకారం చేసిన జగనన్నకి – రాజన్న పాలనకు సంతకం చేసిన జగనన్నకి నా నమస్కారాలు.

మ 1.20

నిన్నంతా కూడా తెలుగుదేశం పార్టీ ప్రతిపక్ష సభ్యులు చెబుతున్నారు. చంద్రబాబు నాయుడు గారి సొంత ఊరిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల పరిస్థితి చూస్తే, బాగోలేదు. రెండు సంవత్సరాలైన తర్వాత

కచ్చితంగా ఆ స్కూల్‌ను ఈ ప్రభుత్వంలో మేం బాగుచేసిన తర్వాత అతన్ని మేం స్కూల్ ఓపెనింగ్‌కు తీసుకుని పోతాం. చంద్రబాబు నాయుడు గారు ఈరోజు సభలో లేకపోయేసరికి సభ చాలా ప్రశాంతంగా ఉంది. ఎందుకంటే, మా జిల్లా అతను. మంగళగిరిలో ఆయన కొడుకును ఎన్నికల్లో గెలవనీయకుండా చేశారు, ప్రజలు బాగా సమాధానం చెప్పారు. ఆయన్ను కూడా చిత్తూరు జిల్లా కుప్పంలో గెలవనీయకుండా అక్కడి ప్రజలు చేసి ఉంటే, ఇంకా ప్రశాంతంగా సభ జరిగేది.

అధ్యక్షా, మా శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని ఎస్.ఎస్. కెనాల్ పరిస్థితి చాలా ఇబ్బందిగా ఉంది. ఎస్.ఎస్. కెనాల్ ఆనాడు రాజశేఖరరెడ్డి గారు శంకుస్థాపన చేసి ప్రారంభించినటువంటి కాలువ. ఆ కాలువను స్థిరీకరించాల్సి ఉంది. ప్రభుత్వం అందుకు గానూ రూ. 60.00 కోట్లు కేటాయించినట్లైతే పనులు పూర్తికావడానికి అవకాశం ఉంది. గత ప్రభుత్వ హయాంలో పనులు సాగి ఉండవచ్చు. కానీ, ఫారెస్ట్ క్లియరెన్స్ లేదనే కారణం చేత ఆ కెనాల్ క్రింద ఉన్నటువంటి దాదాపు 1 లక్ష 25 వేల ఎకరాలకు సాగునీరు అందించకుండా, గత చంద్రబాబు నాయుడు గారి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయంలో ఎస్.ఎస్.కాలువ పనులను జరగనీయకుండా అడ్డుపడటం జరిగింది. ఈ సందర్భంగా నేను చంద్రబాబు నాయుడు గారిని ఒకటే సభాముఖంగా అడుగుతున్నాను. వారు ఆనాడు సి.ఎమ్. అయినాడంటే, అందుకు గల ప్రధాన కారణం మా శ్రీకాళహస్తి ప్రజానీకం ఆశీస్సే. ఎందుకంటే, ఆరోజు శ్రీకాళహస్తి సుబ్రహ్మణ్యం నాయుడు గారే చంద్రబాబు నాయుడు గారి పెళ్లి చేశారు. ఆరోజుల్లో వారి పెళ్లి చేశారు. కనీసం అదన్నా గుర్తుపెట్టుకుని ఆ ఎస్.ఎస్. కెనాల్ నిర్మాణ పనులను గత ప్రభుత్వ హయాంలో పూర్తిచేసి ఉంటే, శ్రీకాళహస్తి ప్రజలు సంతోషపడి ఉండేవాళ్లు. కాబట్టి, చంద్రబాబు నాయుడు గారికి మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, ఎందుకంటే, వారి హయాంలో మాకు ఏమి పనులు చేయలేదు. గౌరవ ముఖ్యమంత్రి, జగనన్న గారి ఆధ్వర్యంలో ఈసారి ఎస్.ఎస్.కెనాల్ పనులను పూర్తిచేసి, తద్వారా 1 లక్ష 30 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటారని చెప్పి, ఈ సభాముఖంగా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. జై జగన్.

(గౌరవ సభాపతి గారు సంబంధిత మంత్రి గారి పేరు ఉచ్చరించలేదు, గౌరవ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయానికి, సమస్యకు, అంశానికి సంబంధించి సభలో ఉన్న ఏ ఒక్క గౌరవ మంత్రి గారు కూడా స్పందించలేదు)

శ్రీ చెట్టి ఫల్గుణ (SRI CHETTY PALGUNA)(అరకు వ్యాలీ): అధ్యక్షా, నాకు మొదటిసారి సభలో మాట్లాడే అవకాశం కల్గించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మొదటిసారిగా నాకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి, అరకు వ్యాలీ నియోజకవర్గం నుంచి గెలిపించి సభలో మాట్లాడే అవకాశం కల్పించిన మన ప్రియతమ నేత, గౌరవ ముఖ్యమంత్రి, జగన్మోహన్ రెడ్డి గారికి హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను.

అలాగే, అరకు ఆదివాసీ ముద్దుబిడ్డలకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, కుటుంబసభ్యులకు, అలాగే సభలో ఉన్న నా సహచర సభ్యులందరికీ కూడా నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, అరకు వ్యాలీ పర్యాటక ప్రాంతం. గత ముఖ్యమంత్రి వర్యులు, ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అరకు వ్యాలీ గ్రామాన్ని దత్తత తీసుకుని, తన ఆధీనంలోకి తీసుకుని, ఆ గ్రామాన్ని అంధకారంలోకి నెట్టేశారు. అక్కడ వారి హయాంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదు. త్రాగడానికి మంచినీళ్లు కూడా లేవు. అరకు వ్యాలీ పట్టణంలో మెయిన్ రోడ్ల మీద చెత్త, చెదారం చేరి ఉంటుంది. దాని వల్ల అరకు గ్రామంలో మలేరియా, డయేరియా వ్యాధులు విజృంభించి అనేక మంది గిరిజనులు చనిపోతుంటే, చంద్రబాబు నాయుడు గారు "దోమలపై దండయాత్ర" అనే నినాదంతో ప్రచారం చేసినప్పటికి కూడా ప్రయోజనం చేకూరలేదు. చిన్న దోమ కరిస్తే, తద్వారా మలేరియా వ్యాధి వచ్చిన కారణంగా అనేక మంది గిరిజన ప్రజలు తమ ప్రాణాలను కోల్పోతున్న పరిస్థితి కనబడుతోంది. అలాగే, వంద కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గత ప్రభుత్వ పాలకులు అరకు వ్యాలీ గ్రామాన్ని దత్తత తీసుకుని, అభివృద్ధిచేస్తామనే మాటలు చెప్పి, ఏమీ చేయలేదు. అరకు గ్రామంలోని రోడ్డు పరిస్థితి ఇది.

(గౌరవ సభ్యులు వారి వద్ద ఉన్న ఫోటో, వార్త కథనాలను గౌరవ సభాపతి స్థానం వైపు చూపిస్తూ ప్రసంగాన్ని కొనసాగించసాగారు).

అక్కడకు ప్రక్కనే కేవలం ఒక కిలోమీటరు దూరం ఉన్న రోడ్డుకు కూడా నడవలేనటువంటి పరిస్థితి ఈరోజున అక్కడ కనబడుతోంది.అలాగే, అరకు గ్రామంలోని ప్రభుత్వ భూములకు సంబంధించిన **(Complete Survey of land Under 1/70 Act) 1/70** చట్టానికి గత ప్రభుత్వం తూట్లు పొడుస్తూ, అక్కడ స్థానికంగా ఉన్న పచ్చ చొక్కా నాయకులు గ్రామాన్నంతా బినామి కాంట్రాక్ట్స్‌తో, బినామి పేర్లతో, బినామి లోయగా మార్చారు. గత ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రభుత్వ ఆస్తినంతా దోచుకునితింటున్నారు. అలాగే ఎవరి స్థలమైతే, ఏ స్థలమైతే మాకేంటి అనే ధోరణిలో అరకు మాజీ శాసనసభ్యులు ఇష్టమొచ్చినట్టుగా దోచుకున్నారు. **1/70** చట్టాన్ని తూట్లుపొడుస్తున్న సందర్భాలు గత ప్రభుత్వ హయాంలో చాలా ఉన్నాయి. అలాగే, గత ప్రభుత్వ హయాంలో ఆనాడు వై.ఎస్.ఆర్.సి.పి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, మా పార్టీ ఎమ్మెల్యేలను **23** మందిని ఆనాడు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగింది. అందులో మా గిరిజన శాసనసభ్యులు ముగ్గురు ఉన్నారు. ఆ ముగ్గురిలో ఒకరి ప్రాణం పోవడానికి కూడా కారకులు గత ప్రభుత్వ పాలకులే. గత ప్రభుత్వ పెద్దలే. అలాగే, అనుభవంలేని ఆరు నెలల పాటుగా ఆ మరణించిన శాసనసభ్యుడి కుమారుడు మంత్రి పదవిని పొంది అనతి కాలంలోనే అరకు వ్యాలీ పట్టణంలో పెద్ద లాడ్జి నిర్మించుకున్నారు. ఇవన్నీ పరిశీలించి **1/70** యాక్ట్‌ను **strong** చేస్తూ ప్రభుత్వ స్థలాల్లో జరిగిన అక్రమ కట్టడాలను కూల్చివేయాలని చెప్పేసి తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేసుకుంటున్నాను. ఇటువంటి

దురాగతాలకు పాల్పడుతున్న తెలుగుదేశం పార్టీ గత ప్రభుత్వ పాలకులను, గతంలో పాలించిన నాయకులను ప్రస్తుత పరిస్థితుల్లో విచారించి, సత్వరమే చట్టపరమైన చర్యలు బాధ్యులపైన తీసుకోవాలని చెప్పేసి, నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నమస్తే, సార్.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI): గౌరవ సభ్యులు చెప్పిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిత్వ శాఖకు సదరు అంశాలను పంపించి తగు పరిష్కార చర్యలను తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తూ, సమాచారాన్ని గౌరవ సభ్యులకు కూడా తెలియజేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

(గౌరవ సభాపతి రెండవ సారి కూడా భాగ్యలక్ష్మి గారు సభలో "ఉన్నారా" అని పిలవగా, గౌరవ మహిళా సభ్యురాలి దగ్గరన్నుంచి స్పందన రాలేదు)

(గౌరవ సభ్యురాలు శ్రీమతి నాగులపల్లి ధనలక్ష్మి గారు వారి స్థానంలో నిల్చొని "భాగ్యలక్ష్మి" కాదు సార్, " ధనలక్ష్మి" అని చెప్పగా గౌరవ సభాపతి గారు స్పందించారు)

సారీ, (గౌరవ చీఫ్ విప్ శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి గారి వైపు చూస్తూ, మీరు "భాగ్యలక్ష్మి" అని ఇక్కడ వ్రాశారు) ధనలక్ష్మి గారూ........ చెప్పండమ్మా.......

శ్రీమతి నాగులపల్లి ధనలక్ష్మి (SMT. NAGULAPALLI DHANALAKSHMI) (రంపచోడవరం): ధన్యవాదాలు అధ్యక్షా, సభలో రెండవసారి మాట్లాడే అవకాశం కల్పించినందుకు గౌరవ సభాపతుల వారికి నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, మాది రంపచోడవరం నియోజకవర్గం. ఒక గిరిజన నియోజకవర్గం. ఎస్టీ నియోజకవర్గం. అయితే, గతంలో ఇదే ఎస్టీలను ప్రతిపక్షంలో ఉన్నటువంటి ప్రతిపక్ష నాయకుడు గత ఐదేళ్లుగా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు గారు, "ఎస్సీ, ఎస్టీలుగా పుట్టాలని ఎవరూ అనుకోరు" అని చెప్పేసి, ఏ రకంగా అవమానించారో, అందరూ చూశారు. అదే ఎస్టీలను ఈరోజున గౌరవ ముఖ్యమంత్రి, వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు, అందులోని ఒక ఆడపిల్లకు డిప్యూటీ సి.ఎమ్. పదవిని ఇచ్చి, ప్రభుత్వంలో ఒక గిరిజన మంత్రిత్వ శాఖను వారికి అప్పగించి ఏ రకంగా గౌరవించారో కూడా చూశాం. ఒక నాయకుడు ఎలా ఉండకూడదనేది నలభై యేళ్ల అనుభవం ఉన్న వ్యక్తిని ఈ సభలో చూస్తున్నాం. ఒక నాయకుడు ఎలా ఉండాలి అనేదానికి ఒక నలభై యేళ్ల వయస్సు ఉన్న వ్యక్తి రాజకీయం కూడా ఇదే సభలో చూస్తున్నాం. ఇద్దరినీ ఇదే సభలో మనం చూస్తున్నాం (హర్షధ్వానాలు). కాబట్టి, కొత్తగా సభలో అడుగుపెట్టినటువంటి మాలాంటి ఎమ్మెల్యేలకు, నాయకుడంటే ఎలా ఉండాలి, నాయకుడంటే ఎలా ఉండకూడదు, ఇద్దరినీ ఒకే సభలో చూసే భాగ్యానికి ఈ సభ వేదిక అయింది.

(హర్షధ్వానాలు).

ముఖ్యంగా గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల, మా గిరిజన ప్రాంతంలో ఉన్నటువంటి సమస్యలన్నింటిని కూడా ఈరోజున చెప్పాలనుకుంటున్నాను. ఎందుకంటే, గత ప్రభుత్వం అంటే మనకందరికీ గత ఐదు సంవత్సరాల ప్రభుత్వం మాత్రమే గుర్తు ఉంటుంది. కానీ, ఐదు సంవత్సరాల పరిపాలన గురించి నేను చెప్పడం లేదు. గత పాతికేళ్ల పరిపాలన గురించి నేను చెబుతున్నాను. ఎందుకంటే, 1983వ సంవత్సరం నుంచి కూడా 2009వ సంవత్సరం వరకు ఐదు పర్యాయాలు అంటే, 25 సంవత్సరాల పాటు ఈ టి.డి.పి. ప్రభుత్వం మా రంపచోడవరం నియోజకవర్గాన్ని పాలించారు. మొత్తం 25 సంవత్సరాల పాటు మా నియోజకవర్గాన్ని టి.డి.పి. ప్రభుత్వం పరిపాలించడం జరిగింది. ఈ 25 సంవత్సరాల పాటు సాగిన ఈ టి.డి.పి. పాలనలో ఈరోజుకు కూడా మా గిరిజన ప్రాంతాల్లో చాలా గ్రామాల్లో కనీసం త్రాగడానికి మంచినీళ్లు కూడా లేనటువంటి పరిస్థితులున్నాయి. ఈమధ్యే జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా మేం ఆయా గ్రామాలకు పోతుంటే, ప్రజలు మాకు సబ్సిడీ లోన్లు ఇప్పించండి అని గానీ, లేకపోతే మాకు ఉచితంగా ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు ఇప్పించండి అని ఎవరూ అడగటం లేదు కానీ, త్రాగడానికి మాకు కొంచెం మంచినీళ్లు ఇప్పించండి అని గిరిజన ప్రజలు అడుగుతున్నారు. అంటే, గత 25 సంవత్సరాల కాలంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలన ఎలా ఉందనేది అర్థమౌతుంది. ఇలాంటి పరిస్థితుల్లో 2014వ సంవత్సరంలో టి.డి.పి అధికారంలో ఉంది. అంతకు ముందు 2009వ సంవత్సరంలో మన రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటికి కూడా మా రంపచోడవరం నియోజకవర్గంలో టి.డి.పి. నుంచే ఎమ్మెల్యేగా గెలిచారు. ఆనాడు ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న రాజశేఖరరెడ్డి గారు రూ. 20 కోట్లు పెట్టి ఆనాడు మా నియోజకవర్గంలో ఉన్న టి.డి.పి. ఎమ్మెల్యేను కొనుగోలు చేయలేదు. చంద్రబాబు నాయుడు గారు గత ప్రభుత్వ హయాంలో మా రంపచోడవరం నియోజకవర్గం నుంచి వై.ఎస్.ఆర్.సి.పి. నుంచి గెలిచిన ఎమ్మెల్యేను కొనుగోలు చేసినట్టుగా రాజశేఖరరెడ్డి గారు ఆనాడు వాళ్ల ఎమ్మెల్యేను రూ. 20 కోట్లు పెట్టి కొనలేదు. ఆయన మా రంపచోడవరం నియోజకవర్గ పరిధిలో పేదవాళ్లకు ఇండ్లు కట్టించారు. సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి తద్వారా మా గిరిజన ప్రాంతంలో ఉన్న ఎన్నో ఎకరాల బీడు భూములను సాగులోకి తీసుకువచ్చారు. ప్రతి ముసలివాళ్లకు పెన్షన్ ఇచ్చారు. రోడ్లు లేని చాలా గ్రామాలకు ఆనాడు రాజశేఖరరెడ్డి గారి హయాంలో రోడ్లు నిర్మించారు. ఈరోజుకు కూడా అక్కడక్కడా మా గిరిజన ప్రాంతాల్లో రోడ్లు కనిపిస్తున్నాయంటే, అది కేవలం రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లోనే జరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో పాతికేళ్ల టి.డి.పి. ప్రభుత్వ పాలనలో విసిగిపోయి ఉన్న ప్రజలు ఒక్కసారిగా రాజశేఖరరెడ్డి గారి పరిపాలనను ఎప్పుడైతే చూశారో 2009వ సంవత్సరంలో రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వానికి పట్టం కడుతూ మొట్టమొదటి సారిగా ఆయన ప్రభుత్వంలో రంపచోడవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అక్కడి గిరిజన ప్రజానీకం గెలిపించడం జరిగింది. కానీ, అది మా దురదృష్టమో ఏమిటో తెలియదు, ఆయన మన అందరినీ వదిలిపెట్టి మరణించడం జరిగిపోయింది. రాజశేఖరరెడ్డి గారి కోసం మా గిరిజన ప్రజలు ఎవరైతే గుండెల్లో గూడు కట్టుకుని జీవిస్తున్నారో, ఆ గుండెల్లో దేవుడు లేనటువంటి పరిస్థితి అయిపోయింది. కాకపోతే, పెద్దవాళ్లు చెబుతూ

ఉంటారు. దేవుడు ఒకటి మన దగ్గర్నుంచి లాగేసుకుంటే, అంతకన్నా బలమైనది, అంతకన్నా శక్తివంతమైనది, అంతకన్నా విలువైనది కచ్చితంగా తిరిగి ఇస్తాడని చెబుతుంటారు. ఆ మాటను నిజం చేస్తూ, భగవంతుడు ఈరోజున మనకు జగన్మోహన్ రెడ్డి గారిని ఇచ్చారు. (హర్షధ్వానాలు). ఈరోజు మా ట్రైబల్ నియోజకవర్గం నుంచి కూడా ఇంత మెజార్టీతో జగన్మోహన్ రెడ్డి గారిని పరిపాలనలో మమ్మల్ని మా గిరిజన ప్రాంత ప్రజలు ఎమ్మెల్యేగా ఇక్కడకు పంపించారంటే, కేవలం ఆయన రాజశేఖరరెడ్డి గారి వారసుడు అన్న ఒక విషయం కాదు. వారసత్వం వల్లనైతే కాదు. ఎందుకంటే, మా ప్రాంతంలో ఉన్నటువంటి ఎన్నో సమస్యలపై జగన్మోహన్ రెడ్డి గారు వారి పాదయాత్ర సందర్భంగా స్పందించిన తీరు చూసి రాజశేఖరరెడ్డి గారిలాగా ఈయన కూడా పాలన చేయగలడనే నమ్మకంతో ఈరోజు ఆయన్ను రాజశేఖరరెడ్డి గారి కోసం కట్టుకున్న గుడి ఏదైతే ఉందో, ఆ గుడిలో జగన్మోహన్ రెడ్డి గారిని ఒక దేవుడిగా పెట్టుకున్నారు. (బెల్)

అధ్యక్షా, మీరు త్వరగా బెల్ కొట్టకండి. మాకు కొంత సమయం ఇవ్వండి. ప్లీజ్, ప్లీజ్......... మాట్లాడటానికి నాకు కొంచెం అవకాశం కల్పించండి. బెల్ కొట్టొద్దు. ఇప్పుడు చెప్పుకోలేకపోతే, గత పాతికేళ్ల నుంచి ఎవరూ ఇలా మాట్లాడలేదు. ఈ అవకాశం ఎవరికీ రాలేదు. అవకాశం ఇచ్చినా ఎవరూ ఇలా మాట్లాడలేదు. కొంచెం నన్ను చెప్పుకోనీయండి. (నవ్వులు) అయితే, రాజశేఖరరెడ్డి గారి కోసం కట్టుకున్న గుడి ఏదైతే ఉందో, ఆ గుడిలో జగన్మోహన్ రెడ్డి గారిని ఒక దేవుడిగా పెట్టుకున్నారు. దయచేసి అవకాశం ఇవ్వండి. మమ్మల్ని మాట్లాడనివ్వండి. చెప్పుకోనీయండి, కొంచెం. ఇటువంటి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మా ప్రాంతంలో అక్కడే పుట్టి, పెరిగిన మా ప్రాంతంలో ఒక ఊరు ఉందన్న సంగతి కూడా మాకు తెలియదు. అక్కడ పుట్టి పెరిగిన మాకే ఆ ఊరి పేరు తెలియదు. "చాపరాయి" అనే ఒక గిరిజన గ్రామం మా నియోజకవర్గ పరిధిలో ఉంది. అక్కడ పరిస్థితి ఎలా ఉంటుందంటే, మామూలుగా గిరిజన ప్రాంతమంటేనే అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటుంది. ఆ ప్రాంతం చాలా లోతులో ఉంటుంది. అటువంటి ప్రాంతానికి కూడా, ఎక్కడో కొండ మీద ఉన్న "చాపరాయి" గ్రామంలో పౌష్టికాహారం లోపం వల్ల 16 మంది గిరిజనులు చనిపోతే, అధికారంలో ఉన్న ఏ ఒక్కరు కూడా ఆ గ్రామానికి పోయి పలకరించినటువంటి పాపాన పోలేదు. ఎటువంటి పోలీస్ ప్రొటెక్షన్ ఆనాడు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం ఇవ్వకపోయినా, నాకు నా ప్రజలు అండగా ఉన్నారు, వాళ్లే నన్ను రక్షిస్తారు అని చెప్పేసి ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న మా నాయకుడు, జగన్మోహన్ రెడ్డి గారు ఆ కొండ మీద ఉన్న చాపరాయి గ్రామానికి వెళ్లి అక్కడ ఉన్న గిరిజనులను పలకరించి, నేనున్నాను మీకు అండగా అనే భరోసా ఇచ్చారు. (హర్షధ్వానాలు) ఈరోజుకూ అందరూ చెబుతుంటారు. జగన్మోహన్ రెడ్డి గారే మా బలమని చెబుతుంటారు. మొన్న ప్రచారం నిమిత్తం ఆ ఊరికి మేం పోయాం. అక్కడ ఉన్న ఒక ముసలి అవ్వ చెబుతుంది. నేను బతికి ఉండగా మా గ్రామానికి రోడ్డు వస్తుందని నేను అనుకోలేదమ్మా, జగన్మోహన్ రెడ్డి గారి వల్ల ఈరోజు మా గ్రామానికి రోడ్డు వచ్చిందని చెప్పేసి ఆవిడ ఎంతో సంతోషంగా చెప్పింది. అయితే, ఇవే కాదు. గతంలో మా రంపచోడవరం

నియోజకవర్గంలో పెళ్లికి వెళ్తున్నటువంటి ఒక లారీ తిరగబడిపోయి, అందులో పయనించే ప్రయాణికులు చనిపోతే, అప్పుడు కూడా అక్కడ అధికార పార్టీకి సంబంధించిన నాయకులు ఎవరూ కనిపించలేదు. అప్పుడు కూడా మాకు కనిపించినటువంటి నాయకుడు మా జగన్మోహన్ రెడ్డి గారే. ఇటువంటి ఎన్నో సందర్భాల్లో జగన్మోహన్ రెడ్డి గారు ఆ గిరిజన ప్రజలకు ఎంతో అండగా ఉండి, నేనున్నానని చెప్పేసి ఎంతో ధైర్యం చెప్పడం జరిగింది. ఆయన వచ్చారు, మా గిరిజనులు పడుతున్నటువంటి కష్టాలు చూశారు.

మ 1.30

ఆయన కూడా వారి తండ్రి గారి లాగా మాకు తోడుగా ఉంటారన్న నమ్మకంతో వారిని, పార్టీని ఆదరించి వారి వెంట అందరం ఉండటం జరిగింది. ప్రస్తుత అసెంబ్లీలోనే పోలవరం ప్రాజెక్టుపై మూడు, నాలుగు రోజుల పాటు చాలా వాడి, వేడిగా చర్చ జరిగింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో ముంపుకు గురౌతున్న ప్రాంతాల్లోని ఐదు మండలాలు మా నియోజకవర్గంలోనే ఉన్నాయి. అవి దేవిపట్నం, చింతూరు, విఆర్.పురం, కూనవరం, ఏటిపాక ఈ ఐదు మండలాల ప్రజలు.. గతంలో చంద్రబాబు నాయుడు గారు ముంపు ప్రాంత ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసినప్పుడు ముంపు ప్రాంత ఐదు మండలాల రైతులు వెళ్లి అయ్యా మేము ఇటువంటి పరిస్థితులలో ఉన్నాము మమ్మల్ని ఆదుకోమని కోరితే చంద్రబాబు నాయుడు గారు పోలీసులను పెట్టి బయటకు గెంటి వేసినటువంటి పరిస్థితులు ఉన్నాయి. అదే జగన్మోహన్‌రెడ్డి గారు అదే ప్రాంతంలో మీటింగ్ పెట్టినప్పుడు ముంపు ప్రాంత రైతులు పోయి పరిస్థితులను వివరించినప్పుడు కచ్చితంగ నేను మీ వెంట ఉన్నాను మన ప్రభుత్వం వచ్చిన తరువాత మీకు అండగా ఉంటాను అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ రోజు మాకు వచ్చిన మెజారిటీ ఏదైతే ఉందో ఇదంతా ముంపు మండలాల నుండి వచ్చినదే అని చెబుతున్నాను. ముంపు మండలాల ప్రజలు అధిక మెజారిటీ తీసుకు వచ్చారని చెబుతున్నాను. మనం రామాయణం గురించి చెప్పుకుంటే రావణుడు సీతను ఏడిపించారని చెప్పుకోవచ్చు. భారతం గురించి చెప్పుకుంటే దుర్యోధనుడు ద్రౌపదిని ఏడిపించారని చెప్పుకుంటాం. కాని ఈ కలికాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆడపడుచులందరినీ ఏడిపించినటువంటి ఒకే ఒక వ్యక్తి ఉన్నారు అంటే అది కేవలం ఒక చంద్రబాబు నాయుడు గారే. ఆడవాళ్ల ఉసురు తగిలి ఈ రోజు 23 స్థానాలకు పడిపోయారు. డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తారని గతంలో చంద్రబాబు నాయుడు గారికి ఓటు వేసి మోసపోయినటువంటి డ్వాక్రా అక్క చెల్లెమ్మలు అందరూ నవరత్న పథకాల్లో భాగంగా రుణమాఫీ పథకానికి ఓటు వేశారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా బిడ్డలను చదివించుకోలేని తల్లులు ఎవరైతే ఉన్నారో ఆ తల్లులందరూ కూడా జగన్మోహన్ రెడ్డి గారి అమ్మ ఒడి పథకానికి ఓటు వేశారు. మా పల్లెటూర్లో చూస్తుంటాము అధ్యక్షా, బిడ్డకు జ్వరం వస్తే, ఆ బిడ్డకు మాత్ర మింగించాలంటే మండల కేంద్రానికి వెళ్లి తెచ్చుకోవాలి. అదే ఆమె భర్త తాగాలనుకుంటే ఇంటి పక్కకు వెళితే బెల్ట్ షాపులో మందు బాటిల్ దొరికే పరిస్థితి ఉండేది. ఇటువంటి గృహిణులు ఈ రోజు జగన్మోహన్ రెడ్డి గారి నవరత్నాలు పథకం, దశల వారీగా మద్యపాన నిషేధానికి

ఓటు వేశారు. గతంలో ఎప్పుడూ జరగని విధంగా అర్ధరాత్రి వరకు లైన్‌లో నిలుచొని చంద్రబాబు నాయుడు గారి పసుపు కుంకుమకు ఎవరూ ఓటు వేయలేదు. ఆ పసుపు కుంకుమలు నిలబెట్టే మద్యపాన నిషేధానికి ఆడవాళ్లు అంతా ఓటు వేశారు. " యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతా " అన్న దానిని నిజం చేస్తూ ఈ రోజు ఆడవాళ్లు ఆశీర్వాదంతో జగన్మోహన్ రెడ్డి గారిని ఇంతటి బలంగా దీవించి అసెంబ్లీకి పంపించారు. గతంలో ఆడవాళ్ల కోసం ఎటువంటి సంక్షేమ పథకాలు చేపట్టని ప్రభుత్వం, ఈ రోజు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అడ్డుకోవాలని చూస్తే ఆ 23 స్థానాలు రాకపోగా, రాబోయే రోజుల్లో 03 స్థానాలకే పరిమితం అయ్యే పరిస్థితి ఉంటే కూడా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. మా ప్రాంతంలోని దౌర్భాగ్య పరిస్థితి ఎంతటిది అంటే.. కడుపుతో ఉన్నటువంటి తన బిడ్డను ఆ స్త్రీ తొమ్మిది నెలలు మోసి తన బిడ్డను కళ్లారా చూసుకోవాలని అనుకుంటుంది తల్లి. భూమి మీద పడి ప్రపంచాన్ని చూడాలని బిడ్డ ఉంటాడు. ఇటువంటి వారు బిడ్డను చూసుకోకుండానే తల్లి, ప్రపంచాన్ని చూడకుండానే బిడ్డ కళ్లు మూసినటువంటి పరిస్థితులను గతంలో చూశాం. ఇది చెప్పడానికి కొంచెం ఇబ్బందిగా ఉన్నప్పటికీ కూడా సమస్య తెలియాలి కాబట్టి చెబుతున్నాను. గత ఐదు సంవత్సరాల్లో మా ఏజన్సీ ప్రాంతం అయిన రాజ ఒమ్మంగి మండలం లోనే గత ఐదు సంవత్సరాల్లో 65 మాత, శిశు మరణాలు జరిగాయి. ఇటీవల శనివారం ఒక బిడ్డ చనిపోయారు. నిన్న ఆదివారం కూడా మరో బిడ్డ చనిపోయారు. ఏరియా ఆసుపత్రి ఉంది కాని అక్కడ స్పెషలిస్టులు లేరు. వీలైనంత త్వరగా గైనకాలజిస్ట్‌లను నియమించినట్లైతే మాతా, శిశు మరణాలను అరికట్ట వచ్చు. ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. ఏజన్సీ ప్రాంతంలో ఉద్యోగం చేయడానికి ఎవరూ ఇష్ట పడటం లేదు. శాంక్షన్డ్ పోస్టులు ఉన్నప్పటికీ పని చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. దీనిపై కూడా శ్రద్ధ తీసుకుని ఆ పోస్ట్‌లను భర్తీ చేయాలని కోరుకుంటున్నాను.

శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని)(**SRI ALLA KALI KRISHNA SRINIVAS**): నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ **(SRI PARVATHA SRI PURNACHANDRA PRASAD)** **(ప్రత్తిపాడు)**: అధ్యక్షా, మేము నూతనంగా ఎన్నిక కాబడిన శాసనసభ్యుడను కాబట్టి మాకు కొంత సమయాన్ని కేటాయిస్తే కంగారు పడకుండా నిదానంగా మాట్లాడగలం. ఈ పవిత్రమైన దేవాలయంలో మేము చాలా జూనియర్లము. ముఖ్యంగా చెప్పుకునే విషయం ఏమనగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు మా కుటుంబానికి ఒక ప్రత్యేకమైన ప్రాధాన్యతను కల్పించి మా కుటుంబంలో ఉన్నటువంటి ఐదవ వ్యక్తిగా నన్ను శాసనసభ్యునిగా నిలబెట్టినటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి గారు. ఆయనకు ఈ అసెంబ్లీ సాక్షిగా ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఆయన పాదయాత్ర చేస్తూ మా నియోజకవర్గంకు రావడం మా నియోజకవర్గంలోని అనేక సమస్యలను ప్రజల ద్వారా తెలుసుకున్న వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి గారు. వారు ఈ రోజున మా నియోజకవర్గంలోని సమస్యలను అవగాహన చేసకున్న వ్యక్తి. ఆయన మా నియోజకవర్గంలో నాలుగు రోజులు పాదయాత్ర చేసి వెనుకబడిన, మెట్ట ప్రాంతం

అయినటువంటి మా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రతి మహిళను, ప్రతి రైతును కూడా పలకరించి రైతు, మహిళల సమస్యల మీద స్పందించిన వ్యక్తి మా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు. నా నియోజకవర్గం మెరకప్రాంతం అయినటువంటిది, ప్రధానంగా వ్యవసాయం ఆధారితమైన మా ప్రాంతంలో నాలుగు చిన్నచిన్న ప్రాజెక్టులు ఉన్నాయి. అందులో తిమ్మరాజు చెరువు అనే ప్రాజెక్టు కలదు. చంద్రబాబు సాగర్ అనే ప్రాజెక్టు కలదు. సుబ్బారెడ్డి సాగర్ అనే ప్రాజెక్టు కలదు. పెదబాపున దొరువు అనే ప్రాజెక్టు కలదు. ఈ ప్రాజెక్టులు నిండితే రైతులు పంటలు పండించుకునే పరిస్థితి ఉంటుంది. గత ప్రభుత్వాల్లో చంద్రబాబు సాగర్ ప్రాజెక్టు గురించి ఒక ముఖ్యమైన విషయం కూడా చెప్పాలి. ఎందుకంటే గతంలో కట్టు చింతల ప్రాజెక్టుగా ఉన్నటువంటి ఆ ప్రాజెక్టును గత తెలుగుదేశం ప్రభుత్వంలో వచ్చిన వరదలు వలన ప్రాజెక్టు గట్టు తెగిపోతే స్వయాన అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు వచ్చి ఆ ప్రాజెక్టును చూశారు. ఆనాడు మా చిన్నాన అయిన పి. సుబ్బారావు గారి కాలంలో ఆ ప్రాజెక్టును చూసిన తరువాత దానికి కట్టు చింతల ప్రాజెక్టు అనే పేరును మార్చి చంద్రబాబు సాగర్ అని పేరు పెట్టిన మహనీయుడు మా చిన్నాన పి. సుబ్బారావు గారు. ఎందుచేత అంటే అది మెరక ప్రాంతం కాబట్టి ఆయన పేరు పెట్టుకుంటే కనీసం దయతలచి ఈ ప్రాజెక్టును అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతారు, త్వరగా చేస్తారనే ఉద్దేశ్యంతో ఆయన పేరు పెడితే కనీసం చంద్రబాబు అని పేరు పెట్టిన ప్రాజెక్టును కూడా ఈ రోజు వరకు పట్టించుకోకుండా ప్రాజెక్టును అలాగే ఉంచడం జరిగింది. ఈ ప్రాజెక్టులో ఉన్నటువంటి పూడిక తీయడం లేదు, కాలువలను కూడా పునరుద్ధరించ లేదు. ఇవన్నీ సభాముఖంగా అధ్యక్షుల వారికి తెలియజేసుకుంటున్నాను. మా నియోజకవర్గం మెట్ట ప్రాంతం కాబట్టి వర్షాధారిత ప్రాంతం కాబట్టి ప్రాజెక్టులన్నింటిని పునరుద్ధరించాలి. ఫీడర్ ఛానెల్స్ అన్నీ పూర్తి చేయాలని కోరుకుంటున్నాను. నా నియోజవర్గంలో నాలుగు మండలాలు కలవు. రౌతులపూడి, శంకవరం, ప్రత్తిపాడు, ఏలేశ్వరం మండలాల్లో ముఖ్యంగా రౌతులపూడి మండలం రౌతలపూడి గ్రామంలో బీసీలు, ఎస్సీ, ఎస్టీలు అధికంగా ఉన్న గ్రామం. అక్కడ కనీసం జూనియర్ కళాశాల కూడా లేదు. చదువుకోవాలంటే అటు నర్సీపట్నం కాని, ఇటు కాకినాడ కాని వెళ్లే పరిస్థితులు ఉన్నాయి కాబట్టి జూనియర్ కళాశాల కావాలని గతంలో ఎన్నో ప్రభుత్వాలను అడుగుతున్నారు కాని ఆచరణ సాధ్యం కానటువంటి పరిస్థితులలో సాధ్యం కావడం లేదు కాబట్టి తప్పకుండా ఈ ప్రభుత్వంలో జూనియర్ కళాశాల ఏర్పాటు కాగలదని ఆశిస్తున్నాం. అలాగే ప్రత్తిపాడు మండల హెడ్ క్వార్టర్‌లో కూడా ఎక్కడా చదువుకోడానికి కళాశాల లేని పరిస్థితి ఉంది. కాబట్టి అక్కడ కూడా జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నాను. నా యొక్క ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఏజన్సీ గ్రామాలు నాలుగు మండలాల్లో ఉన్నాయి. అక్కడ ఎస్టీ కులస్తులు అనేకమంది ఉన్నారు. వారు కుల ధృవీకరణ పత్రాలు పొందేందుకు బాధ పడుతున్నారు. ఏ ఒక్కరికీ కూడా సర్టిఫికేట్స్ సరైన మార్గంలో రాకపోవడంతో వారికి ఎస్టీలుగా గుర్తింపు దొరకకపోవడంతో 10వ తరగతి వరకు చదువుకున్న పిల్లలు పై చదువులకు వెళ్లేందుకు వీలు లేక పైచదువులు చదువుకోలేక అక్కడే ఉండిపోయే పరిస్థితులు ఉన్నాయి అని

చెప్పడానికి బాధపడుతున్నాను. ఈ విషయాలను తమ ద్వారా మంత్రి గారికి తెలియజేసుకుంటున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షుల వారికి మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (**SRI AMZATH BASHA SHAIK BEPARI**): నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా సంబంధిత మంత్రి గారికి తెలియజేస్తాను.

మ 1.40

మిస్టర్ స్పీకర్ః పెండెం దొరబాబు గారు.

(సభ్యులు అందుబాటులోలేరు)

శ్రీ జ్యోతుల చంటిబాబు (**SRI JYOTHULA CHANTI BABU**) (జగ్గంపేట) : అధ్యక్షా, ఈ శాసనసభలో మాట్లాడటానికి అవకాశం ఇచ్చిన మీకు, ఈ శాసనసభకు రావడానికి కారణమైన గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారికి ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. జగ్గంపేట నియోజకవర్గం అనేది ఏజెన్సీకి ముఖద్వారం గానూ, అదేవిధంగా తూర్పు గోదావరి జిల్లాలో చాలా ప్రాంతం మెట్ట ప్రాంతం. వెనుకబడిన ప్రాంతంగా మనం అభివర్ణిస్తూ ఉంటాం. కానీ ఏలేరు ప్రాజెక్టు అనేది కిర్లంపూడి మండలం అనే ఒక మండలానికి తప్ప మిగిలిన భాగమంతా కూడా వ్యవసాయం సరిగా పండక ఒక్క వర్షాధారం మీదనే ఆధారపడిన ప్రాంతంగా గుర్తించడం జరిగింది. కానీ ఆ ఏలేరు కుడి కాలువను సంబధిత ఇరిగేషన్ శాఖామంత్రిగారు కావచ్చు, మన ముఖ్యమంత్రివర్యులు కావచ్చు, కొద్దిగా దృష్టి పెట్టి ఆ ఏలేరు కుడి కాలువ ద్వారా సాగునీరు అందించగలిగితే, ఆ కుడి కాలువ అనేది చాలా తక్కువ ఖర్చుతో గ్రావిటీ ద్వారా సాగులోకి వచ్చే పరిస్థితి ఉంటుంది. సుమారు మూడు మండలాల్లో 10,000ఎకరాలకు సాగునీరు అందే పరిస్థితి ఉంటుంది. కాబట్టి ఆ ఏలేరు కుడి కాలువను పూర్తి చేయాల్సిందిగా గౌరవ ముఖ్యమంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

ఇక రాజకీయాలకు సంబంధించిన వ్యవహారానికి వస్తే, మీరు అనుమతి ఇస్తే మాట్లాడతాను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ః సమస్యలను గుర్తించి చెప్పండి.

శ్రీ జ్యోతుల చంటిబాబు (**SRI JYOTHULA CHANTI BABU**) (జగ్గంపేట): సరే అధ్యక్షా, గతంలో నేను తెలుగుదేశం పార్టీ తరఫున రెండు పర్యాయాలు పోటీ చేసిన వ్యక్తిని. సుమారుగా రాజకీయాలను వదిలేద్దామనే పరిస్థితిల్లో అక్కడున్న పొలిటికల్ ఈక్వేషన్స్‌ను బేస్ చేసుకుని జగన్మోహన్‌రెడ్డిగారు నాకు అవకాశం ఇవ్వడం, ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరుచుకుని ఇవాళ ఈ అసెంబ్లీకి రాగలిగాను అంటే చాలా కష్టాలు పడి ఇక్కడికి వచ్చిన పరిస్థితి. ఈ పరిస్థితిల్లో మా నియోజకవర్గానికి సంబంధించిన సమస్యల కన్నా రాష్ట్ర సమస్యల మీద దృష్టి పెట్టి జరగాల్సిన కార్యక్రమం

గురించి ఒక్క విషయం మీకు చెప్పాలనే ఉద్దేశంతో మాట్లాడటం జరుగుతోంది. వాస్తవానికి ఈ సెషన్‌లో కాకుండా వచ్చే సెషన్‌లో మాట్లాడాలని నేను అనుకున్నాను. అందుకే ఎప్పుడూ కూడా నేను మిమ్మల్ని అడగలేదు. ఎందుకంటే ఒక ఆరు నెలలు గడిచిన తర్వాత ఇక్కడేమైనా సమస్యలు ఉంటే, మేము మేనిఫెస్టోలో పెట్టిన కార్యక్రమాలు. మేనిఫెస్టో అంటే ఏంటి? మేము ఎన్నికల్లో ఏరకమైన వాగ్ధానాలు చేస్తామో ....

(ప్రతిపక్ష సభ్యులు జీరో అవర్లో ప్రస్తావిస్తారా అని అన్నారు)

అవి జీరో అవర్లో కావచ్చు, ప్లస్ అవర్లో కావచ్చు, మీకు కౌంటర్ ఇవ్వడం గురించే నేను మాట్లాడుతున్నాను. ఒక రెండు నిమిషాలు వినండి. మానిఫెస్టోలో మనం ఏవైతే పథకాలు పెడతామో, మేము అధికారంలోకి వస్తే ఈ రకమైన కార్యక్రమాలు చేస్తామని చెప్పి ప్రజల్ని నమ్మించి అధికారంలోకి వస్తాం, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు నెలలు కాదు, రెండు నెలలు కూడా కాలేదు. ఇందాక మంత్రివర్యులు విత్తనాల సమస్య గురించి చెప్పారు. విత్తనాల కొరత ఎందుకు ఏర్పడుతుంది? కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం, అదీ కూడా ఈ జూన్, జులైలో ఏర్పడిన ప్రభుత్వం. అంటే వ్యవసాయాన్ని మనం మొదలుపెట్టే సమయానికి ముందే విత్తనాలు సేకరించాలని గత ప్రభుత్వం, తాను జూన్ 8 వరకూ ఉంటాను, విత్తనాలను ఏ రకంగా నిల్వ చేయాలనేది మాజీ ముఖ్యమంత్రిగారికి తెలియదా? ఆయనదే కదా బాధ్యత.

అదేవిధంగా బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, అదేవిధంగా కాపు సామాజికవర్గానికి సంబంధించి ఏవైతే నిర్ణయాలు తీసుకున్నారో, ప్రతిష్టాత్మకమైన నిర్ణయం ఇది. గతంలో ఎవరూ కూడా చేయలేని పరిస్థితి. భవిష్యత్తులో కూడా ఏరకంగానూ, ఎవరూ కూడా చేస్తారనే నమ్మకం కూడా నాకు లేదు. అంత ప్రయారిటీ ఇచ్చి ఈ సెక్షన్స్‌ను ఆదుకున్న పరిస్థితిల్లో, కనీసం ఆరు నెలలు కూడా ప్రభుత్వం నడవకుండా ఎన్ని విమర్శలంటే అన్ని విమర్శలు చేస్తున్నారు. నేను ప్రత్యేకించి మీకు (గౌరవ సభాపతికి) విజ్ఞప్తి చేస్తున్నాను. ఎప్పుడైనా అవకాశం కావాలి అన్నప్పుడు ఇలా వేలు ఎత్తినప్పుడు నాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి అధ్యక్షా. ఎందుకంటే దానికి కారణం చెబుతాను. ఇవాళ సోదరీమణి చెప్పింది. ఫలానా జగన్మోహన్‌రెడ్డిగారు అనే వ్యక్తి ఈ రకమైన కార్యక్రమాలు చేస్తూ ఉంటే, అదేవిధంగా ఇందాక సోదరుడు చెబుతూ ఉన్నాడు. ఎక్కడో తమిళనాడులో మీ జగన్మోహన్‌రెడ్డిగారి లాంటి ముఖ్యమంత్రి మాకు ఉంటే చాలా బాగుండేదని చెప్పి. ఆ రకంగా చెబుతుంటే వాళ్లు (ప్రతిపక్షం) ఇవాళ జీరో అవర్ అండి, అదండి అని వెకిలి నవ్వులు నవ్వుతున్నారు. నేను మీకు సమాధానం చెబుతాను. రెండు పర్యాయాలు నేను తెలుగుదేశంలోనే పనిచేశాను, మీ మంచి చెడ్డలన్నీ నేనే చెప్పగలను.

(బెల్స్)

MR SPEAKER: No cross talk..

శ్రీ జ్యోతుల చంటిబాబు (SRI JYOTHULA CHANTI BABU): అయితే అధ్యక్షా, నా ముఖ్య ఉద్దేశం ఆరు నెలలు ప్రభుత్వం నడిచిన తర్వాత మేము ఏమైనా తప్పు చేస్తే అప్పుడు ప్రశ్నించడానికి వాళ్లకు హక్కు ఉంటుంది తప్ప మరో రకంగా కూడా క్రాస్ టాక్ చేయడానికి వాళ్లకు ఏరకమైన అవకాశం లేదు. ఎందుకంటే గతంలో వాళ్లతో పని చేశాను.

(బెల్స్)

అధ్యక్షా, ఇంకోమాట చెబుతాను. ఇవాళ 151మంది మేము గెలిచాం. జనసేన పార్టీ నుండి ఒకాయన గెలిచారు. అంటే 152మంది తెలుగుదేశం పార్టీ తరఫున ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన వారు ప్రస్తుతం నిరుద్యోగులుగా ఉన్నారు. వాళ్లకు రేపటి నుంచి ఏమీ ఉద్యోగం ఉండదు. రోడ్డెక్కడం, అకారణంగా ధర్నాలు చేయడం, దిష్టిబొమ్మలు తగలబెట్టడం ఇటువంటి కార్యక్రమాలు చేస్తూ ఉంటారు. దానికి ప్రత్యక్ష సాక్షిని నేనే. గతంలో నేను తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జిగా ఉండగా ఇటువంటి కార్యక్రమాలు చేయడం జరిగింది. మేము ఎందుకు పోటీ చేశాం, లేకపోతే 23మందిమే ఎందుకు గెలిచామనే పరిస్థితి మీకు ఉంటుంది. అయితే నేను సగర్వంగా చెప్పగలను. ప్రజా సంకల్ప యాత్రకు ఎన్నికల ప్రచారంలో నాకు రూట్ మ్యాప్ లేదు. జగన్మోహన్‌రెడ్డిగారిని రిక్వెస్ట్ చేసి ఆ ప్రజా సంకల్ప యాత్రను మా జగ్గంపేట నియోజకవర్గానికి తెచ్చుకోవడం జరిగింది. దానికి ముఖ్య కారణం ఆయనకి కూడా తెలియదు. రిక్వెస్ట్ చేస్తే వచ్చారు. నేను చెబుతాను. గతంలో వైఎస్సార్‌సిపి నుంచి నెగ్గిన నాయకుడు, ఎవరి పేరు చెప్పి అయితే నెగ్గాడో, అతను వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి దిష్టిబొమ్మని జగ్గంపేట ఫ్లైఓవర్‌కి ఉరి తీసిన పరిస్థితి. అందుకే నేను రిక్వెస్ట్ చేసి ఎక్కడైతే వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి దిష్టిబొమ్మను తలపాగా చుట్టి మరి ఇలా సింబాలిక్‌గా ఉరి తీసిన పరిస్థితి. అక్కడే ప్రజా సంకల్ప యాత్రను పెట్టించుకున్నాను.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

ఇవాళ జగ్గంపేట నియోజకవర్గంలో ఎప్పుడూ కనీవిని ఎరుగని రీతిలో సుమారు 24,000 ఓట్ల మెజార్టీతో జగ్గంపేట నియోజకవర్గ ప్రజలు శాసనసభకు నువ్వు వెళ్లు అని నన్ను ఈ శాసనసభకు పంపించారని సగర్వంగా చెబుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మరొక్కసారి మీ అందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నమస్కారం అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ః శ్రీనివాస నాయుడు గారు. టైం కొంచెం అబ్జర్వ్ చేయాలి. టైం అవుతోంది. సమయాన్ని పరిగణలోకి తీసుకోండి.

శ్రీ జి. శ్రీనివాస నాయుడు(SRI G.SRINIVAS NAIDU) (నిడదవోలు): అధ్యక్షా, మొదటిసారిగా మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సభకు నేను మొదటిసారిగా వచ్చే అవకాశం ఇచ్చిన మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికి, అదేవిధంగా

నిడదవోలు నియోజకవర్గ ప్రజలు మంచి మెజార్టీతో గెలిపించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. నిడదవోలు నియోజకవర్గం 2009లో కొత్తగా ఏర్పడింది. ఈరోజు వరకూ అంత ఎక్కువ అభివృద్ధి పనులు ఏమీ జరగలేదు. కానీ గత 5 సంవత్సరాల్లో నిడదవోలు నియోజకవర్గానికి వచ్చిన పాపులారిటీ ఏమంటే, "నిడదవోలు మొత్తం గోదావరి నది ఒడ్డున ఉన్నందువల్ల అక్కడ పెద్ద ఎత్తున ఇసుక మాఫియా గత తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగింది" అని. జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెంటనే అదంతా కూడా ఆపివేయడం జరిగింది. మరి ఈరోజు అక్కడ ఎటువంటి ఇసుక మాఫియా లేకుండా, అదేవిధంగా గతంలో ఎవరైతే ఈ ఇసుక మాఫియాలో పాల్గొన్నారో వాళ్లందరి మీదా కూడా చర్యలు తీసుకునేటట్టు ఈరోజు స్టెప్స్ తీసుకోవడం జరుగుతోంది.

మ 1.50

ఇది మొదటి బడ్జెట్ సెషన్. మేము మొదటి సెషన్‌లో వచ్చినపుడు ఈ సభలో చర్చలు, సబ్జెక్ట్స్ ఉంటాయని అనుకున్నాం. కానీ ఈ సబ్జెక్ట్స్ ద్వారా ప్రజలకు ఇంత ఫాస్ట్‌గా మనం ప్రజల వద్దకు చేరతామని మేము తెలుసుకోవడం జరిగింది. మొదటి సెషన్‌లోనే మన జననేత జగన్మోహన్ రెడ్డి గారు ఏదైతే వాగ్దానాలు ఇచ్చారో, ఏవిధంగా అయితే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళలకు అండగా ఉంటానని తెలియపరిచారో వాటన్నింటినీ మొదటి సెషన్‌లోనే బిల్స్ రూపంలో పెట్టడం ధన్యవాదాలు చెప్పి అభినందనలు తెలిపే విషయం.

ఈ సభలో బిల్స్ పాస్ కావడమే కాదు మా అందరికీ ఎంతో ధైర్యం ఇచ్చింది, ఇవన్నీ కూడా మా ఎన్నికల ప్రచారంలో చెప్పాం. ఈ శాసనసభ సమావేశాలు కాగానే మేము మా నియోజకవర్గాల్లోకి వెళ్లి మా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి మొదటి సెషన్‌లోనే, ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల్లోనే ఈ కార్యక్రమాలు చేశారని ఎంతో గర్వంగా చెప్పుకునే అవకాశం కల్గింది.

అదేవిధంగా నిడదవోలు నియోజకవర్గంలో యువత ఎక్కువగా ఉన్నారు. నిరుద్యోగ భృతి అని ఎన్నికల సమయంలో దీనిని పెద్ద స్కీంలా పెట్టారు. కానీ యువకుల్ని మేము కలిసినపుడు ఏదో నెలకు రూ.1,000, రూ.2,000 ఇవ్వడం కాదు, మాకు ఉద్యోగావకాశాల కల్పించండని అడగడం జరిగింది. ఆ దిశలో గ్రామ సచివాలయాల ద్వారా వాలంటీర్స్, లక్షలాది ఉద్యోగాలు కల్పించే అవకాశం కలిగింది.

నిడదవోలు నియోజకవర్గంలో మోటర్ ఫీల్డ్ చాలా పెద్దయెత్తున ఉంది. గతంలో చాలా ప్రసిద్ధి చెందిన foundries, engine works, body works for trucks, buses, proclainers పనులు జరుగుతున్నాయి. వాటికి సరైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేక ఇవన్నీ కూడా వేరేచోటకు షిఫ్ట్ కావడం జరిగింది.

నిడదవోలు నియోజకవర్గంలో ఆటోనగర్‌ను స్థాపించమని, Skill Development Centre establish చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు కార్పోరేషన్‌ల ద్వారా ఈ బడ్జెట్‌లో వేలాది కోట్ల రూపాయలు కేటాయించాం. వారికి లోన్స్ ఇచ్చినపుడు, ఆటోనగర్ స్థాపించమని,

Skill Development Centre ద్వారా వారికి Self Employment కు అవకాశం కల్పించినట్లు అవుతుందని తెలియజేస్తున్నాను.

మొదటిసారిగా మాట్లాడాను, రాబోయే సమావేశాల్లో ఇంకా మాట్లాడే అవకాశాలు మీరు కలుగజేస్తారని తెలియపరుస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఆరణి శ్రీనివాసులు (SRI ARANI SREENIVASULU)(చిత్తూరు):: ధన్యవాదాలు అధ్యక్షా, మొట్టమొదటిగా శాసనసభలో మాట్లాడే అవకాశం కల్పించిన మా ప్రియతమనేత జగన్మోహన్ రెడ్డి గారికి చేతులెత్తి నమస్కరిస్తున్నాను. రెండుసార్లు నేను ఓడిపోయినా చిత్తూరు నియోజకవర్గ ప్రజలు, శ్రేయోభిలాషులు అందరూ మూడోసారి కసిగా 43,000 ఓట్ల మెజారిటీతో గెలిపించిన చిత్తూరు ప్రజలందరికీ కూడా చేతులెత్తి నమస్కరిస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

చిత్తూరు నియోజకవర్గంలో తాగునీటి సమస్య గత 30 సంవత్సరాలుగా ఉంది, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గత ఇరవై సంవత్సరాలుగా మా జేఎంసీ ట్రస్ట్ ద్వారా, ట్యాంకర్లు, లారీల ద్వారా రోజుకు ఆరు, ఏడు వేల మంది ఇళ్లకు ఉచితంగా నీళ్లు సరఫరా చేస్తున్నామని తెలియజేస్తున్నాం.

ఈ నేపథ్యంలో మునిసిపాలిటీలు కూడా ట్యాంకర్స్‌తో గత 15 సంవత్సరాలుగా నీరు అందిస్తున్నారు. అమృత్ స్కీం అని చిత్తూరు పట్టణానికి ప్రతిపాదనలు పెట్టారు. దాదాపు 16 నెలలు గడుస్తోంది, ఇంకా నాలుగు నెలలు ఉంది. అగ్రిమెంట్ పీరియడ్ కూడా అయిపోతుంది, ఇంతవరకు నీళ్లు రాలేదు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిది చిత్తూరు జిల్లా. శాశ్వితంగా వారి పేరు చెప్పుకునేవిధంగా చిత్తూరు జిల్లాకు, ఏ నియోజకవర్గానికి ఒక్క పని కూడా చేయలేదు. హంద్రీ-నీవా వస్తుందని హెలికాప్టర్‌లో రావడం, జలహారతులు పట్టడం జరిగింది. తంబళ్ళపల్లి, పలమనేరు, పుంగనూరు, చిత్తూరుకు నీళ్లు వచ్చిన పాపాన పోలేదు. అడవిపల్లి నుంచి రిజర్వాయర్ పెట్టారు, రూ.271కోట్లు మంజూరు అయ్యింది, ఆ పనులు పూర్తి కాలేదు. అందులో కేంద్రం వాటా రూ.62 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.24 కోట్లు, మునిసిపాలిటీ వాటా రూ.184 కోట్లు. చిత్తూరు పట్టణం మునిసిపాలిటీ నుంచి కార్పొరేషన్‌కు అప్‌గ్రేడ్ అయి 7 సంవత్సరాలు అయ్యింది, కానీ నిధులు లేవు. పది పంచాయతీలను కార్పొరేషన్‌లో చేర్చడం జరిగింది. చాలా ఇబ్బందులు పడుతున్నాం. కార్పొరేషన్‌లో నిధులు లేవు. ఆ స్కీంను చిత్తశుద్ధితో చంద్రబాబు నాయుడు గారు చేయలేదు.

అంతేకాకుండా Asian Infrastructure Investment Bank (AIIB) ద్వారా రూ.36 కోట్లు మంజూరు చేసి టెండర్స్ పిలిచారు. దానికి అగ్రిమెంటు అయ్యింది, కానీ దానిని కూడా చేయలేదు.

(బెల్)

అదేవిధంగా Critical Infrastructure Investment Plan (CIIP) కింద రూ.86 కోట్లు మంజూరు చేశారు. వాటర్ సప్లైకు, మురుగు కాల్వలకు రూ.27 కోట్లు, రోడ్లకు రూ.17 కోట్లు, సీవరేజ్ ట్రీట్‌మెంట్‌కు రూ.5 కోట్లు మంజూరు చేసి టెండర్స్ పిలిచారు. ఇంతవరకు పనులు మొదలు పెట్టలేదు.

(బెల్)

గత ముప్పై సంవత్సరాలుగా చిత్తూరుకు నీళ్ల సమస్యలు చాలా ఉన్నాయి. మా చిత్తూరు జిల్లా ప్రజల ఆశయాలు ఏమంటే మొట్టమొదటగా తాగునీరు, సాగునీరు మా చిత్తూరు జిల్లాకు కల్పించాలని గౌరవ ముఖ్యమంత్రివర్యులను కోరుకుంటున్నాను.

(బెల్)

చిత్తూరులో వ్యవసాయం పూర్తిగా లేదు. ప్రజలంతా ఆవులు, కోళ్ళ ఫారాలతో బతుకుతున్నారు.

అలాగే కాల్వలకు మరమ్మత్తులు చేసుకోడానికి రెవిన్యూ, మునిసిపల్ అధికారులు కలిసి సమావేశాన్ని ఏర్పాటుచేసుకుంటే, జంగిల్ క్లియరెన్సులకు, పూడిక తీయడానికి నిధులు లేవని చెప్పారు. దానికి తగిన నిధులు సమకూర్చాలని గౌరవ ముఖ్యమంత్రివర్యులను కోరుకుంటున్నాను.

(బెల్)

చిత్తూరు పట్టణం నడిబొడ్డులో కంపోస్ట్ యార్డ్ ఉంది. ఎండాకాలం వస్తే పిల్లలు ఆడుకుంటూ అందులో అగ్గిపుల్ల గీచి పెడితే, ఊరు మొత్తం పొగ కమ్ముకుంటుంది. అదే చలికాలం, వర్షాకాలంలో వర్షాలు పడితే పాములు వస్తున్నాయి. చిన్నపిల్లలకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. దానిని ఇంకోచోటికి మార్చడానికి ప్రభుత్వం 29 ఎకరాలు...

(మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ : శ్రీనివాసులు గారు, మీ సమస్యలను ఉప ముఖ్యమంత్రి గారికి ఇవ్వండి. దానిని సంబంధిత మంత్రులకు పంపుతారు. తొందరగా మాట్లాడండి, సమయం అయిపోతుంది.

శ్రీ ఆరణి శ్రీనివాసులు (SRI ARANI SREENIVASULU): గౌరవ ముఖ్యమంత్రి గారు తన ప్రజాసంకల్ప యాత్రలో చిత్తూరు విజయా డెయిరీని, షుగర్ ఫ్యాక్టరీని తెరిపించి, అక్కడి ప్రజలకు, అందులో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా భరోసా ఇచ్చేవిధంగా వాటిని తెరిపిస్తామన్నారు. దానిని కూడా ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా తెరిపించాలని గౌరవ ముఖ్యమంత్రివర్యులను కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : శ్రీనివాసులు గారు, వైండింగ్ చేయాలి, అన్ని సమస్యల గురించి మాట్లాడితే, వేరే సభ్యులు మాట్లాడే అవకాశం రాకపోవచ్చు, ముగించండి.

శ్రీ ఆరణి శ్రీనివాసులు (**SRI ARANI SREENIVASULU**): ఒక్క నిమిషం అధ్యక్షా, చిత్తూరులో రోడ్లు చాలా దారుణంగా ఉన్నాయి. చిత్తూరు పట్టణంలో ఆర్ అండ్ బీలో కొంత ఎన్‌హెచ్ పరిధిలో ఉంది. గత 70, 80 సంవత్సరాలుగా అలాగే ఉంది. కొంత పరిహారం కట్టిస్తూ, ఆర్ అండ్ బీ, ఎన్‌హెచ్ పరిధిలో ఉన్న రోడ్లను వెడల్పు చేయాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రివర్యులను కోరుకుంటున్నాను. నాకు ఈ అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి గారికి నేను చేతులెత్తి నమస్కరిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (**SRI AMZATH BASHA SHAIK BEPARI**) : నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా, సంబంధిత మంత్రి గారికి తెలియజేస్తాను.

డా. సతీ సూర్యనారాయణ రెడ్డి (**DR. SATHI SURYANARAYANA REDDY**)(అనపర్తి): అధ్యక్షా, ఈ పవిత్రమైన చట్టసభలో మొట్టమొదటిసారిగా మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అంతేకాకుండా నన్ను ఎమ్మెల్యేగా ఎన్నుకొని ఆశీర్వదించిన జగన్మోహన్ రెడ్డి గారికి, అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో అత్యధిక మెజారిటీతో అంటే నాల్గవ స్థానం నాకు ఇచ్చిన నా అనపర్తి నియోజకవర్గ ప్రజలందరికీ కూడా మీద్వారా నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా మా నియోజకవర్గంలో 'నీరు–చెట్టు' అనే కార్యక్రమంలో కోట్లాది రూపాయలను దోచుకోవడం జరిగింది. దానికి గతంలోనున్న మాజీ ఎమ్మెల్యే ప్రధాన కారణం.

'నీరు–చెట్టు' అనే కార్యక్రమంలో స్లూయిజ్ కంటే తక్కువ లెవల్‌కి మట్టిని తవ్వకూడదు. తవ్విన మట్టి కూడా గట్ల పటిష్టానికి, గ్రామాల్లోనున్న చేళ్లల్లో మెరక వేయడానికి కూడా ఇవ్వాలి. కానీ అటువంటి పని చేయకుండా వేలాది ట్రక్కులతో కోట్లాది రూపాయలు ఆర్జించి సుదూర ప్రాంతాలకు ఆ మట్టిని తరలించడం జరిగింది.

మ 2.00

దీంతో ప్రతి చెరువు నిలువెత్తు లోతు అవడంతో అక్కడున్న రైతులు తమ పశువులను తోలుకొని ఆ చెరువుల దగ్గరకు వెళ్లడంతో ప్రమాదవశాత్తు రైతులు, అదేవిధంగా పశువులు చనిపోవడం జరుగుతోంది. మత్స్యకారులు అయితే ఆ చెరువులోకి చేపల వేటకు వెళ్లడానికి భయపడుతున్నారు. రైతులు, మత్స్యకారులు కొన్ని గ్రామాల్లో అయితే దహన సంస్కారం అయిన తరువాత ఆ చెరువుల్లోనే

స్నానం ఆచరించడం జరుగుతోంది. కానీ ఆ చెరువుల దగ్గరికి వెళ్లడానికి గ్రామస్తులు భయపడే స్థాయికి ఈ అవినీతి జరిగింది. కాబట్టి మీ ద్వారా ప్రభుత్వాన్ని నేను కోరేది ఏమంటే ఆల్‌రెడి మంత్రిగారు ఎంక్వైరీ చేస్తామని చెప్పారు. ఎంక్వైరీ చేయడమే గాకుండా ఇటువంటి అవినీతి పరులను కఠినంగా శిక్షించే విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను. రానున్న రోజుల్లో ప్రతీ ఒక్కరూ కూడా ఇటువంటి అవినీతి కార్యక్రమాలకు పాల్పడకుండా ఉండేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ దూలం నాగేశ్వర రావు (డి.ఎన్.ఆర్) **(SRI DOOLAM NAGESWARA RAO) (DNR)** (కైకలూరు) : సభాధ్యక్షుల వారికి ముందుగా నమస్కారం తెలియజేస్తున్నాను. మన ప్రియతమ నాయకులు వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి గారికి ముందుగా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మీ ద్వారా గౌరవ ఇరిగేషన్ మంత్రిగారి దృష్టికి కొన్ని విషయాలను తీసుకువస్తున్నాను. మా కైకలూరు నియోజకవర్గం కృష్ణా డెల్టా ప్రాంతం సాగునీరుకి వెనుక, ముంపుకు ముందు ఉంటుంది. మాకొల్లేరు ప్రాంతం అంతా కూడా తూర్పున ఉప్పుటేరు, దక్షిణాన కలిదిండి మండలం శివారు సముద్ర ప్రాంతం, ఉత్తరాన కొల్లేరు ఉంటాయి. ఏదైనా మనకు ఇబ్బంది కలిగినప్పుడు "మన కొంప కొల్లేరు అయిపోయినట్టే" అని పెద్దలు వాడుక భాషలో చెబుతుంటారు. అలాంటి కొల్లేరు ప్రాంతంలో మా కైకలూరు నియోజకవర్గం ముఖ్యంగా కలిదిండి మండలం శివారు, అలాగే పెడన నియోజకవర్గంలో కూడా కృతివెణ్ణు మండలానికి సంబంధించి గరిసెపూడిలో బ్రిటీషు వారి కాలంలో నిర్మాణం చేసిన అండర్ టన్నెల్‌లో పూర్తిగా డోర్లు అన్నీ పాడైపోయాయి. గత 20, 25 సంవత్సరాల నుంచి సముద్రంలో ఉన్న ఉప్పునీరు ఎగువకి వచ్చి 20- 30వేల ఎకరాలు పూర్తిగా ఉప్పు నీటితో నిండిపోయి మా నియోజకవర్గంలో ఉన్న సుమారు నాలుగు మండలాల రైతులందరూ కష్టాలు పడుతున్నారు. ఇప్పటికే ఎంతో నష్టం జరిగింది. మన ప్రియతమ నాయకులు జగన్మోహన్‌రెడ్డిగారు కైకలూరు నియోజకవర్గానికి వచ్చినప్పుడు, మన పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ గరిసెపూడి అండర్ టన్నెల్ నిర్మాణం చేపిద్దామని మాట ఇవ్వడం జరిగింది. ఆ నిర్మాణం చేసినట్లయితే రైతులందరికీ కూడా న్యాయం జరుగుతుంది. ఉప్పునీటి బారిన పడకుండా రైతులను కాపాడే పరిస్థితి ఉంటుంది. అలాగే ముఖ్యంగా సాగునీరు, తాగునీరు విషయంలో మా నియోజకవర్గానికి గత ఐదేళ్ల నుంచి అన్యాయం జరుగుతూనే ఉంది. అలాగే మా ప్రాంతానికి సాగునీరు ఇచ్చి, వ్యవసాయం చేసుకునే రైతులను, చేపల చెరువుల రైతులను కూడా ఆదుకోవాలని మీ ద్వారా ఇరిగేషన్ మంత్రిగారిని కోరుతున్నాను.

నష్టాల ఊబిలో ఉన్న ఆక్వా రైతులు ఆ కాలంలో కరెంటును యూనిట్ రూ.4లు ఉన్న మన ప్రాంతానికి ఎన్నికల సందర్భంలో వచ్చిన మన ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిగారు మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యూనిట్ రూ.1.50పై.లకు ఇద్దామని చెప్పినప్పుడు హడావిడిగా, ఆనాడు ఉన్న ప్రభుత్వం మేము కూడా యూనిట్ రూ.2లకే రైతులకు అందిస్తామని చెప్పి ఆ రెండు రూపాయలకు ఇవ్వడానికి కూడా ఎంతో కాలయాపన చేస్తే, మేము అనేక రకాలుగా నిరసన

కార్యక్రమాలు చేస్తే రూ.2లు చేశారు. ఇప్పుడు మన ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.1.50పైసలకే అందిస్తున్నందుకు మన ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిగారికి మా ప్రాంత ఆక్వా రైతుల తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

అలాగే గత ప్రభుత్వ పాలకులు 2014ఎన్నికల నుండి 2019 ఎన్నికల వరకు కూడా కొల్లేరు ప్రజలను మభ్య పెట్టి మీకు ఈరోజు ఐదో కాంటూరు నుంచి మూడో కాంటూరు వరకు కుదించి మీ కొల్లేరు ప్రజలందరికి కూడా, మీ కొల్లేరుని మీకు అప్పగిస్తాం, గ్రామాల వారీగా పంచేస్తామని, అలాగే రెగ్యులేటర్ నిర్మాణాలు కూడా చేస్తామని ప్రజలను వంచన చేశారు. కొల్లేరు ప్రజల జీవితాలను ఆదుకోవాల్సిన అవసరం ఉందని మీద్వారా ప్రభుత్వ పెద్దలను కోరుకుంటున్నాను. ముఖ్యంగా కొల్లేరు దిగువున ఉన్న ఉప్పుటేరు వద్ద ఒక రెగ్యులేటర్, అలాగే ఉప్పుటేరు శివారు ప్రాంతంలో మరో రెగ్యులేటర్, ఈ రెండూ అవసరమని రైతులు కోరుకుంటున్నారు. పెదన, ఉండి, దెందులూరు, ఉంగు టూరు, ఈ నాలుగు నియోజకవర్గ రైతులందరికీ రెగ్యులేటర్ నిర్మాణం చేసినట్లయితే ఉపయోగం ఉంటుంది. మరి కొల్లేరు ప్రాంతంలో ఉన్న లంక గ్రామాల ప్రజల జీవితాలు కూడా మెరుగుపడతాయి. అలాగే కొల్లేరుకి ఎగువున ఉన్న పక్క గ్రామాలకు కూడా నీటి వనరులు పెరిగి ఆక్వా రైతాంగానికి మేలు జరుగుతుంది. ఎన్నికల సందర్భంగా రెగ్యులేటర్ అవసరమని మా జగన్ అన్న గుర్తించి మన ప్రభుత్వం రాగానే రెగ్యులేటర్ నిర్మాణం చేపడతామని కూడా చెప్పినందుకు కొల్లేరు ప్రజల తరఫున గౌరవ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికి మీ ద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వీరికి న్యాయం జరగాలంటే ఎన్నికల ముందు మా అధినాయకులు జగన్ అన్న ఒకటే మాట చెప్పారు. మనం తెలుగు దేశం వాళ్లలాగా మోసపూరితమైన వాగ్దానాలు చేయం. ఐదో కాంటూరు నుంచి మూడో కాంటూరికి కుదించి వేల ఎకరాలు పంచిపెడతామంటూ మాయ మాటలు చెప్పం. మన ప్రభుత్వం వచ్చిన తరువాత కొల్లేరు ప్రాంతం అంతా పూర్తిగా రీసర్వే చేయిస్తామని చెప్పడం జరిగింది. వారికి న్యాయం చేయవలసిన అవసరం ఉందని మీద్వారా గౌరవ రెవిన్యూ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

అలాగే పర్యాటక శాఖామంత్రిగారిని నేను కోరేది ఏమంటే, కొల్లేరు ప్రాంతాన్ని ప్రత్యేక పర్యాటక కేంద్రంగా ప్రకటించి, అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. అలాగే కొల్లేరు ప్రజలందరికీ కూడా పని కల్పించాల్సిన అవసరముంది. కొల్లేరు ప్రాంతానికి సంబంధించి వేలాది మంది ఇతర రాష్ట్రాలకు వలసలు పోకుండా వారికి న్యాయం చేయవలసిన అవసరముంది. ఈరోజు నాకు చాలా సంతోషంగా ఉంది. ఎందుకంటే నేను తొలిసారిగా శాసనసభ్యుడిగా ఎన్నికై మా ప్రాంత వాణిని వినిపించే అవకాశం దక్కింది. మా కైకలూరు కొల్లేరు ప్రాంత ప్రజల జీవన విధానాన్ని, రైతుల సాధకబాధకాలను మీద్వారా సభ దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారం కోసం కృషి చేసే అవకాశమిచ్చినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ, మా ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారికి కూడా నేను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : అప్పలనాయుడు గారు.. మీరు రెండు మూడు నిమిషాల్లో కంప్లీట్ చేయాలి.

శ్రీ బడ్డుకొండ అప్పలనాయుడు(SRI BADDUKONDAPPALANAIDU) (నెల్లిమర్ల) : అధ్యక్షా, 2009లో ఉమ్మడి రాష్ట్రంలో దివంగత నేత డా. వైఎస్ రాజశేఖరరెడ్డి గారి దయవల్ల అసెంబ్లీలో అడుగుపెట్టే అవకాశం వచ్చింది. అట్లాగే 2019లో మన నాయకుడు అయిన జగన్మోహన్‌రెడ్డిగారి దయవల్ల ఈ సభలో అడుగు పెట్టి ఈరోజు నాకు మాట్లాడే అవకాశమిచ్చిన మీకు, అలాగే నన్ను గెలి పించిన నెల్లిమర్ల నియోజకవర్గ ప్రజానీకం అందరికి కూడా సభ ద్వారా నమస్కారములు తెలియజేసు కుంటున్నాను. ఇందాకటి నుంచి నేను చూస్తున్నాను. మన ప్రాంతం నుంచి మీకు స్పీకర్‌గా ఇచ్చారు. మీరు కూడా ఎక్కడా పక్షపాతం లేకుండా ఒక పద్దతిగా మైకు ఇస్తున్నారు. మాప్రాంతం అని నేను ముందు నుంచే చేయి ఎత్తినా కూడా ఏదైతే పద్దతి ఉందో, ఆ పద్దతి ప్రకారం మీరు మైకు ఇవ్వడం జరి గింది. అయితే దివంగత నేత ఉన్నప్పుడు మా ప్రాంతంలో మా జిల్లాలో 2004-09 వరకు జలయజ్ఞం కార్యక్రమాల్లో అనేక ప్రాజెక్టులు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా నా నియోజకవర్గంలో తారక రామతీర్థ సాగరం అని అప్పటి శాసనసభ్యుడి చిరకాల వాంఛ. ఆ నందమూరి తారకరామారావుగారి పేరు పెడితే ఆ ప్రాజెక్టు వస్తుందేమో అని ఆయన గెలిచిన దగ్గర నుంచి తెలుగుదేశం ఆవిర్భావం నుంచి ఆ పేరు పెట్టుకొని తిరిగితే ఆ ప్రాజెక్టు కార్యాచరణ కాలేదు. దానిని అప్పట్లో ఉన్న ముఖ్యమంత్రి దివంగత నేత డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు అప్పుడున్న మంత్రి బొత్స సత్యనారాయణగారు మేమందరం వెళ్లి చెప్పగానే 25వేల ఎకరాలకు నీరిచ్చే కార్యక్రమం చేశారు. అలాగే విజయనగరం ముని సిపాలిటీకి కూడా నీరిచ్చే కార్యక్రమం జరిగింది. కాబట్టి ఆ ప్రాజెక్టు ఇవ్వమని చెబితే ఆరోజు దివంగత నేత ఆప్రాజెక్టుని మంజూరు చేయడం జరిగింది. 2009-14లో నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడే 65శాతం పనులు పూర్తి అయ్యాయి. ఆ తరువాత గడిచిన పాలకులు చంద్రబాబునాయుడు గారు గానీ, అక్కడ పనిచేసిన నాయకుడు గానీ, ఆప్రాజెక్టుని అలా గాలికి వదిలివేశారు. వాటికి నిధులు ఇచ్చి త్వరితగతిన ఆ ప్రాజెక్టుని పూర్తి చేయాలని నేను కోరుకుంటున్నాను.

మ 2.10

అధ్యక్షా, అదేవిధంగా మన నేత జగన్మోహన్ రెడ్డిగారు స్థానికంగా ఉన్న కంపెనీలలో, పరిశ్రమలలో 75శాతం మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ఆరోజు మాట ఇవ్వడం జరిగింది. మా నియోజకవర్గంలో పూసపాటిరేగ మండలంలో మైలాన్, సిపిఎఫ్, హెచ్.బి.పి.ఎల్, ఎస్.ఎమ్.ఎస్ ఫార్మా యూనిట్, విజయ్‌నగర్ బయోటెక్ ఇతర కంపెనీలు ఉన్నాయి. వారు స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చారంటే లేబర్ ఉద్యోగాలు, క్లాస్ ఫోర్ ఉద్యోగాలు తప్ప ఇంకేమీ లేదు. ఇంతకు ముందు మిత్రుడు చెప్పినట్లుగా లాభాలు వారికి, రోగాలు మాకు, ఉద్యోగాలు బయటి వ్యక్తులకు ఇస్తున్నారు. అక్కడ క్వాలిఫై అయిన బీఎస్సీ కెమిస్ట్రీ చదివిన వారు, టెక్నికల్ క్వాలిఫికేషన్లు ఉన్న నిరుద్యోగులు ఎంతో మంది ఉద్యోగాల కొరకు ఎదురు చూస్తున్నారు. ఈరోజు మా జిల్లాలో అత్యధికంగా మెజారిటీ ఇచ్చి గెలిపించినందుకు నా

నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా మాట తప్పని మడమ తిప్పని నాయకత్వం జగన్మోహన్‌రెడ్డి గారి నాయకత్వం.

అధ్యక్షా, నేను గ్రామ సర్పంచ్ నుండి జిల్లాపరిషత్ చైర్మన్‌గా చేశాను. రెండవసారి నేను అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ఎన్నికవడం జరిగింది. డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు ఏదైనా నిర్ణయం తీసుకుంటే వెంటనే అమలుచేయాలనే ఆలోచన ఉన్నటువంటి వ్యక్తి కడుపున పుట్టిన మన జగనన్నగారు అనేక బిల్లులు ప్రవేశపెట్టి చట్టాలు చేస్తుంటే ఇలాంటి నాయకుడి దగ్గర మన కంఠంలో ఊపిరి ఉన్నంతవరకూ ఆ నాయకుడి నాయకత్వంలోనే పనిచేయాలని ఉంది.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

అధ్యక్షా, ఇంకా మాట్లాడవలసిన విషయాలు అనేకం ఉన్నప్పటికీ తమరు చెప్పారు కాబట్టి మీ చైర్‌కు గౌరవమిచ్చి రాబోయే సమావేశాలలో మాట్లాడే అవకాశం కల్పించవలసినదిగా కోరుతున్నాను. ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్: సీనియర్ సభ్యులు చాలా వరకూ అనేక ఫార్మ్స్‌లో వస్తున్నారు. కానీ జూనియర్ సభ్యులు ప్రశ్నలు వేయడంలో గానీ, నోటీసులు పంపించడంలో గానీ కొద్దిగా వెనుకబడి ఉన్నారు. అందుకే ఇంతమందికి మనం అవకాశం ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చింది. దయచేసి ఇక నుండి సభ్యులంతా చక్కగా ప్రిపేర్ కావాలి.

శ్రీ అన్నా వెంకట రాంబాబు **(SRI ANNA VENKATA RAMBABU)**(గిద్దలూరు): అధ్యక్షా, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో తీసుకోవాల్సిన మార్పులు మరియు గత శాసనసభలో ప్రస్తుత ప్రతిపక్ష నాయకులు ఫిరాయింపులను ప్రోత్సహించి రాజ్యాంగాన్ని ఏ విధంగా ఉల్లంఘించారు అనే అంశంపై చర్చకు అనుమతించిన గౌరవ స్పీకర్‌గారైన తమరికి, సభానాయకులైన ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారికి నా సహచర శాసన సభ్యులందరికీ ముందుగా నా హృదయపూర్వక నమస్కారాలు.

అధ్యక్షా, నేను రాజకీయాలలోకి రాకముందు ఒక సివిల్ కాంట్రాక్టర్‌ని. 2000 సంవత్సరంలో నా తల్లిదండ్రుల ఆదేశాల మేరకు వారి పేరుపై ఒక ట్రస్టును స్థాపించాను. అప్పటికి కీర్తిశేషులు వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు అధికారంలోకి రాలేదు. ప్రజలకు చదువు ఉండి, ఆర్థిక పరిపుష్టి లేని విద్యార్థులకు చేయూతనిస్తూ ఒక ఫ్రీ అంబులెన్సు పెట్టి సమాజ సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాను. 2009లో మెగాస్టార్ చిరంజీవిగారి ఆశీస్సులతో గిద్దలూరు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో మొట్టమొదటిసారిగా శాసనసభ్యుడినయ్యాను. నా వృత్తిని పక్కన పెట్టి శాసనసభ్యుడిగా ఈ సమాజానికి సేవ చేస్తూ నేను వచ్చిన లక్ష్యాన్ని గుర్తించి, గుర్తెరిగి ఐదు సంవత్సరాలపాటు నా ప్రజా జీవితాన్ని కొనసాగించాను.

అధ్యక్షా, 2014లో రాష్ట్రం విడిపోవడం, రాష్ట్రానికి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అన్యాయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బయటకు వచ్చాను. రాజీనామా చేసి బయటకు వచ్చి 2014లో నేను ఏపార్టీ తరఫున పోటీ చేయనని రాజకీయాల నుండి వైదొలిగాను. కానీ నియోజకవర్గ ప్రజల ఒత్తిడి మేరకు నాటి జిల్లా నాయకుల ప్రోత్సాహంతో తిరిగి రాజకీయాలలోకి రావాల్సి వచ్చింది. 2014లో అప్పటి ప్రధాన పార్టీలైన తెలుగుదేశం, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రెండూ కూడా తాను పోటీ చేయడానికి సుముఖత వ్యక్తం చేశాయి. మా ప్రాంతంలో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసినట్లయితే సునాయాసంగా గెలిచే అవకాశాలున్నాయి. అయినప్పటికీ జగన్మోహన్ రెడ్డిగారైతే చిన్న వయస్సు, వారికి అనుభవం లేదు. రాష్ట్రం విడిపోయింది. కాబట్టి రాష్ట్రాభివృద్ధిని కాంక్షించాలనే లక్ష్యంతో, తొమ్మిది సంవత్సరాలు గతంలో ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబునాయుడుగారైతే ఈ రాష్ట్రానికి ఏదో ఒనగూరుతుందనే లక్ష్యంతో ఒక పిచ్చి ఆలోచన చేసి ఓడిపోతానని తెలిసి కూడా 2014లో తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేశాను. ఓడిపోతానని ముందే తెలుసు కాబట్టి ఓడిపోయినందుకు నేను ఏరోజూ బాధపడలేదు. ఓడిపోయినా తదుపరి రెండు సంవత్సరాల పాటు తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు నిర్వర్తించాను.

అధ్యక్షా, ఈ సందర్భంగా నేను ఒక్క మాట చెప్పదలచుకున్నాను. రెండు సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్‌గా ఉన్నప్పుడు ఏరోజు కూడా ఆపార్టీలో ఉండి ప్రోటోకాల్‌ను డీవియేట్ చేయడం, అవినీతికి పాల్పడడం లాంటివేవీ చేయలేదని నేను సగర్వంగా చెప్పుకోగలుగుతున్నాను.

అధ్యక్షా, దురదృష్టం ఏమిటంటే నేను 2014లో చంద్రబాబునాయుడుగారైతే ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని భావించాను. నేను ఒక్కడినే కాదు, నాలాంటి కొన్ని లక్షలమంది ఈ రాష్ట్రంలో ఉన్నారు. వారందరి ఆశలను వమ్ము చేస్తూ చంద్రబాబునాయుడు గారు చేసినటువంటి వికృతకృత్యాలు మనందరికీ తెలిసినదే. తనకు పూర్తి మెజారిటీ ఉన్నప్పటికీ, తన అధికారాన్ని నిలబెట్టుకోవడం కోసం శాసనసభ్యుల అవసరం లేనప్పటికీ కూడా 23మంది వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులను తన పార్టీలోకి కొనుగోలు చేసి తద్వారా ఈ ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేశారు. రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించారు. అందులో నలుగుర్ని మంత్రులుగా చేసిన ఘనత కూడా చంద్రబాబునాయుడుగారిదే. 2014లో అవకాశం ఇచ్చిన జగన్మోహన్‌రెడ్డిగారిని కాదని రెండవ వైపు ఉన్న చంద్రబాబునాయుడుగారి పార్టీలో పోటీ చేసినందుకు ఈరోజు పశ్చాత్తాపడుతున్నానని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు జగన్మోహన్ రెడ్డిగారు తీసుకున్న నిర్ణయాలు చూస్తే నాలాంటి వారంతా అనవసరమైన ఆలోచనలు చేసి 5సంవత్సరాలు ఈ రాష్ట్రానికి నష్టం చేశాము. మా వల్ల నష్టం జరిగిందని కూడా బాధపడుతున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. చంద్రబాబునాయుడుగారి విషయానికి వస్తే వారు 23మందిలో భాగంగా మా గిద్దలూరు నియోజకవర్గానికి చెందిన శాసనసభ్యుడిని

కూడా తన పార్టీలోకి చేర్చుకున్నాడు. నేను దానికి వ్యతిరేకించాను. ఒక శాసనసభ్యుడిగా నామీద గెలిచి పార్టీలోకి వచ్చినందుకు నేను వ్యతిరేకించలేదు. పార్టీలోకి కొత్తగా వచ్చినప్పటికీ రాజకీయ విలువలు సిద్ధాంతాలు ఉన్న ఒక వ్యక్తిగా ఇది మంచి సంప్రదాయం కాదు. ఒక పార్టీలో గెలిచిన వారిని ఇంకొక పార్టీలోకి తీసుకోవాలనుకుంటే ఆయనతో రాజీనామా చేయించి మరలా పోటీ పెట్టించండి. పోటీ పెడితే వారిని తప్పక గెలిపిద్దామని కోరడం జరిగింది. నీవు కొత్తవాడివి, నీకు రాజకీయాలు తెలియదు, ఇటువంటివన్నీ నీకు అనవసరం అని చెప్పి వారు మాట్లాడడం జరిగింది. అంతేకాదు అమ్ముడుపోయిన శాసనసభ్యులతో సహకరించి పనిచేయమని చెప్పారు. దానికి నేను పూర్తిగా వ్యతిరేకించాను. ఇది మంచి సంప్రదాయం కాదు పార్టీ ఫిరాయింపులు అనేది మన రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయడానికే దోహదపడతాయి. కాబట్టి విరమించుకోమని కోరడం జరిగింది.

అధ్యక్షా, దురదృష్టం ఏమిటంటే ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబునాయుడుగారు తాను చేసినది తప్పని చెప్పిన దానికి కూడా ఎదిరించడం జరిగింది. నీవు ఒక వైశ్య కులానికి చెందిన వ్యక్తివి. ఎవరూ కూడా నన్ను వ్యతిరేకించేవారు లేరు. నీ శక్తి ఎంత, నీవెంత, మంచిది కాదు, మానుకో. నీవు స్వతహాగా కాంట్రాక్టర్‌వి. నీకు పనులు ఇస్తాం, ఎమ్మెల్సీ పదవి ఇస్తాం, అవి తీసుకుని ఎంజాయ్ చెయ్యమని చెప్పారు. దానిని నేను పూర్తిగా వ్యతిరేకించాను. కాంట్రాక్టు పనులు, ఎమ్మెల్సీ పదవులు నాకు అక్కరలేదు. నాకు రాజకీయ విలువలు ముఖ్యమని నేను ఎదురుతిరగడం జరిగింది. తదుపరి తెలుగుదేశంలో ఉన్న పెద్దలు కూడా కొందరు బెదిరించారు. నీవు కొండను ఢీకొంటున్నావు, కొండను ఢీకొంటే నీ తల పగులుతుంది తప్ప కొండకు ఏమీ కాదని చెప్పారు. నేను కొండను ఢీకొంటున్నది వాస్తవం. కానీ నా తల పగులుతుంది ఒక రక్తపు బొట్టు అయినా ఆ కొండ మీద పడుతుందని ఒక పట్టుదలతో వ్యతిరేకించడం జరిగిందని ఈ సభా ముఖంగా గర్వంగా చెప్పుకుంటున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

మ 2.20

అధ్యక్షా, ఈరోజు ఈ ఉపన్యాసం చేస్తుంది గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్‌రెడ్డిగారి దగ్గర గొప్ప స్థాయిలో నిలబడాలనో, లేదా ఏదైనా పదవులు ఆశించో లేదా డబ్బు సంపాదించుకోవాలనో ఆశతో కాదు. కేవలం ఈ రాజ్యాంగంలో ఉన్న, రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన ఈ సభను రాజ్యాంగం పరిరక్షించకపోగా వాటిని అవమానపాలు చేస్తూ, ప్రజాస్వామ్య విలువలని కాలరాస్తున్న చంద్రబాబునాయుడులాంటి వాళ్లను ఈ వేదిక ద్వారా తగిన బుద్ధి చెప్పాలనే ఏకైక లక్ష్యంతో మాత్రమే ఈసభలో మాట్లాడుతున్నానని తెలియపరుస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

అధ్యక్షా, 2014వ సంవత్సరంలో కులాలు చూశారు. నేను అదే కులం కదా. కులం ఏమీ మారలేదు కదా. 2014వ సంవత్సరంలో వైశ్య కులానికి చెందిన నేను మీ పార్టీ తరపున పోటీ చెయ్యడానికి అర్హత ఉంటే తదుపరి మీకెందుకు నా కులం చిన్నచూపు చూడబడింది అని ఈ సభ ద్వారా ప్రశ్నిస్తున్నాను. అదే జగన్మోహన్‌రెడ్డిగారు అయితే మా నియోజకవర్గంలో తన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని, ఏ వ్యక్తిని పెట్టినా కూడా శాసనసభ్యులు అయి ఉండేవారు. కానీ అదే జగన్మోహన్‌రెడ్డిగారు అదే వైశ్య కులానికి చెందిన అన్నా రాంబాబు అనే నన్ను పోటికి దించారు అంటే దానికి నేను గర్వపడుతున్నాను అని ఈ సభాముఖంగా తెలియపరుస్తున్నాను. ఇక్కడ కావలసింది కులాలు కాదు, మతాలు కాదు. కేవలం వ్యక్తిత్వం కావాలి. రాజ్యాంగాన్ని పరిరక్షించే విలువలు ఉన్న వ్యక్తులు కావాలి. అలాగే అవినీతి రహితంగా ఇంకొక మాట కూడా నేను సగర్వంగా చెప్పగలను. ఈ పదిన్నర సంవత్సరాల వ్యవధిలో ఏరోజు కూడా ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ ఒక్క రూపాయి అవినీతికి కూడా పాల్పడలేదు. కనీసం ఒక ఎలక్షన్ ఫండ్ కూడా నేను తీసుకోలేదని సగర్వంగా చెప్పుకోగలుగుతున్నాను. మొత్తం మీద నేను కోరేది ఒకటే. ఈ చంద్రబాబునాయుడు గారు మాలాంటి వాళ్లందరినీ, రాష్ట్ర ప్రజలందరినీ కూడా మోసం చేసి గత ఐదు సంవత్సరాల కాలంలో ఆయనను నమ్మి అధికారం ఇస్తే, ఈ రాష్ట్రాన్ని అన్ని విధాలా భ్రష్టు పట్టించారు అనే విషయం మనందరికీ తెలిసిందే. అందుకు ఉదాహరణగా 2014వ సంవత్సరంలో నేను ఆ పార్టీ తరపున పోటీ చేస్తే, రూ.10లక్షలు నాకు ఎలక్షన్ ఫండ్ ఇయ్యలేని నిస్సహాయ పరిస్థితుల్లో ఉంది ఆ పార్టీ, ఆ పార్టీ నాయకుడు అయిన చంద్రబాబునాయుడు గారు. తదుపరి 23మంది శాసనసభ్యులను కొన్ని వందల కోట్ల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేశారంటే ఆ డబ్బు ఎక్కడ నుంచి వచ్చింది? అది అవినీతి డబ్బు కాదా? అందులో భాగంగా మా ప్రాంతంలో ఉన్న వెలుగొండ ప్రాజెక్టు గురించి నేను ఒక మాట చెప్పదలుచుకున్నాను. మిగిలిన సబ్జెక్ట్ అంతా వద్దు. చిన్న ఉదాహరణ మాత్రమే చెబుతున్నాను. వెలుగొండ ప్రాజక్టుకి రెండు turnels ఉన్నాయి. రెండు turnels ప్రారంభంలో వేసే బోరు లోపలికి పోయే కొలది లైనింగ్ చేయడం వల్ల వైశాల్యం తగ్గిపోతుంది. ఆ రెండు మిషన్లు కూడా మొదట ఉన్న కాంట్రాక్టరవి. ఆ రెండు రూ.600కోట్లు విలువ కాంట్రాక్టులు రద్దుచేశారు. ఇద్దరు కాంట్రాక్టర్లను రద్దు చేసింది. తదుపరి టెండర్లు రూ. 1600కోట్లకు పిలిచింది. మొదటి రెండు టెండర్ల వర్క్‌లేమో క్యాన్సిల్ చేశారు. మెషీన్ మాత్రం అదే కాంట్రాక్టరుకి చెందినది వాడుతున్నారు. ఇప్పటి ప్రభుత్వం ఒక కమిటీ వేస్తున్నారు. దాంట్లో అన్నీ కూడా బయటికి వస్తాయి. ఈ రీతిగా అవినీతిచేసిన సొమ్ముతో 23మంది శాసనసభ్యులను కొనుగోలు చేశారు. దానికి నేనే సాక్ష్యం. 2014 లో నాకు ఎలక్షన్ ఫండ్ కింద రూ.10లక్షలు ఇవ్వడం చేతకానటువంటి వ్యక్తికి తరువాత 23 మంది శాసనసభ్యులను కొనుగోలు చెయ్యడానికి వచ్చిన డబ్బులు అవినీతి సొమ్ముకాదా అని నేను ప్రశ్నిస్తున్నాను. 23 మంది శాసనసభ్యులను కొనుగోలు చెయ్యడం ఒక్కటే కాదు. తన బంధు ప్రీతితో, తన కుటుంబ శ్రేయస్సు దృష్టిలో ఉంచుకుని ప్రతిపక్షపార్టీని నిర్వీర్యం చేసి రాబోయే రోజులలో కూడా తను, తన కుటుంబ సభ్యులే ఈ రాజ్యాన్ని ఏలాలనే ఒక దురుద్దేశంతో ఈ రీతిగా చేశాడు. ఇది ఆయన ఒక్కడికే కాదు. మన రాజ్యాంగ వ్యవస్థకే అగాథం ఏర్పడుతుందని ఈ సభ ద్వారా తెలియపరుస్తున్నాను.

అలాగే 2017వ సంవత్సరంలో నేను ఆ తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి రాజ్యాంగం పరిరక్షించాల్సిన వ్యవస్థలో ఉన్న భారత ప్రథమ పౌరుడు అయిన రాష్ట్రపతిగారికి, ప్రధానిగారికి, ఉపరాష్ట్రపతిగారికి, ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియాకి, అలాగే గవర్నర్‌కి ఈ స్థానంలో ఉన్న ఆనాటి స్పీకర్ గారికి అందరినీ కూడా అభ్యర్థించాను. ఎవరిని అభ్యర్థించినప్పటికీ కూడా ఒనగూరింది ఏమీ లేదు అనే బాధను తెలియపరుచుకుంటున్నాను. అధ్యక్షా, నాడు పెట్టిన లేఖలో నేను ఒకటే పెట్టాను. అయ్యా ఈ రీతిలో అవినీతులు జరుగుతున్నాయి. ఇవన్నీ ఆధారాలు. ఈ విధంగా ఫొటోలు వస్తున్నాయి. పేపర్లో వస్తాయి. వాళ్లు పార్టీలు మారారు. దీనిమీద చర్యలు తీసుకోండి. లేకపోయినట్లైతే ఈ ప్రజాస్వామ్యాన్ని మీరు పరిరక్షించలేని పరిస్థితుల్లో ఉంది కాబట్టి నేను చనిపోయేంతవరకూ కూడా ఈ శాసనసభ ఎదురుగా ఆమరణ నిరహారదీక్ష చెయ్యడానికి అవకాశం కల్పించండి అని 2017లోనే నేను అభ్యర్థించాను. నాటి నుండి కూడా చంద్రబాబునాయుడు గారు నాకేమి వ్యక్తిగతంగా శత్రువు ఏమి కాదు. ఈ వ్యవస్థలని నిర్వీర్యం చేసిన వ్యక్తి ఈ సభలో కూర్చోవడానికి అనర్హుడు అనేది నా ప్రధానమైన అజెండా.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

మనం ఒక వ్యక్తిని చూశామంటే ఆ వ్యక్తి ....ఈరోజు ఊర్లలో చూస్తున్నాం. ఒక వ్యక్తి విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్నాం. దేనికోసం? ఆయన ప్రతిష్ట కోసం కాదు. ఆ వ్యక్తి చేసిన మంచి పనులను మనం ఆదర్శంగా తీసుకుని ప్రొద్దున అటు వెళ్లేటపుడు చూసి ఈయన పది పనులు మంచివి చేశాడు. ఆయనని ఆదర్శంగా తీసుకుని మనం ఒకటి అయినా చేద్దాం అనే ఒక సంకల్పం కోసం ఆ విగ్రహాలను ప్రతిష్టించుకుంటున్నాం. అటువంటి పరిస్థితుల్లో 40 సంవత్సరాల అనుభవం ఉన్న వ్యక్తిగా చెప్పుకుంటున్న చంద్రబాబునాయుడుగారు ఈ వ్యవస్థలన్నింటినీ నాశనం చేస్తుంటే చూస్తూ ఊరుకోవడం సమంజసం కాదు అని చెప్పి ఒక భారతదేశ పౌరుడిగా నేను పోరాటం చెయ్యాలనుకున్నాను. పోయేది ప్రాణం ఒక్కటే ప్రాణం పోయినా పర్వాలేదు కానీ ఇటువంటి నీచ, నికృష్టపు రాజకీయ నాయకులు ఈ సభలో ఉండకూడదు అనేది నా ప్రధాన అజెండా.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

అధ్యక్షా, ఆయన (ప్రతిపక్షనాయకుడు శ్రీ నారాచంద్రబాబునాయుడిని ఉద్దేశించి) చేసిన నిర్వాకాలు ఈరోజు గమనిద్దాం. పార్టీశాసనసభ్యులను కొనుగోలు చేశావు. కొనుగోలు చేసి వారికి ఎక్కడ నువ్వు అధికారాలు ఇచ్చావు? సిగ్గు అనేది ఉండాలి కదా ఒక వ్యక్తికి. నువ్వు వేదికల మీద ఏమి చెబుతున్నావు? అధికారం కోసం వచ్చాను. అభివృద్ధికోసం వచ్చాను అని మాట్లాడావు. అభివృద్ధి కోసమంటే నువ్వు ఒక ముఖ్యమంత్రిగా 175 నియోజకవర్గాల ఆంధ్రప్రదేశ్ మొత్తానికి ముఖ్యమంత్రివా లేక నువ్వు నీ పార్టీ శాసనసభ్యులకే ముఖ్యమంత్రివా అని నేను తమరి ద్వారా అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్ మొత్తానికి నువ్వు సిఎం అయినప్పుడు రాష్ట్రం మొత్తం కూడా గమనించాల్సిన బాధ్యత ఉంది. కానీ అవన్నీ మర్చిపోయారు. మర్చిపోయి సిగ్గులేకుండా నలుగురికి మంత్రిపదవులు కూడా

ఇచ్చారు. అధికారం మనకి ఉంది కదా అని చెప్పి ఇష్టానుసారంగా చేసుకోవడం కాదు ఈ ప్రజాస్వామ్యవిలువలను కాపాడడమంటే.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

మీరు (ప్రతిపక్షసభ్యులనుద్దేశించి) సమర్థిస్తున్నారా చెప్పండి. ఇతను (సభ్యులు శ్రీ గద్దె రామ మోహన్ ఉద్దేశించి) సమర్థిస్తాడా. గతంలో మీరు, నేను అందరం కూడా ఒక పార్టీలో ఉన్న వాళ్లమే. చంద్రబాబునాయుడు గారు తీసుకుంటున్న విధానం బాగోలేదని, ఇది మంచిది కాదని ఆరోజు మీరు కూడా చెప్పారు. అది గుర్తు పెట్టుకోండి. మీకు చేతకాలేదు. నాకు చేతనైంది. నాప్రాణాన్ని నేను తృణప్రాయంగా భావించాను. కాబట్టి నేను పోరాటం చెయ్యాలనుకున్నాను. చేశాను. మీకు చేతనైతే సహకరించండి. మంచిని ప్రోత్సహించండి. అండగా నిలబడండి.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

అంతేగాని ఇక్కడ కావలసింది రాజకీయ విమర్శలు కాదు, నైతిక విలువలు అవసరం. మనం ఈ సభకు ఎందుకు వచ్చాం? కనీసం విలువలు ఉండద్దా? మనల్ని చూసి ప్రజలు ఏమంటున్నారు? చట్టసభలలో చట్టాలు చేసే వ్యక్తులే ఆ చట్టాలను నిర్వీర్యం చేస్తుంటే, ఆ చట్టాలను పట్టించుకోకపోతే వీళ్లు చేసిన చట్టాలను మనం ఎందుకు గౌరవించాలి అని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. అదే పరిస్థితి ఉత్పన్నం అయితే రేపు ఈ ప్రజాస్వామ్య దేశంలో శాంతి, భద్రతలకు విఘాతం కలిగితే కాపాడేదెవరు అని నేను అడుగుతున్నాను బ్రదర్. కాబట్టి దయచేసి మీకు చేతనైతే, మంచి అనుకుంటే సపోర్ట్ చెయ్యండి. లేదా మీరే చెప్పండి. చంద్రబాబునాయుడు గారు చేసింది మంచే అని చెప్పండి తప్పులేదు. 23మంది శాసనసభ్యులను కొనుగోలు చేసిన తరువాత మా నియోజకవర్గంలో జరిగిన ఘనకార్యాలు చెబుతున్నాను. ఆధార్‌కార్డులో వయసు మారుస్తారు. వయసు మార్చేదాంట్లో కూడా ఎంత నీచమంటే ఒక తల్లికి ముగ్గురు కుమారులు. అయ్యా అందరూ వినాలి. తెలియకపోతే, తెలుసుకోండి. (బెల్) ఒక తల్లికి ముగ్గురు కుమారులు ఏ, బి, సి. ఏ మొదటివాడు, బి రెండవ వాడు, సి మూడవవాడు. ఆధార్‌కార్డులో వయసు మార్చేటపుడు ఏ పుట్టాడు. ఏ పుట్టిన తరువాత మూడున్నర నెలలకే సి పుట్టాడు. ఒకే తల్లికి. సి పుట్టిన తరువాత మూడున్నర నెలలకి బి పుట్టాడు. అంటే ఒక తల్లి ఏడు, ఎనిమిది మాసాలలో ముగ్గురిని ప్రసవించింది. ఒకే కాన్పు కాదు. ఇది వీళ్లు చేసిన ఘనకార్యం. ఈరీతిగా ఆరోజున నాశనం చేశారు. అనర్హులకి పెన్షన్లు ఇచ్చారు. అట్లాగే భర్త ఉండి సంసారం చేస్తుంటే, మొగుడు చచ్చిపోయాడని పెన్షన్ ఇస్తారు. భర్త ఉండి సంసారం చేస్తుంటే ఒంటరి మహిళ అని పెన్షన్ ఇస్తారు.

మ.2.30

చేనేత అంటే తెలియనివారికి చేనేత పింఛన్లు ఇస్తారు. ఇవి వారు చేసిన ఘనకార్యాలు. శాసనసభ్యులను కొనుగోలు చేసి వారికి ఎక్కడా లేని రాజ్యాధికారం ఇచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి దీనిపై

హైకోర్టులో కేసు వేయగా హైకోర్టు వారికి నోటీసులు జారీచేసినా వాటికి ప్రభుత్వం నుంచి సమాధానం లేదు. మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధనకోసం పోరాటం చేస్తూ ప్రస్తుత ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకునిగా ఉండి విశాఖపట్నం వెళితే ఆయనను విమానాశ్రయం నుంచి వెనక్కి పంపించారు. వారు ప్రత్యేక హోదా గురించి తేపకు ఒక మాట చెబుతారు.

రాష్ట్ర విభజననాటికి మన రాష్ట్రానికి ఉన్న అప్పులు రూ.99వేల కోట్లు అయితే ఇపుడు రూ.3.5లక్షల కోట్లు చేసిన ఘనత వీరిదే. సీఎంఆర్ఎఫ్‌లో కూడా దోచుకోవడమే. వారు చేసిన అభివృద్ధి, రాష్ట్రానికి వారు ఇచ్చిన సందేశం అది. శాంతిభద్రతలు తీసుకుంటే నేటి ముఖ్యమంత్రి, నాటి ప్రతిపక్ష నాయకుని మీద విశాఖపట్నం విమానాశ్రయంలో కత్తి దాడి జరిగితే కోడి కత్తి అని అపహాస్యం చేశారు. తహశీల్దారు వనజాక్షిగారి మీద దాడి జరిగితే దాని గురించి పట్టించుకోరు. డిఐజి హోదాలో ఉన్న బాలసుబ్రహ్మణ్యంగారి మీద దాడి జరిగితే దాని గురించి పట్టించుకోరు. వారి కక్ష సాధింపు ఎలా ఉంటుందంటే వారు నన్ను ఆరోజే నీవు నాశనమైపోతామని నన్ను బెదిరించారు. నాశనం కావడానికి నేను సిద్ధపడ్డాను కాబట్టే ఇపుడు నేను నిలబడగలిగాను. నేను నా వ్యక్తిగత ప్రతిష్టకోసం కాకుండా ఈ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఒక పావునైనా ఫర్వాలేదని, దానికోసం పోరాడాలనే నిశ్చయంతో, లక్ష్యంతో నేను నిలబడ్డాను. వారి కక్ష సాధింపు ఎలా ఉంటుందంటే మాజిల్లాలోని మాజీ శాసనసభ్యులు కీ.శే.బూచేపల్లి సుబ్బారెడ్డి గారి ఇంజనీరింగ్ కళాశాలలో చదివే విద్యార్థిని తన ఇంటి దగ్గర ఆత్మహత్య చేసుకుని చనిపోతే ఈయన ప్రతిపక్ష పార్టీలో ఉన్నారు కాబట్టి ఆయనను అరెస్ట్ చేస్తారు. అదే విధంగా వారి పార్టీలకు చెందిన కళాశాలల్లో ఎవరు చనిపోయినా పట్టించుకోరు. వారి ఆలోచనా విధానాలు ఇలా ఉంటాయి. ఈ రీతిగా అన్ని వ్యవస్థలను నాశనం చేశారు.

మనం కొత్త రాజధానిలో ఉన్నాం, ఇక్కడున్న రైతులు వారిని నమ్మి 33వేల ఎకరాలు ఇచ్చారని అంటున్నారు. నమ్మి భూములు ఇచ్చినవారు ప్రస్తుతం పశువుల కాపర్లుగా తిరుగుతున్నారు. వారి పరిస్థితి ఏమిటో తెలియడంలేదు. ఈ రీతిగా రాష్ట్రం మొత్తాన్ని కూడా కించపరచి, ఇబ్బందులపాలు చేసిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే వారు గత ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడని నేను సగర్వంగా చెప్పగలుగుతాను. వారు న్యాయవ్యవస్థను కూడా భ్రష్టు పట్టించారు. న్యాయవ్యవస్థలో కూడా జోక్యం చేసుకుంటారు. అన్నింటిలో జోక్యం చేసుకుని ఈ విధంగా చేశారు. వారు ఈ రాష్ట్ర ప్రజలకు ఏమి సందేశం ఇవ్వగలరని కోరుతున్నాను. వారిని ఏవిధంగా మేం ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలి? ప్రత్యేక హోదాను నిర్వీర్యం చేసినందుకా, రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించినందుకా, దేనిని చూసి వారిని ఆదర్శవంతంగా తీసుకోవాలి?

వారు అధికారంలో ఉన్న కాలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 23మంది శాసనసభ్యులను ఏవిధంగా కొనుగోలు చేశారో, అదే బాటలో ప్రస్తుత ముఖ్యమంత్రిగారు నడిస్తే, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తే వారిదగ్గర ఎంతమంది సభ్యులు మిగులుతారు? ముఖ్యమంత్రిగారికి నిబద్ధత ఉంది కాబట్టి,

రాజ్యాంగ వ్యవస్థపై, ప్రజాస్వామ్యంపైన నమ్మకం ఉంది కాబట్టి చేయలేకపోయారు. ఈ శాసనసభ మొదటి సమావేశంలో, ఇటీవల మంత్రివర్గ కూర్పులో కూడా వారు తీసుకొన్న సాహసోపేతమైన నిర్ణయాలు కావచ్చు లేదా పాదయాత్ర సమయంలో వారిచ్చిన హామీలను నెరవేర్చే విధానం చూసినట్లయితే ఇప్పటి ప్రతిపక్షాన్ని నమ్మి 2014లో వారి పార్టీ తరఫున పోటీ చేసినందుకు నేను మరోసారి చింతిస్తున్నాను. ఈ విధంగా అన్ని వ్యవస్థలను నాశనం చేసుకుంటూ పోతున్న చంద్రబాబు నాయుడుగారు ఒక పక్కన ఉంటే నాడు స్పీకర్ స్థానంలో ఉన్న కోడెల శివప్రసాదరావుగారు 2014-18 మధ్య కాలంలో ఏకవ్యక్తి పాలనకు తాబేదారుగా వ్యవహరించారు. కానీ ఈ సభా గౌరవాన్ని కాపాడాలని ఏరోజూ వారు చూడలేదు.

1985లో 52వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం భారత రాజ్యాంగంలోని పదో షెడ్యూలులో చేర్చబడింది. ఎవరైనా ఒక వ్యక్తి ఒక రాజకీయ పార్టీ చిహ్నం ద్వారా పోటీచేసి శాసనసభ్యునిగా గెలుపొందిన తరవాత ఆ పార్టీ నియమావళికి కట్టుబడి ఉండాలి. అంతేకానీ మరో పార్టీలో చేరినా లేదా మరో పార్టీ మీటింగులకు వెళ్లినా లేదా మరో పార్టీ సభ్యత్వం తీసుకున్నా వారిని అనర్హులుగా ప్రకటించాలని చట్టం చెబుతున్నది. (బెల్) అలాగే రాష్ట్ర ఉభయసభలు, పార్లమెంటు ఉభయసభలు చట్టాలు చేసినపుడు వాటిని రాజ్యాంగపు చట్రంలో పుటం చేసి పరీక్షించి రాజ్యాంగబద్ధతను, నిబద్ధతను నిర్ధారించే దేశ అత్యున్నత న్యాయస్థానం స్పీకర్‌గారిదే అంతిమ నిర్ణయమని చెప్పినపుడు వారి నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం లేదన్నప్పుడు ఫిరాయింపుదారుల సమస్యను తిరిగి సుప్రీంకోర్టుకు నివేదించాల్సిన అవసరం గత స్పీకర్‌గారికి ఉందా అని మీద్వారా ఈ సభకు విన్నవిస్తున్నాను. ఈ చట్టం రాజ్యాంగంలో పొందుపరచడం కోసం, మనం పుస్తకాలు ప్రింట్ చేసుకొని చదువుకోవడానికేనా? ఈ చట్టాలు మనకు వర్తించడానికి కాదా అని అడుగుతున్నాను. ఆనాడు స్పీకర్‌గా ఉండి ఈ దేశ ప్రజలకు, ప్రధానంగా ఈ రాష్ట్ర ప్రజలకు ఏమి సందేశం ఇవ్వాలనుకున్నారు అని ప్రశ్నిస్తున్నాను.

ఈ విషయమై నాడు వైఎస్సార్‌సీపీ సభ్యులుగా ఉన్న సోదరులు విశ్వేశ్వర్‌రెడ్డిగారు, చెవిరెడ్డి భాస్కరరెడ్డిగారు, దేశాయ్ తిప్పారెడ్డిగారు, నేటి ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ గారు అపుడు హైకోర్టును ఆశ్రయించారు. ఆ కేసును త్వరితగతిన పరిష్కరించమని హైకోర్టు ఆదేశించింది. కానీ మూడు సంవత్సరాలుగా స్పీకర్ స్థానంలో ఉన్న వ్యక్తి ఎక్కడో ఉండాల్సిన వ్యక్తులు తన ఎదురుగా మంత్రులుగా సభలో సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెబుతుంటే ఏమి చేశారో తెలియదు. ఆ 23మంది శాసనసభ్యులను కూడా శాసనసభ బులెటిన్‌లో వైఎస్సార్‌సీపీ సభ్యులుగా చూపిస్తున్నా ఆ 23మంది ట్రెజరీ బెంచెస్‌లో కూర్చుని వారిలో నలుగురు మంత్రులుగా సమాధానాలు చెబుతుంటే అంతకంటె ఘోరమైన విషయం మరొకటి ఉంటుందా? అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు స్పీకర్ స్థానానికి అత్యంత విలువనిస్తే ఆ విలువలను ఏమి చేశారని నేను మానసికంగా ఆవేదన చెందుతున్నాను.

భారత రాజ్యాంగంలోని మూడవ షెడ్యూలు ప్రకారం మనం ఈ సభలో భారత రాజ్యాంగాన్ని కాపాడతామని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామని ప్రమాణంచేసి అదే రాజ్యాంగంలో పదో షెడ్యూలులో చెప్పిన అంశాలకు విరుద్ధంగా పార్టీలు మారిన ఎమ్మెల్యేలు ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడం ఎంతవరకు సమంజసం? రాజ్యాంగాన్ని ఉల్లంఘించడం న్యాయమా? ఆయన జాతీయ పార్టీకి అధ్యక్షునిగా, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి ఒక్కొక్కరికి కండువాలు కప్పి ఆయన ఎంత పాపం చేశాడో, 23మంది శాసనసభ్యులు కూడా వారు చేసిన ప్రమాణాన్ని విస్మరించి, రాజ్యాంగాన్ని ఉల్లంఘించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఈ రీతిగా చేయడం ఎంతవరకు సమంజసం? ఈ సభలో చేసిన చట్టాలను సామాన్యులు గౌరవించాలని మనం కోరుతుంటాం. ఆ సామాన్యులు ఈరోజు ఒకటే ప్రశ్నిస్తున్నారు. మీరు చేసే చట్టాలను మేమెందుకు గౌరవించాలని వారు ఎదురుతిరిగే పరిస్థితి ఉత్పన్నమైనది. దయచేసి శాసనసభ్యులందరూ, సభాపతిగారు, సభానాయకుడు వీటికి పరిష్కారం ఏమిటని ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. వైద్యశాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ పొందిన గత స్పీకర్‌గారు మానవ దేహ నిర్మాణంలోని జబ్బులను శస్త్రచికిత్స చేసే నేర్పరి. అటువంటివారు రాజ్యాంగ విలువలకు తిలోదకాలిచ్చి వారి పట్ల సరైన నిర్ణయం తీసుకోక ప్రజాస్వామ్య పరిరక్షణకు, నైతిక పాలనకు విలువలతో కూడిన సభను నిర్వహించడంలో తీవ్ర వైఫల్యం చెందినారని, ఆయన స్పీకర్ స్థాయిని దిగజార్చి ప్రవర్తించడం అతి బాధాకరమని, మరియు పార్టీ మారిన 23మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవడానికి మూడు సంవత్సరాలు పట్టినా ఏ నిర్ణయమూ తీసుకోకపోవడం చాలా ఇబ్బందికరమని తెలియజేస్తున్నాను. అలాగే ఈ సభలో గౌరవ స్పీకర్‌గారి ఎన్నిక సమయంలో వారి ప్రవర్తనా నేపథ్యం, వారి వ్యక్తిత్వం, వారి సహజగుణాలను పరిగణనలోకి తీసుకొని వాటిని కూలంకషంగా అధ్యయనం చేసిన తరవాతనే స్పీకర్‌గా ఎన్నిక చేస్తే నిజంగా శాసనసభ ఒక ప్రజాస్వామ్య దేవాలయంగా పరిఢవిల్లుతుందని నా అభిప్రాయం. అలాగే ప్రస్తుతం చంద్రబాబు నాయుడుగారి పరిస్థితి ఎలా ఉందో చూశాం. నలభై సంవత్సరాల ఇండస్ట్రీ నాది, నన్ను ఆదర్శంగా తీసుకోండి, ప్రజాస్వామ్య విలువలంటే ఇవేనా అని గగ్గోలు చేసే చంద్రబాబు నాయుడుగారు ఈపక్కన కూర్చున్నారు.

మ 2.40

అధ్యక్షా, రెండవ పక్కనున్న నవ యువకుడు, దార్శనికుడు, పారదర్శక పాలన అందించవలెననే దృఢచిత్తం కలవాడు, మాట తప్పని, మడమ తిప్పని ఆలోచనా స్వభావం కలవాడు, విశ్వసనీయతకు మారుపేరు, నవరత్నాల ద్వారా వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నియమావళి ద్వారా 5 కోట్ల మంది ఆంధ్రుల తలరాతలను మార్చడానికి కంకణబద్ధుడైన మా జగన్ అన్న ఎక్కడ? కుట్రలకు, కుతంత్రాలకు, అవినీతికి, ఆశ్రిత పక్షపాతానికి, బంధుప్రీతికి నిదర్శనమైన చంద్రబాబు ఎక్కడ? వీరిద్దరికీ నక్కకు, నాగ లోకానికి ఉన్నంత తేడా ఉందని ఈ సభాముఖంగా తెలియపరుస్తున్నాను. అలాగే అటెండర్‌ను సైతం అటెండరన్నా అని పిలిచే సంస్కృతి ఈ జగన్మోహన్ రెడ్డి గారిది. అది కూడా మనం గుర్తు పెట్టుకోవాలి.

అధ్యక్షా, తన వెంట నడచిన వారికి కడుపులోనిది కూడా తీసిచ్చే వైనం ఎడుగూరి సంధింటి వారి సహజ లక్షణమని, ఇలాంటి గుణాలు నారావారిలో మచ్చుకైనా ఉన్నాయా అని ఈ సభాముఖంగా అడుగుతున్నాను. మన మాజీ స్పీకర్ గారు, మన గౌరవ మాజీ ముఖ్యమంత్రి గారు ఈ రీతిగా చేస్తే రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన న్యాయవ్యవస్థలు, రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన వ్యవస్థల పరిస్థితి ఏమిటనేది కూడా మనం ఒకసారి అధ్యయనం చేయాల్సిన అవసరముంది. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన వ్యవస్థల్లో భాగమైనటు వంటి ఏ వ్యవస్థ కూడా ఇంత ఘోరంగా జరుగుతున్నప్పటికీ కూడా పట్టించుకోకపోవడం బాధాకరం. అలాగే రాజ్యాంగ వ్యవస్థలను పరిరక్షించడంలో ప్రజాస్వామ్యానికి ఏదైనా ఇబ్బందులు కలిగినట్లైతే ఎత్తిచూపాల్సిన మీడియా కూడా వారి స్వలాభాల కోసమో, లేదా వారికున్న ఒత్తిడుల మేరకో, లేదా నాడున్నటువంటి నియంత పాలనతోటో ఏరీతిగా చేశారో తెలియదు గానీ వీరందరి ఆలోచనా విధానం గమనించినట్లైతే ఈ వ్యవస్థలను ఎవరు కాపాడాలి? 136 కోట్ల మంది జనాభా ఉన్నటు వంటి భారతదేశంలో పెద్ద వ్యవస్థలైనటు వంటి రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన వ్యవస్థలు కూడా దీనిమీద దృష్టి సారించకపోవడమనేది ఇబ్బందికరం. మూడు సంవత్సరాలు అధ్యక్ష స్థానంలో ఉన్న వ్యక్తి ఇంత ఇబ్బందులు జరుగుతున్నా పట్టించుకోకపోతే గౌరవ న్యాయస్థానాలను, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాను, ప్రైమ్ మినిస్టర్ గారిని ఇంత మందిని అభ్యర్థించినా కూడా వారు కూడా స్పందించకపోవడమనేది ఇబ్బందికరం.

అధ్యక్షా, ఏది ఏమైనప్పటికీ ఈరోజు ఈ సభ ద్వారా నేను కొన్ని డిమాండ్స్ పెట్టదలచుకున్నాను. ఆ డిమాండ్స్‌లలో మొట్ట మొదటిది రాజ్యాంగాన్ని, రాజ్యాంగ వ్యవస్థలను దిగజార్చి 23 మంది శాసనసభ్యులను వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో నుండి కొనుగోలు చేసి తన పార్టీలోకి చేర్చుకున్న చంద్రబాబు నాయుడు గారు ఈ సభలో ఉండేందుకు అర్హులు కారు అనేది నా ప్రగాఢ విశ్వాసం.

(ఈ దశలో అధికార పక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు ఇప్పటికైనా చెంపలు వేసుకుని ఈ సభ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకం మొత్తానికి కూడా తను చేసిన తప్పిదానికి క్షమాపణలు కోరి వెను వెంటనే రాజీనామా చేయాలి. ఆయన రాజీనామా చేస్తే, ఆయన ఈ సభను గౌరవించి చేసినందుకు నేను కూడా శాశ్వతంగా రాజకీయాల నుంచి వైదొలగి వెంటనే శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని కూడా ఈ సభాముఖంగా తెలియపరుస్తున్నాను. నా వ్యక్తిగత లబ్ధి నాకు అవసరం లేదు. ఇప్పటికైనా ఆయన చేసిన తప్పిదానికి ప్రజలకు క్షమాపణ చెప్పాలి. రాజకీయాల నుంచి గౌరవంగా వైదొలగాలి. దానికి నేను ఏదో లబ్ధి పొందుతానేమోననే భావన వారికుండవచ్చు. నాకు అవసరం లే దు. నేను కూడా వెనువెంటనే వారితోపాటు రాజీనామా చేస్తాను. అలాగే ఇదే సభ ద్వారా తెలియపరుస్తున్నాను. ఇప్పటికైనా ఆయన ఆ రీతిగా చేయకపోతే వచ్చే శాసనసభ సమావేశాల్లో కచ్చితంగా నేను మరణించేంత వరకు తన ఇంటి ఎదురుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని కూడా ఈ సభాముఖంగా తెలియపరుస్తున్నాను. ఆయన

ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలి. ఈ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి. తద్వారా రాజకీయాల నుంచి వైదొలగాలి. దానికి నేను కూడా రాజకీయాల నుంచి వైదొలుగుతాను. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఒక పావునైనందుకు నేను కూడా సంతోషపడతానని ఈ సభాముఖంగా విన్నవిస్తున్నాను. అలాగే గత ప్రభుత్వ పాలనలో 23 మంది శాసనసభ్యులు ఎవరైతే పార్టీ మారారో వారికి పార్టీ మారినప్పటి నుంచి పొందిన జీతభత్యాలన్నింటినీ కూడా రికవరీ చేయాలి. వారికిచ్చే బెనిఫిట్స్ అన్నీ ఆపాలని నేను కోరుతున్నాను. అంతే కాదు, ఫిరాయింపులకు పాల్పడే వారెవరైనా దానిని ప్రోత్సహించిన పార్టీని రద్దు చేసే అధికారం కూడా ఎలక్షన్ కమీషన్ తీసుకుని ఆ పార్టీ గుర్తింపును రద్దు పరచాలని విన్నవిస్తున్నాను.

అధ్యక్షా, ఎవరైనా ఒక పార్టీలోకి వెళ్లాలంటే తను గెలిచిన పార్టీకి రాజీనామా చేసి పోతే ఎవరేమీ వ్యతిరేకించరు. కాబట్టి ఆరీతిగా చేయమని కోరుతున్నాను. అలాగే గౌరవ సభ అధ్యక్ష స్థానంలో ఉన్నవారు శాసనసభకు సంబంధించినంత వరకూ సుప్రీంకోర్టు కంటే సుప్రీమ్ అని అత్యున్నత న్యాయస్థానమే తీర్పిచ్చినప్పుడు, అత్యున్నత న్యాయస్థానమే భావిస్తున్నప్పుడు, ఆ అభిప్రాయం నేపథ్యంలో ఫిరాయింపుల లేఖపై నిర్ణయం తీసుకోవడం కోసం ఒక టైమ్‌ఫ్రేమ్ పెట్టుకోవాలని నా అభిప్రాయం. అధ్యక్షా, శాసనసభ నాలుగు గోడల మధ్య సభాపతి నిర్ణయమే అంతిమం అని భావించినప్పుడు సదరు సభాపతి రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించాల్సి వచ్చినప్పుడు వారి కోడ్ ఆఫ్ కాండక్ట్‌పై కూడా సభ చర్చించాల్సిన అవసరముందని నేను నా అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నాను.

అధ్యక్షా, ముగించే ముందు నేను రెండు మాటలు చెప్పి ముగిస్తాను. 2019 సంవత్సరంలో అంటే నిన్న జరిగిన ఎన్నికల్లో రాజకీయంగా పోటీ చేసే ఆర్థిక స్థితి నాకు లేదు. కేవలం ఈ సభ ద్వారా రాజ్యాంగానికి జరుగుతున్న విఘాతానికి, ప్రజాస్వామ్యానికి విలువలు లేకుండా చేస్తున్న వ్యక్తులను ఈ సభ ద్వారా ప్రశ్నించాలనే ఒక లక్ష్యంతో నా ఆర్థిక స్తోమతు సరిపోకపోయినా నా బిడ్డలకు అన్యాయం చేసి వాళ్ల గొంతు కోసి, ఆస్తులు తాకట్టు పెట్టి మరీ ఈ శాసనసభకు వచ్చాను. నా ఆవేదన అర్థం చేసుకోండి. ఈరోజు నేను ఒక వ్యక్తిగా మాట్లాడటం లేదు. నాలాంటి కొన్ని కోట్ల మంది ఈ భారతదేశంలో ఈరీతిగా బాధపడుతున్నారని కూడా గమనించండి. అధ్యక్షా, నేటి ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి గారి ఆశీస్సులతో, గిద్దలూరు ప్రజల ఆశీస్సులతో, సుమారు 81,309 ఓట్ల మెజారిటీతో నన్ను గిద్దలూరు నియోజక వర్గ ప్రజలు గెలిపించారు. రాంబాబూ, నువ్వు శాసనసభకు వెళ్లు, వెళ్లి ఆ శాసనసభ ద్వారా ఇక్కడ జరుగుతున్న దాని గురించి మన గొంతు విప్పు అనే దానికి సపోర్ట్ ఇచ్చి నన్ను పంపించారు. ప్రజలు ఇంత భారీ మెజారిటీతో గెలిపించింది నా వ్యక్తిగత లబ్ధికోసం కాదు. ఈ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, నేను ఎంతో కొంత ఉపయోగపడతాను అనే లక్ష్యంతో ఇటు మా నాయకులు ఆశీర్వదించి పంపించారు. వారి నమ్మకాన్ని నేను పోగొట్టుకోను. ప్రజల నమ్మకాన్ని పోగొట్టుకోను. దయతో నా విన్నపాన్ని మన్నించండని కోరుతున్నాను. అలాగే నేను ప్రతిపాదించిన పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అంశాలపైన చర్చ ప్రజల్లో మన స్థాయిని పెంచేదే గానీ దిగజారుస్తుందని నేను అనుకోవడం లేదు. ఒక పరిణితి గల ప్రజాస్వామ్య వ్యవస్థగా మనల్ని మనం సంస్కరించుకోవడానికి

దోహదపడుతుందని, సహృదయులైన సభాధ్యక్షులు, సభా నాయకులు మరియు సహచర శాసనసభ్యులు భావిస్తే పైన ఉదహరించిన అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుని వాటిని ఏకగ్రీవంగా తీర్మానం చేస్తూ రాజ్యాంగ సవరణ చేయవలసిన ఆవశ్యకతను వివరిస్తూ పార్లమెంటుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీర్మానం చేస్తూ పంపుదామని ఆశిస్తున్నాను. తద్వారా భారతదేశ రాజకీయాల్లో ఒక సత్సంప్రదాయాలకు ఒక కొత్త ఆవిష్కరణ జరుగుతుందని నా అభిప్రాయం. ఈ రాజకీయ చర్చలో రాజనీతికోవిదులు, తలపండిన జర్నలిస్టులు కులదీప్ నయ్యర్, అరుణ్‌శౌరి, రాంజెఠ్మలాని, ఇంద్రజిత్ గుప్తా లాంటి రాజ్యాంగ నిపుణులు చేయవలసిన చర్చను మన శాసనసభలో చర్చించినందుకు ఎంతో గర్వపడుతున్నాను.

అధ్యక్షా, నా ఈ చర్య సహేతుకమైనదని భావిస్తే తప్పక ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టి పార్లమెంటుకి నివేదించి మన భారతదేశంలో, మన రాష్ట్రంలోనే కాదు, మన పక్క రాష్ట్రమైన నిన్న మొన్న జరిగిన కర్ణాటక రాష్ట్రాన్ని కూడా మనం గుర్తిద్దాం. అలాగే దేశంలో జరుగుతున్న ఇటువంటి ఆగడాలకు స్వస్తి పలికేందుకు మన సభనే వేదిక కావాలని ఆశిస్తూ ఇంత సమయం నాకిచ్చినందుకు తమరికి, మా సభా నాయకులు, ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి గారికి, సహచర శాసనసభ్యులకు అందరికీ కూడా నమస్కారాలతో సెలవు తీసుకునే ముందుగా ఒక విన్నపం చేస్తున్నాను. ఈ రాష్ట్రానికి గత 5 సంవత్సరాలుగా పట్టిన చీడను వదిలించి యువకుడికి ముఖ్యమంత్రి స్థానాన్ని ప్రసాదించి ఈ రాష్ట్రాన్ని కాపాడమని, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తీర్చిదిద్దమని పంపించిన ఆ ఏడు కొండల వెంకన్న స్వామికి, ఈ చీడ వగదెంచి ఒక యువ నాయకుడికి ఈ రాష్ట్రంలో బాధ్యతలు అప్పజెప్పినందుకు కృతజ్ఞతలుగా మా నియోజక వర్గం నుండి సుమారు 350 కిలోమీటర్లు పాదయాత్ర ద్వారా వెళ్లి వచ్చే శాసనసభలో ఇక్కడకు మరొక పర్యాయం వస్తాను. తమరందిరి ఆశీస్సులతోటి తప్పక చంద్రబాబు నాయుడు గారు చేసే ఈ అరాచకాల మీద నా విన్నపాన్ని అందరూ మన్నిస్తారని వేడుకుంటూ నమస్కరిస్తూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

(ట్రెజరీ బెంచెస్ నుంచి గౌరవ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

మ 2.50

శ్రీ శిల్పా చక్రపాణిరెడ్డి (SRI SILPA CHAKRAPANI REDDY) (శ్రీశైలం): ధన్యవాదాలు అధ్యక్షా నాది శ్రీశైలం నియోజకవర్గం నా పేరు శిల్పా చక్రపాణిరెడ్డి. మీరు చెప్పలేదు కాబట్టి నా పేరును నేనే చెప్పుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: మీ గురించి రాష్ట్రమంతా తెలుసు. మీరు రాజీనామా చేసివచ్చి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలో జగన్‌మోహన్‌రెడ్డి గారి నాయకత్వంలో జాయినయ్యారు. ఆ విలువలను పాటించమనే ఇంత సేపు వారు మాట్లాడారు.

